# తులనాత్మక రాజకీయాలు

## ఎం.ఎ. రాజనీతి శాస్త్రం

### సెమిస్టర్ – III – పేపర్ – I


డా॥ కె.వి.ఆర్. శ్రీనివాస్
అధ్యాపకులు
రాజకీయ శాస్త్రం మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం.
ఆచార్యనాగార్జున యూనివర్శిటి

డా॥ డి. మనోవికాస్,
శాతవాహన కళాశాల
విజయవాడ

డా॥ కె. రామచంద్రమూర్తి
అసిస్టెంట్ ప్రొఫెసర్
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం,
సర్.సి.ఆర్.ఆర్. కళాశాల,
ఏలూరు.

డా॥ యం. పాండు రంగారావు
అధ్యాపకులు
రాజనీతి మరియు ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం
సర్.సి.ఆర్.ఆర్. కళాశాల,
ఏలూరు.

డా॥ ఐ. దోసగిరి రావు
అసిస్టెంట్ ప్రొఫెసర్
రాజకీయ శాస్త్రం మరియు ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం
ఏ.యు.ఎం.ఎస్.ఎన్. పి.జి, సెంటర్
తిమ్మాపురం, కాకినాడ



<u>డైరెక్టర్</u>

**డా. నాగరాజు బట్టు**
ఎంబిఎ, యంహెచ్ఆర్ఎమ్, ఎల్ఎల్ఎమ్, ఎం.ఎ. (సై), ఎం.ఎ. (సో), ఎం.ఇడి., ఎం.ఫిల్., పిహెచ్.డి.

దూరవిద్యా కేంద్రం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నాగార్జున నగర్ – 522 510.

ఫోన్ నెం.: 0863-2346208, 0863-2346222,

0863-2346259 (స్టడీ మెటీరియల్)

వెబ్సైట్ : www.anucde.info

మెయిల్ : anucdedirector@gmail.com

**M.A (Political Science) Comparitive Politics**

First Edition : 2023

No. of Copies :

© Acharya Nagarjuna University

This book is exclusively prepared for the use of students of **M.A. Political Science,** Centre for Distance Education, Acharya Nagarjuna University and this book is mean for limited circulation only

Published by :

**Dr. Nagaraju Battu**
Director
Centre for Distance Education
Acharya Nagarjuna University
Nagarjuna Nagar-522510

Printed at :

# ముందుమాట

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 1976లో స్థాపించినది మొదలు నేటి వరకు ప్రగతి పథంలో పయనిస్తూ వివిధ కోర్సులు, పరిశోధనలు అందిస్తూ 2016 నాటికి NAAC చే గ్రేడ్ 'A' ను సంపాదించుకొని దేశంలోనే ఒక ప్రముఖ విశ్వవిద్యాలయంగా గుర్తింపు సాధించుకొన్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నాను. ప్రస్తుతం గుంటూరు, ప్రకాశం జిల్లాలోని 447 అనుబంధ కళాశాలల విద్యార్థులకు డిప్లమో, డిగ్రీ, పీజి స్థాయి విద్యాబోధనను ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందిస్తోంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉన్నత విద్యను అందరికీ అందించాలన్న లక్ష్యంతో 2003-04లో దూరవిద్యా కేంద్రాన్ని స్థాపించింది. పూర్తిస్థాయిలో కళాశాలకు వెళ్ళి విద్యనభ్యసించలేని వారికి, వ్యయభరితమైన ఫీజులు చెల్లించలేని వారికి, ఉన్నత విద్య చదవాలన్న కోరిక ఉన్న గృహిణులకు ఈ దూర విద్యాకేంద్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఇప్పటికే డిగ్రీ స్థాయిలో బి.ఏ., బి.కాం., బి.ఎస్‌సి., పీజీ స్థాయిలో ఎం.ఏ., ఎం.కాం., ఎం.ఎస్‌సి., ఎం.సి.ఏ., ఎల్.ఎల్.ఎం., ఎం.బి.ఏ., కోర్సులను ప్రారంభించిన విశ్వవిద్యాలయం గత సంవత్సరం కొత్తగా జీవన నైపుణ్యాలు అనే సర్టిఫికేట్ కోర్సును కూడా ప్రారంభించింది.

ఈ దూర విద్యా విధానం ద్వారా విద్యనభ్యసించే విద్యార్థుల కొరకు రూపొందించే పాఠ్యాంశాలు సులభంగాను, సరళంగాను విద్యార్థి తనంతట తానుగా అర్థం చేసుకునేలా ఉండాలనే ఉద్దేశ్యంతో విశేష బోధనానుభవం కలిగి రచనా వ్యాసంగంలో అనుభవం గల అధ్యాపకులతో పాఠ్యాంశాలను వ్రాయించడం జరిగింది. వీరు ఎంతో నేర్పుతో, నైపుణ్యంతో నిర్ణీత సమయంలో పాఠ్యాంశాలను తయారుచేశారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు నిష్ణాతులైనవారు ఇచ్చే సలహాలు, సూచనలు, సహృదయంతో స్వీకరించబడతాయి. నిర్మాణాత్మకమైన సూచనలు గ్రహించి ముమ్ముందు మరింత నిర్ధిష్టంగా అర్థమయ్యే రీతిలో ప్రచురణ చేయగలం. ఈ పాఠ్యాంశాల అవగాహన కోసం, అభివృద్ధి కోసం సంశయాల నివృత్తి కోసం వారాంతపు తరగతులు, కాంటాక్టు క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది.

దూరవిద్యా కేంద్రం ద్వారా విజ్ఞాన సముపార్జన చేస్తున్న విద్యార్థులు, ఉన్నత విద్యార్హతలు సంపాదించి జీవనయాత్ర సుగమం చేసుకోవడమే కాక చక్కటి ఉద్యోగావకాశాలు పొంది, ఉద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరాలని, తద్వార దేశ పురోగతికి దోహదపడాలని కోరుకుంటున్నాను. రాబోయే సంవత్సరాలలో దూరవిద్యాకేంద్రం మరిన్ని కొత్త కోర్సులతో దిన దినాభివృద్ధి చెంది ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని అకాంక్షిస్తున్నాను. ఈ ఆశయ సాధనకు సహకరిస్తున్న, సహకరించిన దూర విద్యాకేంద్రం డైరెక్టర్లకు, సంపాదకులకు, రచయితలకు, అకడమిక్ కోఆర్డినేటర్లకు, అకడమిక్ కౌన్సిలర్లకు మరియు అధ్యాపకేతర సిబ్బందికి నా అభినందనలు.

**ప్రొఫెసర్. పి.రాజశేఖర్**

*ఉపకులపతి*

*ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం*

# M.A. (Political Science)
## SEMESTER - III - PAPER - I
## 301PO21 : Comparative Politics
## SYLLABUS

*INTRODUCTION*

**UNIT-I**

1. Meaning, Nature and Scope of Comparative Politics
2. Growth of the Study of Comparative Politics
3. Major Approaches to Comparative Politics

**UNIT-II**

**POLITICAL DEVELOPMENT AND POLITICAL DEPENDENCY**

1. Concept of Development Syndrome - Lucian Pye
2. Centre-Periphery - Third World Perspective
3. Origin and Relevance of Dependency Theory

**UNIT-III**

**POLITICAL IDEOLOGY AND PARTY SYSTEMS**

1. Political Ideology: Meaning, Nature and General Cacteristics
2. Ideologies of Liberalism, Fascism and Marxism
3. Nature, Functions and Typology of Party Systems

**UNIT-IV**

**CONSTITUTINALISM**

1. Meaning and Development of the Term
2. Constitutionalism in the West-England, France and America
3. Problems and Prospects of Constitutionalism in sloping Countries

**Reading List :**


1. Gabriel Almond and Bingham Powell : Comparative Politics: A Development Approach
2. Lucian Pye : Aspects of Pol al Development
3. J.C. Johari : Comparative Politics
4. Howard, J. Wiarda : New Direction in Comparitive Politics
5. Mortan R. Davies & Vaugham A.Lewis : Models of Political System
6. S.N. Ray : Modem Com ative Politics
7. Gwendolen Carter & John H. Herz : Government and Politics in the Twaentieth Century
8. Samuel, H. Beer : Modern Political Development


***

# వి ష య సూ చి క


| | |
|---|---|
| 1. తులనాత్మక రాజకీయాలు – అర్థం, స్వభావం మరియు పరిధి | 1.1 – 1.14 |
| 2. తులనాత్మక రాజకీయాల అధ్యయన వికాసం | 2.1 – 2.15 |
| 3. తులనాత్మక రాజకీయాల యొక్క ముఖ్యమైన దృక్పదాలు | 3.1 – 3.8 |
| 4. రాజకీయాభివృద్ధి – రాజకీయ ఆధునీకరణ | 4.1 – 4.14 |
| 5. కేంద్రపరాధీనత సిద్దాంతం | 5.1 – 5.8 |
| 6. ఆధీనతా సిద్ధాంతం యొక్క మూలం మరియు ఔచిత్యం | 6.1 – 6.12 |
| 7. భావసిద్దాంతం అర్ధం, స్వభావం మరియు లక్షణాలు | 7.1 – 7.11 |
| 8. ఉదారవాదం | 8.1 – 8.7 |
| 9. ఫాసిజం | 9.1 – 9.11 |
| 10. మార్క్సిజం | 10.1 – 10.22 |
| 11. పార్టీ వ్యవస్థ, స్వభావము, విధులు, వివిధ దేశాలలో పార్టీ వ్యవస్థ | 11.1 – 11.15 |
| 12. రాజ్యాంగవాదం | 12.1 – 12.12 |
| 13. అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజ్యాంగవాదం యొక్క సమస్యలు మరియ అవకాశాలు | 13.1 – 13.13 |

# పాఠం - 1

# తులనాత్మక రాజకీయాలు - అర్థం, స్వభావం మరియు పరిధి

విషయ క్రమం


1.1 లక్ష్యాలు

1.2 పరిచయం

1.3 తులనాత్మక రాజకీయాల ప్రాముఖ్యత

1.4 తులనాత్మక రాజకీయాలు - అర్థం

1.5 తులనాత్మక రాజకీయాలు స్వభావం, పరిధి

1.6 తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి కారణాలు

1.7 సారాంశం

1.8 నమూనా పరీక్షా ప్రశ్నలు

1.9 చదవదగిన పుస్తకాలు


## 1.1 లక్ష్యాలు

ఆధునిక రాజకీయ శాస్త్రంలో తులనాత్మక రాజకీయాలకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. తులనాత్మక రాజకీయాలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని విద్యార్థికి అందజేసే ఉద్దేశ్యంతో ఈ భాగం రూపొందించబడింది.

ఈ పాఠం చదివిన తర్వాత మీరు

- తులనాత్మక రాజకీయాలు అంటే ఏమిటి?
- తులనాత్మక రాజకీయాల స్వభావం ఏమిటి?
- తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి కారణాలు ఏవి?
- తులనాత్మక ప్రభుత్వం - తులనాత్మక రాజకీయాల మధ్య వ్యత్యాసాలు ఏమిటి?

మొదలైన అంశాలకు సంబంధించిన పరిజ్ఞానాన్ని పొందగలరు.

## 1.2 పరిచయం

ఆధునిక కాలంలో రాజకీయ శాస్త్ర అధ్యయనంలో తులనాత్మక రాజకీయాలు అనేవి ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకొన్నాయి. రాజకీయ శాస్త్రంతో సహా అనేక మానవీయ, సామాజిక శాస్త్రాలలోని

వివిధ దృగ్విషయాల (phenomenon) పూర్వాపరాలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి ఫలితాలను అంచనా వేసేందుకై తులనాత్మక పద్ధతి అనే కొత్త పద్ధతి వాడుకలోకి వచ్చింది. దాంతో రాజకీయ శాస్త్ర అధ్యయన కర్తలు, విషయ పరిశీలకులు తులనాత్మక రాజకీయాలతో సంబంధం గల అనేక భావనలను వినియోగించసాగారు. వాటిలో తులనాత్మక ప్రభుత్వాలు (comparative governments) తులనాత్మక విశ్లేషణ (comparative analysis) తులనాత్మక పద్ధతి (comparative method) అనే వివిధ పదాలు ఉన్నాయి. అట్లాగే తులనాత్మక ఆర్థిక వ్యవస్థ (Comparative economy) తులనాత్మక సామాజిక వ్యవస్థ (comparative social system), పశ్చిమ, పశ్చిమేతర (Western and Non-Western), అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న యూరోపియన్ సమాజాలు (developed and developing European societies), ప్రాకృతిక సమాజాలు (primitve societies), పాలనా వ్యవస్థలు (administrative systems) రాజకీయ వ్యవస్థలు (political institutions) మొదలైన భావాల గురించిన అధ్యయనం కూడా ఇటీవలి కాలంలో ముఖ్యాంశాలయినాయి. దాంతో ఇతర సామాజిక శాస్త్రాల వలె రాజకీయ శాస్త్ర తులనాత్మక పరిశీలన స్వభావాన్ని సంతరించుకుంది.

## 1.3 తులనాత్మక రాజకీయాల ప్రాముఖ్యత

అనాదిగా మానవుడు సంఘజీవియని అరిస్టాటిల్ మొదలుకొని ఆధునిక రాజకీయ శాస్త్ర విశ్లేషకుల వరకు గల అనేకమంది పేర్కొన్నారు. సంఘజీవి అయిన మానవుడు తోటి మానవులతో తన వ్యవహారాలను, చర్యలను, స్పందనలను క్రమబద్ధం చేసుకొని హేతుబద్ధమైన జీవనం గడిపేందుకై రాజకీయ జీవన ప్రక్రియకు శ్రీకారం చుట్టాడు. అటువంటి మానవుడు తన ఆహార, ఆహార్య నిహార, వ్యవహారాలన్నింటిలోనూ ఎల్లప్పుడూ ఇతరులతో పోల్చుకొని జీవనం గడుపుతాడు. మొదటిగా ప్రతి మానవుడు తనను కుటుంబ సభ్యులతో పోల్చుకుని జీవన యాత్రను ప్రారంభిస్తాడు. ఆ తరువాత బంధువులు, స్నేహితులతో (Near and Dear) పోల్చుకుని జీవనాన్ని కొనసాగిస్తాడు. ఇరుగుపొరుగు వారు ఎలా జీవిస్తున్నారు? వారితో పోల్చుకుంటే తన పరిస్థితి ఎలా వుంది? పదిమందిలో తన హోదా ఏమిటి? తన ఆస్తిపాస్తులు ఎంత ఉన్నాయి? ఈ విధంగా ప్రతి విషయంలో ప్రతి ఒక్కరితోనూ పోల్చుకుంటూ ప్రతి మనిషి తన జీవనాన్ని కొనసాగిస్తాడు. ఆ పరంపరలో కుటుంబం, గ్రామం, పట్టణం, నగరం, చివరిగా రాజ్యం వంటి అనేక చిన్న, పెద్ద సంస్థలన్నీ మానవుల తులనాత్మక పరిశీలన పరిధిలోకి వస్తాయి. అట్లాగే తులనాత్మక అధ్యయనం అనేది మానవులకు అందుబాటులో ఉండే వనరులను, మానవులు సాధించిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని నిరంతరం కొనసాగుతూ ఉంటుంది.

తులనాత్మక రాజకీయాలు మూడు అంశాల దృష్ట్యా ప్రాముఖ్యతను సంతరించుకొన్నాయి. అవి ఏమిటంటే 1. మానవ సమాజంలో ప్రతి ఒక్కరూ ఏ విధమైన జీవనం గడుపుతున్నారు? ఏ విధంగా ఇతరులతో స్పందిస్తున్నారు? 2. ఇతరుల ప్రవర్తనలోని లోటుపాట్లను గమనిస్తూ తన వ్యవహారశైలిని ఉత్తమ, ఉన్నత, జీవనాన్ని సాధించేందుకు ఎలా మెరుగు పెట్టుకోవాలి? 3. ఇతరుల వ్యవహారశైలిలోని మంచి అంశాలను పరిశీలించి, ఎంపిక చేసుకొని ఎలా అనుసరించాలి?

పై మూడు అంశాల దృష్ట్యా తులనాత్మక రాజకీయాలకు మున్నెన్నడూ లేనంత కీలకమైన ప్రాముఖ్యత

లభించింది. అంతేగాకుండ ఈనాడు ప్రపంచ వ్యాప్తంగా తులనాత్మక రాజకీయాల అధ్యయనం విశేషమైన ప్రాధాన్యాన్ని సంతరించు కుంది. ఎందుకంటే సరళీకరణ (liberalization), ప్రైవేటీకరణ (Proivatisation), ప్రపంచీకరణ (globalisation - - LPG) వంటి అంశాల ప్రభావం చేత ఇటీవలి కాలంలో దేశాంతర, ఖండాంతర ప్రయాణాలు విస్తృతస్థాయిలో అధికమవుతున్నాయి. ఉద్యోగం, వ్యాపారం, ఉన్నతవిద్య వంటి లక్ష్యాలను నెరవేర్చుకొనేందుకై అనేక రాజ్యా పౌరులు, ఇతర రాజ్యాలు ముఖ్యంగా అభివృద్ధి చెందిన ఆర్థిక, రాజకీయ వ్యవస్థలు, సంస్కృతుల పట్ల తగిన అవగాహనను పెంపొందించుకోవడం సర్వసాధారణమైంది. దాంతో ఒక రాజ్య పౌరులు తాము ఉద్యోగం / విద్య రీత్యా ఆ రాజ్యంలో నివసించేందుకు, స్వేచ్ఛా స్వాతంత్ర్యం, భద్రతతో జీవించేందుకు అవసరమైన భౌగోళిక, రాజకీయ, సామాజిక పరిస్థితులను ఒక కంట గమనించడం ఎంతైనా అవసరం. అటువంటి గమనిక లేక పరిశీలనకు తులనాత్మక రాజనీతి అధ్యయనం దోహదపడుతుంది.

అంతేగాకుండా స్వదేశంలోని వివిధ సంస్థల పనితీరును తాము నివసించే విదేశాలలోని సంస్థల పనితీరుతో పోల్చి చూసి వాటిలోని లోటుపాట్లను అవగాహన చేసుకోగలుగుతారు. అందుచేత తులనాత్మక రాజకీయాల అధ్యయనం ద్వారా వివిధ రాజ్యాలలోని రాజకీయ వ్యవహారాలను, సంఘటనలను ఆకలింపు చేసుకొని భవిష్యత్తులో సంభవించబోయే పరిణామాలను అంచనా వేయడానికి వీలవుతుంది. భవిష్యత్ పరిణామం తమ రాజ్యంపై చూపించే ప్రభావాన్ని అంచనా వేయగలుగుతారు. ఈ సందర్భంలో అలెక్సిస్ డి టాక్వెల్లీ అనే రచయిత డెమోక్రసీ ఇన్ అమెరికా (Democracy in America) అనే గ్రంథంలో అమెరికా రాజ్యంలోని వాడుకలో ఉన్న ప్రజాస్వామ్య తీరు తెన్నులను విశ్లేషించి తన స్వదేశమైన ఫ్రాన్స్‌పై అది ఎటువంటి ప్రభావం చూపుతుందో అనే విషయాన్ని అంచనా వేసే ప్రయత్నం చేశాడు. అట్లాగే ఇటీవలి కాలంలో పశ్చిమ దేశాల్లో సామ్యవాదం, పూర్వపు సోవియట్ యూనియన్కు చెందిన రాజ్యాలలో పెట్టుబడిదారీ వ్యవస్థలు ఎటువంటి ప్రభావాన్ని చూపుతున్నాయో అనే విషయాన్ని తులనాత్మకంగా అధ్యయనం చేయడంలో ఎందరో మేధావులు, రాజకీయ విశ్లేషకులు, దౌత్య పరిశీలకులు ఆసక్తి చూపడం మనం గమనించవచ్చు.

## 1.4 తులనాత్మక రాజకీయాలు - అర్థం

తులనాత్మక రాజకీయాలు అనే పదానికి వివిధ నిర్వచనాలున్నాయి. వాటిలో క్రిందివి ముఖ్యమైనవిగా పేర్కొనవచ్చు.

**1. ఎడ్వర్డ్ ఫ్రీమన్ :** ప్రభుత్వం యొక్క వివిధ స్వరూపాలు మరియు రాజకీయ సంస్థల గురించిన తులనాత్మక విశ్లేషణయే తులనాత్మక రాజకీయాలు. (Comparative Politics is a comparative study of political institution and forms of government)

**2. ఎమ్.కుర్టిస్ :** రాజకీయ వ్యవస్థలు మరియు రాజకీయ ప్రవర్తనల గురించి పోలికలు, వ్యత్యాసాలు ఇతర ముఖ్య విషయాల అధ్యయనమే తులనాత్మక రాజకీయాలు. (Comparative Politics is a study of significant regularities, similarities and differences on the working of political institutions and political behaviour)

**3. యం.జి.స్మిత్ :** రాజకీయ వ్యవస్థల ఏర్పాటు, వాటి లక్షణాలు, సంబంధాలు, విభేధీకరణలు మార్పుల

గురించి అధ్యయనం చేసే శాస్త్రమే తులనాత్మక రాజకీయాలు (Comparative Politics is the study of the formas of political organisations their properties, correction variations and modes of change)

## 1.5 తులనాత్మక రాజకీయాల స్వభావం - పరిధి

తులనాత్మక రాజకీయాల స్వభాం, పరిధి గురించి అంచనా వేయడం అంత సులభమైన అంశం కాదు. ఎందుకంటే తులనాత్మక రాజకీయాలు అనేవి విస్తృతమైన అర్థం, విశ్లేషణ, స్వభావాలతో కూడుకొన్నట్టివి. తులనాత్మక రాజకీయాల అధ్యయనం వలన రాజకీయ వ్యవస్థ నిర్వహణకు సంబంధించిన ప్రక్రియ, వ్యవస్థలో తీసుకునే వివిధ విధానపరమైన నిర్ణయాలు, అధికార వినియోగం మొదలైన విషయాలు గురించి మంచి అవగాహన కలుగుతుంది. రాజ్యాంగపరమైన, రాజ్యాంగేతరమైన సంస్థల తీరుతెన్నులను ప్రభావితం చేసి, నియంత్రణ చేసే విషయంలో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో అనే విషయాల గురించి తులనాత్మక రాజకీయాలు తెలుపుతాయి. అట్లాగే రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఒకదానితో ఒకటి పోల్చుకుని తెలుసుకొనేందుకు తులనాత్మక రాజకీయాలు ఉపయోగకరంగా ఉంటాయి. అవి వివిధ రాజకీయ సంస్థలను అధ్యయనం చేయడమేగాకుండ, వాటికి ఇతర రాజ్యాంగేతర సంస్థలతో గల సంబంధాన్ని సూచిస్తాయి. రాజకీయ స్వేచ్ఛ, దేశ స్వాతంత్ర్యం, వ్యక్తుల యొక్క వాక్ స్వాతంత్ర్యం, మత హక్కులనే వాటి గురించే కాకుండా పౌరులకు గల విధుల పట్ల అవగాహనను పెంపొందించేందుకై తులనాత్మక రాజకీయాలు దోహదపడతాయి.

తులనాత్మక రాజకీయాలు నిత్య వినూత్నమైనవి. అవి ఒక విశిష్ట రాజకీయ ప్రక్రియ. రాజ్యవిధానం కొనసాగేంత కాలం వరకు అవి కొనసాగుతాయి. రాజ్యవ్యవస్థ నిర్వహణలో తులనాత్మక రాజకీయాలు అనేవి నిరంతరాయంగానూ, నిత్యనూతనంగానూ, విశ్వవ్యాప్తంగానూ కొనసాగే ప్రక్రియ. వాటిలో ప్రతి ఒక్క అంశాన్ని ప్రత్యేకంగా శ్రద్ధతో అధ్యయనం చేసి, తద్వారా ప్రయోజనకరమైన విధానాలను రూపొందించుకొనేందుకు వీలు ఉంటుంది. తులనాత్మక రాజకీయాలలో రాజకీయ చర్య (political action) అనేది విశిష్టస్థానాన్ని ఆక్రమిస్తుంది. అటువంటి విశిష్ట క్రియను వివిధ కోణాలలో, పద్ధతులలో అర్థాలను నిర్వచించడం జరుగుతుంది. మైఖేల్ ఓక్లాట్ ఉద్దేశ్యంలో రాజకీయ క్రియ అనేది మానవ సమాజంలో మానవుల సాముదాయక చర్యలకు సంబంధించింది. అందులో మానవులు పరస్పరం ఒకరితో ఒకరు మైత్రి బంధాన్ని పెంచుకొంటూ, సంభాషణలు, సర్దుబాటు సమన్వయం వంటి మంచి గుణాలతో తమ దైనందిన, వ్యక్తిగత, సామూహిక జీవనాన్ని కొనసాగిస్తుంటారు. మానవ సమాజంలో ఏర్పడిన మార్పులు, ఆ మార్పులకు అనుగుణంగానే అభివృద్ధి పథకాలను అమలు చేయడం వంటివి రాజకీయ ప్రక్రియలో భాగంగా ఉంటాయి. రాజకీయ మార్పులను(డేవిడ్ ఈస్టన్) వంటివారు "సమాచారం కొరకు అధికారయుతంగా విలువల కేటాయింపుగా" వర్ణించారు. శ్రీ హెర్బాల్ లాస్వెల్, రాబర్డ్ ఎ.ధార్ వంటి రచయితలు రాజకీయ ప్రక్రియను శక్తి (power) పరంగా ఉపయోగించడం జరుగుతుందని పేర్కొన్నారు. జాన్ బ్లాన్ డొల్డ్ ఈ ప్రక్రియను నిర్ణయాలు తీసుకోవడంలో వర్ణించాడు. పైన పేర్కొన్న నిర్వచనాలను పరిశీలించినచో రాజకీయ ప్రక్రియ గురించి సమిష్టిగా మాట్లాడుకోవడం జరుగుతున్నదని తెలుస్తుంది. మొత్తం మీద రాజకీయ ప్రక్రియ విషయంలో పండితుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని చెప్పవచ్చు. తులనాత్మక రాజకీయాల విషయ పరిధిలో క్రింది

అంశాలు ఉంటాయి.

## 1.5.1 రాజకీయ కార్యకలాపాలు

పౌరసమాజంలో విభిన్న సముదాయాల మధ్య ఏర్పడే భిన్నాభిప్రాయాల మధ్య సమన్వయం సాధించేందుకు అనుసరించే వాటిని రాజకీయ కార్యకలాపాలుగా రాజకీయ శాస్త్ర పండితులు భావించారు. రాజకీయ కార్యకలాపాలనేవి అంతిమంగా రాజ్యాధికారాన్ని శాంతియుత పద్ధతుల ద్వారా ఎవరు ఏ విధంగా చేజిక్కించుకుంటారో అనే విషయానికి సంబంధించినవై ఉంటాయి. అట్లాగే సముదాయాల మధ్య ఏర్పడే వివిధ వివాదాలను పరిష్కరించడంలోనూ, వివాదాల తీవ్రతను తగ్గించడంలోనూ అనుసరించే పద్ధతులను ఆమోదించే తీర్మానాలను రాజకీయ కార్యకలాపాలు సూచిస్తుంటాయి. పౌరసమాజంలో, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించబడే వ్యవహారాలలో రాజకీయపరమైన విబేధాలు తలెత్తుతాయి. ఎందుకంటే పౌరసమాజంలో ఎప్పుడూ రెండు వర్గాలు వ్యతిరేక దిశలో పని చేస్తుంటాయి. ఒక వర్గం విలువల ఆధారిత అంశాలను ఆచరణలో ఉంచేందుకు ప్రయత్నిస్తుంది. వేరొకవర్గం అధికారంలో కొనసాగుతూ అటువంటి విలువలను ఉద్దేశపూర్తికంగానో, యాదృచ్ఛికంగానో విస్మరించే ప్రయత్నం చేస్తుంది. అటువంటి సమయంలో రెండు వర్గాల మధ్య ఘర్షణ లేదా అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అటువంటి ఘర్షణ లేదా అభిప్రాయబేధాలను సర్దుబాటు చేసి, సమన్వయపరచి, సమస్యలను పరిష్కరించడంలో రాజకీయ కార్యకలాపాలు ప్రముఖపాత్రను పోషిస్తాయి. రాజకీయ కార్యకలాపాలను సరియైన దిశలో నిర్వహించడం ద్వారా వ్యవస్థలో ఏర్పడే అస్థిరతను నివారించే వీలుంటుంది. రాజకీయ కార్యకలాపాలకు అవకాశంలోని దేశంలో అంతర్యుద్ధం, లేదా తిరుగుబాటు వంటి ఆందోళనకరమైన పరిణామాలు ఏర్పడి ప్రజల భద్రతకు రాజ్య సుస్థిరతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉంది. దాంతో ఆ దేశం ఆశించిన స్థాయిలో అభివృద్ధిని సాధించకపోవచ్చు.

రాజకీయ కార్యకలాపాల ద్వారా సమాజంలో వ్యక్తులు నియమబద్ధమైన జీవనాన్ని గడిపే అవకాశం ఉంది. రాజకీయ కార్యకలాపాలు అనేవి కొన్ని విలువల ప్రాతిపదికపై నిర్వహించబడుటచే వ్యక్తులు ఆ విలువకు లోబడి వ్యవహరిస్తూ, లక్ష్యాలను సాధించేందుకు ప్రయత్నిస్తారు. రాజకీయ కార్యకలాపాలకు అవకాశం లేనిచో సమాజంలోని వివిధ వర్గాలు వారి స్వీయ ప్రయోజనాలను సాధించేందుకై అనేక డిమాండ్లతో అధికారవర్గాన్ని ఒత్తిడికి గురిచేసే అవకాశం ఉంది. అటువంటి ఒత్తిడులు ఏర్పడకుండా, ఎటువంటి డిమాండ్లనైనా సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనేందుకై రాజకీయ కార్యకలాపాలు దోహదపడతాయి. తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో పైన పేర్కొన్నట్లు రాజకీయ కార్యకలాపాలకు సంబంధించిన విషయాలన్నింటిని అధ్యయనం చేయడం జరుగుతుంది.

## 1.5.2 రాజకీయ ప్రక్రియ

తులనాత్మక రాజకీయాలు రాజకీయ ప్రక్రియకు సంబంధించిన అనేక విషయాలను పరిశీలిస్తాయి. రాజకీయ ప్రక్రియ అనేది రాజకీయ కార్యకలాపాల యొక్క పర్యవసానంగా (ఞశీఅంవనబవఅఎవ) భావించవచ్చు. రాజకీయ ప్రక్రియలో రాజ్యంలోని అనేక ఏజన్సీలు పాల్గొంటాయి. రాజకీయ ప్రక్రియ రాజకీయ శాస్త్రం యొక్క అధ్యయన పరిధిని విస్తృతిపరస్తుంది. అంతేగాకుండ ప్రభుత్వేతర సంస్థలు ప్రభుత్వ

విధాన రూపకల్పన ప్రక్రియలో ఏ విధంగా భాగస్వాములు అవుతాయో అనే విషయాన్ని తులనాత్మక రాజకీయాలు తెలుపుతాయి. –

ప్రభుత్వేతర సంస్థలు ప్రజాభిప్రాయాన్ని, ప్రభుత్వ విధానాలను ఎంతమేరకు ప్రభావితం చేస్తాయనే అంశాన్ని తులనాత్మక రాజకీయాల అధ్యయనం ద్వారా తెలుసుకోవచ్చు. అట్లాగే ప్రభుత్వంలోని వివిధ అంగాల కార్యకలాపాలకు, ప్రభుత్వేతర సంస్థల కార్యకలాపాలకు మధ్య ఉండే అంతర్గత సంబంధాలు ఏ విధంగా ఒకదానికొకటి ప్రభావితం చేస్తాయో అనే విషయాన్ని తులనాత్మక రాజకీయాలు తెలియజేస్తాయి.

రాజ్యంలోని వివిధ రాజకీయ, సామాజిక, ఆర్థిక సముదాయాలు ప్రభుత్వ అధికారాన్ని చేజిక్కించుకొనేందుకై వివిధ వ్యూహ, ప్రతివ్యూహాలను అనుసరిస్తుంటాయి. ఆ ప్రక్రియలో అంతిమంగా ఏదో ఒక వర్గం లేదా కొన్ని వర్గాలు లక్ష్యసాధనలో విజయం సాధిస్తాయి. ఆ సందర్భంలో ప్రభుత్వేతర సంస్థలు కూడ తమ వంతు నిర్మాణాత్మకమైన పాత్రను పోషిస్తాయి. అవి ప్రభుత్వం ఏర్పాటు, ప్రభుత్వ నిర్వహణలను పరోక్షంగా ప్రభావితం చేయగలుగుతాయి. పైన పేర్కొన్న అంశాలన్నీ రాజకీయ ప్రక్రియలో అంతర్భాగమవుతాయి.

తులనాత్మక రాజకీయాలను అధ్యయనం చేయడం అంటే ఒకవైపు "ప్రభుత్వ కార్యకలాపాల గురించి," వేరొకవైపు ప్రభుత్వంతో ప్రత్యక్ష సంబంధంలేని అనేక సంస్థల గురించి అధ్యయనం చేయడంగా కొందరు భావించారు. ఈ సందర్భంలో జూన్ బ్లాండిల్ వెల్లడించిన అభిప్రాయం గమనార్హమైనది. ఏ విధంగా విలువలురూపొందించబడి, కేటాయించ బడతాయో అనేది ప్రధాన అంశంగా భావించబడుతుంది. విలువల రూపకల్పన, పంపిణీ అనేది మూడు దశల ప్రక్రియతో కూడి ఉంటుంది. అవి (1) ఏ విధంగా విలువలు రూపొందించబడి ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడతాయి? (2) ఏ విధంగా ప్రభుత్వం ఆ విలువల పట్ల అవగాహన కలిగి ఉండి, ఆ విలువలను మొత్తం సమాజానికి వర్తింపజేసే విధంగా నిర్ణయాలు తీసుకుంటుంది? (3) ఏ విధంగా ఆ" విలువల ఆధారిత నిర్ణయాలు ప్రభుత్వంలో క్రిందిస్థాయి వరకు అమలు చేయబడతాయి?

Government is the machinery through which the values are allocated if necessary by using compulsion. What is therefore important is to examine the three stages of operation by which these values are allocated. Firstly we must see the way in which the values come to be formulated and government is made aware of them. Secondly, we must see how the machinery of government digests and transforms these values into decisions applicable of the whole community. Thirdly, we must see how these decisions come to be implemented down the level governmental command.

## 1.5.3 రాజకీయ శక్తి

తులనాత్మక రాజకీయాల విషయ పరిధిలొ మరొక అంశం రాజకీయ శక్తి అధ్యయనానికి సంబంధించినది. రాజకీయ శక్తి అనే పదం గురించి రాజకీయ శాస్త్ర విశ్లేషణలు విభిన్న నిర్వచనాలను ఇచ్చారు. ఎఫ్.ఏ. ఫ్రెడరిక్ ప్రకారం రాజకీయశక్తి అనేది ఒకరకమైన మానవ సముదాయం సామర్థ్యాన్ని సూచిస్తుంది. ఆర్.హెచ్. లూనీ ఉద్దేశ్యంలో రాజకీయశక్తి ఒక వ్యక్తి లేదా సముదాయానికి సంబంధించిన సామర్థ్యం. ఒక వ్యక్తి లేదా సముదాయం ఇతర వ్యక్తుల లేదా సముదాయాల కార్యకలాపాలను తనకు ఇష్టం

వచ్చిన రీతిలో ప్రభావితం గావించే సామర్థ్యంగా లూనీ భావించాడు. ఇక రాజకీయశక్తి అనేది వ్యక్తుల మధ్య ఉండే సంబంధబాంధవ్యాలకు సూచికగా ఉంటుంది. ఒక వ్యక్తి మరొక వ్యక్తి ప్రవర్తనను తన ఇష్టం వచ్చిన విధంగా ప్రభావితం చేయడాన్ని రాజకీయశక్తి అని శామ్యూల్ ఇ.ఫైనర్ పేర్కొన్నాడు.

రాజకీయశక్తి అనే భావన గురించి చర్చించడం ద్వారా తులనాత్మక రాజకీయాల పరిధి విస్తృతమవుతుంది. అంతేగాకుండ రాజకీయ శాస్త్ర అధ్యయనానికి ప్రాముఖ్యత లభించినట్లవుతుంది. ఏదైనా ఒక రాజ్యంలో రాజకీయ వ్యవహారాలను చక్కగా అధ్యయనం చేసేందుకు రాజకీయ శక్తి అనే భావన ఉత్తమ సాధనంగా పరిగణించబడుతున్నది. అయితే రాజకీయ కార్యకలాపాలను తెలుసుకొని ఆ రంగంలో ప్రథమ స్థానం చేరుకోవాలంటే పరిపాలన వర్గాన్ని గుర్తించాల్సి ఉంటుంది. అట్లాగే పాలకవర్గానికి పరోక్షంగా సహాయసహకారాలు అందించే పాలకేతర శక్తులను, వాటి శక్తి సామర్థ్యాలను అంచనా వేయడానికి తులనాత్మక రాజకీయాల అధ్యయనం దోహదపడుతుంది. ఈనాడు అనేక రాజ్యాలలో ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అమలులో ఉంది. ప్రాతినిధ్య ప్రజాస్వామ్య విధానంలో ఆసక్తి వర్గాలు పరోక్షంగా కీలకపాత్రను . నిర్వహిస్తాయి. తులనాత్మక రాజకీయాల అధ్యయనం రాజకీయశక్తి ఏ విధంగా అటు పాలకులను, ఇటు పాలితులను ప్రభావితం చేసి, నియంత్రణ చేస్తుందో అనే అంశానికి సంబంధించినది.

### 1.5.4. రాజ్యాంగ వాదం

తులనాత్మక రాజకీయాలు రాజ్యాంగ వాదానికి సంబంధించిన అనేక విషయాలను అధ్యయనం చేసేందుకు దోహదపడతాయి. రాజ్యాంగవాదం అనేది అనేక జాతీయ, అంతర్జాతీయ రాజకీయ సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకై అనేక విలువైన సూత్రాలను ప్రతిపాదిస్తుంది. రాజ్యాంగ విధానం శాసనాల ద్వారా రాజ్య వ్యవస్థను క్రమబద్ధం చేస్తుంది. నియంతృత్వ పాలనను నివారించి ప్రజల హక్కులను పరిరక్షిస్తుంది. ప్రభుత్వ కార్యాచరణ శైలిని సూచిస్తుంది. ఫ్రెడరిక్ మాటల్లో చెప్పాలంటే అధికార విభజన ద్వారా నాగరికతను సంతరించుకొన్న ప్రభుత్వనికి పరిధిని వివరించేదే రాజ్యాంగవాదం ఒక నిర్దిష్టమైన రాజకీయ ఏర్పాటును సూచిస్తుంది. రాజ్యాంగంలోని నియమ నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలను ఏ విధంగా నిర్వహించవచ్చునో అనే విషయాన్ని రాజ్యాంగవాదం పరిశీలిస్తుంది. అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలలోని రాజకీయ విధానాలను సంతులితంగా అధ్యయనం చేస్తుంది. ఉదాహరణకు పూర్వపు సోవియట్ రష్యా యొక్క రాజ్యాంగ విధానాన్ని, అట్లాగే చైనా రాజ్యాంగ విధానాన్ని వేర్వేరుగా అధ్యయనం చేసేందుకై తులనాత్మక రాజకీయాలు దోహదపడతాయి. రాజకీయ రంగంలో అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు ఏ విధంగా తమ ప్రజల స్థితిగతులను మెరుగుపరచుకొనేందుకు దోహదపడతాయో అనే విషయాన్ని తులనాత్మక రాజకీయాలు ఉద్బోధిస్తాయి. అట్లాగే ప్రజలు తమ ప్రాదేశిక సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తూనే, వారి హక్కులు, బాధ్యతల కొరకు విధంగా ఉద్యమాలు కొనసాగిస్తారో అనే అంశాన్ని తులనాత్మక రాజకీయాలు అధ్యయనం చేస్తాయి. ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు జరిగిన రాజ్యాంగవాదం అభివృద్ధిని గురించి అవి విశ్లేషిస్తాయి.

## 1.5. 5. రాజకీయ భాగస్వామ్యం

పౌరులందరూ రాజకీయ ప్రక్రియలో భాగస్వాములవుతారు. పౌరుల భాగస్వామ్యం అనేది రాజకీయ సంస్కృతిని నెలకొల్పిన సూత్రాలచే ప్రభావితమవుతుంది. రాజకీయ భాగస్వామ్యం ద్వారా ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాల రూపకల్పనలో కీలక ప్రమేయం ఉంటుంది. రాజకీయ భాగస్వామ్యం హేతుబద్ధమైనది, దానిలో కొన్ని వ్యక్తీకరణలు వివిధ స్థాయిలలో జరుగుతాయి. ఆ వ్యక్తీకరణలు ఆర్థిక, మానసిక, భౌతిక లేక వాస్తవ అంశాలచే ప్రభావితమవుతాయి. రాజకీయ భాగస్వామ్యంలో కొన్ని ఆమోదయోగ్యమైనవికాగా మరికొన్ని ఆమోదయోగ్యం కానివి. అట్లాగే అది ఉన్నత స్థాయిలో గానీ, అల్పస్థాయిలో ఏర్పడవచ్చు. రాబర్ట్.ఎ.డాల్, ఉడ్వర్డ్, రోపర్, అగార్, ఆప్టిమ్, డూష్, ఎస్.ఎమ్.లిప్సెట్ డి.లెర్నర్ వంటి ఆధునిక రచయితలు రాజకీయ భాగస్వామ్యం అనేది తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో కీలకస్థానం ఆక్రమిస్తుందని పేర్కొన్నారు. వారి దృష్టిలో రాజకీయ భాగస్వామ్యం శీర్షికలో రాజకీయ విధానాలను అనుసరించడంలో ఎవరు చురుకైన పాత్రను పోషిస్తున్నారు. భాగస్వామ్యం వహించని వారి శాతమెంత? రాజకీయ ఆసక్తి లేకపోవడం లేదా ఉదాసీనతలకు కారణాలు ఏవి? రాజకీయ ప్రతిఫలాత్మక భావం (Sense of political efficacy) ఏ విధంగా అంచనా వేయబడుతుంది? అనే అనేక విషయాలను అధ్యయనం చేయడం జరుగుతుంది.

రాజకీయ భాగస్వామ్యానికి సంబంధించిన అనేక సిద్ధాంతాల పరిశీలన తులనాత్మక రాజకీయాలు పరిధిలోకి వస్తాయి. 9 సిద్ధాంతాలలో (1) సాంప్రదాయక ప్రజాస్వామ్యం సిద్ధాంతాలకు ప్రాముఖ్యత ఉంటుంది. అంతేగాకుండ రాజకీయ ఆ భాగస్వామ్యం రూపాలలో ఒకటైన సమీకరించబడిన, స్వయం ప్రతిపత్తి భాగస్వామ్యాల గురించి తులనాత్మక రాజకీయాలు అధ్యయనం చేస్తాయి. వివిధ ప్రజాస్వామ్య రాజ్యాలలో రాజకీయ భాగస్వామ్యం తీరుతెన్నుల గురించి తులనాత్మక రాజకీయాలు శీర్షిక కింద అధ్యయనం మార్గాన్ని ఎంచుకోవచ్చు.

## 1.5.6. రాజకీయ ప్రసారం

కార్ల్ డ్యూష్ వంటి ఆధునిక రచయితలు తులనాత్మక రాజకీయాల విశ్లేషణలో రాజకీయ ప్రసారం (Political Communication) ను ప్రధాన అంశంగా గుర్తించారు. రాజకీయ ప్రసారం అనేది ఒక నిరంతర ప్రక్రియ. ప్రభుత్వ లక్ష్యాలను, ప్రభుత్వ కార్యక్రమాలకు మధ్య గల సంబంధాన్ని విశ్లేషించి, వివరించారు. రాజకీయ ప్రసారంకు సంబంధించిన ప్రాధమిక భావనలను తులనాత్మక రాజకీయాలు అధ్యయనం చేస్తాయి. రాజకీయ ప్రసార భావనలో గల వివిధ రకాలను స్పష్టంగా తెలుసుకోవాల్సి ఉంటుంది. రాజకీయ సమాచారం అనేది రాజకీయ వ్యవస్థలో "సంఘటనల మధ్య నమూనాలను అనుసరించిన పంపిణీ అనీ, నమూనాలకు అనుగుణంగా రూపొందిన సంబంధంగా డ్యూష్ భావించాడు. రాజకీయ సమాచారంలో (1) ప్రసారానికి సబంధించిన ప్రాధమిక భావనలు (2) విభిన్నమైన సరఫరాల ప్రక్రియలకు సంబంధించిన (3) ఫలితాలకు సంబంధించిన భావనలు ఉంటాయి. రాజకీయ ప్రసార పరిమాణీకరణ గురించి తులనాత్మక రాజకీయాలు అధ్యయనం చేస్తాయి.

## 1.5.7. లౌకికీకరణ (Secestorspoon)

ఆధునిక రాజనీతిశాస్త్రవేత్తలు లౌకికతత్వాన్ని నూతన కోణం నుంచి విశ్లేషించారు. ఆల్మండ్ పోవెల్, గేబ్రియల్ ఆల్మండ్ వంటి రచయితలు లౌకికీకరణ అనే సాధనం ద్వారా రాజకీయ, పాలనా వ్యవస్థల నిర్మాణ నిర్వహణలలో ఎదురయ్యే ఆటంకాలను అధిగమంచవచ్చునని వారు పేర్కొన్నారు. లౌకికీకరణ ద్వారా సమాజంలోని రాజకీయ ప్రక్రియలో బేరసారాలు అనుగుణ్యతల గురించి, రాజకీయ పార్టీలు ప్రభావవర్గాలు మొదలైన అంశాలను అధ్యయనం చేయవచ్చునని వారు భావించారు. లౌకికీకరణ అనేది పురాతన భావన అయినప్పటికీ ఆధునిక కాలంలో ఆ భావనకు విశేషమైన ప్రాచుర్యాన్ని సంతరించుకొంది. లౌకికతత్వం మత విషయాలతో భిన్నమైన మతాతీత ఆధ్యాత్మికేతర భావనగా పరిగణించబడుతుంది. లౌకిక భావన భౌతికవాదాన్ని భౌతిక సాధనాల ద్వారా మానవ ప్రగతిని సాధించాలనే వాదనకు అనుగుణమైంది. లౌకిక రాజ్యం అంటే వ్యక్తికి, సమాజానికి మతస్వేచ్ఛను ప్రసాదించే రాజ్యం. మతం ఆధారంగా ఏ పౌరుని పట్ల విచక్షణ చూపని, ఏ మతాన్ని ప్రత్యేకంగా ఆచరించని రాజ్యంగా డి.ఇ.స్మిత్ నిర్వచించాడు. రాజకీయ అభివృద్ధి ప్రక్రియలో లౌకికతత్వం ఒక కీలక కారకంగా అతడు భావించాడు. తులనాత్మక రాజకీయాలలో లౌకికీకరణను రాజకీయ ప్రక్రియలో హేతుబద్ధతను పెంపొందించే భావనగా పరిగణించడం జరుగుతుంది. రాజకీయ అభివృద్ధి కారకాలలో లౌకికీరణ ఒకటిగా ఆధునిక రాజకీయ రచయితలు భావించారు. గేబ్రియల్ ఆల్మండ్ వంటి రచయితలు రాజకీయ అభివృద్ధి ప్రక్రియలో ఉప వ్యవస్థ, స్వయం ప్రతిపత్తి, లౌకికతత్వం అనే మూడు ప్రధాన కారకాలు ఉంటాయని పేర్కొన్నాడు. స్వయం ప్రతిపత్తిగల రాజకీయ వ్యవస్థలో లౌకికతత్వం అత్యున్నతస్థాయిలోఉంటుందని వారు వాదించారు.

తులనాత్మక రాజకీయాల విశ్లేషకులు సాంస్కృతిక లౌకికీకరణ అనే నూతన భావనను పెంపొందించారు. రాజకీయ వ్యవహారాలలో అనుభవైక, ఆచరణాత్మక దృక్పథం ప్రభావం చేత సాంస్కృతిక లౌకికీకరణకు అవకాశం ఏర్పడిందని వారు భావించారు. విభిన్నీకరణ దృక్పథం నుంచి ప్రత్యేకీకరణ దృక్పథానికి మారడం అనేది సాంస్కృతిక లౌకికీకరణలోని ప్రధాన అంశంగా వారు గుర్తించారు. ప్రజల రాజకీయ దృక్పథంలో గణనీయమైన మార్పుల ఫలితంగా వారి వైఖరిలో మార్పులు జరిగి సాంస్కృతిక లౌకికీకరణ వైపు వారు మొగ్గుచూపుతారని వారు వివరించారు. తులనాత్మక రాజకీయాలు రాజకీయ, సామాజిక వ్యవస్థల మధ్య గల పరస్పర సంబంధాన్ని గుర్తించిఆ వ్యవస్థల పై లౌకికీకరణ ప్రభావాన్ని విశ్లేషించి, వాటిలోని లౌకిక, అలౌకిక అంశాలను గుర్తించేందుకు దోహదపడతాయని వారు ఉద్ఘాటించారు.

## 1.5.8. రాజకీయాభివృద్ధి

తులనాత్మక రాజకీయాలు రాజకీయ అభివృద్ధి భావన గురించి అధ్యయనం చేస్తాయి. ఆల్మండ్, పోవెల్ల దృష్టిలో రాజకీయాభివృద్ధి అనేది నాలుగు అంశాలకు సంబంధించినది. అవి (1) రాజ్య నిర్మాణం (2) జాతి నిర్మాణం (3)రాజకీయ భాగస్వామ్యం (4) సంక్షేమం, పంపిణీ. అట్లాగే వారు రాజకీయాభివృద్ధికి సంబంధించిన సమస్యలను నిర్మాణ, నిర్వహణ పరమైన (structural and managerial) దృక్పథాల నుంచి పరిశీలించారు. రాజకీయాభివృద్ధికి సంబంధించిన ఐదు ప్రధాన అంశాలను వారు ప్రస్తావించారు. అవి (1)

రాజకీయ వ్యవస్థ ఎదుర్కొనే సమస్యల స్వభావం (2) వ్యవస్థాపరమైన వనరులు (3) విదేశ సామ్యవాద వ్యవస్థా ప్రభావం (4) వ్యవస్థాపరమైన నిర్వహణ పద్ధతులు (5) రాజనీతి శ్రేష్టుల ప్రతిస్పందన (Response of the political elitieo).

తులనాత్మక రాజకీయాలు రాజకీయాభివృద్ధిని రెండు నమూనాల సహాయంతో అధ్యయనం చేస్తాయి. అవి (1)కాంటిమమ్ (Contimum model) (2) స్థాయిల నమూనా (Stage model). మొదటి నమూనాలో స్థూల జాతీయోత్పత్తి, తలసరి ఆదాయం, పారిశ్రామికాభివృద్ధి, రాజకీయ పార్టీల్ల అభివృద్ధి, ఉద్యమ సంఘాల అభివృద్ధిని కొలవడం జరుగుతుంది. కాంటిమమ్ నమూనా గురించి లూసియన్ వివరించాడు. రెండవదైన స్థాయిల నమూనాలో వివిధ రకాలైన సాంప్రదాయాలు ఏఏ స్థాయిలలో అభివృద్ధికి దోహదపడినాయో అనే అంశాన్ని విశ్లేషించడం జరుగుతుంది. మొదటి స్థాయి లేదా సాంప్రదాయక స్థాయిలో వ్యవసాయ సంబంధమైన, గ్రామీణ ఆధారిత మార్పులను పేర్కొనబడతాయి. ఇక రెండవ స్థాయిలో జాతీయస్థాయిలో పారిశ్రామికీకరణ ఏ విధంగా ఏర్పడి, కొనసాగుతుందనే విషయం పరిశీలించబడుతుంది. మూడవ స్థాయిలో మొత్తం సమాజంలో పారిశ్రామికీకరణ ఏ విధంగా సంభవించింది, గ్రామీణ జీవన పరిస్థితులలో మార్పులు సంభవించి పట్టణ జీవన విధానానికి దారితీస్తాయనే విషయం పరిశీలించబడుతుంది.

### 1.7 9. పౌర సంస్కృతి

రాజకీయ సంస్కృతి వలె పౌరసంస్కృతి కూడ అతిముఖ్యమైనది. పౌరసంస్కృతి అనేది మిశ్రమమైన సంస్కృతిగా పరిగణించబడింది. తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో పౌరసంస్కృతి కూడా ప్రధాన అంశంగా చేరింది. పౌర సంస్కృతి అభివృద్ధి చెందుతున్న సమాజాలలో కంటే అభివృద్ధి చెందిన సమాజాలలో అధికంగా ఉంటుంది. ఉదాహరణకు భారతదేశంలో కంటే అమెరికాలో పౌరసంస్కృతి హెచ్చుగా ఉంటుంది. అమెరికాలో ప్రజలు రాజకీయాలలో పాల్గొనేందుకు శ్రద్ధాసక్తులను ప్రదర్శిస్తారు. అమెరికా రాజకీయ వ్యవస్థలో పాల్గొనడాన్ని వారు గర్వంగా చెప్పుకుంటారు. అమెరికాలో భిన్న సంస్కృతులు, తెగలు గల ప్రజలు జీవిస్తుంటారు. వారి సమస్యలు కూడా వైవిధ్యంతో కూడుకుని ఉంటయి. అయితే వారి సమాజం ఉదార వైఖరులతో కూడినటువంటిది. అక్షరాస్యత శాతం అధికంగా ఉండడం, జాతీయ, తలసరి ఆదాయాలు, జీవన ప్రమాణ స్థాయిలో ఉన్నత స్థాయిలో ఉండటం, పట్టణీకరణ వంటి అంశాల ప్రభావం అమెరికన్ పౌరులపై విశేషంగా ఉంది.

అమెరికాతో పోల్చుకుంటే భారతదేశం వంటి వర్ధమాన దేశాలలో ఇటీవలి కాలం వరకు "పౌరసంస్కృతి" రాజకీయ అభివృద్ధికి, రాజకీయ ఆధునికీకరణకు ప్రోత్సాహకరంగా లేదు. భారతీయులలో ఎక్కువమందికి కుల, మతపరమైన పట్టింపులు, మూఢవిశ్వాసాల ప్రభావం అధికంగా ఉంది. కులతత్త్వం, ప్రాంతీయ భాషాతత్వాలు, ప్రాంతీయ అసమానతలు వంటివి వారి అభివృద్ధికి ఆటంకాలుగా ఉంటున్నాయి. పౌరసంస్కృతికి సంబంధించి పైన పేర్కొన్న అంశాలన్నీ తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో అంతర్భాగాలయినాయి.

### 1.7.10. రాజకీయ సామాజికీకరణ

ఇటీవలి కాలంలో తులనాత్మక రాజకీయాల అధ్యయనం రాజకీయ సామాజికీకరణ అనేది ప్రధాన

అంశంగా పరిగణించబడింది. తులనాత్మక రాజకీయాలు రాజకీయ సామాజికీకరణ అర్థం, లక్షణాలు, లక్ష్యాలు, పుట్టుక, అభివృద్ధి, రకాలు, ఏజంట్లు వంటి అంశాలను అధ్యయనం చేస్తాయి. రాజకీయ సామాజికీకరణ గురించి డేవిడ్ ఈస్టన్, డెన్నిస్, ఆస్టిన్ గెన్నె, ఎలాన్ ఆర్.బాల్, ఎస్.భట్నాగర్ వంటి ఆధునిక రచయితలు వివరించారు."రాజ్య వ్యవస్థ పట్ల ప్రజలకు విశ్వాసాన్ని పెంపొందించే ప్రక్రియను రాజకీయ సామాజికీకరణగా వారు భావించారు. రాజకీయ వ్యవస్థల గురించి వ్యక్తులు తెలుసుకొనే ప్రక్రియయే రాజకీయ సామాజికీకరణ అని వారు పేర్కొన్నారు. రాజకీయ సామాజికీకరణ ద్వారా వ్యక్తులు రాజకీయ విధులను ఏ విధంగా నిర్వర్తించి, రాజకీయ అభివృద్ధిని సాధించవచ్చో అనే విషయాన్ని అవగాహన చేసుకొంటారు. తద్వారా రాజ్యవ్యవస్థ పట్ల నమ్మకాన్ని పెంపొందించుకొంటారు.. రాజకీయ ప్రవృత్తులు, దృక్పథాలు, విలువల విషయంలో నిరంతరం ప్రభావితులవుతారు. "రాజకీయ సంస్కృతిని " ఒక తరం నుంచి మరొక తరానికి సంక్రమింప జేస్తారు. తరాల మధ్య అవిచ్ఛిన్నత, సంస్కృతి పట్ల విశ్వాసాన్ని ధృడం చేసుకోవడం అనే లక్షణాలను అలవాటు చేసుకొంటారు. ఈ విధంగా రాజకీయ వ్యవస్థ నిర్వహణపరమైన సూత్రాలను, ప్రవర్తనను అధ్యయనం చేయడంలో రాజకీయ సామాజికీకరణ కీలకపాత్ర వహిస్తుంది.

### 1.7.11. ఎన్నికల ప్రక్రియ

తులనాత్మక రాజకీయాలలో ఎన్నికలు – ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అనేక అంశాలు ప్రస్తావించబడతాయి. ఆధునిక ప్రజాస్వామ్య రాజ్యాలలో ఎన్నికలనేవి సర్వసాధారణ అంశమయినాయి. ఎన్నికల ద్వారానే వయోజన పౌరులు .రాజకీయ పార్టీల, ప్రభుత్వ యంత్రాంగం విధానాలకు మద్దతునిచ్చేందుకు లేదా మద్దతును ఉపసంహరించి ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని నిర్మించేందుకు అవకాశం ఉంటుంది. పౌరులు రాజకీయ వ్యవహారాలలో ముఖ్యంగా ప్రభుత్వ నిర్మాణ, నిర్వహణలకు సంబంధించిన విషయాలలో భాగస్వాములయ్యేందుకు ఎన్నికల ప్రక్రియ దోహద పడుతుంది. అట్లాగే పౌరులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ, పాలనా వ్యవస్థలపై నియంత్రణ చెలాయించేందుకు ఎన్నికలు దోహదపడతాయి. ప్రజాభిప్రాయ నిర్మాణం, వ్యక్తీకరణలకు ఎన్నికలకు మించిన మహత్తర సాధనం మరొకటి లేదు.

తులనాత్మక రాజకీయాలు ఎన్నికల యందలి రకాలు, ఓటింగ్ పద్ధతుల గురించి అధ్యయనం చేస్తాయి. ఎన్నికలు ప్రత్యక్ష ఎన్నికలనీ, పరోక్ష ఎన్నికలని రెండు రకాలుగా ఉంటాయి. అట్లాగే ఓటింగ్ పద్ధతులు బహిరంగ / రహస్య ఓటింగ్ పద్ధతి, తపాలా ద్వారా పద్ధతి (Postal ballot system), బహుళ ఓటింగ్ (plural voting system) అని ప్రధానంగా మూడు రకాలుగా ఉంటాయి. ఈనాడు ప్రజాస్వామిక దేశాలలో సార్వజనన వయోజన ఓటుహక్కు పౌరులందరికీ కొన్ని పరిమితులకు లోబడి ఇవ్వబడింది. ఇంగ్లాండ్లో ఈ పద్ధతి మొదట ప్రారంభమై, ప్రచారంలోకి వచ్చి ప్రపంచ వ్యాప్తంగా విస్తరించింది. అయితే మహిళలకు ఎన్నో కాబ్దాలుగా పురుషులతో సమానంగా ఓటుహక్కుతో, సహా ఇతర రాజకీయ హక్కులు గానీ ఇవ్వబడలేదు. 1918లో ఇంగ్లండులో, 1920లో అమెరికాలో మహిళలకు ఓటుహక్కు ప్రసాదించబడితే, స్విట్జర్లాండ్ మహిళలు ఆ హక్కును 1950లో మాత్రమే పొందారు. ఇక కువైట్ వంటి అరబ్ రాజ్యాలలో 21వ శతాబ్దం ప్రారంభంలో మాత్రమే మహిళలకు ఓటుహక్కును ప్రసాదించడం జరిగింది.

తులనాత్మక రాజకీయాలలో వివిధ నియోజకవర్గ పద్దతుల గురించి తెలియజేస్తాయి. నియోజకవర్గాలు ఏకసభ్య నియోజకవర్గాలు అనీ, బహుసభ్య నియోజకవర్గాలు అని రెండు రకాలుగా ఉంటాయి. అట్లాగే ఓటుహక్కును నిర్బంధంగా అమలులో ఉంచాలనే విషయాలో భిన్నాభిప్రాయాలున్నాయనే విషయాన్ని తులనాత్మక రాజకీయాల అధ్యయనం ద్వారా వెల్లడవుతుంది. బెల్జియం, స్పెయిన్, నెదర్లాండ్స్ వంటి రాజ్యాలలో నిర్బంధ ఓటింగ్ విధానం. అమలులో ఉంటే భారతదేశం, అమెరికా, ఇంగ్లండ్ వంటి రాజ్యాలలో 'స్వచ్ఛంద ఓటు పద్ధతి అమలులో ఉంది. మొత్తం మీద ఆధునిక ప్రజాస్వామ్య రాజ్యాలలో ఎన్నికలనేవి ప్రజాభీష్టాన్ని ప్రతిబింబిస్తాయి. పరిపాలకుల చర్యలకు చట్టబద్ధతను కల్పిస్తాయి. పైన పేర్కొన్న అంశాలన్నీ తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో అంతర్భాగంగా ఉంటాయి.

## 1.8 తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి కారణాలు

ఆ తులనాత్మక రాజకీయాల అధ్యయనం రెండో ప్రపంచ యుద్ధం తరువాత నుంచి ప్రాచుర్యంలోకి వచ్చింది. డేవిడ్ ఈస్టన్, ఆల్మండ్ పోవెల్, ఆప్టర్, ఎడ్వర్డ్ షిల్స్, రాబర్ట్ ఎ డాల్, లూసియన్ పై వంటి రచయితలు తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి, అధ్యయన వికాసానికి విశేషమైన కృషి చేశారు. క్రింద పేర్కొన్న అంశాలు లేక కారణాలు తులనాత్మక అధ్యయనానికి దోహదపడినాయి.

### 1.8.1 పశ్చిమేతర సమాజాల పట్ల ఆసక్తి :

మొదటి ప్రపంచ యుద్ధానికి పూర్వం రాజనీతి శాస్త్రవేత్తలు యూరోపియన్ రాజకీయ సంస్థలను నమూనాలుగా స్వీకరించి అధ్యయనాన్ని కొనసాగించారు. పశ్చిమేతర సమాజాల లోని రాజకీయ వ్యవస్థల వికాసం, వాటిని ప్రభావితం చేసే అంశాలుబీ సంప్రదాయాలు, మతం, కుల, తెగలు వంటివి ఏ విధంగా రాజకీయ ప్రక్రియలో చోటచేసుకున్నాయో అనే విషయాన్ని పరిశీలించేందుకై ఆధునిక రాజనీతి విశ్లేషకులు ఆసక్తిని ప్రదర్శించారు. మెరియమ్ గాస్పెల్ / కాట్లిన్, లాస్వెల్ వంటివారు అటువంటి కోవకు చెందిన వారిలో ముఖ్యులు.

### 1.8.2 ప్రవర్తనావాద ప్రభావం :

తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి దోహదపడిన అంశాలలో ప్రదర్శనావాదానికి అగ్రస్థానం ఉ ంటుంది. (గ్రాహం వాలాస్) ఈ సందర్భంలో రాజకీయ వ్యవస్థలోని వివిధ వర్గాలకు చెందిన ప్రజల ప్రవర్తనను క్రమబద్ధంగా అధ్యయనం చేసేందుకై "మనోవైజ్ఞానిక దృక్పథాన్ని" ప్రతిపాదించాడు. రాజకీయాల్లో మానవుల స్వభావం అనే అంశంపై అతడు రచించిన గ్రంథం అనేకమంది విమర్శకుల దృష్టిని విశేషంగా ఆకర్షించింది.

### 1.8.3 సంస్కృతి దృక్పథం

తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి దోహదపడిన అంశాలలో సంస్కృతి దృక్పథం కూడ ఉంది. ఆల్మండ్, ఈస్టన్ వంటి ఆధునిక రాజకీయ విశ్లేషకులు తులనాత్మక రాజకీయాలలో 'రాజకీయ సంస్కృతి' అనే శీర్షికను అదనంగా చేర్చారు. దాంతో వారు రాజకీయ సామాజికీకరణ (Political Socialization), €<óŠT"¿£Ôá (Modernity), సంప్రదాయం (Tradition) మొదలైన అంశాలు ఏ విధంగా రాజకీయ వ్యవస్థల

పనితీరును ప్రభావితం చేసే అంశాలను వారి పరిశీలించారు. ఒక దేశం రాజకీయ సంస్కృతి అనేది ఆ దేశపు పౌరులు ఏ విధంగా రాజకీయ ప్రక్రియలో చైతన్యంగా పాల్గొంటారో అనే విషయంపై ఆధారపడి ఉంటుందని వారు వాదించారు.

## 1.8.4. సామాజిక దృక్కోణాలు

చేసే లక్ష్యంతో తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి 'రాజకీయ సమాజ శాస్త్ర దృక్కోణం కూడ ఒక కారణంగా పేర్కొనవచ్చు. తులనాత్మక రాజకీయాలకు, సామాజిక పరిణామాలకు మధ్య గల సన్నిహిత సంబంధాన్ని అధ్యయనం రాజకీయాలు తులనాత్మక రాజకీయాలు గొప్ప సాధనంగా రాజకీయ విశ్లేషకులు భావించారు. తులనాత్మక వ్యక్తుల 'సామాజిక హెూదా, సంఖ్యాబలం, కులం, వర్గం, జాతి, ఉపజాతి, తెగలకు సంబంధించిన వాటిని అధ్యయనం చేస్తాయి.

## 1.8.5. రాజకీయ భావజాలం

జేమ్స్ బ్రైస్, ఎర్నెస్ట్, బార్కర్, హెరాల్డ్ లాస్కీ, కార్ల్ ఫ్రెడెరిక్, హెర్మన్ ఫైనర్ వంటి సాంప్రదాయక రాజకీయ శాస్త్ర రచయితలు వివిధ రాజకీయ భావనలపై తమ అభిప్రాయాలను వివరించారు. వాటిలో ఉదారవాదం, సామ్యవాదం, నియంతృత్వం, ప్రజాస్వామ్యం, సంపూర్ణాధికారవాదం) వంటివి ఉన్నాయి. తులనాత్మక రాజకీయాల విశ్లేషణలో అవి కూడ అంతర్భాగమైనాయి. 1990 దశకం ప్రథమార్థంలో కమ్యూనిస్ట్ వ్యవస్థ పతనమైన తరుణంలో ఆదర్శాల అంతర్ధానం (జుఅఎ శీట ఱఎవశీశ్రీశీస్త్రఎ) అనే సిద్ధాంతాన్ని పుగుయామా వంటి రచయితలు కొత్తగా ప్రతిపాదించారు. వర్తమాన కాలంలో 2. స్వేచ్ఛా ధోరణి వంటివి ప్రపంచీకరణకు తారకమంత్రంగా పనిచేస్తున్నాయి. తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి అంశాలు కూడ కారణమైనాయి.

## 1.8.6 సంస్థాగత అంశాలు

సంస్థాగత అంశాలు కూడ తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి దోహదపడినాయి. జేమ్స్ బ్రైస్, బార్కస్, ఫైనర్, మన్రో, మహాజన్, ఎ.సి.కపూర్ వంటి వారు రాజ్యాంగాలను విశ్లేషించారు. వివిధ రాజ్యాలలోని రాజ్యాంగాలను తులనాత్మకంగా అధ్యయనం గావించారు. అటువంటి సంస్థాగత అధ్యయనం క్రమేణా నిర్వహణ దృక్పథ అధ్యయనంగా తరువాత కాలంలో రూపొందింది.

## 1.8.7. నిర్మితులు - విధుల వాదం

రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న రాజకీయ ఆర్థిక, సామాజిక పరిస్థితులు కూడ తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి కారణమైనాయి. ఈ సందర్భంలో నిర్మితులు. విదుల వాదం అనేది కొత్తగా ప్రతిపాదించబడింది. ఒక సంస్థ తన విధులను ఏ విధంగా నిర్వహిస్తుందో అనే అంశాన్ని ఆ సంస్థ నిర్మాణం పరిశీలన ద్వారా అధ్యయనం చేయడం జరుగుతుంది. ప్రతీ రాజకీయ సమాజంలో, సంస్థలు కొన్ని విధులను నిర్వహిస్తాయి. ఆ సంస్థల నిర్మితులు, మౌలిక నిర్మాణం ఒక క్రమపద్ధతిలో ఉంటాయి. వాటి నిర్మాణాన్ని, విధులను పరిశీలించడం అనేది తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి కారణంగా కొందరు

రచయితలు పేర్కొన్నారు.

## 1.9 సారాంశం

పైన పేర్కొన్న అంశాలను బట్టి తులనాత్మక రాజకీయాల అధ్యయనం ఎన్నో చారిత్రక సామాజిక, రాజకీయ సంఘటనల సమాహారంగా వర్ణించవచ్చు. దాని అధ్యయనం ప్రాచీన గ్రీకు నగర రాజ్యాలతో ప్రారంభమై, 1960 దశకం తరువాత నుంచి నేటి ఆధునిక దశకు చేరుకుంది. ఎంతో శాస్త్రీయ వైఖరులను సంతరించుకొంది. ప్రారంభంలో సిద్ధాంతం, ఆదర్శాలు, విలువలు, సంస్థలు, రాజ్యాంగం, చట్టం వంటి సాంప్రదాయక అంశాలతో మొదలై, క్రమేణా వాటిని అధిగమించి, ఆధునిక కాలంలో ప్రవర్తనా వాదం ప్రభావంతో అంతర్ అధ్యయన దృక్పథాన్ని కలిగి ఉంటూ, అనుభవపూర్వక అధ్యయనంగా రూపాంతరం చెందింది. వివిధ రాజకీయ వ్యవస్థల మధ్య సామ్యం, వ్యత్యాసాలను పరిశీలించే అధ్యయనంగా తులనాత్మక రాజకీయాలు పరిగణించబడినాయి. రాజకీయ వ్యవస్థల తీరుతెన్నులను విశేషంగా ప్రభావితం చేసే అధ్యయన అంశంగా తులనాత్మ రాజకీయాలు భావించబడినాయి.

## 1.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I.** ఈ క్రింది ప్రశ్నలకు 40 పంక్తులలో సమాధానాలు రాయండి

1. తులనాత్మక రాజకీయాల అర్థం, స్వభావం, పరిధిని వివరించండి.
2. తులనాత్మక రాజకీయాలు అంటే ఏమిటో పేర్కొని, తులనాత్మక రాజకీయాల లక్షణాలను పేర్కొనండి.
3. ఆధునిక రాజనీతి విశ్లేషణలో తులనాత్మక రాజకీయాల అధ్యయనం ప్రాముఖ్యతను వర్ణించండి.

**II.** ఈ క్రింది ప్రశ్నలకు 20 పంక్తులలో సమాధానాలు రాయండి

1. తులనాత్మక ప్రభుత్వం - తులనాత్మక రాజకీయాల మధ్య పోలికలు, వ్యత్యాసాలు
2. రాజకీయ సామాజికీకరణ
3. రాజ్యాంగవాదం

## 1.11 చదవదగిన పుస్తకాలు


1. David Fsaton : Systems Analysis of Political life.
2. Almond and Coleman J.J. : The Politics of the developing Areas.
3. Gabriel Almond and Powell Jr. : Comparative Politics today : A World View.
4. S.N. Ray : Modern Comparative Politics
5. Roy Macridis : Modern Political Systems
6. Allan and Ball : Modern Government and Political
7. S.F. Finer : Comparative Politics
8. David Apter and Havry Eckstein : Comparative Politics

# పాఠం - 2

# తులనాత్మక రాజకీయాల అధ్యయన వికాసం

**పాఠ్యాంశ విషయ క్రమం**

2.1 లక్ష్యాలు

2.2 పరిచయం

2.3 తులనాత్మక రాజకీయాల అధ్యయన ప్రారంభం

2.3.1 మాకియవెల్లీ, సాంస్కృతిక పునరుజ్జీవన యుగం

2.3.2 మాంటెస్క్యూ విజ్ఞతాయుగం

2.3.3 చారిత్రకతవాదం

2.4 లాంఛనప్రాయ - చట్టపరమైన అధ్యయనాలు

2.5 రాజకీయ పరిణామాత్మకవాదం

2.6 రాజకీయ సామాజిక శాస్త్రం ప్రారంభం

2.7 లాంచనేతర రాజకీయాలు

2.8 ఆధునిక ప్రజాస్వామ్యాలు

2.9 రాజ్యాంగ ప్రభుత్వం ప్రజాస్వామ్యం

2.10 తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో ఇటీవలి పరిణామాలు

2.11 పాశ్చాత్యేతర వ్యవస్థల ఆవిర్భావం

2.12 శాస్త్రీయ దృక్పథం ప్రాచుర్యం

2.13 నిర్మితి- విధులు విశ్లేషణ

2.14 ముగింపు

2.15 చదువదగిన పుస్తకాలు

2.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 2.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- తులనాత్మక రాజకీయాల అర్థం,
- అధ్యయన దృక్పథం,
- అధ్యయనంలో వచ్చిన పరిణామాలు బాగా విశదీకరించగలుగుతారు.

## 2.2 పరిచయం

తులనాత్మక రాజకీయ అధ్యయనానికి చిరకాల చరిత్ర ఉంది. దీని ప్రారంభం ఆరిస్టాటిల్తో మొదలైంది. అరిస్టాటిల్ రాజనీతి శాస్త్రానికి మూలపురుషుడే కాకుండా శాస్త్రీయ దృక్పథంతో తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి కూడా ప్రారంభకుడు అని ఘంటాపథంగా చెప్పవచ్చు. నేటి రాజకీయాధ్యయనాల్లో తలెత్తే అంశాలు, అధ్యయన పద్ధతులు మొదలైనవాటిని ఆయన అప్పుడే ప్రస్తావించారు. అరిస్టాటిల్ నుంచి స్ఫూర్తి పొందిన అనేక తత్వవేత్తలు–సిసిరో, పోలిబియస్, టాసిటస్, మాకియవెల్లీ, మాంటెస్క్యూ సాధారణ రాజకీయ వ్యవస్థల అధ్యయనం, వాటి వర్గీకరణ, రకాలు, వాటి అభివృద్ధి వాస్తవంలో, అవి ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించటం మొదలైనవాటిని వివిధ కాలాల్లో ప్రస్తావించారు. విశ్లేషించారు. సిద్ధాంతీకరించారుకూడా.

గ్రీకుల కాలం నుంచి 19వ శతాబ్దం వరకూ రకరకాల సిద్ధాంతాలు రాజనీతి అధ్యయనంలో వెలువడ్డాయి. వాటి వర్గీకరణ, సాధారణీకరణం, మార్పులు, చేర్పులు మొదలైనవెన్నో కాలానుగుణంగా ఏర్పడ్డాయి. ప్రారంభంలో 'అధికారాన్ని నిర్వహించేవారి సంఖ్యను బట్టి రాజరికం, కులీనపాలన, ప్రజాస్వామ్యం అని రాజకీయ వ్యవస్థలను వర్గీకరించటం జరిగింది. అయితే 19 వ శతాబ్దం నాటికి అనేక ఇతర అంశాలు కూడా చోటుచేసుకొని రాజకీయ వ్యవస్థల వర్గీకరణం విస్తృతంగా పెరిగిపోయింది.

కొంతమంది రచయితలు రాజకీయ వ్యవస్థాపనను పాశ్చాత్య, పాశ్చాత్యేతర అని రెండు రకాలుగా వర్గీకరించారు. మరికొందరు రాజ్యాంగబద్ధ, సంపూర్ణాధికార, సాంప్రదాయక, ఆధునిక లేదా పారిశ్రామిక, వ్యావసాయక వ్యవస్థలుగా వర్గీకరించారు.

కొంతమంది రచయితలు రాజకీయ వ్యవస్థలను మూడు రకాలుగా వర్గీకరించారు. మాక్స్‌వెబర్, ఉదాహరణకు అధికారం శాసనబద్ధీకరణ ప్రాతిపదికగా సాంప్రదాయిక, హేతుబద్ద, చట్టబద్ధ, జనాకర్షణ శక్తి వ్యవస్థలుగా వర్గీకరించారు. మార్క్సిస్టులు ప్రబల ఆర్థికవర్గం ప్రాతిపదికగా భూస్వామ్య, బూర్జువా, శ్రామికవర్గ వ్యవస్థలుగా వర్గీకరించారు. కోల్మాన్ పోటీ, పోటీరహిత, అధికారవాద వ్యవస్థలుగా విశ్లేషించారు. ప్రజాస్వామ్య, అధికారపరంపర (HIERARCHY), బేరసార వ్యవస్థలుగ వర్గీకరించారు. డేవిడ్ ఆప్టర్ ప్రభుత్వాలను నియంతృత్వ అల్పజన పరోక్ష ప్రాతినిధ్య, ప్రత్యక్ష ప్రాతినిధ్య పరంగా వర్గీకరించారు. ఆంగ్లో అమెరికన్ కాంటినెంటల్ యూరోపియన్ పారిశ్రామిక పూర్వ (Pre-industrial) సంపూర్ణాధికార వ్యవస్థలుగా గాబ్రియల్ ఆల్మండ్ రాజకీయ వ్యవస్థలను వర్గీకరించారు.

నూతనంగా ఆవిర్భవించిన రాజ్యాలను దృష్టిలో పెట్టుకొని ఎడ్వర్డ్ షిల్స్ మూడు రకాల వ్యవస్థలను వర్గీకరించాడు. అవి :

1. రాజకీయ ప్రజాస్వామ్యం,

2. నామమాత్ర ప్రజాస్వామ్యం,

3. ఆధునికీకరణ దశలో అల్పజన పాలన.

ఇన్ని రకాల వర్గీకరణలను వివిధ రచయితలు చేయటంతో మనకు ఒక అంశం స్పష్టంగా తెలుస్తుంది. అదేమిటంటే ఆధునిక సామాజిక సిద్ధాంతం వేగంగా అభివృద్ధి చెందటమే కాకుండా సామాజిక శాస్త్రాల అధ్యయనంలో అనేక అంశాలు నూతనంగా చోటుచేసుకొంటున్నాయి.

అయితే ఇటువంటి వర్గీకరణలు కొన్ని మౌలిక ప్రశ్నలకు దారి తీస్తున్నాయి. ఏ వర్గీకరణ మిగతా వాటికంటే మన -ప్రయోజనానికి ఎక్కువగా ఉపకరిస్తుంది ? అసలు వర్గీకరణల ప్రయోజనం ఏమిటి ? అటువంటి వర్గీకరణలు ఏప్రాతిపదిక పై రూపొందాయి. ఒక వర్గీకరణకు మరొక వర్గీకరణకు మధ్య మౌలిక వ్యత్యాసం ఏమిటి? ఏ వర్గీకరణ ఎక్కువ ప్రయోజనకరం. ఏది కాదు.

అదేవిధంగా ఒక రాజకీయ వ్యవస్థలో ఏవి ముఖ్యమైన విభాగాలు అనే ప్రశ్నకు కూడా సమాధానం చెప్పవలసి ఉంటుంది. ప్రారంభకాలంలో ఒక వ్యవస్థలో మౌలికంగా మూడుభాగాలుంటాయని భావించేవారం. అవి శాసన నిర్మాణ, కార్యనిర్వాహక, న్యాయసంబంధిత నిర్మితులు, కర్తవ్యాలు. తరవాత కాలంలో అనేక నూతన ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించి విశ్లేషణకోసం వినియోగించటం జరిగింది. ఉదాహరణకు, డేవిడ్ ఆప్టర్ రాజకీయవ్యవస్థను ప్రభుత్వం, రాజకీయ సమూహాలు, సామాజిక వర్గాల సమాహారంగా భావించాడు. ఇందులో భాగాన్ని మళ్ళీ అనేక ఉపవిభాగాలుగా విభజించి ఇవన్నీ ఆయా వ్యవస్థల రాజకీయాలలో అంతర్భాగాలుగా సూచించాడు.

ప్రభుత్వానికి ఒక నిర్మితి నిర్మాణం ఉంటుందని, దాని ఉనికి అయిదు నిర్మిత పూర్వపరిస్థితులపై ఆధారపడి టుందని చెప్పడం జరిగింది అవి–

1. ఆధికారికంగా నిర్ణయం తీసుకోవటం

2. జవాబుదారీ, సమ్మతి

3.నిర్బంధం – శిక్ష

4. వనరుల సేకరణ పంపిణీ

5. రాజకీయ భర్తీ, వివిధకర్తవ్యాలకు, కర్తవ్య నిర్ణయం (Role Assignment)

హెరాల్డ్ లాస్వెల్ రాజకీయ వ్యవస్థను ఏడు కర్తవ్య చలాంకాల ప్రాతిపదికపై వర్గీకరించారు. అవి :

1 తెలివితేటలు

3. సూచించటం (Prescription)

4. అధికారాన్ని ఉపయోగించటం (Invocation)

5. అనువర్తన (Application)

6. సమీక్ష

7. రద్దు చేయటం (Temination) out pats

డేవిడ్ ఈస్టన్ రాజకీయ వ్యవస్థలకు రెండు మౌలిక లక్ష్యాలు ఉంటాయని భావిస్తాడు. అవి ఉత్పాదకాలు/ (కోరికలు-మద్దతులు), ఉత్పాదితాలు (అధికారిక నిర్ణయాలు). ఆల్మండ్ ఉత్పాదకాలను, ఉత్పాదితాలను సంక్లిష్టమైన పద్ధతిలో కర్తవ్యపరంగా ఏడురకాలుగా వర్గీకరించాడు. నాలుగు కర్తవ్యాలను ఉత్పాదకాలుగా సూచించాడు. అవి: రాజకీయ సామాజికీకరణ, భర్తీ, ఆసక్తి వ్యక్తీకరణ, ఆసక్తి సమీకరణ, రాజకీయ ప్రకారం, ఉచితాలుగా మూడు కర్తవ్యాలను వర్గీకరించాడు. అవి : నియమాన్ని రూపొందించటం, నియమాన్ని వర్తింపచేయటం, నియమాన్ని వ్యాఖ్యానించటం.

పై చర్యను బట్టి రాజకీయ వ్యవస్థల వర్గీకరణలో అనేక అంశాలు చోటుచేసుకొన్నాయని స్పష్టంగా తెలుస్తుంది. అవి నిర్మితిపరంగాను కర్తవ్యాల పరంగాను ఉన్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని తులనాత్మక రాజకీయాలను మనం అధ్యయనం చేయవలసి ఉంటుంది. అందువల్ల తులనాత్మక రాజకీయాల అధ్యయనం అనుకున్నంత సులభంకాదు. ఈ అధ్యయనం చారిత్రకంగా ఏవిధంగా అభివృద్ధి చెందిందో ముందుగా మనం తెలుసుకోవాలి. తరువాత ప్రస్తుత స్థాయికి అది ఏ విధంగా చేరుకుందో వివరించాలి. అంతేకాకుండా సమకాలీన వ్యవస్థల్లో వివిధ ప్రజానీకాల ఆకాంక్షలు, ఆసక్తులు,నిర్మితుల మధ్య ఉన్న వ్యత్యాసాలను విశ్లేషించాలి.

## 2.3. తులనాత్మక రాజకీయాల అధ్యయన ప్రారంభం

తులనాత్మక రాజకీయాల అధ్యయనం నిజానికి ఎప్పటి నుంచి ప్రారంభమైందో ఏ ఏ కాలాలలో జరిగిందో నిర్ణయించటం కొద్దిగా కష్టతరమైనపనే. అయితే ఆధునిక కాలంలో దాని అధ్యయనం రాజకీయ వ్యవస్థలు సహజంగా ఏర్పడిన సంస్థలు కావని అవి మానవులు తమ ప్రయోజనాలకోసం రూపొందించుకొన్నారని వాటిని తమతమ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేశారన్న అవగాహన ప్రారంభంతో తులనాత్మక రాజకీయాల ఆధునిక అధ్యయనం ప్రారంభమైందని చెప్పవచ్చు. ప్రాచీన ఆధారాలను పక్కన పెట్టితే సాంస్కృతిక పునరుజ్జీవన 'యుగం రాజనీతి తత్త్వానికి ప్రాతినిధ్యం వహించిన మాకియవెల్లి నుంచి విజ్ఞతాయుగం కాలం నాటి మాంటెస్క్యూ రచనల్లో తులనాత్మక రాజకీయాల విశ్లేషణ కొంతవరకు చోటుచేసుకొన్నదని చెప్పవచ్చు.

### 2.3.1 మాకియవెల్లి - సాంస్కృతిక పునరుజ్జీవనయుగం

14 వ శతాబ్దం రాజనీతి తత్త్వ విచారణకు ఆధునికయుగంగా ప్రసిద్ధి చెందింది. సాంస్కృతిక పునరుజ్జీవనం, క్రైస్తవ మత సంస్కరణోద్యమం, జాతీయవాదం, నూతన సాధనాల అన్వేషణ, ఆర్థిక శక్తుల ఆవిర్భావం, మానవుడి దృష్టిని మతం నుంచి తన పరిసరాల వైపుకు మళ్ళించింది. పరమార్థిక ప్రయోజనాల నుంచి భౌతిక ప్రయోజనాలవైపు అతని ఆసక్తి మరలింది. తన పరిసరాలను అవసరాలను అవకాశాలను

శాస్త్రీయ హేతుబద్ధ అనుభవపూర్వక దృక్పధంతో అధ్యయనం చేయటం ప్రారంభించాడు.

ఈ సందర్భంలో మాకియవెల్లి రచనలు ప్రస్తావించదగ్గవి. పతనావస్థలో ఉన్న దేశాన్ని సమీకృతం చేసి ప్రబలజాతి రాజ్యంగా రూపొందించటంలో పాలకులు విలువల కంటే, ఆదర్శాలకంటే, వాస్తవాలకు ఆచరణకు ప్రాధాన్యమివ్వాలని మాకియవెల్లి "ప్రిన్స్"లో సూత్రీకరించాడు. రాజనీతి అధ్యయనం కేంద్ర లక్ష్యం అధికారాన్ని ఎట్లా సంపాదించుకోవాలి, నిలబెట్టుకోవాలి. విస్తృతంచెయ్యాలి అన్న విషయానికే మాకియవెల్లి అత్యధిక ప్రాధాన్యమిచ్చాడు. అలాగే "ఙఱంఽశీబతీంవం శీఅ ాఱఴవ" అనే మరో గ్రంథంలో అభివృద్ధి చెంది స్థిరపడిన రాజ్యంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలపడటానికి అవసరమైన పూర్వ పరిస్థితుల గురించి విస్తృతంగా చర్చించాడు. ఈవిధంగా ఆధునికయుగ ప్రారంభంలో' మాకియవెల్లి తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి ఒక శాస్త్రీయ దృక్పథాన్ని కల్పించాడని చెప్పవచ్చు.

### 2.3.2 మాంటెస్క్యూ – విజ్ఞతాయుగం

అదే విధంగా విజ్ఞతాయుగకాలంలో ఆధునిక రాజకీయ వ్యవస్థల్లో చర్చనీయాంశాలైన అనేక అంశాలను తత్వవేత్తలు ప్రస్తావించడం జరిగింది. దీనికి ఉదాహరణగా మాంటెస్క్యూ రచనలు "స్పిరిట్ ఆఫ్ ది లాస్" ను పేర్కొనవచ్చు.

మాకియవెల్లి వలె మాంటెస్క్యూ కూడా రాజనీతి పట్ల ఆసక్తి చూపించాడు. ఆయన ప్రఖ్యాత సిద్ధాంతమైన అధికార పృథక్కరణ సిద్ధాంతం వ్యక్తి స్వేచ్ఛను ఏ విధంగా కాపాడటం సాధ్యమో వివరిస్తున్నది. రాజ్యాంగపరంగా కార్యనిర్వహణ, శాసననిర్మాణ, న్యాయసంభంధిత అధికారాలు వ్యక్తులపరంగా, సంస్థాపరంగా వేరు వేరుగా ఉండాలనిబీ కర్తవ్య పరంగా ఈ మూడు ఒకే వ్యక్తి లేదా సంస్థలో నిక్షిప్తమై ఉండకూడదని చెబుతున్నది. ఏ ప్రాతిపదికపై మాంటెస్క్యూ సదరు సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడో ఆ ప్రాతిపదికపై మాంటెస్క్యూ సదరు సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడో ఆ ప్రాతిపదిక సార్థకతను మనం ప్రశ్నించవచ్చు. కానీ రాజకీయ విశ్లేషణలో మాంటెస్క్యూ ఆసక్తిని అనుసరించిన దృక్పథాన్ని మనం తక్కువగా అంచనా వేయలేం. అతని సిద్ధాంతం యాంత్రికంగా కనిపించినప్పటికి ఆధునిక తులనాత్మక అధ్యయనాలకు ఒక ప్రాతిపదికను కల్పించింది.

### 2.3.3 చారిత్రకత వాదం

మాంటెస్క్యూ భావాలు నూతన సామాజిక తత్వం ఆవిర్భవంతో మరుగునపడ్డాయి. చారిత్రకత, సామాజిక చారిత్రకవాద, సార్వజనీన చారిత్రక ఊహాగానం రచయితల దృష్టిని సర్వత్ర ఆకర్షించింది. కారణాలు చరిత్ర తుది లక్ష్యం గురించిన ఆలోచన రచయితల దృక్పధాన్ని ప్రభావితం చేశాయి. బొసాకే, కండోర్సెట్ సామాజిక ధృగ్గోచరం అధ్యయనం పట్ల ఎక్కువ ఆసక్తిని చూపించారు.

రాజకీయ సంస్థల అధ్యయనంలో చారిత్రక దృక్పధం చోటుచేసుకొంది. హేతువాదం, ప్రజాస్వామ్యం ఒకసారి చారిత్రకంగా ఆవిర్భవించాయని కండోర్సెట్ భావించగాబీ హేతువు, స్వేచ్ఛలపై హెగెల్, శాస్త్రీయ భావం గురించి కామ్టే చారిత్రకంగా అధ్యయనం చేశారు. ప్రజాస్వామ్య ఆశావాదుల ఆలోచనలకు భిన్నంగా భవిష్యత్తులో బ్యాంకర్ల నియంతృత్వం ఏర్పడుతుందని కామ్టే ఊహించగాబీ వర్గపోరాటం ద్వారా పీడిత

ప్రజానీకానికి స్వేచ్ఛ లభిస్తుందని మార్క్స్ పెట్టుబడిదారీ వ్యవస్థ చారిత్రక అధ్యయనం ద్వారా భావించాడు.

## 2.4 లాంఛనప్రాయ - చట్టపరమైన అధ్యయనాలు

భావాన్ని, సమాచారాన్ని విడదీయటంవల్ల చారిత్రకతావాదానికి వ్యతిరేకంగా మరొక విమర్శ రావడానికి దోహదం చేసింది. ఇది తులనాత్మకరాజకీయ అధ్యయనంపై ప్రత్యక్ష ప్రభావం చూపించింది. లాంఛనప్రాయ రాజకీయసంస్థల పై రాజకీయవాస్తవాలు ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయంటే రాజ్యాంగం చట్టబద్ధ నిర్మాణం ఏ విధంగా ఒకసమాజంలోని అనేక వాస్తవ పరిస్థితులద్వారా ప్రభావితమవుతాయో విశ్లేషించడానికి తులనాత్మక రాజకీయాల అధ్యయనం దోహదం చేసింది.

లాంఛనప్రాయ చట్టబద్ధమైన ఏర్పాట్ల అధ్యయనం రాజనీతి అధ్యయనంలో ఒక భాగం కావటానికి ఒక ప్రధాన కారణం చారిత్రకవాదం సార్థకతను ప్రశ్నిస్తూ భావం పాత్రను పరిమితం చేయడానికి ప్రయత్నించటమే.

లాంఛననిర్మాణాలపై ఎక్కువ ఆసక్తి చూపడానికి మరొకకారణం రాజ్యాంగవాదం. రాజ్యాంగానికి సంబంధించిన పత్రాలు రాజ్యంగనిర్మాణానికి సంబంధించిన విశ్లేషణలు 19వ శతాబ్దంలో రచయితలను బాగా ఆకర్షించాయి. ఉదాహరణకు, బ్రిటిష్ రాజ్యాంగాన్ని గురించి అధ్యయనంచేస్తున్నప్పుడు ఇంగ్లండ్లో రాజ్యాంగం ఏరకంగా అభివృద్ధిచెందింది. ఇంగ్లండ్లోని లాంఛనప్రాయమైన సంస్థల నిర్మాణంలో ఏఏ చట్టాలు ఏఏకాలంలో దోహదంచేశాయి. మొదలైన వాటిని విశ్లేషించడానికి ప్రయత్నాలు జరిగాయి. నిజానికి ఇంగ్లండ్లో బ్రిటిష్ రాజ్యాంగానికి సంబంధించిన అధికార పత్రాలంటూ ఏవీలేవు. ఉన్నవి కేవలం బ్రిటిష్ పాలకుడికి, ప్రజలకు మధ్య జరిగిన ఒప్పందాలు. లేదా రాజకీయసంబంధాలను సూచించే ప్రకటనలు, చట్టాలు. మాగ్నకార్టా బిల్ ఆఫ్రైట్స్ ఈ కోవకు చెందినవే.

రాజకీయవ్యవస్థ సహజమైనదని భావించేవారెవరూ రాజ్యాంగం గురించి ఆలోచనచేయరు. రాజ్యాంగం, రాజ్యాంగవాదం ఆధునిక కాలంలో ఏర్పడినవి. ఇవి గతకాలంలోనే చారిత్రక ఆంగిక సిద్ధాంతాలను తొలగించి వాటిస్థానాన్ని ఆశ్రమించుకొన్నాయి. మానవసంబంధాలను ఆర్థిక, రాజకీయ, సామాజిక సంబంధాలను మానవులేర్పాటు చేసుకొంటారని వారి వ్యక్తిగత, సామాజిక ప్రయోజనాలకోసం కొన్ని నియమాలను చట్టపరంగా రూపొందించి అవి అందరికీ వర్తించే విధంగా అమలుచేస్తారన్న ప్రమేయంపై లాంఛనప్రాయరాజ్యాంగ నిర్మాణాలు రూపొందాయి. వీటి సంఖ్య 19వ శతాబ్దం ఉత్తరభాగంలో విశేషంగా పెరిగింది.

'రాజ్యాంగంపట్ల యాంత్రికమైన దృక్పథం, విశ్వాసం రాజనీతిశాస్త్రాన్ని విపరీతంగా ప్రభావితం చేసింది. 19వ శతాబ్దంలో రాజనీతిశాస్త్ర అధ్యయనం తత్వశాస్త్రం, రాజకీయ అర్థశాస్త్రం, సామాజిక శాస్త్రాలనుంచి స్వతంత్ర ప్రతిపత్తిని సంపాదించి లాంఛనప్రాయం చట్టపర రాజకీయ నిర్మాణాల అధ్యయనంగా రూపొందింది.

## 2.5 రాజకీయ పరిణామాత్మక వాదం

చారిత్రకవాదానంతరకాలంలో తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి సంబంధించినంతవరకు ఇప్పటివరకూ ప్రస్తావించినపరిణామాలు అసంపూర్ణమే. జర్మన్, అమెరికన్ రచయితలు రాజనీతిగురించి చేసిన అధ్యయనాల్లో ఆనాటి సమీపకాలంధోరణులను ప్రస్తావించడంలో చాలా వెనకబడ్డారు. అయితే

కొందరు – ఉదాహరణకు బ్లంటిషిలీ "థియరీ ఆఫ్ స్టేట్" అనే గ్రంథంలో "అమూర్త సిద్ధాంతాలు" కేవలం అనుభవపూర్వకవాదం (mere empiricism) లను తిరస్కరించి 'వాస్తవ ఆలోచనకు ప్రాధాన్యమివ్వడానికి కొంతవరకు ప్రయత్నం చేశాడు. వీరు కొంతమేరకు తులనాత్మక రాజకీయాల అధ్యయనంపట్ల ఆసక్తికొనసాగేటట్లు చేశారు. పరిమాణాత్మక అధ్యయనం కూడా చారిత్రక వాద దృక్పథంలో భాగమే. ఇందులోకూడా ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ మొదలైన భావాలు, ధ్యేయాలుగా కొన్ని అధ్యయనాలు కొనసాగాయి. మరికొంతమంది రచయితలు ఈ కోవకు చెందినవారైనప్పటికీ తులనాత్మక వ్యతిరేక కాలంలో (ఖత్ఱ – జశీఎజూఘతీఫ్ఱజవ జూవతీఱశీఎ) సిద్ధాంతాన్ని, సమాచారాన్ని మిళితంచేసి దాదాపు చారిత్రకవాదుల eÖ~] >±Hû# ý² yÜsÅ£ n eTÖ\ «+>± dÙT¿±©q ¢ÜÙÔ Ç Å£ లోనై లాంఛనప్రాయ రాజకీయ సంస్థల నిర్మాణాలను గురించి విశ్లేషించారు.

పరిణామాత్మక సిద్ధాంతాలుకూడా చారిత్రక వాదంలో భాగమే. అయితే అది దాదాపు ఆధునికకాలంలో మాదిరి సమాచారంపై ఆధారపడింది. అనుభవపూర్వక విషయసేకరణతోపాటు అవిమిళితమై ఉన్నాయి. సమకాలీన సమస్యను దృష్టిలో పెట్టుకొని వాటి పరిష్కారానికి సదరు సిద్ధాంతాలు పరిమితమయ్యాయి. ప్రాదేశిక రాజ్యాల అవతరణ, దాని సమస్యలపై ఎక్కువగా ఆసక్తి చూపించారు. సంక్లిష్టరాజకీయ వ్యవస్థవికాసానికి మూలమైన నిర్మాణాలు, చట్టాలు, వాటికి సంబంధించిన అంశాలపై ఎక్కువగా ఆసక్తి చూపించాయి.

ఎటువంటి సిద్ధాంతాలను పరిమాణాత్మకవాదులు రూపొందించారు? వీరి సిద్ధాంతాలు ప్రధానంగా:

1. దశలవారీగా రాజకీయాభివృద్ధికి సంబంధించినవి

2. పరిణామాత్మక దశవైపు జరిగే చలనశక్తులకు సంబంధించినవి.

వీటిలో సర్వసామాన్యమైన సిద్ధాంతం రాజ్యావతరణకు సంబంధించినది. రాజ్యం ఏవిధంగా కుటుంబ ప్రాతిపదికపై క్రమంగా, దశలవారీగా అభివృద్ధి చెందిందో సదరు సిద్దాంతం వివరిస్తుంది. "ప్రాచీన చట్టం" (Ancient Law - 1861) సంస్థల తొలిచరిత్ర (Early History of Institution - 1874) గ్రంథాల్లో పితృస్వామ్య కుటుంబవ్యవస్థ ప్రాతిపదికపై రాజకీయ జీవితం ప్రారంభమై, తెగలవారిగా వికాసం చెందింది. రాజ్యవ్యవస్థ అవతరణ ఏవిధంగా జరిగిందో వివరించాడు. హీబ్రూ గ్రీక్, రోమన్, ప్రాచీన భారతదేశ చరిత్రలను అధ్యయనంచేసి, విస్తారంగా సమాచారాన్ని సేకరించి దాని ఆధారంగా మైన్ తన సిద్ధాంతాన్ని రూపొందించాడు.

పై సిద్ధాంతానికి ప్రధాన ప్రత్యామ్నాయం ఏమి చెబుతుందంటే రాజ్యావతరణకు మూలం కుటుంబ వ్యవస్థ కాదు. "ఆదిమ సామాజిక రూపాలు "విచ్ఛిన్నం కావడంతో వ్యక్తిగత కుటుంబాలు ఏర్పడి, వాటిని తిరిగి సమన్వయంచేసే ప్రక్రియలో రాజకీయ సమాజం ఆవిర్భవించింది. 'రాజకీయాల సంక్షిప్త చరిత్ర' (A Short History of Politics) 'రాజ్యము - జాతి' (The State and Satin) గ్రంథంలో ఎడ్జడర్, గలిక్స్ అనే రచయతలు మైన్ వాదించిన విధంగా కాకుండా రాజ్యావతరణ దశ ప్రాచీన ఆదిమ సమాజంలో వేటాడే దశ నుంచి ప్రారంభమై మందలు (Clams) ఏర్పడి, అటుతరువాత కుటుంబాలు అవతరించి, కుటుంబాలనుంచి రక్త సంబంధేతర సమూహాలుగా మారి, అక్కడ నుంచి వ్యక్తులు రాజ్యం అవతరించాయి.

పై సిద్ధాంతం ప్రకారం రాజ్యావతరణం ప్రక్రియలో అనేక విభిన్న అంశాలు కనిపిస్తాయి. మతశక్తులకారణంగా – ముఖ్యంగా పితృస్వామ్య వ్యవస్థనుంచి రాజకీయగణాలవరకు రాజ్యం అనతరించిందని కొందరు రచయితలు వాదిస్తారు. "రాజనీతి శాస్త్రానికి ఉపోద్ఘాతం" (Introduction to political Science - 1896) అనే గ్రంథంలో సర్జాన్సల్ రాజకీయసమాజం మతగురువులు, మంత్రగాళ్ళు, పితృస్వామిక వ్యవస్థపై చూపిన ప్రభావ ఫలితంగా దశలవారిగా ఆవిర్భవించిందని సిద్ధాంతీకరించారు. ఫ్రీజర్ సిద్ధాంతంకూడా ఈకోవకే చెందుతుంది. మైన్ వివరాలతో సమాజాలను లోతుగా అధ్యయనంచేసి ప్రాచీన ఈజిప్ట్ ఆదిమసమాజాలను ఫ్రీజర్ తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

## 2.6 రాజకీయ సామాజిక శాస్త్రం ప్రారంభం

19, 20 వ శతాబ్దం ప్రారంభంనాటి రాజనీతి తత్వశాస్త్రం రచనలు అధ్యయనం చేసినవారు అప్పటికికూడా తులనాత్మక రాజకీయాల అధ్యయనం పూర్తిగా ఊపు అందుకోలేదని చెప్పగలరు. అయితే మొస్కో, పరేటో, మెచెల్ మొదలైన వారిని తొలిరాజకీయ సామాజిక ఆధ్యయనకర్తలుగా పేర్కోవచ్చు. వీళ్ళందరూ విశేష సమాచారాన్ని సేకరించి విస్తృతరచనలు చేశారు. అయితే వారు రాజ్యాంగం, సంస్థలు, అధికార పత్రాల విశ్లేషణవంటి వాస్తవ రాజకీయసంబంధాలు, అధికారం అధ్యయనం పట్ల ఎక్కువ ఆసక్తి చూపించారు. లాంఛనప్రాయసంస్థల నిర్మాణం, నిర్వహణల కంటే వాటిని ప్రభావితంచేసే విభిన్న సామాజిక శక్తుల అధ్యయనం అవసరమని భావించారు.

రాజకీయ, సామాజిక అధ్యయనకర్తలు కేవలం రాజ్య వ్యవస్థకే పరిమితం కాకుండా సంబంధిత రంగాలపై దృష్టి సారించారు. ప్రభుత్వం నుంచి రాజకీయ సమాజాలు, వివిధ సామాజిక వర్గాలు. ప్రభావ వర్గాలు సంబంధితభావనలు. ప్రమేయాలు అమాయకురాలి క్లుప్తంగా చెబ్బలంటే బామరంగా పూర ఓం బడింది నామానికి రాజకీయ శాస్త్ర అధ్యయనకర్తలు తులనాత్మక అధ్యయనానికి అవసరమైన స్ఫూర్తిని కలిగించారు. ఫలితంగా తులనాత్మక రాజకీయవ్యవస్థలు తమ అధ్యయనం కోసం తొలి సామాజిక రాజకీయ శాస్త్రవేత్తల నుంచి అనేక అంశాలను తిరిగి కనుక్కోని, తిరిగి నేర్చుకోవలసి వచ్చింది.

## 2.7 లాంఛనేతర రాజకీయాలు

తులనాత్మక రాజకీయాలకే పరిమితం కాకుండా లాంఛన రహిత రాజకీయాల అధ్యయనం అమెరికాలో రాజకీయ ప్రముఖులు, ఆసక్తి వర్గాల విశ్లేషణతో ప్రారంభమైంది. ఈ ఆసక్తి ఎందుకు ప్రాముఖ్యం పొందిందంటే రాజకీయ పక్షాలు, ఆసక్తి వర్గాలు ఖచ్చితంగా చెప్పాలంటే రాజ్యాంగ చట్టబద్ధ నిర్మితులుకావు. అవి. రాజకీయాలను ఇతర సామాజిక దృగ్గోచరంతో జోడిస్తాయి కాబట్టి వాటి అధ్యయనం ప్రాముఖ్యం సంతరించుకొంది. 'రాజకీయ వ్యవస్థ రాజ్యాంగ చట్టబద్ద నిర్మితులకంటే ప్రజానీకంపై ఇవి ఎక్కువ ప్రభావం చూపుతాయి. కింది కారణాలు 1920,30 సంవత్సరాల్లో అనియత రాజకీయ అధ్యయనం పట్ల ఆసక్తిని కలిగించాయి.

1. ఈకాలంనాటికి రాజకీయ పక్షాలు, ప్రధానవర్గాలు ఇంతకుముందుకంటే అనేక దేశాల రాజకీయాల్లో ముఖ్యమైన పాత్ర నిర్వహిస్తున్నాయి.

2. రాజకీయ బహుతావాదం సార్వభౌమాధికారం రాజ్యంనుంచి సంస్థలకు బదిలీచేయాలన్న వాదం వాటి –ప్రభావాలను అధికంచేశాయి. ఫలితంగా సమాజంలోని వివిధవర్గాల ఆసక్తుల వ్యక్తీకరణ, సాఫల్యాల కోసం రాజకీయపక్షాలు, ఆసక్తి వర్గాలు అవతరించి రాజనీతిశాస్త్రవేత్తల ఆసక్తిని ఆకట్టుకొన్నాయి.

3. రాజ్యాంగ రూపాలకు, రాజకీయవాస్తవాలకు మధ్య నానాటికి పెరుగుతున్న అగాధం కూడా రాజనీతి విద్యార్థుల ఆసక్తిని రాజకీయ పక్షాలు, ఆసక్తివర్గాల అధ్యయనం వైపు మళ్ళించాయి.

జర్మనీలో వైమార్ రిపబ్లిక్ పతనం తరవాత రాజ్యాంగాలు, రాజకీయ నిర్మాణాలు చట్టపరంగా ఎంత పటిష్ఠంగా రూపొందినప్పటికీ వాస్తవంలో అవి పనిచేయటంలో విఫలం కావటానికి కారణం ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, రాజకీయాలపట్ల అసహనం. దీనిని విశ్లేషించినట్లయితే అనియత రాజకీయాల ప్రాముఖ్యాన్ని మనం మరింత . సులభంగా అర్థం చేసుకోవచ్చు.

## 2.8 ఆధునిక ప్రజాస్వామ్యాలు

బ్రైస్ రచించిన 'ఆధునిక ప్రజాస్వామ్యాలు' కొత్త పాతల మేలుకలయిక. ప్రాచీన గ్రీక్ దేశం మొదలుకొని లాటిన్ అమెరికా, న్యూజిలాండ్, ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, కెనడా దేశాల ప్రజాస్వామ్యాలను విహంగ వీక్షణంగా అధ్యయనంచేశాడు. ఇందులో అధికభాగం లాంఛనప్రాయ సంస్థలకు కేటాయించడం జరిగింది. అయితే అదే సమయంలో బ్రైస్ అనియత రాజకీయాలను, రాజకీయపక్షాలను కూడా చర్చించాడు.

బ్రైస్ అందించిన అపారసమాచారం విస్తృత ప్రాతిపదికపై రాజకీయాలను విశ్లేషించడానికి ఉ పయోగపడుతుంది. తులనాత్మక విశ్లేషణ ద్వారా ఒక ప్రత్యేక పరిష్కారానికి, తులనాత్మక రాజకీయాల అధ్యయన విద్యార్థులకు బ్రైస్ రచన ఉపకరిస్తుంది. అతడు అనుసరించిన పద్ధతి ప్రయోజనం, ఎంచుకొన్న సమస్య ఆధునిక ప్రజాస్వామ్యాలు గ్రంథం అంతర్జాతీయ ఆసక్తిని ఆకర్షించేలా చేశాయి.

అనుభవవాదం ఆధారంగా ఆకర్షించేలా చేశాయి. దోషాలను విశ్లేషించటం బ్రైన్ ప్రాథమిక లక్ష్యం. అంతేకాకుండా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా లేదా అనుకూలంగా చేసిన అమూర్తవాదాలు వాస్తవంలో ఏమేరకు సమాజం పరిశీలించాలో కూడా అధ్యయనం చేయడమే బ్రెస్ లక్ష్యం.

బ్రైస్ ఉద్దేశ్యంలో సాధారణంగా ప్రటకనన్నా ఉండాలంటుంది. అటు తరువాత తార్కికంగా మానవుడి హక్కులు, స్వేచ్ఛ ఒక్క ప్రజాస్వామ్య వ్యవస్థలోనే మనగలుగుతాయి, కాబట్టి ప్రజాస్వామ్య సంస్థలను బలపరచడం జరుగుతుంది. స్వేచ్ఛ, సమానత్వం వాంఛనీయత స్వయం నిరూపణభావాలుగా బ్రైస్ తీసుకొని వాటి ఆధారంగా ప్రజాస్వామ్యాలను విశ్లేషించడానికి ఆయన ప్రయత్నించాడు.

వాస్తవాలను, సిద్ధాంతాలను మిళితం చేయటంలో బ్రైస్ అనుసరించిన పద్ధతి పురాతనమైనది. ప్రస్తుతకాలానికి అది వర్తించదు. ఎందుకంటే వాస్తవాలు వాటంతట అవే ఏమి చెప్పదు. వాటినుంచి భవిష్యత్పరిణామాలను మనం అంచనావేయగలగాలి. బ్రైస్ అనుకొన్నట్లు వాస్తవాలు స్వయం వివరణ ఇవ్వవు.

## 2.9 రాజ్యాంగ ప్రభుత్వం ప్రజాస్వామ్యం

ఫ్రెడ్రిక్ రచించిన "రాజ్యాంగ ప్రభుత్వం ప్రజా స్వామ్యం" (Constitutional Government and Democracy) 19వ శతాబ్దం నాటి అమూర్త రాజకీయ భావాలను చర్చించింది. వీటిని స్పష్టంగా అనుభవపూర్వక భాగాలతో సమన్వయం చేయడానికి ప్రయత్నించలేదు. కనీసం బ్రైస్ అమూర్త భావాలను వాస్తవ సమస్యల దృక్పథంతో విశ్లేషించడానికి ప్రయత్నం చేశాడు. అయితే సదరు ప్రయత్నం ఫ్రెడ్రిక్ రచనల్లో కనబడదు. అయితే "ఆధునిక ప్రజాస్వామ్యాల"తో పోలిస్తే "రాజ్యాంగ ప్రభుత్వం ప్రజాస్వామ్యం" కొన్ని అడుగులు ముందుకు వేసింది.

వివిధ దేశాలకు సంబంధించిన అనుభవపూర్వక సమాచారాన్ని దేశపరంగా ప్రస్తావించకుండా వాటిని అనేక కర్తవ్య నిర్మితుల తరహాల్లో, వివిధ సైద్ధాంతిక ఉహాగానాలపరంగా వినియోగించాడు. చాలావరకు ఈసమాచారం, విశ్లేషణ పశ్చిమదేశాల రాజకీయ వ్యవస్థలకే పరిమితమయ్యాయి. దేశాలవారీగా సంపాదించిన సమాచారం క్రమబద్ధతకోసం విశిష్టతను గురించి మాత్రం కాదు. అంతేకాకుండా ఫ్రెడ్రిక్ సూత్రీకరించిన అనేక రకాల లాంఛనప్రాయచట్టబద్ధ రాజకీయ నిర్మితులకే పరిమితమయ్యాయి.

ఫ్రెడ్రిక్ ప్రధాన లక్ష్యం రాజ్యాంగ ప్రభుత్వం విజయానికి అనుకూల పరిస్థితులను చర్చించటం. అదే సమయంలో ఉన్న వివిధ వ్యవస్థలను పరిశీలించి సదరు పరిపాలన ఆధారంగా రాజ్యాంగ వాదానికి సంబంధించిన కొన్ని సూత్రాలను రూపొందిచటం. దీనికి గాను అతడు మౌలికంగా "సాంస్కృతిక పరిష్కారాన్ని ఎంపిక చేసుకొన్నాడు. రాజ్యాంగ ప్రభుత్వం. ప్రజాస్వామ్యం. రాజకీయాల్లో "తీవ్రత" (intensity) వల్ల ప్రమాదాన్ని ఎదుర్కోంటాయిని - ముఖ్యంగా మౌలిక ప్రక్రియ పట్ల తీవ్ర అభిప్రాయవిభేదాలు చివరికి తుదిరాజకీయ లక్ష్యాలను దెబ్బతీస్తాయని ఫ్రెడ్రిక్ వాదిస్తాడు. తీవ్రత ప్రజల సమ్మతికి సంబంధించి ఉంటే వ్యతిరేకత ఒక్క సమాజంలో అదుపులపై ఆధారపడి ఉంటుంది. ఈ రెండింటినీ సాధారణ పరిజ్ఞానం, మనోవైజ్ఞానిక స్థితి, సాధారణ రాజకీయ అనుభవం నిర్ధారిస్తాయి.

ఫ్రెడ్రిక్ రచన మూడు సైద్ధాంతిక భావాలను ప్రతిపాదించింది అవి :

1. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా పనిచేయాలంటే కొన్ని పూర్వ పరిస్థితులు అవసరం. ఇవి మళ్ళీ రెండు రకాలుగాఉంటాయి. కొన్ని సంస్థాగత నిర్మాణానికి సంబంధించినవి. ఉదాహరణకు, బాధ్యతాయుతమైన ఉద్యోగిస్వామ్యం. మరికొన్ని సామాజిక, ఆర్థిక సాంస్కృతిక పూర్వ పరిస్థితులు. ఉదాహరణకు సమర్ధవంతమైన ఆర్థికవ్యవస్థ రాజకీయాల్లో తక్కువస్థాయి తీవ్రత, పటిష్ఠమైన రాజ్యాంగ ప్రతీకలు.

2. ప్రజాస్వామ్య వ్యవస్థ సమర్థతతో పనిచేయడానికి పూర్వ పరిస్థితుల రూపంలో కాకుండా మరికొన్ని అంశాలను ఫ్రెడ్రిక్ ప్రతిపాదించాడు. ప్రజాస్వామ్య సంస్థల నిర్వహణ, అనుకూల వాతావరణం, సుస్థిర రాజకీయ సంప్రదాయాలు, న్యాయసమీక్షాధికారం, బహుళత్వ ఎన్నికల పద్ధతి (Plurality of Electoral system), అనుభవం గల రెండు పార్టీల వ్యవస్థ.

3. పై వాటితోపాటు అనేక చలాంకాలను కూడా ఫ్రెడ్రిక్ ప్రస్తావించాడు. వివిధ వ్యవస్థల విశ్లేషణలో ముఖ్యమైన చలంకాలు. ఆయన ఉద్దేశంలో రాజకీయ దృక్పథాలు. రాజ్యాంగ నిర్మాణం వివిధ సామాజిక వర్గాల మధ్య సమతౌల్యం, చరిత్ర, వ్యక్తిత్వం (అంటే నాయకత్వం) ఇవన్నీ ఆయన విశ్లేషణలో కనిపించే

చలంకాలు.

రాజకీయ విశ్లేషణలో "రాజ్యాంగప్రభుత్వం ప్రజాస్వామ్యం" కర్తవ్య దృక్పథాన్ని ప్రారంభించిన మొదటి ప్రయత్నమని చెప్పవచ్చు. ఇది పూర్తిగా తులనాత్మక అధ్యయనం. ఎందుకంటే కర్తవ్యభావన నిర్మితుల నిర్వచనం కంటె తులనాత్మక అధ్యయనానికి దగ్గరగా ఉంటుంది. ఇది పూర్తిగా "మధ్య తరహా సిద్ధాంతం ప్రాతిపదికపై" రాజకీయ సంస్థల నిర్మాణం, ప్రవర్తనలకు ప్రాధాన్య మిచ్చింది. చారిత్రకవాదుల మాదిరి ఫ్రెడ్రిక్ పూర్తిగా కాస్తవాలు అధ్యయనంచేయలేదు. అలాగని సంకుచిత దృక్పధంతో కేవలం లాంఛనప్రాయ చట్టబద్ధ నిర్మితులకే పరిమితం ' కాలేదు. అతడు ప్రతిపాదించిన మధ్యస్థాయి సిద్ధాంతాలు" రాజకీయ పక్షాలు, గణాలు రాజకీయ ప్రక్రియలో ఏవిధంగా స్పందిస్తాయి, పనిచేస్తాయి. మరింత విస్తృతార్థంలో చెప్పాలంటే సాంస్కృతిక, సామాజిక, చారిత్రక అంశాల ప్రభావాన్ని ఆయన విశ్లేషించాడు. అయితే ఫ్రెడ్రిక్ రచనతో మనం మాంటెస్క్యూ సూచించిన సామాజిక దృక్పథానికి తిరిగివచ్చాం. మొస్కా. పరేటో, వెబర్ రాజకీయ, సామాజిక వాదాలను రాజనీతిశాస్త్రంతో సమన్వయం చేయటానికి ప్రయత్నించాడు. అయితే "స్పిరిట్అఫ్ ది ఫిలాసఫీ" లో కనిపించే తీవ్ర "రాజ్యాంగ ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో లేదు.

## 2.10 తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో ఇటీవలి పరిణామాలు

యుద్ధానంతర రాజనీతి అధ్యయనంలో తులనాత్మక రాజకీయాలు ప్రముఖంగా చోటు చేసుకొన్నాయి. అయితే చాలావరకు అధ్యయనం ఇంకా సార్వభౌమాధికారం వ్యవస్థకే పరిమితమయింది. ఇంకా చెప్పాలంటే పాశ్చాత్య రాజ్యాల మధ్య తులనాత్మకత పరిమితమైంది. విశ్లేషణకు ఉపయోగించిన భావనలు చాలవరకూ సాంప్రదాయకమైనవి. సాంకేతికమైనవి. యుద్ధం మధ్యకాలంలో చాలావరకూ తాత్కాలిక, సాధారణ పరిజ్ఞానపరమైన సిద్ధాంత వివరణ ప్రాబల్యం వహించింది.

అయితే యుద్ధానంతరకాలంలో తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో కనిపించిన ధోరణులు ఎటువంటివి? అవి : 1. పాశ్చాత్యేతర వ్యవస్థల అధ్యయనం, దాని అనుభవపూర్వక క్షేత్రం మరింత విస్తృతమయింది.

2. యుద్ధపూర్వకాలంలో స్పష్టంగా కనిపించిన క్రమబద్ధ అధ్యయన తీవ్రతల స్థానంలో మరింత శాస్త్రీయ దృక్పథం, సంప్రదాయేతర పద్ధతుల వినియోగం, విశ్లేషణ పద్ధతులు అధికమయ్యాయి.

3. సామాజికవర్గం రాజకీయ పాత్ర విశ్లేషణకు ఎక్కువ ప్రాధాన్యమివ్వటం జరిగింది. రాజకీయ, సామాజీకరణకు ఉపయోగపడే అంశాల ప్రస్తావన అధికంగా చోటుచేసుకొంది.

4. రాజకీయ వ్యవస్థలు నిశిత విమర్శకు గురి అయ్యాయి. ఇతర సామాజిక శాస్త్రాలనుంచి స్వీకరించిన భావనపరమైన అంశాల దృక్పథంలో అనేక ప్రశ్నలు రేకెత్తించి – ముఖ్యంగా నిర్మితి–కర్తవ్య విశ్లేషణపరంగా– అధ్యయనాలు కొనసాగాయి. ఫలితంగా రాజనీతి శాస్త్ర అధ్యయనం మరింత వాస్తవాలపరంగా అభివృద్ధి చెందింది.

## 2.11 పాశ్చాత్యేతర వ్యవస్థల అధ్యయనం

రెండో ప్రపంచయుద్ధానంతరం ఆవిర్భవించిన అనేక ఆసియా, లాటిన్ అమెరికా, ఆఫ్రికా, నూతన రాజ్యాలు, వలస వాద ప్రభావాలకులోనై చాలావరకూ పాశ్చాత్య రాజకీయనిర్మాణాలను అనుసరించాయి. అయితే ఆదేశాల్లో ఒకటి, రెండు మినహాయిస్తే రాజకీయ ప్రజాస్వామ్యం, పాశ్చాత్య భావనలు విజయవంతంకాలేదు. ఫలితంగా రాజకీయ రచయితల దృష్టిని అవి ఆకర్షించాయి. వాటి అధ్యయనానికి లభ్యమైన ఆర్థిక మద్దతు, అంతర్జాతీయ వాతావరణం (ప్రచ్ఛన్నయుద్ధం) అభివృద్ధిచెందుతున్న దేశాల్లో అలజడులు మొదలైనవి పాశ్చాత్య రాజనీతిశాస్త్ర రచయితల్లో నూతనంగా ఆవిర్భవించిన దేశ అధ్యయనం పట్ల ఆసక్తి కలిగించాయి.

యుద్ధానంతర రాజకీయాలే పాశ్చాత్యేతర వ్యవస్థల అధ్యయనం పట్ల ఆసక్తిని కలిగించాయని చెప్పటం పూర్తి సత్యంకాదు. పైన ప్రస్తావించిన అనేక అంశాలతో పాటు రాజనీతి రచయితల విద్యాపరమైన ఆసక్తి, సదరు వ్యవస్థల అధ్యాయనానికి దోహదంచేసింది.

యుద్ధానంతరం పాశ్చాత్యేతర వ్యవస్థల అధ్యయనం పట్ల పెరిగిన ఆసక్తికి మరో ముఖ్యమైన కారణం యుద్ధానికి పూర్వం పాశ్చాత్యప్రపంచంలో ఉన్న రాజకీయ పరిస్థితులు. జర్మనీ, ఇటలీ దేశాల్లో కుడిపక్ష నియంతృత్వాల పాలన, రష్యాలో వామపక్షకమ్యూనిస్టునియంతృత్వ వ్యవస్థలు అవతరణ కూడా సదరు అధ్యయనం తీవ్రతకు దోహదం చేశాయి.

## 2.12 శాస్త్రీయ దృక్పథం ప్రాచుర్యం

బహిర్గత ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయకుండా తులనాత్మక అధ్యయనం పరిధి యుద్ధానంతరకాలంలో విస్తృతమవుతుందని, అందువల్ల ఆశించటం జరిగింది. దీనితోపాటు శాస్త్రీయ దృక్పథం పట్ల ఆసక్తిని పెంచడం కూడా ఒకటి. బహిర్గత కారణాలు యుద్ధానంతరకాలంలో శాస్త్రీయదృక్పథం తులనాత్మక అధ్యయనంలో చోటుచేసుకోవటానికి కింది కారణాలు దోహదం చేశాయి :

1. మధ్యతరహా సిద్ధాంతాలు
2. స్పష్టమైన సిద్ధాంతచట్రం.
3. వివిధ సిద్ధాంతాల సార్ధకతను పరీక్షించటానికి గుణాత్మక పద్ధతుల ప్రయోజనం శాస్త్రీయదృక్పథం తీవ్రతను పెంచాయి.

పైన పేర్కొన్న కారణాలతోపాటు ప్రవర్తనావాద దృక్పథం కూడా తులనాత్మక రాజకీయాల అధ్యయనాన్ని చాలా ప్రభావితంచేసింది. సామాజిక శాస్త్రం, సాంస్కృతిక మానవశాస్త్రం ప్రభావంకూడా దీనికి దోహదంచేసింది. ప్రత్యేకంగా పాశ్చాత్యేతర రాజకీయ వ్యవస్థల అధ్యయనానికి సదరు పరిణామాలు ఆసక్తి పెంచాయి. -

రాజకీయసంస్థల అధ్యయనంలో వాటి సామాజిక, చారిత్రక, సాంస్కృతిక, ఆర్థిక పూర్వరంగం విశ్లేషణ

ప్రాముఖ్యం పొందింది. ఎందుకంటే రాజకీయ సంస్థలు, భావాలు, ప్రజానీకంపై వాటి ప్రభావం, రాజకీయ ప్రక్రియలో ప్రజలు పాల్గొనటం మొదలైనవన్నీ పై ప్రభావాలు నిర్దేశిస్తాయి. వాటిని పరిగణనలోకి తీసుకోకుండా సంస్థలు, వాటి విధులు, జయాపజయాల అధ్యయనం పేలవంగా, అర్థరహితంగా ఉంటుంది.

అంతేకాకుండా సామాజిక, ఆర్థిక పరిస్థితులను అధ్యయనంచేయటం ద్వారా వివిధ సిద్ధాంతాల సార్థకతను పరీక్షించటం సులభమవుతుంది. ఉదాహరణకు - సంపద, ఆర్థికాభివృద్ధి, జనాభా, వృత్తి పగ పంపిణీలు ఒక దేశ రాజకీయ వ్యవస్థ నిర్వహణ, ప్రక్రియలను ప్రభావితంచేస్తాయి. అందువల్ల వాటి నేపథ్యంలో రాజకీయవ్యవస్థలను విశ్లేషించవలసి ఉంటుంది. ఈ కారణం వల్ల వివిధ రాజకీయ వ్యవస్థల మధ్య వైవిధ్యం ఆ నేపథ్యంలో ఉన్న వ్యత్యాసం తులనాత్మక రాజకీయాల అధ్యయనం ప్రాముఖ్యానికి దోహదంచేశాయి.

## 2.13 నిర్మితి - విధుల విశ్లేషణ :

యుద్ధానంతరకాలంలో తులనాత్మక రాజకీయ అధ్యయనంతో నిర్మితి-విధుల దృక్పథం కూడా ఎక్కువగా చోటుచేసుకోవటం ప్రారంభమైంది. ఈ విషయంలో నిర్మితి- విధుల విశ్లేషణ దేనికి ఉపకరిస్తుంది? ఇది మొదట 'రాజకీయాలను' నిర్వచించటానికి ప్రయత్నిస్తుంది. రాజకీయవ్యవస్థలను రెండు రకాలుగా - లాంఛనప్రాయ సంస్థల నిర్మితుల పరంగా, "ప్రభుత్వం", సార్వభౌమత్వరాజ్యాలు" లేదా సామాజిక నిర్మితులపరంగా, అవి రాజకీయాల్లో నిర్వహించే కర్తవ్యపరంగా నిర్వచించవచ్చు.

రెండో నిర్వచనాన్ని నిర్మితి-విధులవరమైనదిగా పరిగణించవచ్చు. ఇటువంటి నిర్వచనం ఈనాడు సాధారణమైంది. కేవలం సార్వభౌమత్వ రాజ్యంగా ఒక రాజకీయ వ్యవస్థను నిర్ణయించే పరిస్థితిలో నేడు మనం లేము.

నిర్మితి విధులు నిర్వచనం సమాజంలోని అతిపెద్ద విభాగంపై చూపించే ప్రభావపరంగా రాజకీయ వ్యవస్థను విశ్లేషించడానికి ప్రయత్నిస్తుంది. అలాగే ఒక వ్యవస్థ సార్థకత, దాని సుస్థిరత, సమర్థవంతమైన నిర్వహణలను విశ్లేషించటం నిర్మితి-కర్తవ్య దృక్పథం ప్రధాన ధ్యేయం.

నిర్మితులు-విధులు దృక్పథం ఉన్న రచయితలు వివిధ వ్యవస్థలను వర్గీకరించి కొన్ని సమస్యల పరిష్కారానికి మార్గాలు సూచిస్తారు.

తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో నిర్మితులు-విధుల పద్ధతి నానాటికీ ప్రాముఖ్యం సంతరించుకొంది. దీనికి అనేక కారణాలు దోహదం చేశాయి. వాటిలో ముఖ్యమైనవి.

1. అతివేగంగా మారుతున్న సమకాలీన పాశ్చాత్యేతర వ్యవస్థలు. అభివృద్ధి చెందుతున్న రాజ్యాల్లో తరుచు సంభవిస్తున్న మార్పులు, త్వరితగతిన ఏర్పడుతున్న పరిణామాలు, నిర్మితులు-విధుల దృక్పథం, ఆ సమాజాల అధ్యయనానికి అనువర్తింపచేయడానికి దోహదం చేసింది.

2. k Íe Ö› ¿£>ÜÔ ] Ø± q T (Social dynamics) విశ్లేషించడానికి పై పద్ధతిని పాశ్చాత్య రచయితలు చాలావరకు ఉపయోగించడం జరుగుతున్నది.

3. త్వరితంగా మార్పులు చెందుతున్న సామాజిక, రాజకీయ వ్యవస్థలను అధ్యయనంచేయటానికి నిర్మితి-విధుల పద్ధతిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.

4. సామాజిక అంతర్‌సంబంధాల అధ్యయనానికి ఈ పద్ధతిని అత్యంత సమర్థవంతమైందిగా సర్వత్రా గుర్తించటం.

## 2.14 ముగింపు

ఈవిధంగా తులనాత్మక రాజకీయాల అధ్యయనం వివిధ దశల్లో - ప్రాచీన గ్రీకుల కాలంనుంచి ప్రస్తుత కాలంవరకూ - అనేక రకాలుగా అభివృద్ధిచెందింది. ప్రారంభంలో భావాలకు, ప్రమేయాలకు ప్రాధాన్యమిచ్చింది. అటుతరవాత విలువలతో కూడిన సిద్ధాంతాలు అవతరించాయి. ఆ తరువాత ఆధునిక కాలంలో అంటే 18, 19 వ శతాబ్దాలలో లాంఛనప్రాయ చట్ట బద్ధ రాజకీయ సంస్థల నిర్మితులపై రాజ్యాంగాలు, సంస్థలు - తులనాత్మక రాజకీయాల అధ్యయనం తన దృష్టిని సారించింది. 20వ శతాబ్దం ప్రారంభంనాటికి జాతీయ అంతర్జాతీయ రంగాల్లో ఏర్పడిన మార్పులు ముఖ్యంగా రెండోప్రపంచ యుద్ధా నంతరం నూతనంగా ఆవిర్భవించిన పాశ్చాత్యేతర : రాజ్యాలు తులనాత్మక రాజకీయాల అధ్యయనం, దృక్పథాలు విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చాయి. ఫలితంగా ఈనాడు తులనాత్మక రాజకీయాల అధ్యయనం సాంప్రదాయక వర్ణన, లాంఛనప్రాయ నిర్మితుల విశ్లేషణ శృంఖలాలనుంచి విముక్తి, పొంది శాస్త్రీయ దృక్పథంతో వ్యవస్థల అధ్యయనం చేయడం. ప్రారంభమైంది.

## 2. 15 చదువరిగిన పుస్తకాలు


| | | |
|---|---|---|
| Jean biondel | : | An Introduction to comparative government Introduction to political analysis |
| Apter | : | Comparative Politics |
| Deol D. | : | Comparatve Government and Politics |
| Sharan F | : | Theory of Comparative Politics |


## 2.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

**కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో జవాబులు రాయుము.**

1. తులనాత్మక రాజకీయాల అధ్యయన వృద్ధిని విశ్లేషింపుము.
2. తులనాత్మక రాజకీయాలంటే ఏమిటి ? వివరింపుము
3 తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో ఇటీవలి పరిణామాలను పేర్కొనుము

**కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయుము.**

1. శాస్త్రీయ దృక్పధం అనగానేమి
2. నిర్మితి విరుల విశ్లేషణ
3. రాజకీయ సమాజ శాస్త్రం

డా. కె.వి.ఆర్. శ్రీనివాస్

# పాఠం - 3

# తులనాత్మక రాజకీయాల యొక్క ముఖ్యమైన దృక్పదాలు

**పాఠ్యాంశ విషయ క్రమం**

3.1 తులనాత్మక రాజకీయ అధ్యయన వివిధ దృక్పదాలు:

3.1.1 సాంప్రదాయక దృక్పదము

- 3.1.1.1 తాత్విక దృక్పదము
- 3.1.1.2 చారిత్రిక దృక్పదము
- 3.1.1.3 చట్ట పరమైన దృక్పదము
- 3.1.1.4 వ్యవస్థ లేదా సంస్థ దృక్పదము
- 3.1.1.5 సాంప్రదాయ దృక్పధము - విమర్శ

3.2. ఆధునిక దృక్పధాలు.

- 3.2.1. సామాజిక దృక్పదము
- 3.2.2. మనస్తత్వ శాస్త్ర దృక్పదము
- 3.2.3. ప్రవర్తన దృక్పదము
- 3.2.4. శాస్త్రీయ దృక్పదము
- 3.2.5. నిర్మితుల విధుల దృక్పదము
- 3.2.6. వ్యవస్థా దృక్పదము
- 3.2.7. ఆర్ధిక దృక్పదము
- 3.2.8. అనుకరణ దృక్పదము
- 3.2.9. మార్పు దృక్పదము

3.3. సారాంశము

3.4.మాదిరి ప్రశ్నలు

3.5. చదువవదగిన గ్రంధాలు

**పరిచయం:**

ఆధునిక రాజనీతి శాస్త్రంలో తులనాత్మక రాజకీయాలు ప్రముఖ స్థానాన్ని ఆక్రమించుకొన్నవి. తులనాత్మక రాజకీయ అధ్యయనానికి చిరకాల చరిత్ర ఉంది. దీని ప్రారంభం క్రీ.పూ. 4వ శతాబ్దంలో ఆరిస్టాటిల్‌తో మొదలైంది. అరిస్టాటిల్ రాజనీతి శాస్త్ర పితామహుడే కాకుండా శాస్త్రీయ దృక్పధంతో తులనాత్మక రాజకీయాల అధ్యయనానికి కూడా ప్రారంభకుడని చెప్పవచ్చును. నేటి రాజకీయాధ్యయనాల్లో తలెత్తే అంశాలు, అధ్యయన పద్ధతులు మొదలైనవాటిని ఆయన అప్పుడే తన రచనల్లో ప్రస్తావించారు. అరిస్టాటిల్ నుంచి స్ఫూర్తి పొందిన అనేక తత్వవేత్తలు– సిసిరో, పోలిబియస్, టాసిటస్, మాకియావెల్లి, మాంటిస్క్యూ సాధారణ రాజకీయ వ్యవస్థల అధ్యయనం, వాటి వర్గీకరణ రకాలు, వాటి అభివృద్ధి, వాస్తవంలో అవి ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించటం మొదలగు అంశాలను వివిధ కాలాల్లో తమ రచనల్లో ప్రస్తావించారు. విశ్లేషించారు. సిద్ధాంతీకరించారు కూడా.

## 3.1. తులవాత్మక రాజకీయ అధ్యయన దృక్పధాలు: (Approaches to the Study of Comparative Politics)

దృక్పదము అనగా ఒక విషయమును ఒక క్రమపద్ధతిలో అధ్యయనము చేసి విశ్లేషణాత్మకముగా వివరించి ఒక భావనను కలుగ జేయడము అని అర్ధము. ఒక శాస్త్రమును అధ్యయనము చేయుటలో ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ కోణాలలో పరిశీలించవలసి వుంటుంది. అందువలన ఇటీవల కాలంలో రాజనీతిశాస్త్ర అధ్యయాన్ని విశ్లేషించడంలో అనేక నూతన దృక్పధాలు, శిల్పపద్ధతులు చోటుచేసుకొన్నాయి. అదే విధంగా తులనాత్మక రాజనీతి శాస్త్రమును అవగాహన చేసుకొనుటకు భిన్న దృక్పదాలు, శిల్పపద్ధతులు (Methods) వాడుకలోనికి వచ్చాయి. ఈ దృక్పధాలు వాస్తవ రాజకీయ చర్చలను అర్ధము చేసుకొని వివరించుటకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఈ భిన్న దృక్పదాల వలన ప్రపంచములోని వివిధ రాజకీయ అంశాలను, వాటి భిన్నత్వములను పోల్చి, వివిధ అంశాలను అర్థం చేసుకోవచ్చును. రాజనీతి శాస్త్ర వేత్తలు వివిధ సామాజిక, విజ్ఞాన శాస్త్రములనుండి అనేక పద్దతులను గ్రహించి తులనాత్మక రాజనీతి శాస్త్రంలో ఉ పయోగించటం జరిగింది. తులనాత్మక రాజనీతి శాస్త్రంలోని వివిధ దృక్పదాలను. రాజనీతిజ్ఞులు ప్రధానంగా రెండు తరగతులుగా విభజించిరి. అవి: 1. సాంప్రదాయ దృక్పదము (Traditional approach) 2. ఆధునిక దృక్పధము (Modem approachi) ఈ దృక్పధములను గూర్చి క్లుప్తంగా ఈ క్రింది విధంగా వివరించబడినది.

### 3.1.1. సాంప్రదాయక దృక్పధము (Traditional Approach) :

తులనాత్మక రాజకీయాలను చాలాకాలంగా సాంప్రదాయక పద్దతుల ద్వారా అధ్యయనం చేయటం జరిగింది. ఆ కాలంలో అధ్యయనం చాలా వరకు పాశ్చాత్య ప్రభుత్వాల అధ్యయనం ఉండేది. సాంప్రదాయక దృక్పధములో ప్రధానమైనవి.

1.. తాత్విక దృక్పధము (Philosophical approach)

2. చారిత్రక దృక్పధము (Historical approach)

3. న్యాయపరమైన దృక్పథము (Legal approach)

4. సంస్థాగత దృక్పథము (Institutional approach)

### 3.1.1.1. తాత్విక దృక్పథము :

ఈ దృక్పరాన్ని ప్లేటో, రూసో, హెగెల్ మొదలగువారు ఉపయోగించారు. ఈ దృక్పథము రాజనీతి శాస్త్రంలో మానవ వైజాన్ని, ఒక నిర్దుష్ట భావాలనుండి ప్రారంభించి దాని నుండి రాజ్యస్వభావము, లక్ష్యాలు, విధులు, భవిష్యత్తులను గుర్తిస్తుంది. వివిధ భావాలను అధ్యయనం చేసి వాటిలో ఏవి ఎక్కువగా ఆచరణలో వుంటాయో కనుగొనుటకు ప్రయత్నిస్తుంది. రాజ్యం పట్ల పౌరుడు ఎందుకు విధేయత చూపాలి? అనే ప్రశ్నలను, నైతిక విలువలను ప్రబోధిస్తుంది. తాత్విక వైఖరి ఒక రాజకీయ సమాజంలో పాలకులు, పాలితులు అంతా ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలంటుంది.

### 3.1.1.2. చారిత్రక దృక్పథము :

ప్రభుత్వ వ్యవస్థలు చారిత్రక లేక శాసన పరమైన పద్దతుల్లో అధ్యయనం చేయబడ్డాయి. ఈ అధ్యయనాల్లో పాశ్చాత్య ప్రజాసామ్యాల రాజకీయ సంస్థలు, వ్యవస్థలు లాంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వబడేది. తూర్పు దేశాలను ఆచరణలో పూర్తిగా విస్మరించటం జరిగింది. రాజనీతి సిద్దాంతపు సూత్రాలను చరిత్ర, న్యాయశాస్త్రం, నీతిశాస్త్రం, తత్త్వశాస్త్రం సహాయంతో రూపొందింపబడేవి. ఈ దృక్పథం సూత్రప్రాయ రాజకీయ సిద్ధాంత సాహిత్యానికి ప్రముఖంగా దోహదం చేసింది.. ఒకవైపు సాంప్రదాయ పద్దతిలో ప్లేటో, కాంట్, హెగెల్ రాజ్యాన్ని ఆదర్శీకరించగా, మరోవైపు అరిస్టాటిల్, హాబ్స్, మాకియావెల్లీలు మరింత వాస్తవికంగా ఆలోచించి, నిర్వహణలో ఉండవలసిన రాజ్యాంగ సిద్ధాంతాలను రూపొందించారు.

చారిత్రక దృక్పదము కొంతవరకు రాజకీయ అనుభవాలను అధ్యయనం చేయటానికి ఉపకరించింది. జర్మన్ జాతీయవాదాన్ని ఏఏ భావపర గతితార్కిక ప్రక్రియ ద్వారా అధ్యయనం చేసినా హెగెల్, చైనా, ఇండియా, పర్షియా, ముస్లిం ప్రపంచాన్ని ప్రాచీన మధ్యయుగాల పాశ్చాత్య చరిత్రను విశ్లేషించాడు. చారిత్రక వైఖరిని అవలంబించిన వారు మాంటెస్క్యూ, హెరాల్డ్ లాస్కీ ముఖ్యులు,

### 3.1.1.3 చట్ట పరమైన దృక్పథము:

రాజనీతి శాస్త్రం, చట్టానికి మధ్య ఉన్న సంబంధాన్ని గ్రోషియస్, బెంథామ్, ఆస్టిన్, డైసీలు వివరించారు. సాంప్రదాయక దృక్పరంలో అధ్యయనం చేసిన శాస్త్రజ్ఞులు వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వము, సార్వభౌమాధికారము, రాజకీయ సంస్థలను హక్కులు - బాధ్యతలు, రాజకీయబద్ధత, ప్రభుత్వంగాలు, రాజ్యాంగము మొదలగు అంశములపై మాత్రమే దృష్టిని కేంద్రీకరించిరి. అయితే ఈ దృక్పథం చాలాకాలం ఆచరణలో ఉండి, అందుబాటులో ఉన్న సాక్ష్యాల ద్వారా పరిశీలించిరి. ఈ దృక్పదము తులనాత్మకం కానటువంటిది. రాజకీయ సంస్థల లేక ప్రభుత్వాల తులనాత్మకత చాల స్వల్పంగా ఉండేది. తులనాత్మకత కంటే వర్ణణాత్మక అధ్యయనం చారిత్రకంగానో, న్యాయపరంగానో ఉండేది.

చారిత్రక దృక్పధం కొన్ని సంస్థల పుట్టుకలను, ఆ వ్యవస్థల పరిణామము, ప్రజల ఆచార సాంప్రదాయములకు ప్రాధాన్యత ఇవ్వగా, న్యాయపరమైన దృక్పధం ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల అధికారాలు, అమలులో ఉన్న రాజ్యంగ న్యాయపరమైన ఆంశాలపరంగా వాటి సంబంధాలకు ప్రాధాన్యం ఇచ్చేది.

### 3.1.1.4. వ్యవస్థ లేదా సంస్థా దృక్పధము:

ఈ దృక్పధాన్ని అధ్యయనం చేసిన రాజనీతిజ్ఞలలో HJ. లాస్కీ, C.M. స్ట్రాంగ్, జేమ్స్ పాలిబియస్ ముఖ్యులు. పార్టీవ్యవస్థ పుట్టుక, అభివృద్ధి, శాసన, కార్యనిర్వాహక శాఖ, న్యాయవ్యవస్థల నిర్మాణము. పరిణామాలను గూర్చి వివరించిరి.

### 3.1.1.5. సాంప్రదాయ దృక్పధము - విమర్శ :

సాంప్రదాయ దృక్పద అధ్యయనంలో అభివృద్ధి, మార్పుకు కారణమైన ప్రగతిశీల అంశాలను విస్మరించడం జరిగింది. మొత్తం దృక్పదం చాలా వరకు స్థిరంగా (Static) ఉండేది. అధ్యయనాలు ముఖ్యంగా పుస్తక రూపంలో (Monographic) ఉండేది. ఈ అధ్యయనాల్లో ఒకదేశం, ఒక ప్రత్యేక సంస్థను మాత్రమే అధ్యయనం చేయబడేది. చాలా సందర్భాల్లో దేశంలోని ఒక ప్రత్యేక సంస్థను అధ్యయనం చేయడం జరిగేది. ఈ అధ్యయనాలు పాశ్చాత్య: వ్యవస్థలను గురించి చర్చించటం వలన ఇతర వ్యవస్థలు పూర్తిగా విస్మరించబడ్డాయి. ఈ అధ్యయనాలు సమాజాల నియమబద్ధం. కాని ఏర్పాట్లను, నిర్ణయ నిర్మాణ ప్రక్రియ రూపకల్పనలో వాటి పాత్రను పరిగణనలోనికి తీసుకోలేదు. ఈ దృక్పధాల పట్ల తృప్తి చెందిన శాస్త్రవేత్తలు ఆధునిక పద్ధతిలో తులనాత్మక రాజనీతిని అధ్యయనం చేసిరి.

### 3.2. ఆధునిక దృక్పధాలు ( **Modern Approaches :**

సాంప్రదాయక అధ్యయనంలో కేవలం సాత్విక, నైతిక సంస్థ, చారిత్రక మరియు న్యాయపరమైన అంశాలు మాత్రమే తెలియును. –కానీ వాటి ఉద్దేశ్యములు, లక్ష్యములు తెలియవు. వాటిని తెలుసుకొనటకు ఆధునిక అధ్యయనం అవసరం. ఈ ఆధునిక అధ్యయనము ముఖ్యంగా విషయసేకరణ మీద ఆధారపడుతుంది. దీనిని డేవిడ్ ఈస్టన్, జి.ఎ. ఆల్మండ్, మాక్సెవెబర్, రాబర్టు డాల్ వంటివారు విశ్లేషించారు. ఈ ఆధునిక ఆధ్యయమునకు సాపేక్ష విలువలు లేనప్పుడు సాధ్యంకాదు. మరియు దీనికి అనుగుణమైన దత్తాంశ సేకరణ గణన (Relevant data) అవసరము. ఈ దిగువ ఇవ్వబడిన ఆధునిక దృక్పధాలను పరిశీలించుట సమంజసము.

### 3.2.1 సామాజిక దృక్పధము ( **Sociological Approach) :**

రాజ్యం రాజకీయ సంస్థలకంటే ఎక్కువగా సామాజికరణమైన సంస్థగానే వున్నదన్న మాక్స్ వెబర్, స్పెన్సర్ల అభిప్రాయంతో సమాజిక దృక్పదాన్ని బలపరచిన డేవిడ్ ఈస్టన్, జి.ఎ. ఆల్మండ్ ఏకీభవిస్తారు. వీరి అభిప్రాయంలో రాజ్యం, సమాజం రెండూ మిళితమై రాజకీయ సామాజికీకరణ జరుగుతుంది. అనగా రాజకీయ సంస్కృతి అనేది ఉద్భవిస్తుంది. రాజకీయ సంస్కృతి అనేది కూడా సమాజశాస్త్ర దృక్పధంలో చేరింది. వ్యక్తుల రాజకీయ ప్రవర్తనను అర్థం చేసుకొనడానికి ఈ దృక్పధం ఉపయోగపడుతుంది.

### 3.2.2. మనస్తత్వ శాస్త్ర దృక్పథము (Psychological Approach) :

రాజనీతిశాస్త్రం వ్యక్తి మనస్తత్వమునకు చాల దగ్గరగా ఉంటుంది. రాజనీతిశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రంలోని విషయాలకు బాగా ప్రభావితం అయింది. లాస్వెల్, రాబర్ట్ ఎ.డాల్ మొదలగువారు మనోవిజ్ఞాన దృక్పథమును బలపరచినారు. వీరి అభిప్రాయం ప్రకారం మానవ వ్యక్తిత్వంలో అంతర్భాగాలుగా వుండే మనోద్రేకాలు, అలవాట్లు, సహజ భావము, ఆహం మొదలగు అంశాలు మనస్తత్వశాస్త్ర దృక్పథంలో ముఖ్యపాత్ర వహిస్తాయి.

### 3.2.3. ప్రవర్తనా దృక్పథము (Behavioural Approacle):

రెండవ ప్రపంచయుద్ధం తరువాత 1950 మధ్యకాలంలో రాజకీయ ప్రవర్తనాంశమునకు అధిక ప్రాధాన్యత లభించినది. రాజనీతి శాస్త్రంలో ప్రవర్తనావాద ధోరణికి పునాదులు వేసినవారిలో బ్లెంట్లీ, మెరియములు ప్రముఖులు, అమెరికా శాస్త్రవేత్తలు దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ప్రవర్తనావాద దృక్పదము విషయసేకరణ, పరిశీలన మరియు వాస్తవికతపై ఆధారపడి ఉంటుంది. వాస్తవములను సేకరించి మానవుని ప్రవర్తనకు రాజ్యమునకు వున్న సంబంధాలను విశ్లేషిస్తుంది. మనిషి వాస్తవిక ప్రవర్తన మీదనే రాజకీయ, సామాజిక దృక్పథము కేంద్రీకరించబడుతుంది. ఇది మానవ సంఘాల ప్రత్యేక ప్రవర్తనకు ప్రాధాన్యతను ఇస్తుంది. మరియు సిద్ధాంతమునకు, ఆచరణకు ఉన్న సన్నిహితత్వమును వివరిస్తుంది.

### 3.2.4. శాస్త్రీయ దృక్పథము ( Scientific Approach) :

ఈ దృక్పథంలో విషయ వివేచనకు అనుకూలించే ముఖ్య సాధనాలను పరిశీలించి, అలా పరిశీలించిన విషయాన్ని ఆచరణలో ఉంచిన సిద్ధాంతం, ఆశించిన ఫలితాన్ని ఇస్తుందో లేదో / గమనించి అమలు చేయదగినదయితే అమలు చేయడం, తగిన ఫలితాలు రావనుకొన్నప్పుడు వదిలివేయడం జరుగుతుంది. అంతేకాక శాస్త్రీయ పద్దతి వలన గతంలో ప్రతిపాదించబడిన రాజనీతి సిద్ధాంతాలు ప్రస్తుతం ఎంతవరకు ఉపయోగపడతాయి. అనే విషయాన్ని తెలుసుకోవచ్చును.

### 3.2.5. నిర్మితుల విధుల దృక్పథము (Structure Functional Approach)

నిర్మితుల విధుల దృక్పథమును గాబ్రియల్ ఆల్మండ్, పాంటెంగ్టన్, డేవిడ్ ఆప్టర్ మొదలగువారు విశ్లేషించారు. వ్యవస్థనిర్మితుల విధులు అధ్యయనానికే అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. ఈ దృక్పథం వలన ఉపయోగమేమిటని ప్రశ్నించుకొనగా – ఇది మొదట 'రాజకీయాలను ' నిర్వచించటానికి ప్రయత్నిస్తుంది. రాజకీయ వ్యవస్థలు రెండు రకాలుగా లాంఛనప్రాయ సంస్థల నిర్మితుల పరంగా ప్రభుత్వం' లేదా 'సార్వభౌమత్వ రాజ్యాలు' పరంగా నిర్మితులై నిర్వహించే కర్తవ్యపరంగా నిర్వచించవచ్చును. తులనాత్మక రాజకీయ అధ్యయనంలో నిర్మితుల విధుల వద్దతి నానాటికి ప్రాముఖ్యం సంతరించుకొంది. దీనికి అనేక కారణాలు దోహదం చేశాయి. వాటిలో ముఖ్యమైనవి.

1. అభివృద్ధి చెందుతున్న రాజ్యాలల్లో తరచు సంభవిస్తున్న మార్పులు త్వరితగతిన ఏర్పడుతున్న పరిణామాలు, నిర్మితుల – విధుల దృక్పదము, ఆ సమాజాల అధ్యయనానికి అనువర్తింప చేయడానికి దోహదం చేసింది.

సామాజికగతి తార్కికాలను విశ్లేషించడానికి పై పద్ధతిని పాశ్చాత్య రచయితలు చాలావరకు ఉపయోగించడం జరుగుచున్నది. త్వరితంగా మార్పులు చెందుతున్న సామాజిక, రాజకీయ వ్యవస్థలను అధ్యయనం చేయటానికి నిర్మితి- విధుల పద్ధతిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు..

### 3.2.6. వ్యవస్థా దృక్పధము ( System Approach):

ఆధునిక కాలంలో వ్యవస్థా దృక్పధం చాలా ప్రాముఖ్యతను సంతరించుకొన్నది. వ్యవస్థలోని వివిధ అంశాలు ఒక దానితో మరొకటి ముడిపడి ఉంటాయి. మరియు ఒకదానిమీద మరొకటి: ఆధారపడి ఉంటాయి. ఈ భావనను ముఖ్యంగా ప్రకృతి విజ్ఞాన శాస్త్రంనుండి గ్రహించడం జరిగింది. రాజనీతి శాస్త్రంలో వ్యవస్థల విశ్లేషణ ఉపయోగాన్ని ప్రవేశపెట్టినవారు డేవిడ్ ఈస్టన్, కార్ల్ డ్యూష్, ఆల్మండ్ మోర్టాన్ కాప్లాన్ మొదలగువారు. అన్ని విషయ భాగాలకు చెందిన 1 వ్యవస్థలను ఒక సామాన్య భావన ద్వారా అర్థం చేసుకొని, ఆ అవగాహన ద్వారా ఒక సాధారణ సిద్ధాంతము (General System Theory) ను రూపొందించటం ఈ దృక్పధము యొక్క లక్ష్యం. ఒక వ్యవస్థ పని విధానమంతా అది వాస్తవంగా ఏ విధంగా పనిచేస్తుందనే దానిమీద ఆధారపడుతుంది. ఈ దృక్పదాన్ని డేవిడ్ ఈస్టన్ జీవ శాస్త్రమునుండి గ్రహించి రాజకీయ వ్యవస్థ అనే భావనను ప్రవేశ పెట్టినాడు.

### 3.2.7. ఆర్థిక దృక్పధము ( Economic Approach) :

ప్రముఖ రాజనీతి తత్వవేత్తలైన జె. యస్. మిల్, కారల్ మార్ఘ్ మొదలగువారు రాజ్యమును ఆర్థికముగా నిర్వచించిరి. ఆర్థిక దృక్పరం ప్రకారము వస్తువులు ఉత్పత్తి మరియు పంపిణీ అనేది రాజ్యము యొక్క పరిధిలోనే ఉంటుంది. రాజ్యం అనేది రాజకీయ కార్యకలాపాలలో పాలుపంచుకొంటుంది. ఉత్పత్తి, పంపిణీ క్రమాన్ని రాజ్యం క్రమబద్ధం చేస్తుంది. అది రాజకీయ క్రమాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ దృక్పదం మూలంగా ఉదార వాదం, సోషలిజం, కమ్యూనిజం వంటి భావనాలోచనలు రాజనీతి శాస్త్రంలోకి వచ్చాయి.

**3.2.8.** అమకరణ దృక్పధము (Simulation Approach) అనుకరణ పద్దతి అనగా ఊహించుకోవడము లేదా ఒకాదానిని అనుసరించడము అని అర్థము. కారల్ డ్యూష్ (Kari Deutsh) చెప్పినట్లు ఇందులో ప్రభుత్వము అనేది మానవుని యొక్క సాంఘిక, ఆర్థిక లక్ష్యాల పరిపూర్ణతకే ప్రాధాన్యత వహించాలని నిర్ణయించబడింది. నిర్ణయము చేసే పద్దతి ఆ శాస్త్రజ్ఞునియొక్క పరిశీలన పద్ధతి మీద ఆధారపడుతుంది. ఈ దృక్పధము ద్వారా మూడు విషయాలు మనకు గోచరిస్తాయి. అవి:

1. రాజకీయ సమాచారము. (Political Communication)
2. నిర్ణయ రూపకల్ప సిద్ధాంతము (Decision Making Theory)
3. క్రీడా సిద్దాంతము (Game Theory)

ఈ ధృక్పధమును Karl, Devidson, అలెగ్జాండర్, హెమిల్టన్, సైమన్ మొదలగువారు సమర్థించిరి.

### 3.3. దృక్పథము ( **Marxian Approach**) :

మానవుడు ఒక ఆర్థిక జీవి అనే ప్రాతిపదికపై మార్క్స్ దృక్పదం తీర్చిదిద్దబడినది. ఈ ఆర్థికాంశంలో వస్తువుల సేవల ఉత్పత్తి, పంపిణి, మారక ప్రక్రియలను మాత్రమే చేర్చడం కాకుండా మొత్తం మానవ మనుగడకు అత్యవసరమైన పరిస్థితులను కూడా చేర్చడం మార్క్స్ దృక్పథంలోని ముఖ్యాంశము. మార్క్స్ దృక్పథం సరియైన శాస్త్రీయ సమాజ భావనను నిర్మించటానికి ప్రయత్నిస్తుంది. ఆయా సమాజాల యదార్థ చారిత్రక పరిణామాలను మార్క్సిస్టు సమాజ పరిణామ చరిత్రలో అధ్యయనం చేయటానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. యదార్ధ చారిత్రక పరిస్థితులను విస్మరించే ఏ ఇతర తాత్విక సిద్ధాంతాన్ని అయినా మార్క్సిస్టు దృక్పథం ఖండిస్తుంది. ఉత్పత్తిదారునికి, శ్రామికునికి జరిగిన ఆర్థికపోరాటమే చరిత్ర అని తెలియజేయుచున్నది. మానవ చరిత్ర సంఘర్షణలతో కూడివున్నదని వివరించాడు. చరిత్ర గమనంలో విస్తరింపబడిన రాజకీయ, ఆర్థిక విషయాలను వివరించాడు. మార్క్స్ సామాజిక మార్పుల విషయంలో శాస్త్రీయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.

పైన వివరించబడిన ఆధునిక దృక్పథాలను తులనాత్మక రాజకీయాలలో వాడటం జరుగుతున్నది.

### 3.4. సారాంశము :

తులనాత్మక రాజకీయాల అధ్యయనం వివిధ దశల్లో ప్రాచీన గ్రీకుల కాలంనుండి ప్రస్తుతకాలం వరకూ అనేక రకాలుగా అభివృద్ధి చెందింది. ప్రారంభంలో భావాలకు, ప్రమేయాలకు ప్రాధాన్యతనిచ్చింది. అటు తరువాత విలువలతో కూడిన సిద్ధాంతాలు అవతరించాయి. ఆ తరువాత ఆధునిక కాలంలో అనగా 18, 19 వ శతాబ్దంలో లాంఛనప్రాయ, చట్టబద్ద రాజకీయ సంస్థల నిర్మితుల పై రాజ్యాంగాలు, సంస్థలు తులనాత్మక రాజకీయాల అధ్యయనం తన దృష్టిని సాధించింది. 20 వ శతాబ్దం ప్రారంభం నాటికి జాతీయ అంతర్జాతీయ రంగాల్లో ఏర్పడిన మార్పులు – ముఖ్యంగా రెండో ప్రపంచ యుద్ధానంతరము నూతనంగా ఆవిర్భవించిన పాశ్చాత్యేతర రాజ్యాలు, తులనాత్మక రాజకీయాల అధ్యయనం దృక్పథాలు విప్లవాత్మకమైన మార్పులు తీసుకొని వచ్చాయి. ఫలితంగా ఈనాడు తులనాత్మక రాజకీయాల అధ్యయనం సాంప్రదాయక వర్ణన, లాంఛనప్రాయ నిర్మితుల విశ్లేషణ శృంఖాల నుండి విముక్తి పొంది శాస్త్రీయ దృక్పథంతో వ్యవస్థల అధ్యయనం చేయడం ప్రారంభమైంది. సాంప్రదాయ ఆధ్యయనములో కేవలము రాజ్యము, ప్రభుత్వములను మాత్రమే అధ్యయనము చేయుట జరుగును. అయితే అధికారము ఏ విధముగా ఉపయోగించబడునో అధ్యయనము చేయుటకు తులనాత్మక రాజనీతి అధ్యయనము యొక్క ప్రత్యేకతగా భావించవచ్చును.

### 3.5. మాదిరి ప్రశ్నలు :

1. తులనాత్మక రాజకీయాలు అనగానేమి? తులనాత్మక రాజకీయాల స్వభావమును, పరిధిని వివరింపుము.

2. తులనాత్మక రాజకీయాల అధ్యయన అభివృద్ధిని విశ్లేషింపుము.

3. తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో ఆధునిక దృక్పథములను పేర్కొనము.

**లఘువ్యాసరూప ప్రశ్నలు:**

1. తులనాత్మక రాజనీతి శాస్త్ర లక్షణాలు పేర్కొనుము.
2. శాస్త్రీయ దృక్పదం అనగానేమి?
3. నిర్మితివిధుల విశ్లేషణ
4. సాంప్రదాయక దృక్పధాలను పేర్కొనుము.
5. రెండవ ప్రపంచ యుద్ధానంతరం తులనాత్మక రాజకీయాల్లో మార్పులు తెలుపుము.

**3.6 చదువవదగిన గ్రంధాలు:**


| | | |
|---|---|---|
| 1. Pye, Lucian W | : | Aspects of Political Development. |
| 2. Johari, J.C | : | Comparative Politics. |
| 3. Almond G. and Powell, B | : | Comparative Politics a Development Approach |
| 4. Hari Hara Das | : | Comparative Politics and Government. |



రచయిత

డా॥ యం. పాండు రంగారావు

# పాఠం - 4

# రాజకీయాభివృద్ధి - రాజకీయ ఆధునీకరణ

4.0 లక్ష్యం :

రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఆవిర్భవించిన రాజ్యాంగాలలో ప్రభుత్వ పద్ధతులు, శీఘ్రగతిన ఒక స్థాయి నుండి మరొక స్థాయికి తీవ్రమార్పులకు గురి అయినవి. ఈ మార్పుల ఫలితంగా కొంత అభివృద్ధిని సాధించినవి. ఆ అభివృద్ధిని పాశ్చత్య రాజ్యాలతో పోలుస్తూ రాజనీతిజ్ఞులు అధ్యయనం చేసిరి. వారి అధ్యయనంలో 'రాజకీయాభివృద్ధి', 'రాజకీయ ఆధునీకరణ' అను పదములను ఉపయోగించబడెను. కావున వివిధ రాజనీతిజ్ఞులు రాజకీయాభివృద్ధిపై వారి భావనలను గురించి తెలుసుకోవటం ఈ పాఠం యొక్క ముఖ్య లక్ష్యం.

విషయ క్రమం

4.1 పరిచయం

4.2 రాజకీయాభివృద్ధి - అర్థం - నిర్వచనము

4.2.1 లూసియన్ పై రాజకీయాభివృద్ధిపై వివరణ.

4.2.1.1. సమానత్వం

4.2.1.2 సామర్థ్యం

4.2.1.3. విభిన్నతలు

4.3 రాజకీయాభివృద్ధిపై ఆల్మండ్, పావెల్ భావాలు

4.3.1 ప్రధానాంశాలు

4.4 రాజకీయాభివృద్ధిలో సంక్షోభం

4.4.1 వ్యక్తిత్వ సంక్షోభం

4.4.2 శాసనబద్ధత సంక్షోభం.

4.4.3 సునిశిత దృష్టిసంబంధమైన సంక్షోభం

4.4.4 భాగస్వామ్య సంక్షోభం

4.4.5 సమగ్రత సంక్షోభం

4.4.6 పంపిణీ సంక్షోభం

4.5 రాజకీయ ఆధునీకరణ

4.5.1 ఆధునీకరణ

4.6 రాజకీయ ఆధునీకరణ- నిర్వచనము

4.6.1 రాజకీయ ఆధునీకరణ లక్షణాలు

4.7 సామ్యుల్ హంటింగ్టన్ రాజకీయ క్షీణత

4.8 రాజకీయ క్షీణతకు గల కారణాలు

4.9 మూడవ ప్రపంచ రాజ్యాలలో రాజకీయ క్షీణతకు దారి తీయు పరిస్థితులు

4.10 సారాంశము

4.11 మాదిరి ప్రశ్నలు

4.12 చదువదగిన గ్రంథాలు

## 4.1 పరిచయం :

రాజకీయాభివృద్ధి రాజనీతి శాస్త్ర పదకోశంలో కొత్తపదం, 'రాజకీయాభివృద్ధి' అన్న పదాన్ని మొదటి రాజనీతి శాస్త్రవేత్తలు విధాన నిర్మాతలు మాత్రమే ఉపయోగించారు. ఈ అభివృద్ధి అన్న పదాన్ని ఆర్థికశాస్త్ర, సామాజిక శాస్త్రవేత్తలు వాడటంతో, ఈ పదం విద్యారంగంలో ప్రవేశించింది. తులనాత్మక రాజకీయాలలో, ఈ పదం ఇటీవల కాలంలోనే వాడుకలోకి వచ్చినది. అయితే రాజకీయాభివృద్ధి అను భావనకు సంబంధించి స్పష్టమైన నిర్వచనాన్ని ఎవరు నిర్వచించలేదు. శాస్త్రవేత్తలు రాజకీయాభివృద్ధిని వివిధ భావాలతో నిర్వచించిరి. ఆధునిక కాలంలో ముఖ్యంగా తులనాత్మక రాజకీయాలలో ప్రముఖ పాత్రను నిర్వహించుచున్నది.

రాజకీయాభివృద్ధి భావనను తులనాత్మక రాజనీతి విద్యార్థులు ప్రత్యేకంగా అధ్యయనం చేయడానికి ముఖ్యకారణం, రెండవ ప్రపంచయుద్ధం తరువాత ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలో అనేక ప్రాంతాలు వలస పాలననుండి విమోచన చెంది స్వతంత్ర రాజ్యాలుగా రూపొందాయి. ఈ స్వతంత్ర జాతీయ రాజ్యాలను మూడవ ప్రపంచ దేశాలు అని అంటారు. ఆ దేశాలు అభివృద్ధికి ఆధువీకరణకు చేస్తున్న ప్రయత్నాలు అమెరికా రాజనీతి శాస్త్రవేత్తలను ఆకర్షించి, వారిచేత రాజకీయాభివృద్ధి భావనను అధ్యయనం చేయ ప్రోత్సహించాయి. అభివృద్ధి చెందుతున్న దేశాల పర్యావరణ స్థితులను పరిగణనలోకి తీసుకొని వారు ఆ దేశాలకు సంబంధించిన అధ్యయనాన్ని నిర్వహించారు.

పాశ్చాత్య దేశాలకు చెందిన రాజనీతిజ్ఞులు ఈ కొత్త రాజకీయ వ్యవస్థలను అధ్యయనం చేయడంలో వీరు వారి వారి దేశాలలో రూపొందించుకొన్న సామాజిక, రాజకీయ పరిశోధనా పద్ధతులను ఉపయోగించినారు. ఈ విధంగా తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో ఒక నూతన దృక్పధం అభివృద్ధి చెందింది.

## 4.2 రాజకీయాభివృద్ధి - అర్ధము - నిర్వచనము :

'రాజకీయాభివృద్ధి' అను పదము సరైనటువంటి నిర్వచనము, అర్ధము, వివరణ పొందలేక పోయినది. దీనికి ఒక ముఖ్య కారణము 'రాజకీయాభివృద్ధిని' అంతర్ శాస్త్రీయ దృక్పధముతో అధ్యయనం చేయడమే. ప్రధానంగా 'ఆధునీకరణ', 'అభివృద్ధి' అనే భావాలను దృష్టిలో వుంచుకొని మూడవ ప్రపంచ రాజకీయ వ్యవస్థ ప్రక్రియలను అధ్యయనం చేయడంలో జి.ఎ. ఆల్మండ్, జేమ్స్, యస్. కోలెమెన్, లీనార్డ్ బిండర్, లాస్వెల్, డేవిడ్ ఎపిటర్, మెరెన్నర్, ఎ. రోస్టో, సిడ్నీ వెర్బా, ఎఫ్.డబ్ల్యూ రిగ్స్, పి. హంటింగ్టన్ మొదలైన రాజనీతిజ్ఞులను ఈ సందర్భంలో మనం గుర్తుంచుకోవాలి. వీరు ముఖ్యంగా మూడవ ప్రపంచ రాజ్య విషయాలను ఆర్థిక, సాంఘిక, రాజకీయ దృక్పధాలతో అధ్యయనం చేసిరి. అయితే లూసియన్పై అనే అమెరికన్ రాజనీతిజ్ఞుడు ఇతర రాజనీతి శాస్త్రజ్ఞుల కంటె రాజకీయాభివృద్ధిని గురించి సుదీర్ఘ అధ్యయనం చేసి వివరించడం జరిగింది. తన రచనల్లో లూసియన్పై రాజకీయాభివృద్ధి, లక్షణాలు, రాజకీయాభివృద్ధి సాధన, మూడవ ప్రపంచదేశాల్లో ఉత్పన్నమవుతున్న సమస్యలను క్షుణ్ణంగా చర్చించారు. రాజకీయాభివృద్ధిపై తన అభిప్రాయాన్ని చెప్పేముందు, ఆ భావనపై వివిధ రాజనీతి శాస్త్రజ్ఞులు వెలిబుచ్చిన అభిప్రాయలను పరిశీలించిన తరువాత తన అభిప్రాయాలను ప్రకటించారు. అందువల్ల రాజకీయ అభివృద్ధి అర్థాలను పరిశీలించడం చాలా ముఖ్యమైన విషయం.

i) ఆర్థికాభివృద్ధికి ముందు కావలసింది రాజకీయాభివృద్ధి: బెంజిమన్, హిగ్గిన్స్, భార్భరావార్డ్ వంటి ఆర్థిక శాస్త్రజ్ఞులు రాజకీయాలు ఆర్థికాభివృద్ధికి పూర్వాంశమన్న విషయాన్ని వెలిబుచ్చారు. వీరి దృష్టిలో ఆర్థికాభివృద్ధిపై రాజకీయ సాంఘిక పరిస్థితుల ప్రభావం ఉంటుంది. రాజకీయ, సాంఘిక పరిస్థితులు ఒక రాజ్యంలో స్థిరంగా ఉన్నప్పుడే ఆ రాజ్యంలో ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నది వీరి భావన. ఆర్థికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన రాజ్యం, రాజకీయంగా కూడా అభివృద్ధి చెందినదై ఉండాలంటున్నారు. ఇందులో రాజకీయాభివృద్ధికి తగిన పరిస్థితులు లేనప్పుడు రాజ్యం ఆర్థికంగా, పారిశ్రామికంగా వెనుకబడి ఉంటుందన్న భావం ఉంది.

లూసియన్పై అభిప్రాయంలో సైవివరణలో సానుకూల భావనకంటే వ్యతిరేకాత్మక భావం ఎక్కువగా ఉంది. వాస్తవంలో చాలా దేశాలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయి. అంతమాత్రం చేత ఆ దేశాలలో రాజకీయాభివృద్ధి కొరవడిందని చెప్పలేం. వెనుకబడిన దేశాల ప్రజలు ఆర్థిక ప్రగతిలో సంబంధం లేనట్టి రాజకీయ అభివృద్ధిపట్ల ఆకర్షితులై ఉన్నారు.

ii) రాజకీయాభివృద్ధిని పారిశ్రామిక ప్రగతితో ముడివేయడం వాల్టు డబ్ల్యూ రోస్టావ్ అభివృద్ధి చెందిన పారిశ్రామిక సమాజాల్లో కొన్ని రాజకీయ చర్యలు, ప్రవర్తనలు విలక్షణంగాను ప్రముఖముగాను కనిపిస్తాయి. అదే రాజకీయాభివృద్ధి, అవే రాజకీయాభివృద్ధికి చిహ్నాలు.

లూసియన్పై అభిప్రాయంను విభేదించెను. ఆయన అభిప్రాయంలో కేవలం పారిశ్రామిక ప్రగతి ఒక్కటే రాజకీయాభివృద్ధిని నిర్ణయించలేదు. పరిపాలనా పద్ధతులు, న్యాయవ్యవస్థ, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు, రాజకీయ కార్యకలాపాల్లో ప్రజల చురుకైన పాత్ర మొ॥ అంశాలను కూడా పరిగణలోనికి తీసుకొనవలెనని లూసియన్పై అభిప్రాయపడెను.

iii) రాజకీయాభివృద్ధి ఆధునీకీకరణ కల్గివుండుట కారల్ డూష్ (Karl Deutch). సీమూర్ మార్టిన్ లిపిసెట్ (Seymore Martin Lipse, జేమ్స్ యస్ కోల్మాన్ (James S Coleman) వంటి సామాజిక సిద్ధాంతకారులు అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల రాజకీయ పరిస్థితులను అభివృద్ధి చెందుతున్న దేశాలు అనుకరించి ప్రయత్నించడమే రాజకీయాభివృద్ధిగా పేర్కొన్నారు. వీరి దృష్టిలో రాజకీయాభివృద్ధికి ఆధునిక పాశ్చాత్య రాజ్యవ్యవస్థలు మార్గదర్శకాలు.

లూసియన్‌పై ఈ విషయాలను కూడ విభేదించెను. అందుకు కారణము పాశ్చాత్య ఆధునిక (Western Modern) అను రెండు భావాల మధ్య విభేదాన్ని విడమర్చి చెప్పటంలో వీరి వివరణ విఫలమైనదని, లూసియన్‌పై విమర్శించారు. అంతేగాక, వెనుకబడిన లేదా అభివృద్ధి చెందుతున్న రాజ్యాలు అభివృద్ధి చెందిన రాజ్యాలను అనుకరించు ప్రయత్నంలో ఎలాంటి పరిస్థితుల్లోను తమ చరిత్రను, ఆచార సాంప్రదాయాలను ఫణంగా పెట్టలేవు.

iv) రాజకీయాభివృద్ధి రాజ్య నిర్వహణా స్థోమతను కల్గియుండుట కె. హెచ్. సిల్వర్, విలియం మెకార్ట్, ఎడ్వర్డు ఎషిల్స్ మొదలగు సామాజిక శాస్త్రవేత్తలు ఆధునిక జాతి రాజ్యం ఏర్పడి, వ్యవస్థీకృతమైన రాజకీయ జీవితం కలిగి, రాజకీయ విధులు నిర్వహించే సామర్థ్యత ఉండటమే రాజకీయ అభివృద్ధి అని అభిప్రాయపడ్డారు. కాని రాజకీయాభివృద్ధి జాతి రాజ్య నిర్మాణంతో ఆగిపోదు. జాతీయతా భావం వివిధ వర్గాల ప్రజల మధ్య పెంపొందించి, తద్వారా ప్రజాభీష్టమైన కార్యక్రమాలు చేపట్టి, ప్రజలను సంతృప్తి పరచటమే రాజకీయాభివృద్ధి అవుతుందని లూసియన్‌పై అభిప్రాయపడ్డారు.

v) పరిపాలనా, న్యాయపరమైన అభివృద్ధిగా రాజకీయాభివృద్ధి మాక్స్వెబర్, జోసెఫ్ టాల్కెట్ పరసన్ వంటి సామాజిక సిద్ధాంతకారులు రాజ్యవ్యవస్థ పాలనాపరంగాను, శాసనపరంగాను, అభివృద్ధిచెందటాన్ని రాజకీయాభివృద్ధిగా పేర్కొన్నారు. ఈ నిర్వచనం ప్రకారం రాజకీయాభివృద్ధికి సమర్థవంతమైన ఉద్యోగిస్వామ్యం చాలా అవసరం. కాని రాజకీయాభివృద్ధి ముఖ్య లక్షణాలైన పౌరశిక్షణ. ప్రజాభాగస్వామ్యం, మొదలైన వాటిని ఈ భావన నిర్లక్ష్యం చేసిందని లూసియన్‌పై విమర్శించెను.

vi) రాజ్య పాలనా వ్యవహారాలలో విస్తృత భాగస్వామ్యం కల్గిఉండటమే రాజకీయాభివృద్ధి : రాజకీయ చైతన్యం, భాగస్వామ్యం విస్తృత పరచుకొనే దిశలో ప్రజలు ప్రవర్తించటాన్ని రాజకీయాభివృద్ధి చిహ్నాలుగా రూపర్ట్ ఎమర్సన్, బెర్రీస్ ట్జలు పేర్కొన్నారు. ఇటువంటి రాజకీయాలు సమాజంలో ఉద్రేకాలకి, అవినీతికి దారితీసే అవకాశం కల్పిస్తాయని లూసియన్పై పేర్కొన్నారు.

vii) ప్రజాస్వామ్యం నెలకొల్పుటయే రాజకీయాభివృద్ధి : ప్రజాస్వామ్య వ్యవస్థలు, అలవాట్లు కలిగి ఉండటాన్ని రాజకీయాభివృద్ధిగా కొందరు రాజనీతి శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. జోసెఫ్ లాపలాంబరా ప్రజాస్వామ్యం రాజకీయాభివృద్ధి రెండింటి సంబంధాన్ని చక్కగా వివరించారు. లూసియన్‌పై ఈ అభిప్రాయంతో కూడా పూర్తిగా ఏకీభవించలేదు. రాజకీయాభివృద్ధి ప్రజాస్వామ్యంతోనే ముడిపడి ఉంటే ప్రజాస్వామ్యేతర సమాజాల మాట ఏమిటి ? అక్కడ అభివృద్ధి ఎట్లా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

viii) స్థిరత్వం లేదా క్రమబద్ధమైన మార్పుగా రాజకీయాభివృద్ధి: కారల్ దూష్, ఫ్రెడ్ డబ్ల్యూ, రిగ్స్

అభిప్రాయంలో, పరిసరాలలో మార్పులు తెచ్చే సామర్థ్యంతోపాటు సామాజిక, ఆర్థిక స్థిరత్వం చేకూర్చటంలో కూడా రాజకీయాభివృద్ధి ఆధారపడి ఉంది. ఏ ఉద్దేశ్యం కోసం మార్పు కావాలి? ఈ మార్పులు ఎలాంటి పద్ధతి అవలంభించాల్సి ఉంటుంది ? అనే ప్రశ్నలకు ఈ సిద్ధాంతము వివరాలు ఇవ్వలేదు.

**ix) అధికారాన్ని సమీకరించటం రాజకీయాభివృద్ధి :** జేమ్స్ ఎస్ కోల్మాన్, గేబ్రియర్ ఆల్మండ్‌ల అభిప్రాయంలో వివిధ రాజ్యాల వనరులు సమానంగా ఉండవు. ఆయా రాజ్యాల వనరుల స్థాయిని బట్టి ఆయా దేశాల అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. తమకు ఉన్న వనరులను ప్రజలకు అవసరమైన కోర్కెలను తీర్చడానికి సక్రమంగా సమీకరించే శక్తి కలిగి ఉన్న రాజ్యమే రాజకీయంగా అభివృద్ధి చెందిందని చెప్పవచ్చును. ఇలాంటి అన్వయం కేవలం ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థలకే సరిపోతుందని లూసియన్‌పై వివరించారు.

**x) బహుముఖ ప్రక్రియలతో కూడిన సామాజిక మార్పు రాజకీయాభివృద్ధి:** డొనాల్డ్ యల్.యమ్. బ్లాక్మెర్ డానియల్ లెర్నర్ మొదలైన సామాజిక శాస్త్రవేత్తలు సామాజికంగా జరిగే బహుముఖమైన అభివృద్ధి నుండి రాజకీయాభివృద్ధిని వేరుచేయటం కష్టమని భావించారు. తక్కిన వాటినుండి రాజకీయాభివృద్ధి కొంతవరకు మాత్రమే స్వతంత్రంగా ఉంటుందన్నారు. ఈ అభిప్రాయంతో అంగీకరిస్తూ లూసియన్‌పై తన స్వంత అభిప్రాయాన్ని విపులీకరించాడు.

### 4.2.1 లూసియన్‌పై **రాజకీయాభివృద్ధిపై వివరణ :**

రాజకీయాభివృద్ధి చిహ్నాలను రాజ్యవ్యవస్థలో మూడు వేర్వేరు స్థాయిలలో గుర్తించవచ్చునని లూసియన్‌పై అభిప్రాయం. అవి. 1. మొత్తం జనాభాకు సంబంధించిన స్థాయి. 2. ప్రభుత్వ స్థాయి. 3. పౌరపాలనా వ్యవస్థకు సంబంధించిన స్థాయి.

లూసియన్‌పై ఇచ్చిన వివరణలను విశ్లేషిస్తే, రాజకీయ అభివృద్ధికి మూడు ప్రధాన లక్షణాలను ఆపాదించవచ్చును. అవి. 1 సమానత్వం (Equality) 2. సామర్థ్యం (Capacity) 3. విభిన్నతలు (Differentiation). ఈ మూడు లక్షణాలనే తరువాత "కోల్మన్ (Coleman) డెవలప్మెంట్ సిండ్రోమ్" (ముఖ్యలక్షణాలు) గా అభివర్ణించాడు.

### 4.2.1.1 సమానత్వం ( Equality) :

ఆధునిక రాజకీయ జీవనానికి సంబంధించిన అన్ని అంశాలలోను, సంస్కృతి, ఆధునిక రాజకీయ సిద్ధాంతాలకు సంబంధించిన అన్ని రూపాల్లోను సమానత్వం ఉండాలి. రాజకీయ అభివృద్ధికి ప్రధానంగా అంశాలలో, సమానత్వం ఉండాలి.

**(i) జాతీయ సౌరసత్వం :** సామాజిక, ఆర్థిక, రాజకీయ తదితర హక్కులలో దేశపౌరులకు సమానత్వం ఉండాలి. కుల, మత, జన్మ, లింగ, రంగు తదితర ప్రాతిపదికలపై ఎలాంటి విచక్షణలు చూపరాదు.

**(ii) న్యాయవ్యవస్థ :** దేశంలో న్యాయవ్యవస్థ (Equity) ఉండాలి. శాసనం అందరికీ ఒకే విధంగా వర్తించేటట్లు న్యాయవ్యవస్థ ఉండాలి. దేశంలో న్యాయపాలన (Rule of law) ఉండాలి.

**(iii) పదవుల పంపకం :** పదవుల పంపకంలో నిష్పక్షపాతం ఉండాలి. రాజకీయ, పాలనా

సంబంధమైన పదవులన్నీ ప్రతిభ ఆధారంగానే భర్తీ చేయాలి కాని కుల, మత, రంగు, సంపద లింగబేధములు ప్రాతిపదికగా జరుగరాదు.

### 4.2.1.2 సామర్థ్యం (capacity) :

రాజకీయ వ్యవస్థ సమాజం నుండి ఎదుర్కొనే సవాళ్ళను, ఇతర రాజకీయ వ్యవస్థల నుండి ఎదుర్కొనే సవాళ్ళను పరిష్కరించగలిగే శక్తియే రాజకీయ వ్యవస్థ సామర్థ్యత. ఎదురైన సవాళ్ళను సమర్ధవంతంగా ఎదుర్కొనగలిగితే.. రాజకీయ వ్యవస్థ మనుగడకు ముప్పు ఉండదు. లేని ఎడల రాజకీయ వ్యవస్థలో సమూలమైన మార్పులు స్థానం పొందుతాయి.

### 4.2.1.3. విభిన్నతలు :

విభిన్నతలు వ్యవస్థలకు సంబంధించిన ప్రత్యేకతను సూచిస్తాయి. అన్ని వ్యవస్థలు, కార్యాలయాలు, సంస్థలు నిర్వహించేందుకు ఖచ్చితమైన పరిమిత విధులుండాలి. ఇది వాస్తవంగా వ్యవస్థలో శ్రమవిభజనను, విభిన్న రాజకీయ విధుల నిర్దుష్టతను సూచిస్తుంది. విభిన్నతలు అంటే భిన్నభిన్నాలుగా విడిపోవటం. విభిన్న భాగాలను 'వేరుచేయటమని కాదు.

### 4.3. రాజకీయాభివృద్ధిపై ఆల్మండ్, పోవెల్ భావాలు :-

గేబ్రియల్ ఎ ఆల్మండ్, పావెల్ రాజకీయాభివృద్ధిని నిర్మితులు - విధులు (Structural - Functional) గా వివరించారు. వీరు భావనలలో ఒక రాజ్య వ్యవస్థ నిర్మాణపరంగా ప్రత్యేక అంగాలు, పాత్రలు కలిగి ఉండి అవి స్వతంత్ర ప్రతిపత్తితో వాటి వాటి విధులు నిర్వహించటం, ఆధునిక, లౌకిక, రాజకీయ సంస్కృతి కలిగి ఉండటమే. ఈ లక్షణాలు అధికంగా ఉండే రాజకీయ వ్యవస్థను రాజకీయాభివృద్ధికి నమూనాగా పరిగణించారు. వీరి అభిప్రాయంలో రాజకీయాభివృద్ధికి నాలుగు లక్షణాలున్నాయి. అవి (1) రాజ్యనిర్మాణం (State Building) (2) జాతి నిర్మాణం (Nation Building) (3) రాజకీయ భాగస్వామ్యం (Political Participation (4) సంక్షేమం మరియు పంపిణీ (Welfare and Distribution). రాజకీయాభివృద్ధిలో ఒకదేశం సర్వసాధారణంగా ఎదుర్కొనే సవాళ్ళుగా వీటిని వారు ఉదహరించారు.

మూడవ ప్రపంచదేశాల్లో ఉన్న పరిస్థితిని గమనించినట్లయితే రాజ్యనిర్మాణం రాజకీయాభివృద్ధిలో మొట్టమొదటి అంశం. ఈ దశలో ప్రాదేశిక సమగ్రతను సమకూర్చుకోవటం, పాలనా పరంగా అధికార యంత్రాంగాలను నిర్మించుకొని వాటిని సమర్ధవంతంగా నిర్వహించే పాత్రలను సృష్టించి తద్వారా ప్రభుత్వ అధికారం, సామర్థ్యతలను పెంచుకొనటం జరుగుతుంది. అలాగే మిగతా మూడు దశలు కూడా ముఖ్యమైనవే. వీటిలో జాతీయతా భావం పెరగటం, సామాన్య ప్రజానీకం రాజకీయాలలో ప్రవేశించి విధాన నిర్ణయాలలో భాగస్వాములు కావటం, ప్రభుత్వపరంగా సంక్షేమం, పంపిణీ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టి ప్రజల కోర్కెలను తీర్చటం జరుగుతుంది. ఈ దశలో రాజ్య వ్యవస్థ అనేక సమస్యలను ఎదుర్కొంటుంది. ఈ సమస్యలన్నింటిని సమర్ధవంతంగా పరిష్కరించి రాజ్య పరిసర పరిస్థితులలో మార్పు చేయగల సామర్థ్యం కలిగి ఉండటమే రాజకీయాభివృద్ధి. వీరు రాజకీయాభివృద్ధికి సంబంధించిన విశ్లేషణలలో పరిగణనలోనికి తీసుకోవాల్సిన ఐదు ప్రధానాంశాలను సూచించారు. అవి :

4.3.1 ప్రధాంశాలు:

**1) రాజకీయ వ్యవస్థ ఎదుర్కొనే సమస్యల స్వభావము :** ఒక రాజకీయ వ్యవస్థ అభివృద్ధి, క్షీణత అది ఎదుర్కొనే సమస్యల స్వభావంపై ఆధారపడి ఉంటుంది. ప్రజలు విభిన్నమైన భాగస్వామ్యాన్ని, జాతీయ సమగ్రతను, ఆర్థిక స్థితిగతులను మెరుగు పరచుకోవటానికి శాంతి భద్రతలను కోరుకుంటారు. అభివృద్ధి చెందిన దేశాలు ఈ సమస్యను పరిష్కరించటంవల్ల రాజకీయవ్యవస్థపై భారం ఎక్కువగా లేదు. కాని వెనుకబడిన లేదా అభివృద్ధి చెందుతున్న దేశాల విషయంలో ఈ సమస్యలకు సంబంధించిన పరిస్థితి భిన్నంగా ఉంది.

**2) వ్యవస్థాపరమైన వనరులు :** ఆశించిన విధంగా రాజకీయ వ్యవస్థ విధులను నిర్వహించాలి. రాజకీయ వ్యవస్థనుండి ఆశించిన విధుల భారం ఎక్కువగా ఉండటం వల్ల ఆ వ్యవస్థ అలాంటి భారాన్ని మోయలేకపోవచ్చు. లేదా ఎన్నో వ్యయప్రయాసలతో భారాన్ని నిర్వహించనూవచ్చు. ఉదా॥ ఫ్రాన్స్ దేశ ప్రజలు 1958 లో ఫ్రెంచి రిపబ్లిక్ వదులుకొని, చార్లెస్ డీగాల్ నాయకత్వంలో ఐదవ రిపబ్లికన్ ఏర్పరచుకోవలసి వచ్చింది. ఫ్రెంచి వలస ప్రాంతమైన అల్జీరియాను ఫ్రెంచి ఆధీనం నుండి జారిపోకుండా ఉంచగలిగిన కారణంగా జనరల్ డీగాల్క్ అత్యున్నత పదవినివ్వటం జరిగింది.

**3. విదేశీ సామ్యవాద వ్యవస్థా ప్రభావం :** విదేశీ రాజకీయ వ్యవస్థకు సంబంధించిన ఆర్థిక వ్యవస్థ స్థిరమైంది. అయితే దీనివలన ఎక్కువ రాజకీయాభివృద్ధి జరుగుతుంది. ఇందువల్ల రాజకీయ వ్యవస్థ తన ఆర్థిక వ్యవస్థపై ఇతర దేశాల వ్యవస్థలు సాధించిన ప్రమాణాన్ని చేరుకోవటానికి ఎక్కువ వత్తిడిని కలిగించవచ్చు. ఉదా॥ పాకిస్తాన్ అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు స్వదేశ రాజకీయ వ్యవస్థపై వత్తిడులను తగ్గించే నియంత్రణా సామర్థ్యాన్ని పెంపొందించవచ్చును.

**4. వ్యవస్థాపరమైన నిర్వహణా పద్ధతులు :** రాజకీయ అభివృద్ధి క్షీణత సమస్య రాజకీయ వ్యవస్థ నమూనాపై ఆధారపడి ఉంటుంది. రాజకీయ వ్యవస్థ ఉత్పాదకాలకు సంబంధించిన భారాన్ని సహించగల్గవచ్చు. సహించలేకపోవచ్చు కూడా, ఆ వ్యవస్థ భారాలకు సంబంధించిన శ్రమను తట్టుకోగల్గినంత దృఢంగా ఉండి కొనసాగవచ్చు. వ్యవస్థ బలహీనంగా ఉండి, కోరికలకు సంబంధించిన ఒత్తిడి వల్ల విచ్ఛిన్నం కావచ్చు. 5) రాజకీయ శ్రేష్ఠుల ప్రతిస్పందన కోరికలకు సంబందించిన ఒత్తిడులకు ప్రతిస్పందనగా రాజనీతి శ్రేష్ఠులు తమ లక్ష్యాలను మార్చుకొనుట ద్వారా రాజకీయ వ్యవస్థ క్షీణత నుండి కాపాడవచ్చును. ఒక్కొక్కప్పుడు కోరికలకు సంబంధించిన భావ తీవ్రతను సరిగా అంచనా వేయలేకపోవచ్చును. రాజకీయ వ్యవస్థ విచ్ఛిన్నము కావచ్చును. ఈ విధంగా వారి రాజకీయాభివృద్ధిపై తమ యొక్క భావమును వ్యక్తపరచడం జరిగింది.

**5. రాజకీయ శ్రేష్ఠుల ప్రతిస్పందన :** కోరికలకు సంబందించిన ఒత్తిడులకు ప్రతిస్పందనగా రాజనీతి శ్రేష్ఠులు తమ లక్ష్యాలను మార్చుకొనుట ద్వారా రాజకీయ వ్యవస్థ క్షీణత నుండి కాపాడవచ్చును. ఒక్కొక్కప్పుడు కోరికలకు సంబంధించిన భావ తీవ్రతను సరిగా అంచనా వేయలేకపోవచ్చును. రాజకీయ వ్యవస్థ విచ్ఛిన్నము కావచ్చును. ఈ విధంగా వారి రాజకీయాభివృద్ధిపై తమ యొక్క భావమును వ్యక్తపరచడం జరిగింది.

## .4 రాజకీయాభివృద్ధిలో సంక్షోభం :

ఏ సమాజంలోనైనా విస్తృత సమానత్వము, భాగస్వామ్యం కొరకు ఆందోళన జరుగుతున్నప్పుడు ప్రభుత్వ సామర్థ్యపు అవసరం ఎంతైనా ఉంటుంది. ఈ ప్రక్రియలో రాజకీయాభివృద్ధి క్రింద సూచించిన ఆరు రకాల సంక్షోభాలకు గురౌతుందని లూపియన్ భావించారు.

**4.4.1 వ్యక్తిత్వ సంక్షోభం :** ఇది అత్యంత ప్రధానమైన సంక్షోభం ప్రజలు జాతీయ రాజ్యాన్ని తమ మాతృదేశంగా భావించాలి. వారి వ్యక్తిత్వాలు తమ దేశంలో ఐక్యత సాధించగల్గిన నాడే దేశంలోని వ్యక్తిత్వాలకు కొంత నిర్వచనం ఉంటుంది. నూతన రాజ్యాల్లో సాంప్రదాయక వ్యక్తిత్వ రూపాలు విశాల జన సముదాయపు వ్యక్తిత్వ భావనతో పోటీ పడుతూ ఉంటాయి.

వ్యక్తిత్వానికి సంబంధించిన సంక్షోభంలో సాంప్రదాయక సంస్కృతీ సమస్య పరిష్కారము, ఆధునిక అలవాట్లకు సంబంధించిన సమస్యల పరిష్కారము, ప్రాంతీయ భావనలకు సంబంధించిన సమస్యలు, విశ్వనాగరికత అలవాట్లు కూడి ఉంటాయి. ప్రజలు రెండు విభిన్న ప్రాంతాలపట్ల ఆకర్షితులై, ఏ సమాజంలోనూ వారికి ఆధారంలేదని భావించినంతవరకు స్థిరమైన ఆధునిక జాతి రాజ్య నిర్మాణానికి అవసరమైన ధృడ వ్యక్తిత్వ భావం ప్రజలకు ఉండదు.

**4.4.2 శాసవ బద్ధత సంక్షోభం :** వ్యక్తిత్వ సంక్షోభంలో సన్నిహితం కలదే శాసన బద్ధత సంక్షోభం. ఇది అధికారాన్ని గురించి ఆంగీకారం సాధించే సమస్య. కొత్తగా ఆవిర్భవించిన చాలా రాజ్యాలలో శాసన బద్ధతకు సంబంధించిన సంక్షోభం రాజ్యాంగ సమస్య. ఇది చాలా విస్తృతమైనది. ఇందులో ప్రభుత్వ స్వభావం ఎలా ఉండాలి ? జాతీయ కృషికి ప్రాథమిక లక్ష్యాలు ఏమిటి ? అన్న భావనలు ఇందులో చేరి ఉన్నాయి. రాజ్య వ్యవస్థ ఇతర లక్ష్యాలతో పోల్చినప్పుడు ప్రభుత్వ అధికారాలు ఆర్థికాభివృద్ధి సమస్యల పథకాలను ఎలా అమలు పరచాలన్న సమస్య కూడా ఇమిడి ఉంది.

**4.4.3. సునిశిత దృష్టి సంబంధమైన సంక్షోభం :** సాంప్రదాయిక సమాజాల్లో, ప్రజలు ప్రభుత్వం నుండి చాలా తక్కువగా ఆశిస్తారు. మారుతున్న సమాజాల్లో ప్రభుత్వం సాధించాల్సిన లక్ష్యాలు ఎక్కువగా ఉంటాయి. పాలకులు ఆర్థికాభివృద్ధిని త్వరితగతిని సాధించాలని సామాజిక మార్పు కావాలని కోరుతున్న సమాజాల్లో ఇది మరింత వాస్తవం. ఆర్థికాభివృద్ధి పనులు చేయాలంటే ప్రభుత్వ వ్యవస్థ గ్రామస్థాయికి చేరుకొని, ప్రజాజీవనంతో సంబంధాలు ఏర్పరచుకోవాలి. ఈ సునిశిత దృష్టి సమస్యలు ప్రభుత్వ సంస్థల సామర్థ్యం పెంపొందించటం, ప్రజలకు పాలకులకు మధ్య సత్సంబంధాలు ఏర్పడటం మిళితమై ఉన్నాయి.

**4.4.4 భాగస్వామ్య సంక్షోభం :** రాజకీయాభివృద్ధిలో ప్రజాభాగస్వామ్యం ఉంటుంది. వ్యాప్తికి సంబంధించిన విషయంలో అనిశ్చితత్వము నూతనంగా భాగస్వామ్యాన్ని చేపట్టే వారి వలన ప్రస్తుతం ఉన్న సంస్థలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొనే సందర్భంలో భాగస్వామ్య సంక్షోభం ఏర్పడుతుంది. భాగస్వామ్యతవల్ల ఉత్పాధికత పెరిగి నిర్ధిష్ట ప్రయోజనాల సాధనకు వర్గాలు రూపొందటం ప్రారంభమవుతుంది. ప్రభుత్వ నిర్భంధాలవల్ల ప్రజాందోళనలు వృద్ధి చెందుతాయి. పర్యవసానంగా వ్యక్తులలోను, సమాజంలోను అసంతృప్తి అధికం కావటం కొత్తగా రూపొందిన సమాజాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు.

**4.4.5 సమగ్రతా సంక్షోభం :** అభివృద్ధి చెందుతున్న సమాజాల్లో సమగ్రత సాధించటం ఒక ప్రధాన సమస్య అయింది. పాలనావ్యవస్థ, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు ఏ విధమైన పరస్పర సంబంధాలు కలిగి ఉన్నాయన్నది సమగ్రతా సంక్షోభానికి కారకాలవుతాయి. మరో విధంగా చెప్పాలంటే ప్రయోజనాలకు సంబంధించిన వర్గాలు రూపొందటంతోను, పార్టీ వ్యవస్థ ఏర్పడటంతోను, భాగస్వామ్య సంక్షోభము ఏర్పడుతుంది. భాగస్వామ్యంలో ఉత్పాధికత పెరగటం, నిర్దుష్ట ప్రయోజనాలకు సంబంధించిన వర్గాలు రూపొందడానికి అవకాశము ఉందా, లేక నిర్భందాలు ప్రజాందోళనకు దారితీసి, సమాజంలోను, వ్యక్తులలోను అసంతృప్తిని పెంపొందిస్తాయా అన్నవి నూతనంగా రూపొందిన రాజ్యాలలోని సమస్యలు.

**4.4.6 పంపిణీ సంక్షోభం :** లక్ష్యాల సాధనలో సేవలు, విలువలు, సమాజమంతటా విస్తరించాలంటే ప్రభుత్వ ఉద్యోగులను వారి సేవలను ఎలా మెరుగుపరచాలన్న సమస్య ఎదురౌతుంది. అలాగే ప్రభుత్వ కార్యక్రమాల వల్ల ఎవరు లాభం పొందాలి. సమాజంలోని విభిన్న వర్గాలకు అధిక లాభాలు చేకూర్చాలంటే ప్రభుత్వం ఏం చేయాలన్నది పంపిణీ సంక్షోభపు సమస్యలు. కొత్తగా ఆవిర్భవించిన సమాజాలలో ఆర్థికాభివృద్ధిపై ఒత్తిడి, సామ్యవాద వివాదల పట్ల ప్రజాదరణ, సమాజంలోని బలహీన వర్గాలలో సంపద పెంపుదల అవకాశాలు మొదలైనవన్నీ వనరుల పంపిణీకి సంబంధించిన ప్రాథమిక సంక్షోభపు ప్రతిబింబాలే.

## 4.5 రాజకీయ ఆధునీకరణ : (Political Modernisation)

రాజకీయ ఆధునీకరణను గురించి తెలుసుకొనే ముందు ఆధునీకరణ అంటే ఏమిటో తెలుసుకొనుట సమంజసముగా ఉంది.

**4.5.1 ఆధువీకరణ ( Modernisation) :** ఆధునీకరణ ప్రథమంగా ఇంగ్లాండ్లో 1760 – 1930 మధ్యకాలంలో సంభవించిన పారిశ్రామిక విప్లవ ఫలితంగాను, 1789 1794 మధ్య కాలంలో ఫ్రాన్స్‌లో సంభవించిన విప్లవం ఫలితంగాను ప్రారంభమైనది. అమెరికా సంయుక్తరాష్ట్రాలు కూడా అన్ని రంగాలలో ఆధునీకరణను ప్రవేశ పెట్టడంతో ఈ ప్రక్రియను పాశ్చాత్యీకరణంగా భావించడం జరిగింది. ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాలుకూడా ఆధునీకరణను ప్రారంభించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానముతో, సామాజిక, రంగాలలో మారుతున్న కాలానికి అనుగుణముగా మార్పులను ప్రవేశపెట్టడంతో ఈ ప్రక్రియను ఆధునీకరణంగా భావించవచ్చును. కనుక ఆధునీకరణ అంటే అన్ని రంగాలలోను మార్పుకు సంబంధించిన ప్రక్రియ. ఇది సామాజిక మార్పును సూచిస్తుంది.

హంటింగటన్ అభిప్రాయంలో "మానవుని చింతన, కార్యకలాపాలకు సంబంధించిన అన్ని రంగాలలోనూ మార్పును కొనితెచ్చే బహుముఖ ప్రక్రియే ఆధునీకరణ" క్లుప్తంగా చెప్పాలంటే సామాజిక సాంస్కృతిక, మనస్తత్వ, ఆర్థిక, రాజకీయ రంగాలన్నింటిలోను మార్పును కొనితెచ్చే ప్రక్రియను, ఆధునీకరణగా భావించవచ్చు. ఈ భావన ప్రధానంగా ఆర్థికపరమైనప్పటికీ సామాజిక మార్పుకు ప్రాధాన్యాన్నిస్తుంది. సాంప్రదాయిక జీవనవిధానం నుండి అధిక సంఖ్యాకులైన ప్రజలు ఆధునిక జీవన విధానానికి మార్పు చెందటాన్ని సామాజిక మార్పుగా భావించవచ్చును.

ఈ సూత్రాన్ని అనుసరించి, నిరక్షరాస్యత, పేదరికం, పురాతనమైన విశ్వాసాలు, మూఢనమ్మకాలు, ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడ్డ సమాజం, వీటినన్నింటిని విడనాడి, నూతన జీవన విధానం వైపు పురోగమించి, సామాజిక పరివర్తన, నాగరీకరణ, పారిశ్రామికీకరణ, యాంత్రీకరణ, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యితోధిక అక్షరాస్యతా మార్గాలను అనుపరిస్తే, ఆ సమాజం ఆధునీకరణవైపు పురోగమిస్తుందని చెప్పవచ్చును.

## 4.6 రాజకీయ ఆధునీకరణ (Political Modernisation) నిర్వచనం :

రాజీకీయాభివృద్ధిలాగే రాజకీయ ఆధునీకరణ కూడా ఖచ్చితంగా నిర్వచించలేము. అయితే కొన్ని నిర్వచనాలను పరిశీలిద్దాము.

(1) "రాజకీయ ఆధునీకరణ అనగా మానవుని శక్తి సామర్థ్యాలను, మానవునికి సంబంధించిన భౌతిక సామాజిక పరిసరాలను విభిన్న మానవ అవసరాలకొరకు, హేతుబద్ధమైన రీతిలో నియంత్రించి, వాటిని క్రమపద్ధతిలో నిరంతరంగా, శక్తివంతంగా అనువర్తింప జేయటం," అని బెంజమన్ ష్వార్ట్జ్ నిర్వచించాడు.

(2) కాలియివిల్సు అభిప్రాయంలో రాజకీయ ఆధునీకరణ అనగా "ఆధునిక సమాజ నిర్మాణానికి వనరులను క్రమపద్ధతిలో వినియోగించి, మానవ ప్రయోజనాలకు, శారీరక, సామాజిక, వాతావరణాన్ని, వివిధ ప్రయోజనాలను, క్రమమైన బలమైన పద్ధతిలో వినియోగించుట". దీనినే ఆర్థిక, సాంఘిక, మానసిక రంగాలు ఇమిడి ఉన్నాయి.

రాజనీతి శాస్త్రజ్ఞులు తమ రచనలలో 'రాజకీయాభివృద్ధి', 'రాజకీయ ఆధునీకరణ'ను పర్యాయపదాలుగా ఉపయోగించారు. ఆధునికరణను రాజకీయ రంగమునకు వర్తింపజేస్తే, దానిని రాజకీయ ఆధునీకరణగా భావించారు.

### 4.6.1 రాజకీయ ఆధునీకరణ లక్షణాలు:

1. సామాజిక మానసిక స్థాయిలో ప్రజల ఆలోచనా పద్దతులలో మార్పులు తీసుకొని రావటం.

2. మేథాస్థాయిలో తమ సమకాలీన వాతావరణ స్థితిగతుల విషయంలో మానవుని విజ్ఞానాన్ని పెంచుట.

3. జనాభా స్థాయిలో ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచటం, నాగరికతకు దోహదం చేయటం.

4. సామాజిక స్థాయిలో కుటుంబమునుండి విధేయతను స్వచ్ఛంద సేవా సంస్థలకు మార్చటం.

5. ఆర్థిక స్థాయిలో వ్యవసాయ మార్కెట్లను నిర్మించి, వ్యవసాయ, వాణిజ్య ఉత్పత్తులను పెంచి, వాటి ద్వారా పారిశ్రామికీకరణకు దోహదం చేయటం.

6. నాయకత్వంను వికేంద్రీకరించటం. అనగా అధికారం రాజ్యంలోని అన్ని ప్రాంతాలకు విస్తరింపజేయటం.

7. రాజకీయ వ్యవస్థలో విభిన్నతలు (Differentiation) కలిగి యుండటం. అవగా వ్యవస్థల్లో శ్రమ విభజన కలిగియుండటం. రాజకీయ వ్యవస్థపై వచ్చే ఒత్తిడులను, సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొనే

శక్తిగల ఉద్యోగ బృందపాలనా వ్యవస్థలు కలిగియుండటం.

8. లౌకిక భావాలు కలిగిన రాజకీయ వ్యవస్థ ఉండటం, ప్రజల్లో లౌకిక తత్వ భావాలు ఇమిడి ఉండటం .

9. ప్రభుత్వ కార్యకలాపాల్లో పాల్గొనుటలో ప్రజలు చురుకైన పాత్రను పోషించటం, ప్రజల వత్తిడి వర్గాల ద్వారాను, రాజకీయపార్టీల ద్వారాను, ఎన్నికల ద్వారాను రాజ్యవ్యవహారాల్లో పాల్గోనుట.

10. ప్రజలకు తమ రాజకీయవ్యవస్థనందు ఏమి జరుగుచున్నది ? అలాగే ఇతర రాజకీయ వ్యవస్థలలోను, అంతర్జాతీయ వ్యవస్థలోను, తమ రాజకీయ వ్యవస్థ ఇతర వ్యవస్థలతో గల సంబంధాలను అవగాహనను రాజకీయ చైతన్యాన్ని పెంపొందించుకొనటము,

11. సమాజంలోని వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకొనే శక్తి సామర్థ్యాలు కలిగిన రాజకీయ వ్యవస్థను పెంపొందించుకొనుట. మొదలగునవి రాజకీయ ఆధునీకరణ లక్షణాలుగా పేర్కొనవచ్చును.

## 4.7 సామ్యుల్ హంటింగ్టన్ నిర్వచనం : రాజకీయ క్షీణత :

రాజకీయ వ్యవస్థల నిర్వహణ తీరుతెన్నుల వ్యవస్థీకరణే రాజకీయాభివృద్ధి అని హంటింగ్టన్ నిర్వచించారు. వ్యవస్థీకృత సమాజంలో అధిక అనుసరణీయత (Adaptability), సంకీర్ణత (Complexity), స్వయం ప్రతిపత్తి (Automony), సందర్భశుద్ధి (Coher- ence) కనిపిస్తాయి.

ఒకదేశ రాజకీయాభివృద్ధిని నిర్ణయించేటప్పుడు ఆ రాజ్యంలో జరిగిన వ్యవస్థీకరణను పరిగణలోనికి తీసుకొనవలెను. హంటింగ్టన్ సూత్రీకరించెను.

మూడవ ప్రపంచ రాజ్యాల్లో జరుగుచున్నది. రాజకీయాభివృద్ధా లేదా రాజకీయ క్షీణతా ? ఈ ప్రశ్నలకు సమాధానంగా మూడవ ప్రపంచ దేశాలలో సాంప్రదాయిక వ్యవస్థలు క్షీణించినంత తొందరగా ఆధునిక వ్యవస్థలు రూపొందుటంలేదు. అందువల్ల ఈ దేశాలలో రాజకీయాభివృద్ధి కన్నా రాజకీయ క్షీణతయే ఎక్కువగా ఉందన్నారు. సామాజిక ఆధునిక ప్రక్రియకు, రాజకీయ వ్యవస్థకు సంబంధించిన సంస్థల, అంగాల శక్తి, స్థిరత్వమునకు అవినాభావ సంబంధము ఉండి రాజకీయాభివృద్ధి దానిపై ఆధారపడి ఉండటాన్ని హంటింగ్టన్ ప్రతిపాదించిన సిద్ధాంతంలో ప్రధానాంశంగా మనం భావించవచ్చు..

హంటింగ్టన్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో సాగుతున్న ఆధునీకరణ ప్రక్రియలో రెండు కీలకాంశాలున్నాయని పేర్కొనెను. అవి : 1. సామాజిక సమీకరణ, 2. ఆర్థిక ప్రగతి. సామాజిక సమీకరణ అనగా ప్రజల సాంప్రదాయ దృక్పథాలు, విలువలు, ఆర్థిక చర్యలతో ఉత్పత్తి పెరుగుదల. ఈ విధంగా సామాజిక సమీకరణ వ్యక్తుల సమూహాల, సమాజాలలో, ఆశయాలలో, విలువలలో వచ్చే మార్పుగా, వారి సామర్థ్యలలో వచ్చే మార్పును ఆర్థిక ప్రగతిగా భావించవచ్చును. ఈ రెండు మార్పులు ఆధునీకరణకు ఆవశ్యకమని ఈయన పేర్కొనెను. సాధారణంగా ఈ రెండు రకాల మార్పుల మధ్య అంతరం ఏర్పడుతుందని హంటింగ్టన్ సిద్ధాంతీకరించెను. ఈ అంతరం రాజకీయ వ్యవస్థ స్థిరత్వంపై ప్రభావాన్ని చూపుతుందని అతను పేర్కొన్నాడు. ఈ అంతరం సామాజిక పరమైన అసంతృప్తిని నిరాశా నిస్పృహలను పెంపొందింప

చేస్తుంది. దీని ఫలితంగా రాజకీయ వ్యవస్థ అస్థిరత్వానికి గురవుతుంది.

మొత్తంమీద హంటింగటన్ ఆధునీకరణ ప్రక్రియ ప్రమాదభరితమైందనీ, విధ్వంసకరమైందనీ చిత్రించాడు. ఆధునీకరణ రాజకీయవ్యవస్థ భగ్నమవటానికీ, క్షీణించటానికి దారితీస్తుందనీ పేర్కొన్నాడు. ఎందుచేతనంటే రాజకీయ ప్రక్రియలో ప్రజల భాగస్వామ్యం పెరగటం వల్ల ఉత్పన్నమైన నూతన డిమాండ్లను సంతృప్తిపరిచే సామర్థ్యం సమాజంలోని రాజకీయ సంస్థలకు ఉండదు. కాగా రాజకీయ వ్యవస్థ క్షీణతను నివారించి, ఆ వ్యవస్థలో క్రమబద్ధతను నెలకొల్పేందుకు రాజకీయ పార్టీలు సమర్థవంతంగా తోడ్పడగలవని హంటింగన్ వాదించాడు.

హంటింగ్టన్ అభిప్రాయంలో ఆధునీకరణ రాజకీయ సంస్థల మధ్య సంబంధము ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో ఉండాలి అంటారు. ఈ రెండింటిలో రాజకీయ సంస్థలు బలపడటాన్ని ఎక్కువగా సమర్థించెను. ఒక దేశ రాజకీయాభివృద్ధిని నిర్ణయించుటలో ఆ దేశములోని రాజకీయ సంస్థల బలముపై ఆధారపడినదని అంటారు. ఆ రాజకీయ సంస్థలు వివిధ గడ్డు పరిస్థితులను, సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనకలిగే స్థితిలో ఉండాలని రాజకీయ వ్యవస్థ శక్తి సామర్థ్యానికి, పరిస్థితులకు (Circumstances) మధ్య ఎంతో దూరము (gap) కలదని హంటింగటన్ భావించెను.

రాజకీయవ్యవస్థ సామర్థ్యానికి పరిస్థితులకు మధ్య ఉన్న దూరాన్ని పూరించలేనప్పుడు రాజకీయ క్షీణతకు దారితీస్తుంది. అనగా అచ్చట పోటీతత్వము, ప్రజాస్వామ్యానికి బదులు సైనిక పాలన లేదా నియంతృత్వ ప్రభుత్వ ఏర్పాటుకు దారితీస్తుంది. ఉదాహరణకు ప్రజాస్వామ్యం పతనంతో బర్మా, ఘానా, పాకిస్తాన్, చిలీ దేశాల్లో మిలటరీ ప్రభుత్వం ఏర్పడింది. అలాంటి పరిస్థితుల్లో రాజకీయ స్థిరత్వము లేక సైనిక తిరుగుబాటులు, విప్లవాలకు చోటు చేసుకుంటుంది. అలాగే జాతీయ సమైఖ్యత లోపించి దేశంలో అంతర్యుద్ధానికి దారితీస్తుందని హంటింగన్ సూత్రీకరించెను.

## 4.8 రాజకీయ క్షీణతకు గల కారణాలు :

1. హంటింగన్ వివరించినట్లు సమాజంలోని అధికార నిర్మాణాలు తమపై మోపబడిన డిమాండ్లను సంతృప్తి పరచడంలో విఫలమైనప్పుడు ప్రజలలో వాటిపట్ల అసంతృప్తి పెరుగుతుంది. తమ అసంతృప్తిని వారు తమ రాజకీయ నిరసన ద్వారా వెల్లడిస్తారు.

2. రాజకీయ సంస్థల క్షీణతకు ఆర్థిక, సామాజిక సంక్షోభాలు తలెత్తినప్పుడు ప్రజలలో రాజకీయ వ్యవస్థల పట్ల మరింత తీవ్రస్థాయిలో నిరసన పెల్లుబుకుతుంది.

3. హంటింగ్టన్ అభిప్రాయం ప్రకారం కేవలం రాజకీయ సంక్షోభం, లేదా అస్థిరత ప్రజలలో నిరసన రేకెత్తించదు. ప్రభుత్వ ఉద్యోగులు తమ ఎదుటనున్న సామాజిక, ఆర్థిక సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించలేనప్పుడు ప్రజలలో నిరసన ఉధృత మౌతుంది. కాగా సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే యంత్రాంగం ప్రజల నిరసనను అణచివేయలేనంత బలహీనంగా ఉన్నప్పుడు అరాచకం అభివృద్ధి చెందుతుందని హంటింగ్టన్ భావించెను.

## 4.9. మూడవ ప్రపంచ రాజ్యాల్లో రాజకీయ క్షీణతకు దారితీయు పరిస్థితులు :

అభివృద్ధి చెందుచున్న రాజ్యాల్లో సామాజిక సమీకరణ (Social mobilisation) మరియు రాజకీయ భాగస్వామ్యం (Political Participation) స్థాయి పెరుగుదల చాల వేగంగా ఉండును. కావున మూడవ ప్రపంచ రాజ్యాలల్లో రాజకీయాభివృద్ధికంటే రాజకీయ క్షీణతే (Political Decay) ఎక్కువ. ఎందుకనగా ఈ రాజ్యాలల్లో వ్యవస్థీకరణ కంటే ఆధునీకరణ స్థాయి వేగం చాలా ఎక్కువగా ఉండును. ఈ ప్రక్రియయే రాజకీయ క్షీణతకు దారి తీస్తుంది.

హంటింగ్‌టన్ అభిప్రాయంలో మూడవ ప్రపంచ రాజ్యాల్లో ఆధునీకరణ, వ్యవస్థీకరణల (Institutions) మధ్య సమతౌల్యమును పాటించుటలేదు. ఉదా? అక్షరాస్యత పెరుగుదల వలన దేశంలో విద్యావంతుల శాతం పెరుగుతుంది. వారికి సరిపడే విధమైన ఉద్యోగ అవకాశములు కల్పించే వ్యవస్థలను ప్రభుత్వము ఏర్పరచలేనప్పుడు రాజకీయ అస్థిరత్వానికి దారితీస్తుంది. ఆసియా ఖండంలోని శ్రీలంక, రిపబ్లిక్ కొరియా రాజ్యాలల్లో (75%) అత్యధిక అక్షరాస్యత ఉన్నది. కాని వానిలో ఏ రాజ్యంలోని రాజకీయ స్థిరత్వము ప్రజాస్వామ్యం విజయవంతముగా పనిచేయుట లేదు.

ఆధునీకరణ లక్షణాలైన నగరీకరణ, అక్షరాస్యత పెరుగుదల, వ్యవసాయరంగంలో యాంత్రీకరణ, పారిశ్రామికీకరణ మొదలగునవి పెరుగుదల చెందినప్పుడు, మరొకవైపు వ్యవస్థలను కూడా అభివృద్ధి చేసుకొనవలెను. ఉదా? నగరీకరణ జరిగినప్పుడు నగరంలో నివసించు ప్రజలందరికి విద్య, వైద్యం, ఆరోగ్యం, పారిశుద్యము, మురుగు నీటిపారుదల, మంచినీటి సౌకర్యములను పెంపొందించే వ్యవస్థలను కూడా అభివృద్ధి చేయవలెను. అలాగే వైద్య సౌకర్యముల వలన జనాభా మరణాల రేటు తగ్గినప్పుడు వారికి కావలసిన ఆహార ఉత్పత్తులను పెంచే వ్యవస్థలను (అధిక దిగుబడులను పెంచే వ్యవసాయ ప్రయోగశాలలను) పెంపొందించుకొనవలెను. అలాగే వయోజన ఓటింగ్ పెంపుదల అనునది ఆధునీకరణకు చిహ్నం. వయోజన ఓటింగ్ పెంపుదల చేసినప్పుడు, మరొకవైపు వారు సమర్ధవంతముగా ఓటును వినియోగించుకొనే విధమైన వ్యవస్థను పరిస్థితులను పెంపొందించుకొనవలెను. అట్లు జరగనప్పుడు ఆ రాజ్యలలోని ప్రజల్లో అశాంతి, ఆందోళనకు గురియై రాజకీయ అస్థిరతకు దారితీయును. దాని ఫలితముగానే ఆ రాజ్యల్లో ఏర్పాడే రాజకీయాభివృద్ధికన్నా రాజకీయ క్షీణతేనని హంటింగ్టన్ అభిప్రాయపడెను. అదే అభివృద్ధి చెందిన రాజ్యాల పరిస్థితిని పరిశీలించిన అచ్చట ఆధునీకరణ వ్యవస్థీకరణ మధ్య సమతౌల్యమును పాటించెదరని, అచ్చట రాజకీయాభివృద్ధి ఉన్నదని హంటింగ్ట న్ సూత్రీకరించెను.

ఆధునికీకరణ ప్రక్రియలకు లోనై సమాజాలలో రాజకీయ సంస్థలు క్షీణించకుండా నిరోధించేందుకు హంటింగ్టన్ తగిన మార్గాలను అన్వేషించాడు. సంప్రదాయ రాజకీయ సంస్థలను శక్తివంతం చేయటం, ఉ ద్యోగి బృంద వ్యవస్థను అభివృద్ధి పర్చటం, ఆ వ్యవస్థకు తగిన స్వయం ప్రతిపత్తిని కల్పించటం ద్వారా ఆధునీకరణ చెందుతున్న సమాజాలలో రాజకీయ సంస్థల క్షీణతను నివారించవచ్చునని హంటింగన్ సూచించాడు.

## 2.10 సారాంశము :

రాజకీయ ఆధునీకరణకు రాజకీయాభివృద్ధికి మధ్య వ్యత్యాసాన్ని గుర్తించటం చాల కష్టం. కొన్ని సందర్భాలలో రాజనీతి శాస్త్రజ్ఞులు తమ రచనల్లో ఈ రెండింటిని పర్యాయపదాలుగా ఉపయోగించిరి. అయితే రాజకీయ ఆధునీకరణ భావనలో స్పష్టత తక్కువ. అధికంగా బహిరంగ లక్ష్యాలకు సంబంధించినది. దీనిలో అభివృద్ధి పరమైన భావాలు యిమిడి ఉన్నాయి. రాజకీయ ఆధునీకరణను ఐరోపాలో సంభవించిన రాజకీయ పరిణామంగా వివరించవచ్చును. రాజకీయ ఆధునీకరణ అంతర్గత ప్రక్రియ. అది వ్యవస్థాపరమైన రూపాల్లోను దానికి వ్యతిరేకంగాను బహిర్గతం కాదు కాబట్టి ఋణసేకరణ, చారిత్రక వారసత్వం, రాజకీయ పథకాలను అనుసరించటంవల్ల, రాజకీయ ఆధునీకరణలేని దేశంలో రాజకీయాభివృద్ధి ఉండవచ్చును. కాబట్టి రాజకీయ ఆధునీకరణ లేకుండానే కొంతమేరకు రాజకీయాభివృద్ధి వుండవచ్చును. అలాగే ఈ రెండు భావాలను నిర్దిష్టమైన భావంలో ఉపయోగించిన సందర్భంలో రాజకీయ ఆధునీకరణ, రాజకీయాభివృద్ధి ఫలవంతం కాకుండా ఉండిపోవచ్చును. !

## 2.11 మాదిరి ప్రశ్నలు:

1. రాజకీయాభివృద్ధి భిన్న అర్థాలను తెలిపి, దానిపై లూసియన్న అభిప్రాయాలను, నిర్వచనాలను తెల్పుము
2. రాజకీయాభివృద్ధి భావనను పరిశీలించి నూతన రాజ్యలలో దానికి గల ప్రాముఖ్యతను పేర్కొనుము.
3. రాజకీయాభివృద్ధిని అంచనా వేయటానికి ఆల్మండ్, పోవెల్లు సూచించిన ప్రమాణాలను విశ్లేషింపుము.
4. రాజకీయ ఆధునీకరణ లక్షణాలను పేర్కొనుము.
5. హంటింగ్టన్ యొక్క రాజకీయ ఐత సిద్ధాంతమును పేర్కొనుము.

## 2.12 లఘుప్రశ్నలు :

1. రాజకీయాభివృద్ధి సాధనలో ఎదుర్కొను సంక్షోభములను పేర్కొనుము.
2. రాజకీయ ఆధునీకరణ అనగానేమి ?
3. డెవలప్మెంట్ సిండ్రోమ్ అనగా నేమి ?

## 2.13 చదువదగిన గ్రంథాలు:


1. Johari, J.C. : Comparative Politics
2. Bently Arthur : The Process of Government
3. Dayal Krishna : Political Development: A Critical Perspective
4. Varma, S.P. : Modern Political Analysis.


రచయిత

డా॥ యం. పాండురంగారావు

## పాఠం - 5

# కేంద్ర పరాధీనత సిద్ధాంతం

**5.0 లక్ష్యం :**

కేంద్రం– కైవార సిద్ధాంతాన్ని (Centre Periphery) వివరించడం ఈ పాఠం మొక్క లక్ష్యం. పాఠాన్ని చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయాలు తెలుసుకోగల్గుతారు.

* కేంద్రపరాధీనత సిద్ధాంత అర్థం.
* "ఆధునికీకరణ" సిద్ధాంత తిరస్కారం.
* A.G ఫ్రాంక్ కృషి
* కేంద్రపరాధీనత సిద్ధాంత లక్షణాలు
* సిద్ధాంతం– దాని కృషి

**విషయసూచిక:**


5.1. పరిచయం

5.2. అల్పాభివృద్ధిని వివరించే పాశ్చాత్య సిద్ధాంతాలు

5.3. పత్యామ్నాయ అభివృద్ధి, అల్పాభివృద్ధి సిద్ధాంతాలు

5.3.1. అన్ని అంశాలు కలిపే ఉంటాయి.

5.3.2. అల్పాభివృద్ధిని ప్రపంచ సమస్యగా అధ్యయనం చేయాలి

5.3.3. అల్పాభివృద్ధిని అర్థం చేసుకోవాలంటే చారిత్రక స్పృహ అవసరం

5.3.4. ప్రస్తుతం అమలులో ఉన్న వ్యవస్థ దోపిడీ. వ్యవస్థ

5.3.5. బహిర్గత దోపిడికి, అంతర్గతమయిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, నిర్మితులకు సంబంధం ఉంది.

5.4. అల్పాభివృద్ధి, అభివృద్ధి

5.5. ఆంద్రె గుండేర్ ఫ్రాంక్

5.6. ఆధీనత భావ ప్రధాన లక్షణాలు

5.7. ఆశ్రిత సిద్ధాంతం

5.8. సారాంశం

5.9. నమూనా ప్రశ్నలు

5.10. చదువదగిన గ్రంథాలు.

## 5.1. పరిచయం:

ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలుగాను, మూడవ ప్రపంచ దేశాలుగాను (Third World Countries) పిలువబడుతున్న దేశాలు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉండటం మనకందరకూ తెలుసు. ఈ దేశాలన్ని కూడా వందల సంవత్సరాల పాటు వలసపాలకుల దోపిడికి గురైన సంగతి మనకు తెలుసు. ఈదేశాలు ఎందుకు వెనుకబడి ఉన్నాయి ? అన్న ప్రశ్న సహజంగా సామాజిక సిద్ధాంత వేత్తలను ఎప్పటి నుండో ఆలోచింప చేస్తున్న ప్రశ్న. దీనికి పాశ్చాత్య సామాజిక శాస్త్రవేత్తలు అనేక కారణాలను సూచించారు. వాటన్నింటిని కలిపి రాజకీయాభివృద్ధి సిద్ధాంతం (Theory of Political Development) అని పిలవటం పరిపాటి. ఈ సిద్ధాంతం రాజకీయ, సామాజిక, సాంస్కృతిక కారణాలపై దృష్టిని పెట్టి, వాటి సహాయంతో బీద దేశాల వెనుకబాటు తనాన్ని వివరించటానికి ప్రయత్నించింది. అయితే, ఆ వాదనను త్రోసిపుచ్చి, A.G. ఫ్రాంక్ వంటి మేధావులు ఆధీనతా వాద సిద్ధాంతాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. ఈ దేశాలన్నీ అల్పాభివృద్ధి (Under development) వలన క్షీణించి పోతున్నాయని, ఇవి పెట్టుబడిదారి దేశాలకు ముడి సరుకులు అందించే దేశాలుగా, వాటి ఉత్పత్తులకు మార్కెట్‌గా మిగిలిపోయాయని, ఈ కారణం వలన అవి ధనిక దేశాలపై ఆధారపడి జరుప వలసి వస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా ధనిక దేశాలు "కేంద్రం" అని, బీద దేశాలు "కైవారం", "అర్థ కైవారం" (Periphery and semi periphery) అని కైవార దేశాల సంపదలను కొల్లగొట్టి "కేంద్ర" దేశాలు సంపదను పోగు చేసుకుంటున్నాయని భావించారు.

## 5.2. అల్పాభివృద్ధి (Under Development) ని వివరించే పాశ్చాత్య సిద్ధాంతాలు :

పాశ్చాత్య సిద్ధాంతవేత్తలు ముఖ్యంగా అమెరికా, దేశపుసిద్ధాంత వేత్తలు దేశాలు వెనుకబడి పోవటానికి అనేక కారణాలను చూపించారు. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసి అనేక దేశాలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న తర్వాత ఆ దేశాల వెనుకుబాటు తనానికి కారణం జాతి వైషమ్యాలని, జాతి వెనుకబాటు తనమని, వాతావరణ ప్రతికూలత అని తీర్మానించారు. అయితే పై మూడు కారణాలు సంతృప్తికరంగా లేకపోవటం వలన "ఆధునీకరణ" (Modernisation) సమస్య వెనుకబాటు తనానికి ప్రధాన కారణమని అన్నారు. రోస్టోవ్ అనే శాస్త్రవేత్త అవసరమైన పెట్టుబడి పెట్టే శక్తి లేకపోవడం వెనుకబాటు తనానికి కారణం అని అన్నాడు. వార్సన్స్, మెక్ లాండ్ అనే శాస్త్రవేత్తలు విలువలు, సామాజిక-మానసిక భావనలు తీవ్ర మార్పులకు గురి కాకుండా ఆధునీకరణ, దానితో పాటు అభివృద్ధి సాధ్యం కాదని చెప్పారు. లూసియన్ పై, అల్మండ్, పావెల్, హంటింగ్‌టన్ వంటి వారు రాజకీయ సంస్థలు బలపడకుండా, విధులలో ప్రత్యేకీకరణ లేకుండా అభివృద్ధి సాధ్యం కాదని చెప్పారు. వీరందరిది వాదనల సారాంశం ఒకటే. కొన్ని దేశాలు వెనుకబడటానికి లేదా అల్పాభివృద్ధి చెందటానికి కారణం ఆ దేశాలు అంతర్గత కారణాలే. ఆ దేశాలలోని వ్యవస్థలను, వాటి పని తీరును, విలువలను, విధులను మార్చకుండా ఆ దేశాలు అభివృద్ధి చెందవు కాబట్టి

అంతర్గత (internal) మార్పులు రావాలి. ఇది చాలా సంవత్సరాల పాటు ఆమోదించబడింది. ఈ రోజుకు కూడా భారతదేశం వంటి దేశాలలోని విద్యాలయాలలో ఈ సిద్ధాంతాలే బోధించబడుతున్నాయి. అయితే కొందరు సిద్ధాంత కర్తలు దాన్ని పూర్తిగా వ్యతిరేకించారు.

## 5.3. ప్రత్యామ్నాయ అభివృద్ధి, అల్పాభివృద్ధి సిద్ధాంతాలు (Alternative theories of Development and Underdevelopment) :

మరికొందరు సిద్ధాంత కర్తలు పాశ్చాత్య సిద్ధాంత వేత్తల వాదనను పూర్తిగా త్రోసి పుచ్చారు. వీరి అభిప్రాయంలో కొన్ని దేశాల వెనుకబాటు తనానికి కారణం కేవలం వాటి అంతర్గత విషయాలు కాదు అని దోపిడికి గురవుతూ ఉండటం వలన, వాటిని ధనిక దేశాలు తమ వ్యాపార అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడం వలన కొన్ని దేశాలు బీద దేశాలుగా మారినవి. ఆధీనత భావ సిద్ధాంత వేత్తలు ఆధునీకీకరణ సిద్ధాంతాన్ని అయిదు అంశాల ఆధారంగా, త్రోసిపుచ్చారు. అవి:

### 5.3.1. అన్ని అంశాలు కలపే ఉంటాయి :

ఏ సమాజంలో అయినా సామాజిక, రాజకీయ, ఆర్థిక విషయాలు కలసే ఉంటాయి. వాటిని విడదీసి చూడటం సాధ్యం కాదు. "ఆధునికీకరణ" సిద్ధాంత వేత్తలు చాలా తెలివిగా సాంస్కృతిక, రాజకీయ అంశాలను మాత్రమే సృజించారు కానీ, ఆర్థికాంశాల ఊసు ఎత్తలేదు. దీని వలన అల్పాభివృద్ధికి చూపిన కారణాలు కేవలం కుంటి సాకులు గానే తయారయ్యాయి. కాని, "ఆధునికీకరణ" సిద్ధాంత కీలకమైన అంశాలను చర్చించడంలో విఫలమయింది.

### 5.3.2 అల్పాభివృద్ధిని ప్రపంచ సమస్యగా అధ్యయనం చేయాలి :

ఒక దేశం యొక్క అల్పాభివృద్ధి అనేది కేవలం ఆ దేశానికే. పరిమితమయిన సమస్యకాదు. దానిని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భాగంగా, అది చాలా విశాలమయిన పరిధిని కల్గి ఉంటుంది. ఈ విషయాన్ని విస్మరించి "ఆధునికీకరణ" సిద్ధాంత వేత్తలు అల్పాభివృద్ధికి గల కారణాలను కేవలం ఆ దేశ అంతర్గత పరిస్థితులకు ఆపాదించారు. దానిని ప్రపంచ ప్రక్రియలో ఒక భాగంగా అర్థం చేసుకున్నపుడు మాత్రమే అల్పాభివృద్ధికి గల కారణాలు అర్థం అవుతాయి. ఉదా: వలస దేశాలలో అల్పాభివృద్ధికి కారణం, ఆ దేశం వలన చరిత్ర వలస పాలన స్వాతంత్ర్యనంతరం ఆ దేశాల ఆర్థిక వ్యవస్థ పూర్వ వలస పాలకుల చేతిలో ఉండటమే. ఈ విషయాన్ని "ఆధునికీకరణ" సిద్ధాంత వేత్తలు పూర్తిగా త్రొక్కి పెట్టి, దోపిడి చేస్తున్న దేశాలకు అనువయిన సిద్ధాంతాలను తయారుచేశారు.

**5.3.3. అల్పాభివృద్ధిని అర్థం చేసుకోవాలంటే చారిత్రక స్పృహ అవవసరం ( The Global Context had an Important Historical Dynamic) :** అల్పాభివృద్ధి ఒక చారిత్రక ప్రక్రియ యొక్క ఫలితం. వందల సంవత్సరాల పాటు, ఐరోపా ఖండ దేశాలు ఈనాడు వెనుకబడిన దేశాలుగా పిలువబడుతున్న ఆర్థిక వ్యవస్థను పూర్తిగా కొల్లగొట్టాయి. దారుణమయిన దోపిడి ఆర్థిక విధానం సముహంతో తమ వలసలను నిర్వీర్యం చేశాయి. వలసలలోని అపార ఖనిజ సంపదమ దోచుకోవడమే కాకుండా, ఆయా దేశాలలో

తయారయిన వస్తువులకు మార్కెట్లుగా వలసలను వాడుకున్నాయి. ఇది అల్పాభివృద్ధికి కారణం. అయితే ఆధునికీకరణ సిద్ధాంత వేత్తలు ఈ విషయాన్ని అంగీకరించరు. వారి దృష్టిలో ఐరోపా దేశాలు మొదటి నుండి అభివృద్ధి చెందిన దేశాలే కాబట్టి అవి సంపన్నం కాగలిగినాయి. బీద దేశాలు చారిత్రకంగా వెనుకబడిన బీద దేశాలే కాబట్టి ఇవి ఇప్పటికే వెనుకబడి ఉన్నాయి. ఇదే, "ఆధునికీకరణ' సిద్ధాంత వేత్తల వాదన, ఇది పూర్తిగా తప్పుదోవ పట్టించే, చరిత్రను వక్రీకరించే సిద్ధాంతీకరణ.

### 5.3.4. ప్రస్తుతం అమలులో ఉన్న వ్యవస్థ దోపిడీ వ్యవస్థ (The present system is exploitative) :

చారిత్రాత్మకంగా ఏమి జరిగిందో ప్రస్తుతం అదే పునరావృతమవుతున్నది. చాలా బలమైన దేశాలు, బలహీన, అల్పాభివృద్ధి దేశాలను తమ కైవారులుగా మార్చుకున్నాయి. ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలను నిరాఘాటంగా తమ ప్రయోజనాలకు వాడుకుంటూ ఉన్నాయి. ఈ కారణం వలన ఒకప్పటి వలస దేశాలన్ని అల్పాభివృద్ధికి గురయ్యాయి.

### 5.3.5. బహిర్గత దోపిడికి, అంతర్గతమయిన సామాజిక, రాజకీయ, ఆర్థిక, నిర్మితులకు సంబంధం ఉంది (A Direct Relation ship between the Externally generated exploitation and the Social, Political and Economic Structures) :

అల్పాభివృద్ధికి గురయిన దేశాలన్ని బహిర్గత దోపిడికి గురవుతున్నాయి. అంటే వేరే దేశాలు ఆ దేశాల్ని దోచుకుంటున్నాయి. అయితే, అదే సమయంలో ఆ దేశాలలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక నిర్మితులు ఈ దోపిడికి అనుకూలంగా మారుతున్నాయి. తెలిసికాని, తెలియక కానీ అల్పాభివృద్ధి చెందిన దేశాలలోని నిర్మితులన్ని దోపిడీ సిద్ధాంతాలకు, భావజాలాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, వాటినే నిజమయిన సిద్ధాంతాలుగా విశ్వసిస్తున్నాయి. ఆ సిద్ధాంతాల ప్రభావంలో పడి, దోపిడిని ఇంకా బలోపేతం చేసే నిర్మితులను సృష్టించుకుంటూ ఉన్నాయి.

## 5.4. అల్పాభివృద్ధి అభివృద్ధి ( Development of Under Development) :

పైన పేర్కొన్న అవగాహన సహాయంతో, ఆధీనత సిద్ధాంతకారులు అల్పాభివృద్ధి ప్రక్రియను వివరించే ప్రయత్నం చేశారు. వీరి ప్రయత్నాల ఫలితంగా అనేక నూతన విశ్లేషణలు వెలుగులోకి వచ్చి దోపిడి యొక్క నూతన రూపాన్ని వివరించినవి. కేంద్రము - కైవార ప్రాంతాలు (Core-Periphery) ఆశ్రిత-అభివృద్ధి అసమాన అభివృద్ధి . 'మహానగర-ఉపగ్రహాలు (Metropole- Satellite) వంటి విశ్లేషణలు ఇందుకు ఎంతగానో ఉపకరించినవి. వీటన్నిటికి ఆధునిక కీర్తిశేషుడైన ఆచార్య ఆంద్రే గుండేర్ ఫ్రాంక్, ఎ.జి. ఫ్రాంక్ గా సుప్రసిద్ధుడయిన ఈ మేధావి మొట్టమొదటి సారి ఈ నూతన విశ్లేషణను ప్రారంభించి ఒక నూతన సిద్ధాంత అభివృద్ధికి కారణమయ్యాడు.

## 5.5. ఆంద్రె గుండేర్ ఫ్రాంక్ ( Andre Gunder Frank) :

ఆధీనత సిద్ధాంతమేదావి అయినా సర్ ఎ.జి. ఫ్రాంకో పేరును తలచుకోకుండా ప్రారంభం కాదు.

ప్రపంచంలో ఒక నూతన ఆర్థికసిద్ధాంతానికి బీజం వేయటమే కాకుండా, దానిని ఒక మహా వృక్షంగా పెంచిన ఘనత ఈ మేధావికి దక్కుతుంది. 1929వ సంవత్సరంలో జన్మించిన 2005 ఏప్రిల్ నెలలో మరణించేంత వరకు ఆధీనత సిద్ధాంతానికి ప్రచారం కొరకు, కైవార దేశాలలో ఆర్థిక అభ్యున్నతి కోసం కృషి చేస్తూనే ఉన్నాడు. అర్థశాస్త్రం, అభివృద్ధి అధ్యయనాలు, సమాజ శాస్త్రం, చరిత్ర మొదలైన సామాజిక, మానవీయ శాస్త్రాలన్నింటిలోనూ మౌలికమయిన భావాలను నన్నింటిలో ప్రతిపాదించిన ఫ్రాంక్ జర్మనీలో జన్మించాడు. హిట్లర్ అణచివేత నుంచి బయట పడటానికి ఆయన కుటుంబం అమెరికా దేశానికి వలస వెళ్ళింది. షికాగో యూనివర్సిటీలో విద్యార్థిగా ఉన్నపుడే అమెరికా కేంద్రంగా ఉద్భవించిన అనేక దోపిడీ అనుకూల ఆర్థిక, సామాజిక సిద్ధాంతాలను బహిరంగంగానే తిరస్కరించాడు. 1967లో అభివృద్ధి సామాజిక నేపథ్యం సమాజ శాస్త్ర అల్పాభివృద్ధి (Sociology of Development and Underdevelopment of Sociology) అన్న వ్యాసంలో ప్రఖ్యాతి చెందాడు. అప్పటి నుండి నిర్విరామంగా, ఒక ఉద్యమంలాగా రచనలు చేసి అల్పాభివృద్ధికి అభివృద్ధి చెందాయని చెప్పుకుంటున్న దేశాలు సాగిస్తున్న దోపిడికి మధ్యఉన్న సంబంధాన్ని ఎండగట్టడం మొదలు పెట్టాడు. అంతకు ముందే 1960లో క్యూబా, ఘనా, గినియాలను సందర్శించడంతో ఫ్రాంక్ జీవితంలో నూతన అధ్యాయం ప్రారంభం అయింది. 1960లో ఫ్రాంక్, బ్రెజిల్, మెక్సికో, చిలీ దేశాల విశ్వవిద్యాలయాలలో బోధించారు. 1970లలో చిలీ దేశంలో సోషలిస్ట్ అయిన అలెండి అధికారానికి వచ్చినపుడు, ఫ్రాంక్ ఆ దేశ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మాణంలో సహాయ పడ్డారు. చిలీలో సైనిక తిరుగుబాటు జరగ్గానే, రాజకీయ శరణార్థిగా బెర్లిన్ వచ్చారు. ఆ తరువాత 20 సంవత్సరాల పాటు ప్రపంచ ఆర్థిక సంక్షోభం, వయా ఉదారవాదం, రీగన్ ఆర్థిక పద్ధతులను అధ్యయనం చేశారు. మొత్తం తన జీవిత కాలంలో 36 పుస్తకాలను, 350 వ్యాసాలను, ఇతరుల నాయకత్వం వహించిన పుస్తకాలలో 158 ఛాప్టర్లను రచించారు. ఈయన రచనలు 27 భాషలలోకి అనువదించబడ్డాయి.

వర్తమాన ప్రపంచంలో చోటు చేసుకుంటున్న పరిణామాలెన్నంటినో ఆ దశాబ్దాల క్రితమే ఊహించారు. రుణం ఇచ్చే పెట్టుబడిదారి సంస్థల ఆశబోతు షరతుల కారణంగా మూడో ప్రపంచ దేశాలు పేదరికం నుండి గట్టెక్క లేక పోవటం వర్ధమాన దేశాలలో అమలులో ఉన్న పెట్టుబడిదారి విధానం వైఫల్యం చెందటం, చైనాతో సహా ద్వితీయ ప్రపంచ దేశాలలో అమలులో ఉన్న సామ్యవాద వ్యవస్థలు పాక్షికంగా ప్రపంచీకరణకు లోను కావటం, ఆర్థిక సంక్షోభాలు తిరిగి, తిరిగి తల ఎత్తటం, ప్రపంచ పెట్టుబడిదారి వ్యవస్థలో అసమానతలు పెరిగిపోవడం, యూరప్ ను కేంద్రంగా చేసుకుని రచించబడే సిద్ధాంతాలు తిరస్కరించబడటం వంటి ఎన్నో విషయాలను చాలా ముందుగానే ఊహించిన మేధావి ఫ్రాంక్.

## 5.6. ఆధీనతా భావసిద్ధాంత ప్రధాన లక్షణాలు (**Important features of Dependency Theory**) :

1. అల్పాభివృద్ధిలో బాధపడుతున్న మూడో ప్రపంచ దేశాల ప్రగతికి అవసరమైన నమూనాలను పశ్చిమ దేశాలు (లేదా పెట్టుబడిదారి . దేశాలు) ఇస్తాయన్న వాదాన్ని ఈ సిద్ధాంతం ఖండిస్తుంది.

2. ''రాజకీయాభివృద్ధి'', ''ఆధునికీకరణ'' సిద్ధాంతాలు మోసపూరితమైన సిద్ధాంతాలు

3. నూతన పద్ధతులలో కొనసాగుతున్న వలసవాదమే అల్పాభివృద్ధికి కారణం

4. వలసదేశాల, లేదా వెనుకబడిన దేశాల ఆర్థిక వ్యవస్థలను, సహజ వనరులకు అనుకూలంగా పశ్చిమ దేశాలు వాడుకొంటున్నాయి.

5. విధిలేని పరిస్థితులలో బీద దేశాలు పశ్చిమ దేశాలపై ఆధారపడి జీవించవలసి వస్తుంది.

6. కైవాద ప్రాంతంలో పెట్టుబడిదారి వ్యవస్థ బలపడినప్పటికి అది ఆ ప్రాంతం యొక్క వెనుకబాటు తనానికే దోహదం చేస్తుంది. కారణమేమంటే, ఈ పెట్టుబడి. విదేశీ పెట్టుబడి దీని ఉద్దేశ్యం లాభాలను ఆర్థించటమే కాని, ఆ ప్రాంతాల అభివృద్ధి, ఆ ప్రాంతాలలో నివసించేవాని అభివృద్ధి కాదు.

7. వెనుకబాటు తనం చారిత్రక పరిణామ క్రమం. దీనిని వ్యతిరేకించాలంటే స్వావలంభనతో కూడిన ఆర్థిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలి. వలసవాదం, పెట్టుబడిదారి వ్యవస్థల ప్రభావంలో నిర్మించబడిన నిర్మితులు, విధులు హానికరమైనవి. వాటికి ప్రత్యామ్నాయ నిర్మితులు,

8. విధులు అభివృద్ధి కావాలి.

9. అనేక ప్రమేయాలు ప్రాతిపదికగా పెట్టుబడిదారి వ్యవస్థ మహా నగర ప్రాంతాలను ఏర్పాటు చేసింది. ఫలితంగా అనేక ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలుగా మిగిలిపోయి, కేంద్రానికి ఇవి పెరడుగా లేదా కైవారంగా మారిపోతాయి.

10. కైవారంలో జరిగే దోపిడియేలు కేంద్రానికి పరిపుష్టిని ఇస్తుంది.

11. మహానగర ప్రాంతం తన చుట్టూ ఉన్న సుదూర ప్రాంతాల వనరులను అక్కడి ప్రజల శ్రమను పీల్చి పిప్పి చేస్తుంది.

12. మూడో ప్రపంచ దేశాలలో స్థానిక పెట్టుబడిదారి వర్గం బలహీనంగా ఉండటం, అక్కడి రాజ్య వ్యవస్థను బలహీనంగా తయారు చేస్తుంది. దీని వల్ల ఆ దేశాలు విదేశీ పెట్టుబడిపై ఆధారపడి, వాటి జోక్యానికి బలైపోతూ ఉంటాయి. .

## 5.7. ఆశ్రిత సిద్ధాంతం :

దీనిని వాలెన్‌స్టీన్ అనే రచయిత ప్రతిపాదించాడు. దీనినే ప్రపంచ వ్యవస్థల సిద్ధాంతమని కూడా' అంటారు. దీని ప్రధాన వాదనలు ఈ క్రింద వివరించబడినాయి.

1. పెట్టుబడిదారి వ్యవస్థ ఒక విశ్వ వ్యాపిత ప్రక్రియ

2. ఇది కేవలం రాజ్యాల మధ్య కాకుండా, రాజ్యాల లోపల కూడా అనేక అసమానతలను సృష్టిస్తుంది.

3. పూర్వపు ఫ్యూడల్ సామ్రాజ్యాలన్నీ పెట్టుబడిదారి వ్యవస్థ చేత నాశనం చేయబడతాయి. పెట్టుబడిదారి వ్యవస్థ విశ్వ వ్యాప్త వాణిజ్యం ప్రాతిపదికపై చిన్న చిన్న వ్యవస్థలను తనతో సమన్వయం చేసుకుంటుంది.

4. బలమైన రాజ్యాలు అదనపు విలువలను తమస్వంతం చేసుకొని అసమాన మారక (Unequal Exchange) వ్యవస్థను సృష్టిస్తాయి

5. కేంద్రం, కైవార ప్రాంతాలకు మధ్య ఒక అర్ధ కైవార (semi-periphery) ప్రాంతం ఏర్పడుతుంది. ఇది దళారీ పాత్రను పోషిస్తూ ఉంటుంది. స్వయం ఉత్పత్తి శక్తి లేకపోయినా, ఇది మారకంతో లాభాలను పొందుతూ ఉంటుంది.

6. కేంద్ర- కైవార రాజ్యాలకు మధ్య శ్రమ శక్తి కూడా విభజితమవుతుంది. దీని వలన కేంద్రంలోను, కైవారంలోనూ భిన్నమయిన ఆర్థిక ప్రతిఫలం, లక్షణాలు కల రెండు కార్మిక వర్గాలు పుట్టుకొస్తాయి.

7. అల్పాభివృద్ధి దేశాలు లేదా ఆధారపడిన దేశాలు లేదా వెనుకబడిన దేశాలు నిరంతరం వెనుకబడిన స్థాయిలోనే కొనసాగుతూ కేంద్రంలోని దేశాలకు మూల పదార్థాలను, భౌతిక శ్రమను అందించేవిగా మిగిలిపోతారు.

8. నిరంతర చైతన్యం, దోపిడీ వ్యతిరేక రాజకీయ వ్యవస్థలు, స్వావలంబనకు సహాయపడే ఆర్థిక వ్యవస్థ నిర్మాణం మత్రమే, ఈ అధీనతను పోగొడుతుంది.

ఆధీనతా సిద్ధాంతం ప్రాధాన్యత : రెండవ ప్రపంచ యుద్ధానంతరం మొగ్గ చూసిన సిద్ధాంతాలలో అత్యంత ప్రతిభావంతమైన సిద్ధాంతము ఆధీనతా సిద్ధాంతము. పెట్టుబడి, దాని చలనము, దోపిడి స్వరూపం వంటి విషయాలలో మార్క్సిస్టు సిద్ధాంతం చేత ప్రభావితం అయిన ఈ సిద్ధాంత కర్తలు, వెనుకబడిన సమాజాలకు ఆ సిద్ధాంతాలను క్రొత్త అర్థంలో అన్వయించారు. కొన్ని చోట్ల మార్క్సిస్టు దృక్పథంతో విభేదించారు కూడా, వెనకబడిన దేశాలలో వెనుకబడి ఉండటానికి ఆర్థిక శాపరమైన కారణాలను కనుక్కొని, వాటిని ప్రచారం చేయటంలోనూ, పాశ్చాత్య దేశాలు సాగిస్తున్న క్రొత్తరకం దోపిడిని వెలుగులోకి తీసుకురావటంలోనూ ఈ సిద్ధాంతం యొక్క కృషి అమూల్యమైనది.

## 5.8. సారాంశం :

దేశాలన్నీ కూడా వందల సంవత్సరాలపాటు వలస పాలకుల దోపిడికి గురైన సంగతి మనకు తెలుసు. దేశాలు ఎందుకు వెనుకబడి ఉన్నాయి అన్న ప్రశ్నకు సహణంగా సామాజిక సిద్ధాంత వేత్తలను ఎప్పటి నుండో ఆలోచింప చేస్తున్న ప్రశ్న- A.G. ఫ్రాంక్ వంటి మేధావులు ఆధీనతా వాద సిద్ధాంతాన్ని వెలుగులోకి తీసుకువచ్చారు. పాశ్చాత్య సిద్ధాంత వేత్తలు ముఖ్యముగా అమెరికా, దేశపు సిద్ధాంత వేత్తలు దేశాలు వెనుకబడి పోవటానికి అనేక కారణాలను చూపించారు. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసి అనేక దేశాలు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్న తర్వాత ఆ దేశాల వెనుకబాటు తనానికి కారణం జాతి వైషమ్యాలని, జాతి వెనుకబాటు తనమని, వాతావరణ ప్రతికూలత అని తీర్మానించారు. కొన్ని దేశాల వెనుకబాటు తనానికి కారణం కేవలం వాటి అంతర్గత విషయాలు కాదు అని దోపిడికి గురవుతూ ఉండటం వలన, వాటిని ధనిక దేశాలు తమ వ్యాపార అవసరాలకు అనుగుణంగా మార్చుకోవడం వలన కొన్ని దేశాల బీద దేశాలుగా మారినవి. దారుణమయిన దోపిడి ఆర్థిక విధానం సముహంతో తమ వలసలను నిర్వీర్యం చేశాయి. వలసలలోని

అపార ఖనిజ సంపదను దోచుకోవడమే కాకుండా, ఆయా దేశాలలో తయారయిన వస్తువులను మార్కెట్లుగా వలసలను వాడుకున్నారు..

అల్పాభివృద్ధిలో బాధపడుతున్న మూడో ప్రపంచ దేశాల ప్రగతికి అవసరమైన నమూనాలను పశ్చిమ దేశాలు లేదా పెట్టుబడి దేశాలు ఇస్తాయన్న వాదాన్ని ఆధీనతా భావ సిద్ధాంతం ఖండిస్తుంది. వెనుకబాటు తనం చారిత్రక పరిణామ క్రమం. దీనిని వ్యతిరేకించాలంటే స్వావలంభనతో కూడిన ఆర్థిక వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ఆధీనతా భావ సిద్ధాంత లక్షణం. ఆశ్రిత సిద్ధాంతం వాలెన్ స్టీవ్ అనే రచయిత ప్రతిపాదించాడు. వెనుకబడిన దేశాలలో వెనుకబడి ఉండటానికి ఆర్థికపరమైన కారణాలను కనుక్కొని వాటిని ప్రచారం చేయటంలోనూ, పాశ్చాత్య దేశాలు సాగిస్తున్న క్రొత్త రకం దోపిడిని వెలుగులోకి తీసుకురావటం లోనూ ఈ సిద్ధాంతం యొక్క కృషికి అమ్యూలమైనది.

## 5.9. నమూనా ప్రశ్నలు

1. అల్పాభివృద్ధిని గూర్చి వివరించి, పాశ్చాత్య సిద్ధాంత వేత్తలు దానిని ఏ విధంగా నిర్వచించారో తెలుపుము?

2. అధీనత భావ సిద్ధాంత ప్రధాన లక్షణాలను తెలుపుము

## 5.10. చదువదగిన గ్రంథాలు:


| | | |
|---|---|---|
| 1. %S.M. Lipeet | : | The Political Man |
| 2. Mortan R. Davies & Vaugham A. Lewis | : | Models of Political Systems |
| 3. Gwendoleg Carter & John H. Her 2 | : | Government and Politics in the twentieth Century. |
| 4. Samuel, H. Beer | : | Modern Political Development |

# పాఠం - 6

# అధీనతా సిద్ధాంతం యొక్క మూలం మరియు ఔచిత్యం

**విషయ క్రమం**

6.1 లక్ష్యాలు

6.2 పరిచయం

6.3 అధీనత సిద్ధాంతం - మూలం - అభివృద్ధి

6.3.1 మొదటిదశ

6.3.2 రెండోదశ

6.4 మూడో ప్రపంచంలో పారిశ్రామీకికరణ

6.5 ఆర్థికాభివృద్ధిలో రాజ్యం పాత్ర

6.6 అశ్రిత పునరుత్పత్తి

6.7 రాజ్యస్వభావం

6.8 రాజ్య పెట్టుబడిదారీ వ్యవస్థ

6.9 ఉద్యోగి ప్రాబల్య రాజ్యం

6.10 అధికార వాదం

6.11 ఆఫ్రికా అనుభవం

6.12 ముగింపు

6.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 6.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- అధీనతా సిద్ధాంతం వృద్ధి
- ఆశ్రిత పునరుత్పత్తి
- అధికార వాదం ఆర్థికాభివృద్ధి బాగా వివరించగలరు

## 6.2 పరిచయం

ఆధునీకీకరణ, అభివృద్ధి సిద్ధాంతాలకు సమానంగా అధీనత సిద్ధాంతం (Dependency Theory) 1960 దశకంలో రూపొందింది. అభివృద్ధి చెందుతున్న మూడో ప్రపంచ దేశాల- ప్రగతికి అవసరమైన నమూనాను పశ్చిమ పెట్టుబడి దారీ దేశాలు కల్పిస్తాయన్న వాదాన్ని ఈ సిద్ధాంతం తిరస్కరిస్తుంది. 'మూడో ప్రపంచం వాస్తవాన్ని అర్థం చేసుకోటానికి అవసరమైన ప్రత్యామ్నాయాన్ని సూచిస్తుంది. "రాజకీయాభివృద్ధి'' భావనకు వ్యతిరేకగా "అల్పాభివృద్ధి'' (Under development) భావనను ఈ సిద్ధాంతం స్పష్టంగా ఉపయోగిస్తున్నది. దీనివల్ల అధీనత సిద్ధాంతానికి మరింత స్పష్టత కలుగుతున్నది. రాజకీయాభివృద్ధి సిద్ధాంతాలు ఎంతసేపూ రాజకీయ, సామాజిక సమీకరణ, సంస్కృతి మొదలైన అంశాలనే పరిగణనలోకి తీసుకొంటే అధీనత సిద్ధాంతం ఈ సమాజాల అభివృద్ధి వెనకబాటు తనాన్ని నొక్కి చెబుతుంది.

అధీనత సిద్ధాంత కర్తలు మార్క్స్ లెనిన్ సిద్ధాంతాన్ని కూడా విమర్శిస్తారు. కేవలం సామ్రాజ్య వాదాన్ని మహా నగరాలకే (Metropolis) పరిమితం చేస్తుందనీ, కైవార ప్రాంతాలను (Peripheries) నిర్లక్ష్యం చేస్తుందనీ ఆశ్రిత సిద్ధాంతవాదులు విమర్శిస్తారు. అందువల్ల ఆధునికీకరణ వాదానికి, మార్క్సిస్ట్ అవగాహనకు దూరంగా ఉండి మూడో ప్రపంచం గురించి ప్రత్యేక అవగాహన చూపించటానికి ప్రయత్నిస్తారు.

ప్రత్యామ్నాయ భావనను రూపొందించటంలో ఆశ్రిత సిద్ధాంత కర్తలు, అభివృద్ధికి సంబంధించిన మూడు మార్గాలను గురించి ప్రస్తావిస్తారు. ఇవి ముఖ్యంగా పారిశ్రామిక విప్లవానంతరం ఏర్పడిన మార్పులు. మొదటి మార్పు యూరప్ లో పారిశ్రామిక పెట్టుబడిదారీ వ్యవస్థ అవతరణ. రెండోది, మొదటి పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ సరిహద్దులు యూరప్ ఖండాన్ని దాటి విస్తరించాయి. ఫలితంగా ఆస్ట్రేలియా, కెనడా, అమెరికా సంయుక్తరాష్ట్రాలు మొదలైన సుదూర ప్రాంతాలకు పారిశ్రామిక ఆర్థిక పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రాబల్యం విస్తరించింది. అయితే మూడోది మరింత తీవ్రమైన పరిణామం, ఇది భిన్నమైందికూడా. ఎందుకంటే పైన పేర్కొన్న ప్రదేశాలు చాలావరకు జనాభా పరంగా, వనరుల పరంగా పూర్తి వినియోగం కిందికి రాలేదు. అయితే మూడో ప్రపంచ దేశాల పరిస్థితి పైదానికి పూర్తి భిన్నంగా ఉంటుంది. కారణం, ఈ ప్రాంతాల్లో అప్పటికే జనాభా వుంది. వాటి ఆర్థిక వ్యవస్థలు కూడా భిన్నంగా ఉన్నాయి. అందువల్ల ఈ మూడో ప్రపంచ దేశాల్లోకి పశ్చిమ పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రవేశం మరొక తరహా అభివృద్ధి చెందిన దశను సృష్టించింది. ఈ మూడో దృక్పథమే ఆశ్రిత సిద్ధాంతానికి మూల స్తంభమైంది.

## 6.3 అధీనత సిద్ధాంతం- మూలం, అభివృద్ధి

అధీనత సిద్ధాంత అధ్యయనాన్ని మూడు దశలలో చేయాల్సి ఉంటుంది.

1. 1950 దశకం నుంచి 1960 దశకం వరకు

2. 1960 నుంచి 1970 దశకం వరకు

### 6.3.1 మొదటిదశ

మొదటిదశలో - అంటే 1950 దశకం ఆఖరిలో ఆధునికీకరణ సిద్ధాంతంలోని లోపాలను గుర్తించడానికి కొన్ని ప్రయత్నాలు జరిగాయి. ఫలితంగా "ఆధునికీకరణ" అల్పాభివృద్ధి (Under development) సిద్ధాంతాల మధ్య చర్చ ప్రారంభమైంది. ఈ చర్చ అనేక వేదికల పరంగా కొనసాగింది. అయితే ఈ దశలో ఆశ్రిత సిద్ధాంతం 'నిర్మిత సంబంధమైన' (Structuralist) భావన నుంచి వేరుపడి రూపురేఖలు దిద్దుకోవడం ప్రారంభించింది. అయితే ఈ రెండు సిద్ధాంతాల మధ్య కొంత సామ్యం లేకపోలేదు. ఆశ్రిత సిద్ధాంతకర్తలు అనేక దృక్కోణాలనుంచి ఆధునికీకరణ సిద్ధాంతాన్ని విమర్శించినప్పటికీ "రాజకీయ ఆర్థిక వ్యవస్థ (Political Economy) అన్న పేరు పడ్డ విశ్లేషణకే తిరిగి వస్తారు. ఉత్పత్తి వ్యవస్థ Organisation of Production), అధికార నిర్మితులు (Structure of Power), సామాజిక నిర్మాణం, స్వభావం, రాజకీయ సిద్ధాంతం, పరాయీ కరణతాభావం (Alienation) మొదలైన వాటి మధ్య చర్య ప్రతిచర్యలను రాజకీయార్థిక వ్యవస్థ దృక్పథం విశ్లేషిస్తుంది. ఈ పరిధిలో మూడో ప్రపంచ దేశాల అవతరణకు సంబంధించిన అధ్యయనాలు ప్రారంభమయ్యాయి. ఈ అధ్యయనాలను ప్రపంచ పెట్టుబడిదారి వ్యవస్థలో భాగంగా "కైవారం అభివృద్ధి" (Priphetal Development) సిద్ధాంతంగా ఆవిర్భవించిన ఒక నవ్యమార్క్సిస్టు (Neo - Marxist) సిద్ధాంతంగా వర్ణించవచ్చు.

ఆశ్రిత సిద్ధాంతం మరో ప్రత్యేకత ఏమిటంటే ఇది ఆధునికీకరణ సిద్ధాంతం మాదిరి యూరప్ కేంద్రంగా (Eurocentric) ఏర్పడ లేదు. యూరప్ ను ప్రాతిపదికగా తీసుకొని రూపొందించిన సిద్ధాంత "వాస్తవాల ఆధునిక అధ్యయనాలు" మొదలైన అభివృద్ధికి సంబంధించిన సిద్ధాంతాలు మూడో ప్రపంచ దేశాల అధ్యయనానికి ఉపయోగపడవని ఆశ్రిత సిద్ధాంత కర్తలందరూ అంగీకరిస్తారు.

అంతకంటే ముఖ్యంగా వారు వ్యవసాయ కేంద్రక (Agrocentric) ఆసియా కేంద్రక, లాటిన్ అమెరికా కేంద్రక దృక్పధానికి కట్టుబడి ఉంటారు. వారి అధ్యయనాల్లో దీనికి అత్యధిక ప్రాము ఖ్యమిస్తారు. ఫలితంగా వారి సిద్ధాంతాల్లో కొన్ని ప్రత్యేక చారిత్రక అంశాలు ఉదాహరణకు వలసవాదం, ప్రముఖంగా చోటు చేసుకొంటాయి.

### 6.3.2 రెండోదశ

ఆశ్రిత వాద సిద్ధాంతంలో రెండోదశ 1970 మధ్య దశకం చాలా ముఖ్యమైంది. ఎందుకంటే దశలోనే అభివృద్ధి చెందని దశ స్వభావం, దానిని తొలగించడానికి ఆయా మూడో ప్రపంచ అనుసరించాల్సిన పద్ధతులు వీటికి సంబంధించిన అనేక ముఖ్యమైన ఆశ్రిత సిద్ధాంతాలు వెలువడ్డాయి. ఈ సందర్భంలో మను గమనించాల్సిన దేమిటంటే నవ్య కమ్యూనిస్టుల మధ్య ఏర్పడిన విభేదాలు మార్క్సిస్టు సిద్ధాంతానికి, ఆధునికీకరణకు మధ్య ఉన్న వివాదాలకంటే ఎక్కువ చర్చనీయాంశాలయ్యాయి. పర్యవసానంగా అనేక "అభివృద్ధి లేనిదశ" కు సంబంధించిన భావనలు, ఆశ్రితస్థాయి ఈ కాలం లోనే రూపుదిద్దుకొన్నాయి. అందువల్ల ఈ దశను మనం క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

మొదటిసారిగా ఆశ్రిత సిద్ధాంతం లాటిన్ అమెరికాకు చెందిన అధ్యయనాలలో వెలువడింది. లాటిన్ అమెరికా ఖండంలో అభివృద్ధి తక్కువ స్థాయిలో ఉండటం అక్కడ జాతీయతావాదం, విప్లవ భావాలుమొదలైన వాటి వికాసంలో లెనిన్, బుకానిన్ మొదలైన వారి సామ్రాజ్యవాద సిద్ధాంతాలనుంచి రెండు సంప్రదాయాలు ఏర్పడ్డాయి. వీటిలో జాతీయతా వాద సంప్రదాయం మొదట ఏర్పడింది. **1950** దశకంలో అగ్రస్థానంలో ఉండింది. దీని ప్రభావంవల్ల దిగుమతి రహిత పారిశ్రామికీకరణ గ్రామీణాభివృద్ధికి సంబంధించిన సిద్ధాంతాలు ప్రాచుర్యం పొందాయి. కైవార ప్రాంతంలో పెట్టుబడి దారీ వ్యవస్థను సంస్కరించాలన్న ఉద్యమం అభివృద్ధి  సంప్రదాయానికి దోహదం చేసింది. పారిశ్రా మికాభివృద్ధి వల్ల విదేశీ జోక్యం లేకుండా లాటిన్ అమెరికా అభివృద్ధి చెందగలదన్న ప్రాతిపదికకు సదరు సిద్ధాంతం మూలం. అయితే ఈ సంప్రదాయం ఘోరంగా విఫలం కావడంవల్ల జాతీయతావాదం. ఓ క్రాటిన్ అమెరికాలో **1960** దశకంలో విప్లవ సిద్ధాంత సంప్రదాయానికి దోహదం చేసింది. స్వభావ రీత్యా వెనక బాటు తనాన్ని పూర్తి మార్పు ద్వారా 'సామ్యవాద వ్యవస్థ' స్థాపన ద్వారానే అధిగ మించగల మన్న భావన విప్లవ సంప్రదాయం బలపరిచింది.

దీని ప్రకారం కైవార ప్రాంతంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఆ ప్రాంతం వెనకబాటుతనానికి ఎక్కువ దోహదం చేస్తుంది. ఈ సిద్ధాంతాన్ని చర్చించిన వారిలో 'ఏ.జి. ఫ్రాంక్' అగ్రగణ్యుడు. ఫ్రాంక్ తొలి రచనలు, వాలెన్ స్టీన్, సమీర్ అమీన్ తదితరులు ఆశ్రిత సిద్ధాంతానికి బలమైన తాత్విక పునాదులు వేసారు. ఈ సిద్ధాంతం ఆధునికీకరణ ప్రాబల్యాన్ని పూర్తిగా తలకిందులు చేసింది.

ఫ్రాంక్ అధ్యయనం ప్రకారం వెనకబాటు తనం చారిత్రకంగా వలస వాదం, పెట్టుబడి దారీ వ్యవస్థలవల్ల ఏర్పడుతుంది. మూడో ప్రపంచం అభివృద్ధి విషయంలో వెనకబడటం పై కారణాలవల్లనే ఆలింది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఏ ప్రాంతంలోనైనా వ్యాప్తి చెందినపుడు అక్కడ అభివృద్ధి సాధిస్తుంది, వెనుకబాటు తనానికి దోహదంచేస్తుంది. అనేక ప్రమేయాల ప్రాతిపదికగా పెట్టుబడి దారీ వ్యవస్థ మహానగర ప్రాంతాలను అభివృద్ధి చేసిందని ఫ్రాంక్ వాదిస్తాడు. అందువల్ల అభివృద్ధి చెందిన మహానగరాలు ఒక వైపు, వెనకబాటు తనంతో నానాటికీ కుంగిపోతున్న కైవార ప్రాంతాలు మరోవైపు ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో భాగాలుగా ఉంటాయి. మహానగర ప్రాంతం తనచుట్టూ ఉన్న సుదూర ప్రాంతాల వనరులను అక్కడి ప్రజల శ్రమను పీల్చి పిప్పిచేసి అభివృద్ధి చెందుతుంది. ఇది ఒక ప్రబల కేంద్రకం చుట్టూ కైవార ప్రాంతాలును ఆర్థికంగా వెనకబడిన వలసలతో లేదా ప్రస్తుత మూడో ప్రపంచదేశాలతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థను రూపొందిస్తుంది. ఈ సిద్ధాంతాన్ని ఈ లాటిన్ అమెరికాకు వర్తింపజేస్తూ బ్రెజిల్, అర్జెంటీనా, చీలీ దేశాలలో వ్యాప్తి చెందింది. దేశాలను పూర్తిగా తన ఆశ్రిత ప్రాంతాలుగా తయారుచేసిందని ఫ్రాంక్ వాదిస్తాడు. అంతేకాకుండా మూడో ప్రపంచ దేశాలలో స్థానిక బూర్జువా వర్గం బలహీనంగా ఉండటం, అక్కడి రాజ్యవ్యవస్థ వారికి సంబంధించినంత వరకు ప్రబలంగా ఉండటం జరుగుతున్నదని ఆయన అంటాడు. దీనివల్ల ఆయా దేశాలు విదేశీ పెట్టుబడిపై ఆర్థికంగా, సైనికంగా, రాజకీయంగా, ఇంకా సిద్ధాంతపరంగా ఆధారపడి ఉండటంవల్ల విదేశీ జోక్యానికి సంబంధించి సంతవరకూ రాజ్య వ్యవస్థ బలహీనంగానే ఉంటుందని ఫ్రాంక్ సిద్ధాంతీకరించాడు.

ఆశ్రిత సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన వాలెన్ స్టీన్ అనే మరో రచయిత కూడా పెట్టుబడి దారీ వ్యవస్థ అభివృద్ధి ఒక విశ్వవ్యాప్త ప్రక్రియగా, ఒక రాజ్యం లోపల, రాజ్యాల మధ్య అసమానతలను అయితే ఫ్రాంక్ మాదిరి ఇతడు కూడా మార్క్సిస్టు సిద్ధాంతాలైన సృష్టిస్తుందని భావించాడు. అయితే ఫ్రాంక్ మాదిరి ఇతడు కూడా మార్క్సిస్టు సిద్ధాంతాలైన సామ్రాజ్యవాదం, అదనపు విలువ, వర్గం మొదలైన వాటిని తిరస్కరించినప్పటికీ ఇమ్మాన్యుయల్ రూపొందించిన అసమాన మారకం (unequal exchange) భావనను సమర్ధించాడు. వాల్ స్టీన్ సిద్ధాంతం ప్రకారం పెట్టుబడి దారీ వ్యవస్థ పూర్వపు సామ్రాజ్యాలను ప్రపంచ పెట్టుబడిదారీ ప్రాబల్య ఆర్థిక విధానం తొలగించి విశ్వవ్యాప్త వాణిజ్య ప్రాతిపదికపై అందులో అనేక చిన్న చిన్న వ్యవస్థలను కూడా సమన్వయం చేసుకొంది. "బలమైన రాజ్యాలు" అదనపు విలువను భుక్తం చేసుకొని అసమాన మాతకపు వ్యవస్థను ప్రవేశ పెట్టాయి. కేంద్ర, కైవార రాజ్యాలకు మధ్య శ్రమశక్తి కూడా విభజిత మవుతుంది. ఫలితంగా అంతర్జాతీయంగా శ్రామిక వర్గం రెండు భాగాలుగా చీలిపోతుంది. శ్రమ శక్తి విభజన ప్రక్రియను వాలెస్ట్ స్టీన్ పెట్టుబడి దారీ వ్యవస్థగా వర్ణించాడు. అన్ని రాజ్యాలను పెట్టుబడిదారీ రాజ్యాలుగా భావించడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఒక పెట్టుబడి దారీ వ్యవస్థ ఏర్పడుతుంది. అందులో హెచ్చుతగ్గు స్థాయుల్లో అన్ని రాజ్యాలు ఉంటాయి. అధారిత పెట్టుబడిదారీ వ్యవస్థ (Dependent Capitalism) వెనకబాటు తనం అభివృద్ధి వాదాన్ని ఆయన అంగీకరిస్తాడు. అయితే అర్ధ కైవార (Semi- Periphery) అనే భావన ప్రవేశ పెట్టి కేంద్ర, కైవార ప్రాంతాలమధ్య ఉండే ప్రదేశాలను వర్ణించడం వాలెన్ స్టీన్ ప్రత్యేకత. దీని ప్రకారం క్షీణిస్తున్న లేదా బాగా పైకి వస్తున్న కేంద్ర ప్రాంతం (core) ఒకటి ఉంటుంది. ఇది ఒక కైవార ప్రాంతం కూడా కావచ్చు. దళారీలను బలపరిచి ఇది ధృవికృత ప్రపంచాన్ని (Polarised world) అడ్డుకొంటాయి. ఈ విధంగా చూసినప్పుడు వాలెన్ స్టీన్ వాదం ప్రకారం ఉత్పత్తి సంబంధాలు కాకుండా మరో రకం సంబంధంపై మార్కెట్ వ్యవస్థ రూపొందుతుంది. చివరికి ఈ విధంగా మార్క్స వాదాన్ని వాలెన్ స్టీన్ పరోక్షంగా తన ఆశ్రిత వాద సిద్ధాంతంలో ప్రవేశపెట్టాడు. ఆఫ్రికా ఖండంలోని దేశాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పై విధంగా భాగస్వాములయ్యాయి.

## 18.4 మూడో ప్రపంచంలో పారిశ్రామికీకరణ

మూడో ప్రపంచంలో పారిశ్రామికీకరణ స్వభావం, వేగం, పద్ధతి, గమ్యాలు, రాజ్య పాత్ర విషయంలో ఆశ్రిత సిద్ధాంతాలు అనేక మార్పులు చెందాయి. రెండో ప్రపంచ యుద్ధకాలం వరకు మార్క్స సిద్ధాంతకర్తలు పారిశ్రామికీకరణను కేవలం పాశ్చాత్యదేశాలకు సంబంధించిన ఒక ప్రత్యేక సమస్యగా పరిగణిస్తున్నారు. అలాగే ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ విస్తరణ పరిణామాలలో. భాగంగా వెనకబడిన దేశాల పారిశ్రామిక ప్రగతిని విశ్లేషించడం జరిగింది. లాటిన్ అమెరికాలో జాతీయవాద సిద్ధాంతాలు "స్వతంత్ర పారిశ్రామికీకరణను" సాధించటంలో విఫలం కావటం ఈ పాదానికి కొంత బలం సమకూరుస్తున్నది. అందువల్ల 1960 దశకంలో ఫ్రాంక్, వాలెన్సు వెనకబడిన దేశాలు నిరంతరం వెనకబడినస్థాయిలోనే కొనసాగుతూ అభివృద్ధి చెందిన పెట్టుబడి దారీ దేశాలకు మూలపదార్థాలు, భౌతిక శ్రమను అందించేవిగా మిగిలిపోతున్నాయన్న నిర్ధారణకు వచ్చారు.

ఫ్రాంక్ అభిప్రాయంలో పెట్టుబడిదారీ వ్యవస్థ ద్వారా మూడో ప్రపంచంలో పారిశ్రామికీకరణ సాధ్యం కాదు. అందువల్ల ప్రస్తుతం లాటిన్ అమెరికాలో అమలులో ఉన్న నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేసి సోషలిస్టు అభివృద్ధి పదాన్ని అనుసరిస్తే తప్ప వెనకబాటు తనాన్ని తొలగించి అభివృద్ధి సాధించటం సాధ్యంకాదు. ఆఫ్రికా ఖండం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం పొందడాన్ని అధ్యయనం చేసిన వాలెర్న్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. బానిస వ్యాపారం, వాణిజ్య, వ్యవసాయోత్పత్తులు, ఖనిజాల ఎగుమతులు మొదలైనవి ఆఫ్రికాను యూరప్కు "పెరడు" (Backyard) గా 1990 దశకానికి మార్చివేశాయి. వెనబాటు స్థితిని తొలగించుకోటానికి ఆయన ఉద్దేశంలో - "సామ్యవాద విప్లవమే" సరి అయిన ప్రత్యామ్నాయం. సమీర్ అమీన్ జాతీయ విమోచనోద్యమాలకు ప్రాముఖ్యమిస్తాడు. మూడో ప్రపంచంలో సామ్రాజ్యాలు తొలగించే ప్రక్రియలో సామ్రాజ్య వాదం ఏవిధంగా వలస వాదంగా రూపాంతరం చెందిందో, ఏ విధంగా శ్రమ దోపిడీ, అంతర్జాతీయ శ్రమవిభజన జరుగుతున్నాయో ఆయన తన అధ్యయనంలో సమగ్రంగా చర్చించాడు. ఈ మార్పు ఈ దేశాలలో "జాతీయ బూర్జువా వర్గాన్ని ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో "చిన్న తరహా భాగస్వాములుగా" చేశాయని ఆమీన్' వాదిస్తాడు. ఫలితంగా వలస వాదం తిరిగి వెనకబడిన దేశాల్లో దొడ్డిదోవన ప్రవేశించి అక్కడ పాత భూస్వామ్య వ్యవస్థను "సహకార బూర్జువా వర్గంగా" (Comprador Bourgeosis) మార్చి వేసింది. ఈ వర్గం సామ్రాజ్యవాద దేశానికి సేవకుడిగా మారిపోయింది. అమీన్ దృష్టిలో సామ్రాజ్య వ్యతిరేక పోరాటాలు క్రైవార ప్రాంతాల్లో చాలా ప్రాముఖ్యం వహిస్తాయి. రాజ్యాధికారాన్ని కైవశం చేసుకొంటూ మార్పులు తీసుకురావడం సాధ్యమని సమీర్ అమీన్ అభిప్రాయం. ఆఫ్రికాలోని ఈ వలసవాదాన్ని అధ్యయనం చేసి ఘనా, ఐవరీకోస్టు దేశాలు ఏ విధంగా భిన్న అభివృద్ధి మార్గాలను అనుసరించాయో వివరించాడు. ఫలితంగా విభిన్న నయావలసవాద ప్రాంతాల్లో విభిన్న తరహా అభివృద్ధి మార్గాలు అవలంబించటం జరుగుతున్నది.

ఫ్రాంక్, వాలెన్ స్టీన్ తొలి రచనలో ఆధారిత స్వభావం మినహాయించి రాజ్యం పాత్ర ఏ విధంగా ఉంటుందో అన్న అంశం, ప్రస్తావన మనకు ఎక్కువగా కనబడదు. అశ్రిత సిద్ధాంతం రాజ్యాన్ని సైనిక, రాజకీయ. ప్రజాస్వామ్య, ఉద్యోగి తరహా విదేశీ ప్రాబల్యానికి సహకరించే ఏజెంట్ గా మాత్రమే పరిగణిస్తుంది. ఆర్థిక నిశ్చయతా వాదాన్ని ప్రాతిపదికగా తీసుకొని మూడో ప్రపంచ దేశాలు ఏ విధంగా స్వయం సమృద్ధి సాధించటంలో అసమర్ధమై, విదేశీ ఆసక్తులకు ఉపయోగపడుతున్నాయో ఆశ్రితవాద సిద్ధాంతాలు వివరిస్తున్నాయి. ఈ అభిప్రాయాన్ని స్థూలంగా వాలెన్ స్టీన్, సమీర్ అమీన్, ఫ్రాంక్ రచనల్లో మనం గమనించవచ్చు.

1970 దశకంలో రాజ్యం వర్గాలమధ్య సంబంధాలను విస్తృతంగా చర్చించటం జరిగింది. దీనికి అనేక కారణాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి :

1. వెనకబాటు తనానికి సంబంధించిన సిద్ధాంతాలు, ఆధునికీకరణ, రాజకీయాభివృద్ధి సిద్ధాంతాలను విమర్శిస్తూనే ఏ విధంగా వెనకబాటు తనం "మూడో ప్రపంచ అధ్యయనంలో 'ఒక ముఖ్యాంశ మైందో సూచించటం జరిగింది.

2. పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యాప్తి వెనకబాటు తనానికి మూలమని చెబుతూ, బాగా అభివృద్ధి చెందిన సమాజం 'ఆర్థిక వ్యవస్థను కూడా పరిశీలించడం జరిగింది.

3. అందువల్ల అభివృద్ధికి సంబంధించిన చర్చ అంతా ఆర్థిక వ్యవస్థ పరంగా కొనసాగింది.

4. వివిధ దేశాల రాజకీయనిర్మితులను అధ్యయనం చేయడం వల్ల పై అంశాన్ని అవగాహన చేసుకోవడం సాధ్యంకాదు. ఎందుకంటే విభిన్న రాజకీయ ప్రాంతాలలో విభిన్న సమస్యలుంటాయి కాబట్టి.

అందువల్ల వివిధ పెట్టుబడిదారీ రాజకీయ వ్యవస్థల అధ్యయనం చాలావరకు అవసరం ఉండదు. సదరు అధ్యయనం వాటి మధ్య సంబంధాలను గురించి మనకు ఏమీ తెలియజేయదు. అందువల్ల ఆశ్రిత వాద సిద్ధాంత రచయితలు "రాజకీయ వ్యవస్థ" గురించి అధ్యయనం చేస్తున్నామన్నప్పటికీ వారి ఆసక్తి ఎక్కువగా ఆర్థిక వ్యవస్థ స్వభావం, దానికి సంబంధించిన విశ్లేషణకే పరిమితం అయిందేకాని "రాజకీయ అంశానికి" ఎక్కువ ప్రాధాన్యమివ్వలేదు. ప్రతి అంశం ఆర్థిక పరంగానే వారి అధ్యయనాల్లో ప్రాముఖ్యం పొందింది. అందువల్ల ఈ దశలో రాజ్యానికి సంబంధించి ఎక్కువ సిద్ధాంతీకరణ జరగలేదు. నిజానికి ఆశ్రిత వాద సిద్ధాంతం 'అభివృద్ధి సిద్ధాంతంతో పోలిస్తే ఒక సమగ్రమైన రాజకీయ 3. సిద్ధాంతాన్ని రూపొందించలేదు.

1970 దశకంలో ఆశ్రిత వాద సిద్ధాంతం విమర్శలకు గురి అయినప్పుడే వర్గ నిర్మాణం స్వభావం రాజ్యం పాత్ర రచయితల దృష్టిని ఆకర్షించాయి. పారిశ్రామిక సమాజాల్లో రాజ్యం పాత్ర చిన. మార్క్సిస్టువాదం అధ్యయనాలు ముఖ్యంగా 1960, 1970 దశకాల్లో రాజ్య వ్యవస్థకు సంబంధించిన అధ్యయనాలు - ముఖ్యంగా 1960, 1970 దశకాల్లో - రాజ్య వ్యవస్థకు సంబంధించిన ఆసక్తి పెరిగింది.

మిలిబాండ్, లాక్ లావ్ మొదలైన రచయితలు రాజ్య స్వభావాన్ని నుంచి విశ్లేషించటంలో సాంప్రదాయక మార్క్సిస్టు సిద్ధాంత కర్తల కంటే ఎక్కువ సునిశిత దృష్టిని ప్రదర్శించారు.

## 18.5 ఆర్థికాభివృద్ధిలో రాజ్యం పాత్ర

ఈ సందర్భంలో ఆర్థికాభివృద్ధి సాధించటంలో రాజ్యం ఏమి రాజ్యం చేస్తుంది? అనే అంశాన్ని హమ్జా, అలావీ అనే రచయితలు చాలా విపులంగా అధ్యయనం చేశారు. 1970 దశకంలో ఆశ్రిత వాద సిద్ధాంత రచయితల భావాల నుంచి ఆయ స్ఫూర్తి పొందాడు. "హమ్జా అలాహీ" ఉద్దేశంలో వలసవాదానంతర దశలో రాజ్యవ్యవస్థ అతిగా అభివృద్ధి చెంది కొంత స్వేచ్ఛ సంపాదించుకొని స్థానిక, అంతర్జాతీయ పెట్టబడిదారీ వర్గాల మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తున్నది.

1970 దశకంలో ఆశ్రిత వాద సిద్ధాంతంలో ఒక స్పష్టమైన మార్పు వచ్చింది. దీనికి రెండు కారణాలు తోడ్పడ్డాయి. (1) రాజ్యవ్యవస్థ పాత్ర పట్ల ఆసక్తి పెరిగి దాని ప్రభావం ఆశ్రితవాద సిద్ధాం తంపై కనబడింది. అందువల్ల మూడో ప్రపంచంలో రాజ్య స్వభావ అధ్యయనం పట్ల పునరాలోచన. ప్రారంభమైంది. (2) కొన్ని మూడో ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న పారిశ్రామికీకరణ కైవార దేశాలలో పారిశ్రామికీకరణకు

ఏ పద్ధతి అనుసరించాలి, ఏఏ అవకాశాలున్నాయి? ఇందులో రాజ్యం పాత్ర ఏ మేరకు ఉంటుంది? ఎలా ఉండాలి? అనే అంశాలు ప్రాధాన్యం సంతరించుకొన్నాయి. ఎందుకంటే పై రెండు కోణాలు పరస్పరం ముడిపడి ఉండటంవల్ల తరువాతి దశకం రచయితలు అనేకమంది పెట్టుబడిదారీ వర్గం లేని దేశాలలో 'రాజ్యాన్ని' పారిశ్రామికకీకరణకు పెట్టుబడుల సమీకరణకు ఒక కేంద్రీకృత సంస్థగా పరిగణించారు.

అయితే ప్రారంభంలో పై వాదన పెట్టుబడి దారీ పారిశ్రామికీకరణ ద్వారా అభివృద్ధి అనే సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో కేంద్రీకృత రాజ్య వ్యవస్థ ఆర్థికాభివృద్ధికి వెనకబడిన సమాజాలలో ఏకైక మార్గం అనే సిద్ధాంతాన్ని సూచిస్తున్నట్లు అనిపిస్తుంది. అయితే ఇది వాస్తవంకాదు. ఉదాహరణకు ఒక నూతన అంతర్జాతీయ శ్రామిక శక్తి మూడో ప్రపంచ దేశాలలో అవతరించి పెట్టుబడి దారీ వస్తువులను ఎగుమతి చేయడానికి పనిచేస్తున్నదని ఫ్రాంక్ అంగీకరిస్తాడు. అయితే దీనివల్ల యూరప్ ఒక శతాబ్దానికి ముందు ఏర్పడిన స్వేచ్ఛా పెట్టుబడిదారీ వర్గం వెనుకబడిన దేశాలలో పై కారణంవల్ల ఆవిర్భవించలేదని భావిస్తారు. కైచారదేశాలలో లభ్యమయ్యే అదనపు వనరులను స్థానిక అభివృద్ధికి ఉపయోగించకుండా మహానగరానికి ఎగుమతి చేయడం జరుగుతుంది. స్థానిక రాజకీయ వర్గాలు సదరు ఎగుమతులకు పూర్తిగా సహకరించి గుత్తాధికార పెట్టుబడులకు కైవార దేశాలలో సేవకులుగా పనిచేస్తాయి.

ఈ మార్పుతో **1970** దశకంలో అనేక లాటిన్ అమెరికన్ దేశాలలో నియంతృత్వ సైనిక పాలనలు ఏర్పడ్డాయి. ఇలా ఏర్పడటానికి కారణం పెట్టుబడి సంచయనంలో ఏర్పడిన సంక్షోభమే ఫ్రాంక్ భావిస్తారు. విదేశీ, స్వదేశీ పెట్టుబడుల అవసరాలను ప్రజాస్వామ్య ఉదారవాద రాజ్యాలు తీర్చడంలో విఫలమైనప్పుడు ఈ రెండూ సంఘటితమై పై ప్రభుత్వాలను తొలగించి తమ ప్రయోజనాల విస్తరణ కోసం నియంతృత్వ పాలనలను సమర్థిస్తాయి. ఫలితంగా ఈ సైనికీకరణ చెందిన రాజ్యం సమాజంలో అన్ని వర్గాలను శాసించటమే కాకుండా మూడో ప్రపంచంలో ఒక దేశం తరువాత మరొక దేశం ప్రపంచ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనం కోసం సైనిక పాలన కిందకి వస్తాయి.

### 6.6 ఆశ్రిత పునరుత్పత్తి

ఆశ్రిత పునరుత్పత్తి (Dependent Reproduction) అనే భావనను లాటిన్ అమెరికా. దేశాలకు ముఖ్యంగా బ్రెజిల్‌కు సెల్ సోఫోటాద్ మొదలైన రచయితలు వర్తింపచేశారు. ఈ దేశాలలో ప్రారంభంలో పారిశ్రామికీకరణ స్వభావం, ప్రక్రియ ఇంగ్లండ్లో జరిగిన పారిశ్రామికీకరణ కంటే భిన్నంగా ఉన్నాయని వెలార్జోన్ వారిస్తాడు. బ్రెజిల్ కాఫీ ఉత్పత్తుల ఎగుమతులు ప్రారంభంలో పారిశ్రామికీకరణకు కొంత ప్రోత్సాహం ఇచ్చాయి. తరువాత దిగుమతులకు బదులు స్థానిక వనరులతో పారిశ్రామికీకరణను విస్తరింపచేయటానికి కొన్ని ప్రయత్నాలు జరిగాయి. అయితే అవిఫలించలేదు. ఫలితంగా లాటిన్ అమెరికన్ దేశాలలో ఆశ్రిత పెట్టుబడిదారి పారిశ్రామికీకరణ ప్రక్రియే కొనసాగింది.

ఆఫ్రికా అనుభవంకూడా లాటిన్ అమెరికా అనుభవానికి భిన్నంగా లేదు. **1960** దశకంలో ప్రాథమిక వస్తువుల ధరలు పడిపోవడంతో ఆర్థిక సంక్షోభం ఏర్పడి పారిశ్రామిక ప్రగతి కుంటుపడి రాజకీయ

సంక్షోభం అనేక ఆఫ్రికా దేశాలలో ఏర్పడింది. ఫలితంగా అనేక దేశాలు సైనిక పాలన కిందికి వచ్చాయి. దీనికి ఉదాహరణగా కీన్యా, నైజీరియాలను పేర్కొనవచ్చు.

**1980** దశకంలో రాజ్యం ఏవిధంగా పారిశ్రామికీకరణ అభివృద్ధికి దోహదం అవుతుందో ప్రధాన అధ్యయనాంశం అయింది. లాటిన్ అమెరికా పై జరిగిన అధ్యయనాలలో ఆశ్రితవాద సిద్ధాంతంలో వచ్చిన మార్పును కార్డోసో, ఫెరిటో రచనలు ప్రతిబింబిస్తాయి. ఫ్రాంక్ అధ్యయనాలలో కనిపించే యాంత్రికమైన, నిశ్చితమైన రాజ్య భావనను రచయితలు అనుసరించలేదు. కాగా స్థానిక వర్గాలకు వర్గ సంఘర్షణలకు ప్రజా ఉద్యమాలకు స్థానిక ఆర్థికాభివృద్ధి అవసరమైతే విదేశీ పెట్టుబడులతో దీర్ఘకాలంలో ప్రజాస్వామ్యరాజ్య వ్యవస్థకు ఉపకరిస్తాయని భావించడం జరిగింది. ఆధారిత పెట్టుబడి దారీ రాజ్యం లేదా విప్లవ సోషలిస్టు వ్యవస్థే అవసరం లేదు. వర్గ సంఘర్షణలు వివిధ వ్యూహాలను అనుసరించే ప్రజాప్రభుత్వాలను ఏర్పాటుచేస్తాయి. అందువల్ల ఆశ్రిత రాజ్యం వర్గ సంఘర్షణలకు నిలయమవుతుంది. ఈ విధంగా వివిధ దేశాలలోకి పెట్టుబడి దారీ వ్యవస్థ వ్యాప్తి చెందడంవల్ల వివిధ పరిణామాలు ఏర్పడతాయి. ఈ పరిణామాలు కేవలం విభిన్న దశలలో ఈ దేశాల ఆర్థిక వ్యవస్థలు అంతర్జాతీయ వ్యవస్థలో విలీనం కావటంవల్లనే సంభవించవు. ఇంతకంటే స్థానిక వర్గాలమధ్య జరిగే సంఘర్షణలు లేదా విదేశీ పెట్టుబడులపట్ల ఏర్పడే సమైక్య ప్రతిఘటన విభిన్న రాజ్యవ్యవస్థలను అభివృద్ధి వ్యూహాపరంగా ఆవిర్భవింపచేస్తాయి. అయితే ఒక విషయంలో మాత్రం పై రచయితలు ఫ్రాంక్ ఏకీభవిస్తారు. అదేమిటంటే కైవార దేశాలు "కేంద్రక దేశంపై ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ పై ఆధారపడి వుంటాయి.

**18.7 రాజ్య స్వభావం**

లాటిన్ అమెరికాలో రాజ్య స్వభావం పై నేపథ్యంతో ఏవిధంగా ఉంటుందో 'జేమ్స్ పెట్రాస్' అధ్యయనం చేశాడు. ఆయన విశ్లేషణ ప్రకారం వ్యూహాపరంగా వర్గం సంఘటితం కావడం దృష్ట్యా మూడు రకాల రాజ్యాలు లాటిన్ అమెరికాలో అవతరించాయి. అవి:

(1) నూతన వలసవాద నమూనా

(2) జాతీయ బూర్జువా అభివృద్ధివాద రాజ్యం

(3) జాతీయ ప్రజా వ్యూహాత్మక రాజ్యం.

ఈ విధంగా విదేశీ ఆధారితంగా ఉన్నప్పటికీ రాజ్యాన్ని "సామాజిక వర్గాల పరంగా" పెట్రాస్ వర్గీకరించాడు. కార్డోస్, పెలెట్టాలు జోక్య వాద రాజ్యం (Interventionist State) **1930** దశకం నుంచి లాటిన్ అమెరికాలో ఏర్పడిందని భావిస్తారు. ఆర్థిక మాంద్యం, వర్గాల ప్రభావంవల్ల ఆర్థిక వ్యవస్థ వ్యవహారాల్లో రాజ్యం జోక్యం చేసుకోవటం తప్పనిసరి అయిందని వారు వాదిస్తారు. కారణంవల్ల లాటిన్ అమెరికాలో **1970** దశకంలో రెండు రకాల ఆశ్రిత రాజ్యాలు అవతరించాయి. ఈ రెండూ కూడా ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకొనేవిగా, ప్రజాస్వామికేతరంగా పనిచేసేవిగా రూపొందాయి. ఇవి రాజ్య

పెట్టుబడిదారీ తరహా (State Capitalistic) ఉద్యోగిస్వామ్య అధికారవాద తరహాలుగా పనిచేస్తున్నాయి..

మూడో ప్రపంచ దేశాల్లో పారిశ్రామికీకరణ ప్రక్రియలో భాగంగా ఒక నూతన పెట్టుబడుల సంచయనం నమూనా రూపొందింది.

(1) గుణాత్మకంగా పరిశీలిస్తే పెట్టుబడి సంచయనానికి అవసరమైన నమూనాకు ఎటువంటి ఆధారం లేకుండా రూపొందటం.

(2) అటువంటి నమూనా "జాతీయ విప్లవాన్ని" చూపినా అది కొన్ని రాజ్యాలకే పరిమితం

(3) అటువంటి నమూనా రూపొందటం సాధ్యమేకాని అది పూర్తిగా పరిణతి చెందలేదు.

### 18.8 రాజ్య పెట్టుబడిదారీ వ్యవస్థ

1930 దశకం నుంచి రాజ్య పెట్టుబడిదారీ విధానం బ్రెజిల్ లో ఏర్పడింది. విస్తృతమైన ప్రభుత్వ రంగం కిందకు ఆర్థిక వ్యవస్థ వచ్చింది. అయితే ఇక్కడ ప్రభుత్వ యాజమాన్యం, ప్రయివేట్ రంగం మధ్య ఏర్పడిన ఉద్రిక్తతల గురించి ఎక్కువగా విశ్లేషణ జరగలేదు. అలాగే స్వదేశీ, విదేశీ పెట్టుబడుల మధ్య ఉత్పన్నమైన ఘర్షణ, పోటీల గురించిన ప్రస్తావనలేదు. కొంతవరకు ఆశ్రిత సిద్ధాంత కర్తల సమస్యను - ముఖ్యంగా బ్రెజిల్, మెక్సికో, పెరూ మొదలైన లాటిన్ అమెరికా దేశాల్లో ఫిజ్ వాల్డ్ భానాలు వ్యక్తీకరించాయి. రాజ్యం జోక్య విధానం వల్ల స్వదేశీ పెట్టుబడులు తగ్గిపోయాయి. ఆర్థిక వ్యవస్థ మొత్తం ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో విలీనమైపోయింది. అయితే పై వాదానికి భిన్నంగా అంటే రాజ్య పెట్టుబడి దారీ వ్యవస్థ కొందరకు బ్రెటిల్ లో అభివృద్ధి సాధించిందని కార్టోసో భావిస్తాడు. ఈ దృక్పథం అంతరంగిక, విదేశీ కారకాలకు కొంత ప్రాముఖ్యమిస్తుంది. ఆశ్రితము, కాలం నాటి సామ్రాజ్య విధానంతో పోలిస్తే కలిసి ఈ దృక్పథం రచయితలు వాదిస్తారు. బ్రహుళజాతి వ్యాపార సంస్థల ప్రవేశంతో బ్రెజల్ వంటి దేశాల్లో జాతీయ, 'రాజ్యపెట్టుబడులు గణనీయంగా తగ్గిపోయ్యాయి, సంబంధాలుకూడా అంతర్జాతీయ వ్యవస్థ ఆసక్తుల పరిరక్షణ పరంగానే కొనసాగాయని కార్డోసో భావిస్తాడు.

పీటర్ ఇవాన్ అధ్యయనం ప్రకారం రాజ్యం, స్వదేశీ, విదేశీ పెట్టుబడులు ఒక త్రిముఖ కూటమిగా ఏర్పడ్డాయి. ఇవి అభివృద్ధి ప్రయోజనాలు సమానంగా పంచుకోకపోయినప్పటికీ కలిసి పనిచేశాయి. 1960 దశకం అనంతరం బ్రెజిల్ తదితర లాటిన్ అమెరికా దేశాల్లో రాజ్యాధికారం పెరగటం సదరు కూటమి సాధ్యమైందని ఇవాన్స్ అభిప్రాయం.

### 18.9 ఉద్యోగి ప్రాబల్య రాజ్యం

ఉద్యోగి. ప్రాబల్య వ్యవస్థలో రాజకీయ వర్గాలు కొంత మేరకు స్వేచ్ఛగా వ్యవహరిస్తాయి. ఆర్థిక వ్యవహారాల విషయంలో ఎప్పుడూ స్వాతంత్ర్యం ఉంటుందన్న భావనను ఉద్యోగి ప్రాబల్య ప్రభుత్వం కలగజేస్తుంది. ఉద్యోగి స్వామ్య ప్రాబల్య రాజ్యవ్యవస్థ ఆంతరంగిక ఆర్థిక సంక్షోభం రావటం వల్ల, బహుళజాతి వ్యాపార సంస్థలు ప్రవేశించటం వల్ల ఏర్పడింది. స్థానిక పెట్టుబడి దారీ వ్యవస్థలు పూర్తిగా బలహీనం కావడంవల్ల సదరు పరిణామం సంభవించింది. అయితే ఈ పరిణామం ఏ దేశంలోనైతే

'జాతీయ ఆర్థిక వాదం బలపడిందో, ఎక్కడైతే రాజకీయ సమీకరణ (Political mobilization) బలపడిందో అక్కడే సంభవించింది. అయితే ఇటువంటి అనుభవం ఉన్న దేశాల్లో రాజ్యం చాలా వరకు స్వేచ్ఛగా వ్యవహరించినట్లు కనిపించదు. ఆర్థిక వ్యవహారాలను చక్కదిద్దే ప్రయత్నం చేసింది. అందువల్ల రాజ్యం కొంతమేరకు నిరంకుశంగా వ్యవహరించక తప్పలేదు. ఫలితంగా ప్రజల భాగస్వామ్యాన్ని, ఉద్యమాలను నిర్దాక్షిణ్యంగా అణిచివేయడం జరిగింది.

## 18.10 అధికారవాదం ఆర్థికాభివృద్ధి

కొంతమంది రచయితలు అధికార వాదానికీ, ఆర్థికాభివృద్ధికీ సంబంధాన్ని సూచించారు. వేతన పరిమితి, పనిగంటల హెచ్చింపు, సౌకర్యాల తగ్గింపు, అణిచివేత విధానాల ద్వారానే సాధ్యమవుతాయి. అందువల్ల లాటిన్ అమెరికాలో ఆర్థికాభివృద్ది "ప్రబలమైన రాజ్య నిర్మాణం" ద్వారా సాధ్యం అన్న అభిప్రాయం బలపడింది.

## 18.11 ఆఫ్రికా అనుభవం

1970 దశకాల్లో ఆఫ్రికాల్లోని పరిణామాలను పరిశీలిస్తే అగ్రగామి సామాజిక వర్గాల ప్రాబల్యం లేకుండా లేదా వాటికి అతీతంగా ఒక నూతన వర్గం అధికారాన్ని సంపాదించుకొంటే బాగుంటుంది. ఇది దేశ ప్రగతికి దోహదం చేయక పోయినా అధికారాన్ని అంటిపెట్టుకొని ఉంటుంది. ఈ నూతన వర్గం. దేశంలోని మరలను, అతను విడువను దోచుకొంది. ఉద్యోగి స్వామ్యం రాజ్యంది. నిర్వహిస్తూ తన ప్రత్యేక వర్ద ప్రయోజనాలను ఏర్పాటు చేసుకొంది. ఫలితంగా ప్రద్యోణి, సరైన బూర్జువా వర్గం ఒకటి ఏర్పడింది. "ఆఫ్రికా ఖండంలో" కూడా ఈ వర్గం ప్రముఖ పాత్ర వహిస్తున్నది. ఎందుకంటే "భూస్వామ్య" స్థానిక బూర్జువా వర్గం బలహీనంగా ఉండటంవల్ల ఉద్యోగి స్వామ్యవర్గం ప్రాబల్యస్థితిలో ఉంది.

వలస విమోచనానంతరం స్థానిక ఆర్థికాభివృద్ధి, రాజకీయ సుస్థిరత కోసం ప్రయత్నించటాని బదులు ఉద్యోగి స్వామ్యం సామ్రాజ్యవాదానికి మిత్రుడిగా పనిచేయడంతో తృప్తి పడుతోంది. స్థానికంగా బలహీనంగా వర్గాలు ఉన్నప్పుడు, ప్రతిఘటన తక్కువగా ఉన్నప్పుడు జాతీయ ఆర్థిక రంగంలో సోషలిజం పేరున చొచ్చుకొనిపోయి ఉద్యోగి స్వామ్యం తన ప్రాబల్యాన్ని పెంచుకొంటుంది. రాజ్యం పేరిట సర్వాధికారాలు కైవసం చేసుకొంది.

"ఎన్ క్రోమా" హయాంలో ఘనాలో రూపొందిన నమూనాను రోగర్ ముర్రె వివరించాడు. ఇతని అధ్యయనం ప్రకారం వలస 'విమోచనానంతరం 'రాజ్యం ద్వంద్వపాత్రలు నిర్వహిస్తున్నది. ఏకకాలంలో "విదేశీ పెట్టుబడి దారులతో లతో దోస్తీ చేస్తూ " అదే సమయంలో 'సామ్రాజ్య వ్యతిరేక సోషలిస్టు విప్లవాన్ని" కొనసాగిస్తున్నది. అందువల్ల పెట్టీ బూర్జువా 'సాపేక్ష స్వేచ్ఛ' ఘనాలో ఒక ముఖ్యాంశమైంది. ఘనాలో అసంఘటిత వర్గాలు అధికారం చెలాయించాయి. ప్రత్యేక వర్గ దృక్పథం లేకపోవటంవల్ల అంతర్జాతీయ పెట్టుబడిదారీ వర్గంతో ఒక సమయంలో రాజీపడుతూ మరో సమయంలో ఘర్షణ పడుతూ వ్యవహరించారు.

మూడో ప్రపంచంపై విదేశీ ప్రభావాన్ని వివరిస్తూన్నప్పుడు ఆర్థిక రంగంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక విప్లవం, ఆర్థిక మాంద్యాలు, యుద్ధాలు, కొరతలు, వాణిజ్యం మొదలైన వాటిని విస్తృతంగా ప్రస్తావించడం జరిగింది. ఆంతరంగిక పరిస్థితులకు సంబంధించి కేంద్ర దేశం ఒక ప్రదేశాన్ని ఆశ్రిత ప్రాంతంగా పరిగణించటాన్ని ఎక్కువగా విశ్లేషించటం జరిగింది. ఫలితంగా వలసవాద ప్రభావితమార్క్సిస్టు మేధావులు వర్గాలను, వర్గపోరాటాలను నిర్లక్ష్యం చేశారు. బూర వర్గ స్వభావం అభివృద్ధిని కాంక్షించే స్వభావ మున్న వర్గమా! లేదా అనే మీ మాంసకే వారు ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. స్వదేశీ ప్రయోజన, విదేశీ ప్రయోజనమున్న వర్గాల మధ్య వ్యత్యాసం రాజకీయమైనదేకాని వర్గదృక్పథంవల్ల ఏర్పడిందికాదు.

నయావలసవాద సిద్ధాంతం పై కారణాలవల్ల వేరే దృక్పథంతో వర్గ సంబంధాలను పరిశీలిస్తుంది. అదే సమయంలో విదేశీ కారకాలను కూడా నిర్లక్ష్యం చేయదు. అంతరంగిక వర్గాల మధ్య ఉత్పన్న మయ్యే సంఘర్షణలు ఆసమాజంలో ఉన్న చీలికలను పెద్దవిచేస్తాయి. ఫలితంగా ఒకవర్గం అధికారంలోకి వస్తుంది. ఆవర్గ లక్ష్యం స్వభావాలు రాజ్య స్వభావాన్ని నిర్ణయిస్తాయి.

### 6.12 ముగింపు

పైన ప్రస్తావించిన అంశాలన్నీ "ఆశ్రిత తత్వాన్ని'' వివరించటంలో, దాని లక్షణాలను గుర్తించడంలో స్పష్టతను చూపలేక పోయాయి. అంతేగాకుండా ఆశ్రిత రాజ్యాలను స్వయం అభివృద్ధి సామర్థ్యం లేదని, అందువల్ల అవి చెందిన దేశాలపై ఆధారపడుతున్నాయని చెప్పడం జరిగింది. అయితే ఆశ్రిత సిద్ధాంతం "సాంప్రదాయిక మార్క్సిస్టు సామ్రాజ్య వాద'' సిద్ధాంతాన్ని మెరుగు పరిచిందని చెప్పవచ్చు. ఆధారిత దేశాలను నిర్ణయాత్మకం చేసే సూత్రాలను వివరించటంలో ఆశ్రిత వాద సిద్ధాంతం కొంతవరకు సాఫల్యం చెందింది. పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యాప్తి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎటువంటి పరిణామాలను సృష్టిస్తుంది, దాని ప్రభావం అయా దేశాల వెనక బడిన తనాన్ని ఏరకంగా అభివృద్ధి చేస్తుంది అనే అంశాలను విశ్లేషించటంలో ఆశ్రిత వాద సిద్ధాంతకర్తలు చాలావరకు విజయం సాధించారనే చెప్పవచ్చు.

### 6.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూపంలో సమాధానాలు రాయండి.**

1. అధీనతా సిద్ధాంతాలను చర్చింపుము.

2. ఆర్థికాభివృద్ధిలో రాజ్యం పాత్రను చర్చింపుము.

3. రాజ్యంలో ఉద్యోగి ప్రాబల్యం గురించి రాయుము.

### 6.14 చదువదగిన పుస్తకాలు


1. K.C. Wheare : Modern Constitutions
2. A.V. Dicey : Law of the Constitutions

## పాఠం - 7

# భావ సిద్ధాంతం, అర్థం, స్వభావం మరియు లక్షణాలు

**విషయ క్రమం**


7.1 లక్ష్యాలు

7.2 పరిచయం

7.3 భావసిద్ధాంతం- అర్ధవివరణ

7.4 లక్షణాలు

7.5 ఆధునిక భావసిద్ధాంతం విశిష్ట గుణా

7.6. భావవాద సిద్ధాంతాలు

7.6.1 ఉదారవాదం

7.6.2 సంప్రదాయ వాదం

7.6.3 మార్క్స్ సిద్ధాంతం ముగిసిన భావ వాద సిద్ధాంతం

7.6.4 సంపూర్ణాధికార సిద్ధాంతం

7.7 ముగిసిన భావ వాద సిద్ధాంతం

7.8 రాజకీయాల్లో విలువల ప్రాముఖ్యం

7.8.1 విలువాత్మక దృక్పథం

7.9 భావసిద్ధాంతం అధికారం

7.10 వివిధ భావ సిద్ధాంతాలు

7.11 భావసిద్ధాంతం కర్తవ్యాలు

7.11.1 సిద్ధాంతాలు

7.11.2 ఆసక్తుల వర్గీకరణ

7.11.3 భావసిద్ధాంతం మార్పులు

7.12 చదువదగిన పుస్తకాలు

7.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 7.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- తులనాత్మక రాజకీయాల అర్థం,
- అధ్యయన దృక్పథం
- అధ్యయనంలో వచ్చిన పరిణామాలు బాగా విశదీకరించగలుగుతారు.

## 7.2 పరిచయం

"భావసిద్ధాంతం'' భావన చాలా ప్రాచుర్యం పొందింది. సమకాలీన రాజనీతి శాస్త్ర చర్చల్లో భావ సిద్ధాంతం ప్రముఖ పాత్ర వహిస్తుంది. జాతీయ, అంతర్జాతీయ రాజకీయాల్లో భావసిద్ధాంతం కీలకమైంది. 1930, 40 దశకంలో యూరప్ లో నాజిజం, ఫాసిజం సిద్ధాంతాలు ఆవిర్భవించి నాటి సామాజిక, రాజకీయ రంగాల్లో వినాశకర పరిణామాలను సృష్టించాయి. రష్యాలో బోల్షివిక్ విప్లవం, కమ్యూనిస్టు పార్టీ నియంతృత్వ స్థాపన, తూర్పు యూరప్ మొత్తం తన ప్రాబల్యం కిందకు తీసుకోవటమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అగ్రరాజ్యాల మధ్య 1950, 60 'దశకాల్లో ప్రచ్ఛన్న యుద్ధ స్థితి ఏర్పడటానికి కమ్యూనిజం దోహదం చేసింది.

భావసిద్ధాంతం "కొన్ని భావాల కలయిక ద్వారా ఏర్పడుతుంది. జాతీయవాదం, ఫాసిజమ్, సామ్యవాదం,ప్రాముఖ్యం ఇవ్వలేదు. క్రైస్తవ మతం ప్రాబల్యం యూరప్ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలను శాసించింది. అయితే ఆధునిక యుగం ప్రారంభం నుంచి యూరప్ ఏర్పడిన పరిణామాలు సాంస్కృతిక పునరుజ్జీవనం క్రైస్తవ మత సంస్కరణోద్యమం మొదలైనవి - మానవుణ్ణి మత ప్రాబల్యం నుంచి క్రమంగా విముక్తుడిని చేసి ప్రాపంచిక, లౌకిక, ఆసక్తుల గురించి తీవ్రంగా ఆలోచించేటట్లు చేశాయి. మానవ మనుగడకు అవసరమైన సంవిధానం, వ్యవస్థలు - ఆర్థిక, రాజకీయ, సామాజిక నిర్మించుకోవటంలో ఏ భావాలు క్రమంగా తత్వవేత్తలు రూపొందించి వ్యాప్తి చేశారో అవే భావసిద్ధాంతాలుగా ఆవిర్భవించాయి. మానవజీవనం సౌఖ్యవంతంగానూ, అర్థవంతంగానూ, సంపూర్ణంగానూ ఉండటానికి అవసరమైన పరిస్థితులను కల్పించే లౌకిక వ్యవస్థల నిర్మాణం, ఆచరణల గురించి వివిధ భావసిద్ధాంతాలు ఇంగ్లండ్ (1689), అమెరికా (1776), ఫ్రాన్స్ (1789), రష్యా (1917) దేశాల్లో ఏర్పడిన విప్లవాలు మానవజీవనం లౌకికపరంగా సుఖమయం చేయటానికి కొన్ని సిద్ధాంతాలను వ్యాప్తిలోకి తెచ్చాయి. ఆ సిద్ధాంతాలు, భా వాల ప్రోదితో 'భావసిద్ధాంతం' లేదా "ఐడియాలజీ'' ఆవిర్భవించింది. ఈ భావ సిద్ధాంతాలు గత 20 సంవత్సరాల నుంచి వివిధ దేశ రాజకీయ, ప్రజా సంస్థలను ప్రభావితం చేస్తున్నాయి.

## 7.3 భావ సిద్ధాంతం అర్థ వివరణ :

'ఐడియాలజీ' అనే పదాన్ని మొదటిసారిగా 1797లో ఫ్రెంచ్ తత్వవేత్త డిస్ట్యుట్ డిట్రేసీ (Destu detracy) ఉపయోగించాడు. ఆయన ఐడియాలజీని "భావనల శాస్త్రంగా'' (Science of Ideas) వివరించాడు. ఒక నూతన రాజకీయ, సామాజిక వ్యవస్థ నిర్మాణానికి ఈ భావశాస్త్రం కొత్త అధ్యయన దృక్పథాన్ని ప్రవేశ పెట్టింది. ఆశాస్త్రీయ గతానికి ఇది ఆధునిక ప్రత్యామ్నాయం అయింది. ఫలితంగా భావసిద్ధాంతం రాజనీతి శాస్త్రంలో ఒక కీలక భావన అయింది. "భావ సిద్ధాంతాన్ని'' మార్క్స్ "తప్పుడు చైతన్యం'' ఆ (False Consciousness) గా ఖండించగా కార్ల్ 19 మాన్ హైమ్ "కాల్పనిక వాదం' (utopia) గా భావిస్తాడు. కాగా డేనియల్ చెల్ "ఐడియాలజీ పరిసమాప్తం'' (End of 194 Ideology) అయిందని భావిస్తాడు.

భావ సిద్ధాంతం కొన్ని రాజకీయ వ్యవస్థలను, విలువలను సమన్వయ పరిచే ఒక రాజకీయ సిద్ధాంతంగా, మనం సాధారణంగా అర్థం చేసుకోవడం జరుగుతోంది. ఒక దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక జీవనాన్ని మెరుగుపరిచే విధానం

భావనల కలయికగా "ఐడియాలజీ" రూపొందింది. కొన్ని విలువలు, భావాలు ప్రాతిపదికలుగా విధానాలను, నిర్మితులను రూపొందించి వాటిని అమలు చేయటానికి భావసిద్ధాంతం స్ఫూర్తినిస్తుంది.

విశాల దృక్పథంతో పరిశీలిస్తే కొన్ని భావాలతో రూపొందిన సిద్ధాంతంగా "ఐడియాలజీ"ని మనం అర్థం 4 చేసుకోవచ్చు. భావ సిద్ధాంతాలు సాధారణంగా "ఉన్న వ్యవస్థను బలపరిచి "యథాతథ స్థితిని కొనసాగించేవిగా లేదా ఉన్న వ్యవస్థను పూర్తిగా తొలగించి దాని స్థానంలో ఒక నూతన వ్యవస్థ నిర్మాణాన్ని నిలిపేవిగా రూపొందాయి. కొన్ని వ్యవస్థలను పూర్తిగా తిరస్కరించేవిగా లేదా కొన్ని విలువలను సమర్థించేవిగా అవి ఆవిర్భవించాయి. కాల్పనిక వాదులుగా భావసిద్ధాంతాలను విమర్శకులు విమర్శించినప్పటికీ ప్రతి భావసిద్ధాంతం కొన్ని ప్రగాఢ విశ్వాసాలపై ఆధారపడి ఉంటుంది. దీనిని బట్టి భావసిద్ధాంతం ఒక క్రమబద్ధమైన భావనలను రూపొందించే సిద్ధాంతంగా చెప్పవచ్చు.ప్రకృతి, సమాజం, చరిత్ర - వీటిలో మానవుని ఉనికి, వాటి పరస్పర సంబంధాలు, రాజకీయ మార్పుల ఆవశ్యకత, వ్యవస్థల మధ్య వైరుధ్యాలు మొదలైన వాటిని పరిశీలించటంలో, నిర్దేశించటంలో భావసిద్ధాంతం ఒక దృక్పథాన్ని (perception) సూచిస్తుంది.

భావసిద్ధాంతానికి ఒక జాతి లేదా వర్గ దృక్పథం కూడా ఉంటుంది. నాజిజం జర్మన్ జాతీయ వాదాన్ని ప్రతిబింబిస్తే, కమ్యూనిజం వర్గ దృక్పథాన్నిప్రాతిపదిక చేసుకొంది. ఉదారవాదం, సంప్రదాయ వాదం (Conservatism) ప్రజాస్వామ్యం, మార్క్సిజం, సామ్యవాదం, పాన్- ఆఫ్రికనిజం మొదలైనవి భావసిద్ధాంతాలే. వాస్తవానికి " చరిత్రను' వివరించటంలో, విశ్లేషించటంలో ఒక్కొక్క భావసిద్ధాంతం ఒక్కొక్క దృక్పథాన్ని అనుసరిస్తుంది.

ఏ రాజకీయ ఉద్యమమయినా ప్రజా సముదాయంలో విజయవంతం కావాలంటే దానికి ఒక"భావసిద్ధాంతం" అవసరం. ప్రజల ఆశయాలను, ఆకాంక్షలను అభివ్యక్తం చేస్తూ అవసరమైన మార్పులను చేసే విప్లవాలు 'భావసిద్ధాంతం ప్రాతిపదికపై ' ఏర్పరిచినవే. భావసిద్ధాంతం సార్థకత దాని క్రియాశీలత గుణంపై' ఆధారపడి ఉంటుంది. కేవలం విలువలను ప్రతిపాదించి వాటి ఆచరణకు మార్గాలు సూచించని భావసిద్ధాంతాలకు ఎక్కువ స్పందన ఉండదు. రాజకీయ సిద్ధాంతం సార్ధకతను పరీక్షించడానికి దాని అనువర్తనాన్ని పరిశీలించాలి. అనువర్తనం లేని సిద్ధాంతం కేవలం చర్చావేదికకే పరిమితం అవుతుందే కాని సమాజాన్ని ఆకట్టుకోలేదు.

పై విధంగా చూసినప్పుడు భావసిద్ధాంతం క్రియాశీలక కార్యక్రమపరంగా ఒక క్రమబద్ధమైన, భావాలు, ప్రాతిపదికల ఆధారంగా ఏర్పడుతుందని చెప్పవచ్చు. అనువర్తనం" భావసిద్ధాంతం సార్థకతకు మూలము, ముఖ్యము.

## 7.4 లక్షణాలు

పై చర్చను అనుసరించి భావసిద్ధాంతం లక్షణాలను కింది విధంగా క్లుప్తంగా వివరించవచ్చు:

(1) విలువలు, దృక్పథాలతో ఉన్న రాజకీయ సంస్కృతి, భావసిద్ధాంతం ఒకటి తీవ్ర భావసిద్ధాంతం ఆచరణ పద్దతులను సూచించడమేకాకుండా వ్యవస్థల విధానాల మూల్యాంకనకు కూడా ఉపకరిస్తుంది. ఉన్న వ్యవస్థను సమర్థించటం, లేదా విమర్శించి, మార్చటానికి ఒక సాధనంగా భావసిద్ధాంతం ఉపయోపడుతుంది.

(2) భావసిద్ధాంతాల్లో వ్యత్యాసం వాటి విషయ సూచికలో కాదు. అవి విభిన్న రాజకీయ వ్యవస్థల్లో ఏ విధంగా పని చేశాయి. వాటిని ఎలా ప్రభావితం చేసాయి అనే అంశాలపైనే భావ సిద్ధాంతాల వ్యత్యాసాలు కనిపిస్తాయి. సంపూర్ణాధికార బాజ్యంలో 'భావ సిద్ధాంతం" ప్రాముఖ్యం ఎక్కువగా ఉంటుంది. ఉదారవాద ప్రజాస్వామ్యాల్లో అంత తీవ్రంగా ఉండదు.

(3) భావ సిద్ధాంతాలు మారుతూ ఉంటాయి. అయితే దీనికి కారణం వాటిలో రుగ్మత ఏర్పడిందని కాదుబీ లేదా వాటి ప్రాముఖ్యం తగ్గిందని కాదు. రాజకీయ ప్రక్రియలో అవి నిరంతరం ఏదో ఒక రూపంలో కనిపిస్తాయి, ప్రభావితం చేస్తాయి. ఏ భావసిద్ధాంతాన్ని ప్రత్యక్షంగా చరణలోకి తీసుకొనిరావటం అసాధ్యం రాజకీయ వాస్తవాలను ఆది పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ఆచరణ విషయంలో వచ్చిన విభేదాలు ఫలితంగా భావసిద్ధాంతవాదుల . మధ్య చీలికలు ఏర్పడవచ్చు. అలాగే దానిని వ్యాఖ్యానించటంలో, అన్వయించటంలో కూడా అభిప్రాయభేదాలు ఏర్పడవచ్చు. నిజానికి ఒక భావసిద్ధాంతాన్ని ఎంతమంది విమర్శించేవారుంటే అది అంత విశ్వసనీయతను పొందగలుగుతుంది.

(4) అవి ఒకరాజకీయ వ్యవస్థలో నిర్వహించే''పాత్రనుబట్టి భావసిద్ధాంతాలను కుడి, ఎడమ, అభివృద్ధిదాయక, అభివృద్ధి నిరోధక, సాంప్రదాయక, యథాతథవాద, సంస్కరణవాద, విప్లవాత్మక, తీవ్రవాద మొదలైనవిగా గుర్తించవచ్చు. ఏరాజకీయ వ్యవస్థ 'భావసిద్ధాంతం ప్రాబల్యం'' నుంచి పూర్తిగా దూరంగా ఉండదు. ఉదారవాద మద్దతుదారులు'' కంచారు'' భావసిద్ధాంతం 'ముగిసింది. అనటం వేరే విషయంకాని సిద్ధాంత ప్రభావం ప్రతిరాజకీయవ్యవస్థపైన, రాజకీయ ప్రక్రియలపైనకూడా ఏదోరూపంలో ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఉంటుంది.

(5) ఒకరాజకీయ సమాజానికి, వర్గానికి భావసిద్ధాంతం మూలస్తంభం వంటిది. భావసిద్ధాంతపరంగా ఒకరాజకీయ పక్షంలో నాయకులు లేదా ముఖ్యులు రష్యాలో స్టాలిన్, ట్రాట్స్కీలు తరచు తమ విభేధాలనుబట్టి బట్టబయలుచేస్తారు. వారి వ్యక్తిగత ఆశయాలు, ఆశలు వ్యక్తంచేయటానికి, పోటీదారులను అణగదొక్కటానికి తరచు సిద్ధాంతం స్వచ్ఛత (Purity of idealogy) ముసుగులో గుద్దుకొంటారు.

(6) ప్రభావసిద్ధాంతము అది కొన్ని భావాల ప్రాతిపదికపై "రూపొందుతుంది కాబట్టి - కేవలం విశ్వాసంపై తన మనుగడను కొనసాగించలేదు. అమూర్తభావాలు, అశాస్త్రీయమైన నమ్మకాలపై కాకుండా రాజకీయ చర్యకు "ఆచరణకు అనుగుణంగా రూపొంది'' శాస్త్రీయ విశ్లేషణకు అనుగుణంగా ఉండాలి. సమాజ వాస్తవాలను విశ్లేషించి రాజకీయచర్య విభిన్న సాంఘికవర్గాల ఆసక్తులకు అనుగుణంగా ఉండాలి లేదా శిష్టవర్గాల, గణాల, వ్యక్తుల అభిప్రాయాలపై ఏభావసిద్ధాంతమూ ఆధారపడరాదు.

(7) రాజకీయ చర్యల్లో ప్రజలు పాల్గొనేటట్లు చేయటానికి వారిని ఉత్సాహపరచడానికి భావసిద్ధాంతం ఒకరి అభిప్రాయాలపై ఏభావసిద్ధాంతమూ ఆధారపడరాదు.

(8) రాజకీయ చర్యల్లో ప్రజలు పాల్గొనేటట్లు చేయటానికి వారిని ఉత్సాహపరచడానికి భావసిద్ధాంతం ఒక సాధనం. రాజకీయ వ్యవస్థకు భావసిద్ధాంతం చట్టబద్ధతను కలిగిస్తుంది. అసమ్మతివాదులు తమ వ్యతిరేకులను వారిభావ సిద్ధాంత సహాయంతో ఎదుర్కొంటారు.

దాదాపు అన్ని సమకాలీన శక్తివంతమైన రాజకీయభావాలు ఏదో ఒక భావసిద్ధాంతం పరంగా ఏర్పడినవేనని చెప్పవచ్చు. అందువల్లనే ఆధునికయుగాన్ని "భావసిద్ధాంతయుగం'' (Age of Ideology) గా వర్ణించడంలో అతిశయోక్తి ఏమాత్రం లేదు. ఫలితంగా భావసిద్ధాంతం విభిన్న వ్యక్తులకు, సమూహాలకు విభిన్న అర్థాలను, స్ఫూర్తిని ఇస్తుంది. ఉదాహరణకు, ఉదారవాదులు స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, మానవతావాదులకు ప్రాధాన్యమిస్తే మార్క్సిస్టులు' భావసిద్ధాంతాన్ని తక్కువగా అంచనా వేసి దానిని సమాజం నుంచి తొలగించటానికి ప్రయత్నిస్తారు. సంప్రదాయవాదులు మార్పులను తీవ్రంగా వ్యతిరేకిస్తారు. యథాతథంగా ఎటువంటి మార్పులులేకుండా ఉన్న 'వ్యవస్థను కొనసాగించాలనుకొంటారు. జాతీయతను సదరు హిట్లర్ విధానాలను నాజీజం సమర్పిస్తే, మానవతావాదం, ప్రజాస్వామ్యం విలువలతో ఉదారవాదులు వాటిని తీవ్రంగా ఖండించారు, వ్యతిరేకించారు.

## 7.5 ఆధునిక భావ సిద్ధాంతం విశిష్టగుణాలు

పైన జరిపిన చర్చను పరిగణనలోకి తీసుకొన్నప్పుడు ఆధునిక భావ సిద్ధాంతానికి ఉన్న మూడు ప్రధాన విశిష్ట లక్షణాలను మనం కిందివిధంగా గుర్తించవచ్చు.

(1) ఆధునిక భావ సిద్ధాంతాలు ధ్యేయం "మౌలికంగా కాల్పనికమైంది". అవాస్తవిక ఆశావాదంతో అవి తమ లక్ష్యాలను నిర్వచించటానికి ప్రయత్నిస్తాయి. స్వేచ్ఛా మార్కెట్ విధానం లేదా మార్క్స్ భావన అయిన వర్గరహిత 'సమాజం ఈ సందర్భంలో ఉదారహణాలుగా మనం ప్రస్తావించవచ్చు. ఇవి పూర్తిగా కాల్పనికమైనవి, ఆచరణ సాధ్యంకానివి. ఈ రెండు ధ్యేయాలను సమర్థించేవారు ఒక్కసారి సదరు ధ్యేయం అమలులోకి రాగానే అన్నిసమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తారు.

(2) ఆధునిక భావసిద్ధాంతాలు అన్నింటినీ "సులభతరంగా" విభజిస్తాయి. వీరు దేశం, స్నేహితుడు, శత్రువు, స్వేచ్ఛ. నియంతృత్వం, శ్రామిక వర్గం పెట్టుబడిదారులు, దేశభక్తులు-సామ్రాజ్యవాదులు, ఇలా అన్నింటినీ స్పష్టంగా, పరస్పర సంబంధం లేనివిగా రూపొందిస్తాయి. రాజకీయ వాస్తవాలను విశ్లేషించడంలో సదరు భావనలు ప్రతిభావ సిద్ధాంతకర్త ఉపయోగించటం. ఆప్రత్యేకకోణం నుంచి చూడటం సర్వసామాన్యమైంది.

(3) ఆధునిక సిద్ధాంతాలు "మానవ అభివృద్ధి పట్ల" విపరీతమైన ఆశావాదాన్ని చూపిస్తాయి. వివిధ సిద్ధాంతాల మధ్య జరుగుతున్న పోటీలో ఏ సిద్ధాంతం మన జీవనాన్ని మెరుగుపరచగలదని భావిస్తుందో దానిపట్లే ప్రజలు ఎక్కువ మక్కువ చూపుతారు. ఉదాహరణకు, తూర్పు యూరప్, సోవియట్ యూనియన్లో కమ్యూనిస్టు వ్యవస్థలు పతనమయ్యేంతవరకు పెట్టుబడిదారీ, సామ్యవాదవ్యవస్థలమధ్య జరిగిన పోటీలో అనేక మూడో ప్రపంచ దేశాలు ఆర్థిక సమానత్వం, పనిహక్కు మొదలైన నినాదాలవల్ల సామ్యవాద వ్యవస్థ పట్ల ఎక్కువ ఆసక్తి చూపించాయి.

## 7.6.భావవాద సిద్ధాంతాలు

భావ వాదానికి సంబంధించిన వివిధ అంశాలు దాని విశిష్ట లక్షణాలను ఇంతవరకు మనం చర్చించాం. ఇప్పుడు భావవాద సిద్ధాంతాలను పరిశీలిద్దాం. వీటిలో ముఖ్యమైనవి :

1. ఉదారవాదం
2. సంప్రదాయవాదం
3. మార్క్సిజం
4. సంపూర్ణాధికార సిద్ధాంతం.

### 7.6 1 ఉదారవాదం

ఉదార వాదం సంప్రదాయ, ఆధునిక వాదంగా రెండు భాగాలుగా రూపొందింది.

జాన్‌లాక్ చర్యల్లో సాంప్రదాయిక ఉదారవాదం" కనిపిస్తుంది. "వ్యక్తి స్వేచ్ఛను అధికం చేయాలంటే పరిమిత ప్రభుత్వం" వాంఛనీయమని లాక్ వాదించాడు. ఈ సిద్ధాంతం ప్రకారం ప్రభుత్వం అధికారాలు, కర్తవ్యాలు చాలా పరిమితంగా ఉండి వ్యక్తి స్వేచ్ఛకు, కార్యకలాపాలకు ఎక్కువ అవకాశం ఉంటుంది. హాబ్స్, లాస్కీ, లాస్వెల్ రచనల్లో ఆధునిక ఉదారవాదం వ్యక్తమయింది. ఒకదేశ రాజకీయ ప్రక్రియలో వివిధ సమూహాలు, సంస్థలు స్వేచ్ఛగా పాల్గొనాలని, అదేసమయంలో ఆధునిక రాజ్యం ఒక సామాజిక సంక్షేమ వ్యవస్థగాను,' రూపొందాలని వాదిస్తారు. సాంప్రదాయిక ఉదారవాదం కేవలం వ్యక్తికి అధిక

స్వేచ్ఛ కల్పించాలని, ప్రభుత్వాధికారాలు పరిమితంగా ఉండాలని భావిస్తే ఆధునిక ఉదారవాదం ఒకవైపు వ్యక్తి స్వేచ్ఛను కోరుతూ మరోవైపు రాజ్యాధికారంతో దానిని సమన్వయం చేయడానికి ప్రయత్నిస్తుంది. వ్యక్తిస్వేచ్ఛను పరిమితం చేయకుండా ప్రభుత్వం ఆస్వేచ్ఛకు ప్రధాన శత్రువులైన అజ్ఞానం, పేదరికం, వ్యాధులు, నిరుద్యోగం మొదలైన వాటిని తొలగించాలని వాదిస్తుంది. మరోమాటలో - చెప్పాలంటే ఆధునిక ఉదారవాదం సంవర్థక స్వేచ్ఛను కోరుతుంది.

ఉదారవాద సిద్ధాంతం సమాజానికి అత్యధిక ప్రాముఖ్యాన్ని'' ఇస్తుంది. సమాజంలో ప్రజలందరికీ సుఖమయ జీవన పరిస్థితులు కల్పించాలని, ప్రతివర్గం, ప్రతివ్యక్తి, తన అభిప్రాయాన్ని వ్యక్తం చేయటానికి అధికార వ్యవస్థలో వాటా పొందటానికి అవకాశం ఉండాలని కోరుతుంది. అంటే ఉదారవాదం రాజకీయ బహుతావాదాన్ని సమర్థిస్తుంది. సమాజంలోని విభిన్న వ్యక్తుల సమూహాల, వర్గాల మధ్య ఆసక్తుల ఘర్షణలను తొలగించి వాటిని సాధ్యమైనంతవరకు సమన్వయంచేయాలని కోరుతుంది.' మెజారిటీ నియమాన్ని అనుసరించి సమిష్టి విజ్ఞతపట్ల విశ్వాసాన్ని చూపుతూ అన్ని నిర్ణయాలు చేయాలని వాదిస్తుంది. సాంప్రదాయిక ఉదారవాదం ఆర్థిక రంగానికి సంబంధించినంతవరకు అనేక విమర్శలకు గురి అయింది. స్వేచ్ఛా వ్యాపార ఉద్యమం పెట్టుబడిదారీ వ్యవస్థ బలపడటానికి దోహదంచేసింది. ఫలితంగా ఆర్థిక అసమానతలు, శ్రామిక వర్గం దయనీయ పరిస్థితి అనివార్యమయ్యాయి. అందువల్ల సంవర్థక ఉదారవాదం ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సామాజిక న్యాయంతో సమన్వయంచేయటానికి ప్రయత్నిస్తుంది. ఈదృక్కోణం నుంచి ఆర్థికవేత్తలైన కీన్స్, గాల్ బ్రెత్ మొదలైనవారు తమ భావాలను పునఃపరిశీలించుకోవడం జరిగింది.

**7.6.2 సంప్రదాయవాదం**

ఒక రకంగా చూస్తే "సంప్రదాయవాదం ఉదారవాదానికి 'ప్రతివాదంగా కనిపిస్తుంది. ఉదారవాదం మార్పును కోరితే సంప్రదాయవాదం యథాతథస్థితిని 'అంటే ఉన్న వ్యవస్థను ఎటువంటి మార్పులు చేయకుండా కొనసాగించాలని కోరుతుంది. సంప్రదాయవాదం కొన్ని ఉదారవాద భావవాదాలతో ఏకీభవించటం వేరే విషయం. ఫ్రెంచ్ విప్లవాన్ని-ఉదాహరణకు ఎడ్మండ్ బర్క్'' తీవ్రంగా విమర్శించాడు. సామాజిక, రాజకీయ సంస్థలను హింసాకాండతో కూలదోయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించాడు. సంప్రదాయం వాదానికి సంబంధించినంతవరకు ఆభావ సిద్ధాంతాన్ని బాగా సమర్ధించిన తత్వవేత్తలలో ఎడ్మండ్ బర్క్, హెగల్లు ముఖ్యులు, భూస్వామ్య వ్యవస్థ, సామాజిక హోదా వ్యవస్థాపిత సంస్థలు, కులీన వర్గం, మధ్యయుగాల తత్వం మొదలైనవన్నీ పై తత్వవేత్తల రచనల్లో ప్రముఖంగా చోటుచేసుకొన్నాయి. వీరు పారిశ్రామికీకరణ, ప్రజాస్వామ్యం, ఉదారవాదం, వ్యక్తి స్వేచ్ఛావాదం, మధ్యతరగతి వర్గం మొదలైన వాటిని వ్యతిరేకిస్తున్నట్లు కనిపిస్తుంది. ''శామ్యూలాంటింగ్టన్'' ఉద్దేశంలో సంప్రదాయవాదం ఉన్న సంస్థల "విలువలను సమర్థించటానికి'' ప్రయత్నిస్తుంది. మార్పును అంతసులభంగా అంగీకరించరు.

సాంప్రదాయవాద సారాంశం అది మార్పును వ్యతిరేకించడంలో కనిపిస్తుంది. ముఖ్యంగా "విప్లవంద్వారా, హింసాకాండ ద్వారా "తీసుకొని రావాలనే తీవ్రమార్పులను సంప్రదాయవేత్తలు పూర్తిగా వ్యతిరేకిస్తారు. ఏవ్యవస్థ అయినా తరతరాలుగా అమలులో ఉంటే అధిక సంఖ్యాకుల ఆసక్తులు కాపాడటంవల్ల అది విశ్వసనీయతను పొందుతుంది. అందువల్ల సదరు సంస్థలను, భావాలను పూర్తిగా పనికిరావని, వాటిస్థానంలో నూతన వ్యవస్థలను విప్లవ పద్ధతుల్లో ఏర్పాటుచేయటం వాంఛనీయం కాదని వాదిస్తుంది.

సంప్రదాయవాదంలోని మౌలిక లోపం ఏమంటే అది "విప్లవాత్మకమైన మార్పును వ్యతిరేకించడం. ప్రజలను, సమూహాలను ఎటువంటి మార్పులు లేకుండా "అన్యాయాన్ని, అసమానతలను అనుభవించమంటుంది. సాంఘిక వ్యవస్థ, అది ఎంత లోప భూయిష్టమైనప్పటికీ, దానికి ఎంత కాలదోషం పట్టినప్పటికీ దానిని మార్పుచేయటానికి, పూర్తిగా తొలగించటానికి సంప్రదాయ వాదులు ఇష్టపడరు. అందువల్ల ఈసిద్ధాంతాన్ని యథాతథవాదంగా వర్ణించడం జరుగుతున్నది.

### 7.6.3మార్క్స్ సిద్ధాంతం

ఇంతవరకూ ఉన్న భావసిద్ధాంతాలన్నీ తప్పుడువని, అవిసామాజిక వాస్తవాలను వివరించటంలో విఫలమయ్యాయని మార్క్సియన్ సిద్ధాంతం భావిస్తుంది. ఈసిద్ధాంతంవర్గ ప్రాతిపదికపై ఏర్పడింది. క్రైస్తవమతం పై ఫ్యూబర్‌చాక్ చేసిన రచనలను విమర్శిస్తూ అన్ని విలువలు సార్థకతకు, మానవుని మనుగడే ప్రధాన గీటురాయి అని మార్క్స్ వాదించాడు. "భౌతికపరిస్థితుల అభివృద్ధి ద్వారా మానవుని చైతన్యం'' వ్యక్తమవుతుంది. "చైతన్యం మానవుడిని ప్రభావితం చేయదుబీ 'పరిసరాలు అతని చైతన్యాన్ని ప్రభావితంచేస్తాయి'' అంటాడు మార్క్స్.

బూర్జువా సిద్ధాంతాన్ని మార్క్స్ తప్పుడు చైతన్యంగా ఖండించాడు. ఈ తప్పుడు చైతన్యం వర్గ ప్రభావం వల్ల ఏర్పడుతుందని భావిస్తాడు. మార్క్స్ సిద్ధాంతం ప్రకారం చరిత్రలో ప్రతి సమయంలోను ప్రజలు రెండువర్గాలుగా విభజింపబడ్డారు - దోచుకొనేవారు. దోచుకోబడ్డవారు. ప్రాచీన గ్రీక్ కాలంలో కులీన చంశాలు, బానిసలను పీడించేవారు. రోమన్ల కాలంలో కూడా ఇదే జరిగింది. మధ్యయుగాల్లో భూస్వాములు జీతగాళ్ళు, ఆధునిక కాలంలో పెట్టుబడిదారులు, శ్రమ జీవులు అని ఈవిధంగా చరిత్రపుటలను తిరగవేసినప్పుడు ప్రతిసమాజంలో, ప్రతిసమయంలో ప్రజలు రెండు పరస్పరవైరుధ్య వర్గాలుగా చీలిఉంటారని మార్క్స్ సిద్ధాంతీకరించాడు.

శ్రామికవర్గం, పారిశ్రామిక బూర్జువా వర్గం తీవ్ర దోపిడీకి గురి అవుతుంది. దీన్ని తొలగించుకోడానికి శ్రామికవర్గం పెట్టుబడిదారీ వర్గాన్ని కూలదోసి అధికారాన్ని చేపడుతుంది. శ్రామికవర్గం అంతిమ ధ్యేయం వర్గరహిత, రాజ్యరహిత సమాజస్థాపన. ఈ కమ్యూనిస్టు సమాజస్థాపనతో వర్గాల మధ్య వైరుధ్యాలు అంతమవుతాయి. ఎందుకంటే మార్క్స్ ఊహించిన కమ్యూనిస్టు సమాజంలో వర్గాలు ఉండవు కాబట్టి మొత్తంమీద అన్నిభావాలు వ్యవస్థలోని'పాలక వర్గం ఆధిపత్యాన్ని' సమర్ధించటానికి ఆయుగంలో ఉద్భవించినవే. పాలకవర్గం ఉత్పత్తి సాధనాలను నియంత్రించటంవల్ల ఇది సాధ్యమవుతుంది. భావసిద్ధాంతాలు తప్పుడు చైతన్యాన్ని కలిగిస్తాయి. ఎందుకంటే ఏదో ఒకరోజు సదరు భావాలు తప్పని తెలిసి సత్యం బయటపృుడు దానిని పాలక వర్గం. తన ఆసక్తులను కాపాడుకోడానికి తీవ్రంగా అణిచివేయటానికి ప్రయత్నిస్తుంది. ఈవిధంగా మార్క్సియన్ దృక్పథంతో పరిశీలిస్తే 'భావసిద్ధాంతం''ప్రధాన "వర్తక వ్యాపార వర్గం ఆసక్తులను సమర్థించటమే. అందువల్ల "భావసిద్ధాంతం పాలకవర్గం ఆసక్తులను ప్రతిబింబిస్తుంది. తనరాజకీయ, ఆర్థిక ప్రాబల్యాన్ని సుస్థిరంచేసుకొని కొనసాగటం పాలకవర్గం ప్రధానలక్ష్యం.

"వర్గపోరాట సిద్ధాంతం'' పరంగా సామాజిక, రాజకీయ వాస్తవాన్ని అర్థంచేసుకోవడం భావసిద్ధాంతంకర్తవ్యం. వర్గ దృక్పథం ప్రాతిపదికగా "శ్రామిక వర్గాన్ని చైతన్యం చేసి బూర్జువా వర్గాన్ని కూలదోసి వర్గరహిత సమాజం ఏర్పాటు చేయడానికి అవసరమైన స్ఫూర్తిని భావసిద్ధాంతం ఇవ్వాలి.

అయితే మానవ స్వేచ్ఛ అన్నిటికంటే ముఖ్యమైందని వాదించేవారు మార్క్సియన్ విశ్లేషణను అంగీకరించరు. ఉదారవాదులు మార్క్స్ సిద్ధాంతాన్ని వ్యతిరేకిస్తారు. భావాలు భావ సిద్ధాంతాలు తప్పుడువన్న మార్క్స్ అభిప్రాయంతో వారు ఏకీభవించరు.

మార్క్స్ సిద్ధాంతంలో ఒక ముఖ్యమైన లోపమేమిటంటే అదివర్గ దృక్పథానికి "అధిక ప్రాధాన్యమిచ్చి'' మానవ వ్యక్తిత్వాన్ని 'విస్మరిస్తుంది. సర్వప్రాబల్యం ఉన్న శ్రామిక నియంతృత్వానికి మానవుడిని బానిసను చేస్తుంది.

### 7.6.4 సంపూర్ణాధికార సిద్ధాంతం

మార్క్స్ వాదాన్ని పరిశీలించిన తరవాత మనం ఇప్పుడు సంపూర్ణాధికార సిద్ధాంతాన్ని చర్చిద్దాం. సంపూర్ణాధికారవాదం ఒక భావ సిద్ధాంతంగా రెండు భిన్నదృక్కోణాలను చూపిస్తుంది. ఒకవైపు 'హేమ పక్షభావంగా' మార్క్స్ సిద్ధాంతంనుంచి

స్ఫూర్తిని పొంది కమ్యూనిస్టు వ్యవస్థను స్థాపించటానికి ప్రయత్నిస్తుంది. మరోవైపు ఫాసిజం నుంచి ఉద్భవించి కుడి పక్షభావంగా యథాతథస్థితిని, పెట్టుబడిదారీ బూర్జువా వ్యవస్థను కాపాడటానికి ప్రయత్నిస్తుంది. కమ్యూనిస్టు భావంగా సంపూర్ణాధికార సిద్ధాంతం పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసి సమసమాజాన్ని స్థాపించాలని ఆశిస్తుంది. మరో సంపూర్ణాధికార వ్యవస్థ వ్యక్తి స్వేచ్ఛను నియంత్రించి ఉన్న వ్యవస్థను యథాతథంగా సాగించటానికి ప్రయత్నిస్తుంది. సిద్ధాంతరీత్యా రెండు విభిన్న దృక్పథాలున్న ఈ సంపూర్ణాధికార వ్యవస్థలో సారూప్యం ఒకటుంది. / అది రెండూ వ్యక్తి స్వేచ్ఛను అణగదొక్కి నియంతృత్వ వ్యవస్థను ఏర్పాటుచేయడం. ఇటలీ, జర్మనీలలో రెండు ప్రపంచయుద్ధాలమధ్య కాలంలో ఫాసిజం, నాజిజం సిద్ధాంతంలో సంపూర్ణాధికార వ్యవస్థలు ముస్సోలినీ, హిట్లర్ల నాయకత్వంలో ఏర్పడ్డాయి. సోవియట్ యూనియన్, చైనా, తూర్పు యూరప్ దేశాలు, క్యూబా మొదలైన దేశాలలో కమ్యూనిస్టు నియంతృత్వప్రభుత్వాలు ఇటీవలి వరకూ కొనసాగాయి .

కుడిపక్ష సంపూర్ణాధికార వ్యవస్థ - నాజీ, ఫాసిస్ట్ జాతిని శ్లేషించటం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కటం, వ్యక్తిస్వేచ్ఛను, సమూహాల బహువాద కార్యకలాపాలను తీవ్ర అణచివేతకు గురిచేయడం, విపరీత ప్రచారాన్ని సాధనాలుగా ఉపయోగించి అసమ్మతివాదాన్ని అణిచివేయడంద్వారా అధికారంలో కొనసాగటానికి ప్రయత్నించింది.

## 7.7 ముగిసిన భావవాద సిద్ధాంతం

ఇటీవలికాలంలో అమెరికన్ రచయితలు భావవాద సిద్ధాంతం అంతరించిందన్న వాదాన్ని లేవనెత్తారు. డేనియల్ బాల్, రాబర్ట్ లేన్ లు ఈ రచయితల్లో ముఖ్యులు. వాళ్ళ ఉద్దేశంలో భావసిద్ధాంతం తన సార్ధకతను కోల్పోయింది. వారి వాదం ప్రకారం పశ్చిమసమాజాలు నేడు ఎంత అభివృద్ధి చెందాయంటే ఏ భావ సిద్ధాంతం కాని మరే ఇతర సిద్ధాంతంకాని సార్థకమైనవి కాలేవు. శాస్త్రీయ విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి అన్ని సిద్ధాంతాలను విమర్శనాత్మకంగా పరిశీలించేటట్లు చేశాయి. భావ సిద్ధాంతం కార్యక్రమాలు, కర్తవ్యం నేడు శాస్త్రీయ సామాజిక సాంకేతికతలు చేపట్టాయి

వీరి సిద్ధాంతాలలో ముఖ్యమైన అంశం ఏమిటంటే మార్క్స్ అనంతరం, మార్క్స్, అతని అనుయాయులు ఊహించని అనేక పరిణామాలు సంభవించాయి. చివరికి శ్రామిక వర్గం జీవన స్థితులు, వేతనాలు మెరుగయ్యాయి. అందువల్ల మార్క్స్ కాలం నాటి వర్గ దోపిడీ, శ్రామికుల దయనీయ జీవన పరిస్థితులు నేడు లేవు. శ్రామికులు సంఘటితమయి సంఘాలు స్థాపించుకొని తమ స్థితిగతులను మెరుగు పరుచుకోటానికి పెట్టుబడి, పారిశ్రామిక వర్గాలపై ఒత్తిడి తెస్తున్నారు. ఇరుపక్షాల మధ్య సయోధ్యకుదర్చటానికి నేడు రాజ్య యంత్రాంగం "పనిచేస్తున్నది. అందువల్ల రాజ్యం ఒకవర్గం మరోవర్గాన్ని దోచుకోడానికి ఉపయోగపడే సాధనం'' అన్న మార్క్స్ ప్రవచనానికి నేడు కాలదోషం పట్టింది. అంతేకాకుండా 1990 ప్రారంభ సంవత్సరంలో సోవియట్ యూనియన్ పతనం, తూర్పు యూరప్ దేశాల్లో కమ్యూనిస్టు వ్యవస్థల కూల్చివేత, జర్మనీ ఏకీకరణ, మాజీకమ్యూనిస్టు దేశాల్లో "బహుతావాద రాజకీయ ప్రజాస్వామ్య వ్యవస్థల'' అవతరణ అక్కడ మార్కెట్ ఎవరిదీ' అనే ప్రాతిపదికపై ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణం మొదలైన పరిణామాలు భావసిద్ధాంతం సార్ధకతను వమ్ముచేశాయి.

## 7.8 రాజకీయాల్లో విలువల ప్రాముఖ్యం

రాజకీయ ప్రక్రియకు సంబంధించిన అనేక అంశాలను చర్చిస్తున్నప్పుడు మనం భావాల ప్రాముఖ్యాన్నిగుర్తించాము. నిజానికి రాజనీతి శాస్త్రం ప్రారంభంనుంచి - అంటే గ్రీకుల కాలంనుంచి తత్వవేత్తల ఆసక్తి 'ఉత్తపు వ్యవస్థ నిర్మాణం, లేదా ప్రభుత్వాన్ని ఏవిధంగా రూపొందించాలి. అన్న విషయానికే పరిమితమైంది. దీనిని గురించే వారు తీవ్రంగా ఆలోచనచేసి వివిధ వ్యవస్థలను చర్చించారు. నిరంతర మూల్యాంకనం. శాస్త్రీయనిష్పాక్షిక దృష్టి అలవరుచుకోవటం రాజకీయాల అధ్యయనంలో చాలా కష్టమైనపని. రాజకీయ భావాలకు, రాజకీయ ప్రక్రియకు మధ్య సంబంధం అనేక స్థాయిల్లో మనం గమనించవచ్చు. రాజకీయ ప్రక్రియను క్రమబద్ధంచేసే నియమాల స్వభావంలో దీనిని మనం గుర్తించవచ్చు. అదే విధంగా ప్రభుత్వ విధానాలపై కూడా మనకు నిరంతరంకనిపిస్తుంది. రాజకీయాలపట్ల ఏఏప్రయోజనాలతో వ్యక్తులు ఆసక్తి చూపిస్తారు. ఒకరాజకీయ వ్యవస్థ

రాజకీయాలను, విలువలను ఏ ఏ పద్ధతులద్వారా అధ్యయనం చేస్తారు. మొదలైనవన్నీ రాజకీయ ప్రక్రియను, విలువలకు ఉన్న సంబంధాన్ని నొక్కి చెబుతారు.

ఒక రాజ్యానికి సంబంధించిన రాజ్యాంగం, చట్టాలు, నిబంధనలు అక్కడి రాజకీయ విలువలను ప్రతిబింబిస్తాయి. 1689లో ఇంగ్లండ్లో రూపొందిన హక్కుల చట్టం'' (Bill of Rights) రాజు నిరంకుశాధికారాన్ని పరిమితంచేయడానికి నిర్దేశించబడింది. మంచిప్రభుత్వం భూస్వాములకు ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంటుకు అధికారాలను దశలుచేసినప్పుడే సాధ్యం అన్న నమ్మకం సదరు హక్కులచట్టం ప్రతిబింబించింది. అలాగే అమెరికా రాజ్యాంగం "ప్రజాస్వామ్యాధికారం'' అన్న భావనను "విపరీత ప్రజాస్వామ్య భావనకు 'ప్రాతినిధ్యం వహించింది. అందువల్ల వివిధ ప్రాతినిధ్య సంస్థల మధ్య అధికారం పంపిణీచేయటం' జరిగింది. 1936 సోవియట్ రాజ్యాంగం కమ్యూనిస్టు లక్షణాలైన ఆర్థిక, రాజకీయ సమానత్వాలను సాధించటానికి రూపొందింది. దక్షిణాఫ్రికా రాజ్యాంగం ప్రజాస్వామ్యధ్యేయాలను ప్రవహించినప్పటికీ ఇటీవలికాలంవరకు వర్ణ వివక్ష, మైనారిటీ అధికారం, భాగస్వామ్యం కలిగి ఉండి అధిక సంఖ్యాకులైన నల్లవారిని రాజకీయ ప్రక్రియకు దూరంగా ఉంచింది.

ఇలా చూసినప్పుడు అన్ని రాజకీయ వ్యవస్థల నిర్ణయప్రక్రియ 'ఆయావ్యవస్థలు అనుసరిస్తున్న విలువల ద్వారా ప్రభావితమవుతుంది. అరబ్ దేశాలు ఇజ్రాయిల్ను వ్యతిరేకించటం వాటి ఆర్థిక ఆసక్తులకు అనుకూలంగా లేకపోయినప్పటికీ వాటిపై ఉన్న ఒత్తిడివల్ల అవి ఇజ్రాయిల్ను సమైక్యంగా ఎదిరిస్తున్నాయి. అలాగే 1950 దశకంలో భారతప్రధాని నెహ్రూ నాటి ఉభయ అగ్రరాజ్యాలకు సమానదూరంగా ఉంటూ ఏసైనిక కూటమిలో చేరకుండా అనుసరించిన అలీన విధానాన్ని నైతిక కారణాలపై సమర్థించుకొన్నారు. అమెరికా తదితర పశ్చిమ దేశాలు అలీన విధానాన్ని విమర్శించారు. అది వేరేవిషయం. 1958-68 మధ్యకాలంలో ఫ్రెంచి అధ్యక్షుడు చార్లెస్ డీగాలను అనుసరించిన విదేశీ విధానాన్ని ఫ్రెంచ్ వైభవాన్ని పునరుద్ధరించటంకోసమే అని సమర్థించుకొన్నాడు. అమెరికా జోక్యం నుంచి యూరప్ దూరంగా ఉండాలని ఆయన వాదించాడు. ఆకాలంనాటి ఫ్రెంచ్ విదేశాంగ విధానాన్ని మనం అర్థం చేసుకోవాలంటే. అందువల్ల నాటిఫ్రెంచ్ అధ్యక్షుడి భావాలను అధ్యయనం చేయకతప్పదు.

ప్రతివ్యక్తి రాజకీయ చర్యలు ఆ రాజకీయ వ్యవస్థలో ఉన్న విలువలను ఉంటాయి. కొన్ని రాజకీయ విలువలపట్ల ఉన్న ప్రగాఢ విశ్వాసం వల్ల కొన్ని సందర్భాలలో ఆచరణ సాధ్యంకాని విలువలకంటే ఉన్నతమైనవి వారు భావించటం వల్ల కొన్ని సందర్భాలలో రాజకీయ విలువల సాఫల్యం అంతగా లేక పోయినట్లు కనిపించినప్పటికీ- ప్రత్యేకంగా శాస్త్రీయ దృక్పథంతో మనం పరిశీలించినప్పుడు- అవి అనేక వ్యక్తులను కార్యోన్ముఖులను చేయటంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తాయన్న విషయాన్ని మనం మరచిపోరాదు.

### 7.8.1 విలువాత్మక దృక్పథం

వ్యక్తులు రాజకీయ ప్రక్రియలో పాల్గొనటానికి వారిని ప్రేరేపించటమే కాకుండా రాజకీయ, నైతిక రాజకీయ శాస్త్రజ్ఞుల దృక్పథాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. ఉదారవాద ప్రజాస్వామ్యాలలో బహుతావాదులు అధికారం రాజ్యానికి మాత్రమే పూర్తిగా ఉండకుండా సమాజంలోని విభిన్న వర్గాల మధ్య పంపిణీ కావాలని వాదిస్తారు. బహుశా వారి ఉద్దేశ్యంలో సమూహాలుగా, సంఘాలుగా, వర్గాలుగా ప్రజలు అనేక స్థాయుల్లో రాజకీయ ప్రక్రియలో పాల్గొంటారు. వీరందరి మధ్య ఏదో ఒక స్థాయిలో 'సర్వసమ్మతిని కొన్ని కీలకాంశాలపై సాధించినప్పడే రాజకీయ సుస్థిరత సాధ్యమవుతుంది. వివిధ రాజకీయ విశిష్టవర్గాలు పనిచేస్తాయి.. వాటి మధ్య అవగాహన అవసరం. అలానే లాంఛన నిర్మాణాలున్న ప్రజాస్వామ్య వ్యవస్థలలో స్వేచ్ఛాయుత ఎన్నికలు, సార్వజనీన ఓటుహక్కు, ప్రాతినిధ్యసంస్థలు, పౌర స్వేచ్ఛలు, బహురాజకీయ పక్ష వ్యవస్థలు, రాజకీయ నిర్ణయ ప్రక్రియలో వాటి ఆసక్తి, ప్రభావితం చేస్తాయి. ప్రజాస్వామ్యం సారాంశం ఏమిటంటే లాంఛన సంస్థల ద్వారా శిష్ట వర్గాలపై నియంత్రణను కొనసాగించటం. పై లాంఛన సంస్థలు పరస్పర పోటీతో బహుమత సమాజంలో పనిచేస్తాయి.

రాజకీయ స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, బడుగువర్గాల అభివృద్ధి మొదలైన విలువలు రాజకీయ ప్రక్రియను పరోక్షంగా ప్రభావితంచేస్తాయి. కాబట్టి రాజకీయ విలువలకు, రాజకీయ ప్రక్రియకు సన్నిహిత సంబంధం ఉంటుంది. ఈ విలువలు ఒక క్రమపద్ధతిలో వ్యక్తీకరణ పొందినప్పుడు రాజకీయ భావసిద్ధాంతాలుగా రూపాంతరం చెందుతాయి.

## 7.9 భావసిద్ధాంతం - అధికారం

భావసిద్ధాంతాలూ రాజకీయాధికారం పంపిణీ స్వభావంతో ముడిపడి ఉంటాయి. అవి కేవలం తాత్విక భావ సిద్ధాంతాలుగా మిగిలిపోక ఒక నిర్దిష్ట కార్యక్రమం విధానంతో అధికారం ఎవరి మధ్య, ఏ ప్రాతిపదికపై ఎలా పంపిణీ కావాలో చెబుతాయి, వాటికి సంబంధించిన వాదోపవాదాలు చేస్తాయి. ఈ ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని పట్టుపడతాయి.

రాజకీయభావసిద్ధాంతాలు సమాజంలో ఏదో ఒక వర్గంతో సంబంధాలు పెట్టుకొంటాయి. అంటే ఆ వర్గానికి చెందినవారు, అధికారంలో వాటా కోసం లేదా రాజ్యయంత్రాంగం ద్వారా ఆయా ప్రయోజనాల విస్తరణ, పరిరక్షణకు తగిన చర్యలకోసం ఏదోఒక భావసిద్ధాంతం ద్వారా ఒత్తిడి తెస్తాయి. ఉద్యమిస్తాయి, ప్రభుత్వ జోక్యం కోసం పట్టుపడతాయి.

అనేక భావసిద్ధాంతాలు ఆయా కాలాల్లో రాజకీయ వ్యవస్థ, ప్రక్రియలపై ప్రభావం చూపించాయి. వీటిలో కొన్ని స్పష్టంగా, క్రమబద్ధంగా రూపొందితే మరికొన్ని అస్పష్టభావాలను అస్తవ్యస్తంగా వక్తీకరించాయి. ఉదాహరణకు, ఫాసిజాన్ని తీసుకొందాం. దీనికి ఒక స్పష్టమైన నిర్వచనం, తాత్విక పునాది, ఆచరణ కార్యక్రమం అంటూ ఏదీలేదు. రెండు ప్రపంచయుద్ధాల మధ్యకాలంలో ఆయాపరిస్థితులు-ముఖ్యంగా ఇటలీ ఎదుర్కొంటున్న ఆంతరంగిక, విదేశీ సమస్యల నేపథ్యంలో ఫాసిస్టు పార్టీ ఇటలీలో ఆవిర్భవించింది. అలాగే జర్మనీలో ఏర్పడిన నాజిజమ్.

## 7.10 వివిధ భావ సిద్ధాంతాలు

ఫాసిజం, నాజిజం మొదలైన మొదలైన భావసిద్ధాంతాలు ఉదారవాదం, కమ్యూనిజంలతో పోలిస్తే హిట్లర్ "మైనా కాంఫ్" తాత్విక భావవివరణ పరంగా నాసిరకం స్థాయిలో ఉంది.

ఫాసిజం, నాజిజంతో పోల్చినప్పుడు కమ్యూనిజం స్పష్టమైన తాత్విక పునాదులతో శాస్త్రీయ వ్యక్తీకరణతో ఒక భావసిద్ధాంతంగా అత్యంత ప్రభావితస్థాయిలో ఉంది. చారిత్రక, సామాజిక, ఆర్థిక విశ్లేషణలు మార్క్సిజంలో మనకు చాలా స్పష్టంగా కనిపిస్తాయి. హెగెల్ గతి తార్కిక భావవాదం నుంచి మార్క్సియన్ 'గతితార్కిక భౌతిక వాదం'' ఉద్భవించింది. ఇది మానవ సమాజ ప్రగతి ఏవిధంగా ఆర్థిక-ఉత్పత్తి, సంబంధాలు, ప్రక్రియలు - సోపరంగా వివరిస్తుంది. ఆర్థిక సంబంధాలను రాజకీయ, సాంస్కృతిక సాహిత్యం అన్నిరంగాలను ఎట్లా ప్రభావితంచేస్తాయో విశ్లేషిస్తుంది. నూతన పరికరాల నిర్మాణం, శ్రమ విభజన ఏవిధంగా వర్గాల ఆవిర్భావానికి పునాదులు అయ్యాయి. - వర్గాల మధ్య పరస్పర వ్యతిరిక్త ఆసక్తులు ఎలా ఏర్పడతాయి, శ్రమ దోపిడీ చివరికి శ్రామిక వర్గం పెట్టుబడిదారీ వ్యవస్థను కూలదోసి దోపిడీ రహిత సమాజస్థాపనకు ప్రయత్నిస్తుంది మార్క్సిజం వివరిస్తుంది.

చారిత్రకంగా పెట్టుబడి దారీ వ్యవస్థ ఆవిర్భావం, వికాసాలను వివరించటమేకాకుండా ఆధునిక పెట్టుబడిదారీ, శ్రామిక వర్గాల అవతరణకు విశ్లేషించడమే కాకుండా శ్రామికులు ఏవిధంగా దోపిడీకి గురిఅవుతున్నారు. పెట్టుబడిదారీ వర్గాన్ని ఏవిధంగా వారు సంఘటితమయి కూలదొయ్యాలి, సదరు దోపిడీ రహిత సమాజాన్ని మరో ప్రత్యామ్నాయంగా, ఏప్రాతిపదికలపై నిర్మించాలి - ప్రతివ్యక్తి నుంచి సామర్థ్యాన్ని బట్టీ పనీ, ప్రతివ్యక్తికి అవసరానికి తగిన ప్రతిఫలం - మొదలైనవన్నీ ఒక శాస్త్రీయ దృక్పథంతో కమ్యూనిజం వివరిస్తుంది. విశ్లేషిస్తుంది. మిగతా భావసిద్ధాంతాలకు ఇంత స్పష్టతలేదు.

## ముగింపు

భావసిద్ధాంతం రాజకీయ వ్యవస్థకు చట్టబద్ధతనివ్వటమే కాకుండా కాలక్రమంగా వస్తున్న మార్పులను సైతం ఆకళింపు చేసుకొంటుంది. రాజకీయ మార్పులను వివరించటానికి వాటిని ఉపయోగించటం జరుగుతుంది. మార్పు త్వరితంగా జరిగినప్పుడు, వాటిని వ్యతిరేకించేవారు ఉన్నప్పుడు సదరు వ్యతిరేకులను తొలగించటానికి భావసిద్ధాంతం దోహదం చేస్తుంది. ఆర్థిక, సామాజికరంగాల్లో నూతన వర్గాలు అవతరించినప్పుడు వాటి ఆసక్తులు, వ్యక్తీకరణ, అధికారంలో భాగస్వామ్యంకోసం చేసే ప్రయత్నాలు రాజకీయ రంగంలో మార్పులు తీసుకొని వస్తాయి. ఈమార్పులను భావసిద్ధాంతం వివరించటానికి, విశ్లేషించటానికి ఉపయోగపడుతుంది.

రాజకీయ పరిణామాలన్నీ హఠాత్తుగా ఏర్పడవు. కొన్ని మార్పులు క్రమక్రమంగానే వస్తాయి. మరికొన్ని తక్షణమే జరుగుతున్నట్లు కనిపిస్తాయి అయితే అవి "రాజకీయ వ్యవస్థ సామర్థ్యంపై ఆధారపడి ఉంటాయి. రాజకీయవ్యవస్థ సార్థకత, ప్రజల ఆసక్తుల వ్యక్తీకరణ వివిధ వర్గాలు రాజకీయాధికారం కోసం పాటుపడటం మొదలైన వన్ని అంతిమంగా భావసిద్ధాంత ప్రాతిపదికపై రూపొందినవే.

## 7.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

**కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో జవాబులు రాయండి.**

1. ఆధునిక భావ సిద్ధాంతపు విశిష్ట గుణాలను విశ్లేషించండి.
2. భావ సిద్ధాంతపు అర్థాన్ని వివరించండి.

## 7.13 చదువదగిన పుస్తకాలు


| | | |
|---|---|---|
| K. Seshadri | : | Studies in Marxism and political science |
| Verma S.P. | : | Modern political analysis |
| Coker | : | Recent political thought |
| A.R. Bal | : | Modern politics and Government |
| Johari J.C | : | Comparative Politics |



రచయిత

*డా. కె.వి.ఆర్. శ్రీనివాస్*

# పాఠం 8

## ఉదారవాదం (Liberalism)

8.0 లక్ష్యం :

గత నాల్గు శతాబ్దాలుగా పాశ్యాత్య దేశాలలో ఉదారవాదం ప్రధానమైన రాజనీతి తత్వంగా ప్రజ్వరిల్లింది. అనేక మంది రాజనీతి తాత్వికుల భావాల ఫలితమే ఈ సిద్ధాంతం. కాని దీనికి నిర్దిష్టమైన ఆదర్శాలు, లక్ష్యాలు లేక వివిధ దశల్లో వివిధ రూపాల్లో ఏర్పడింది. అనేక భావాలను , అభి ప్రాయాలను , సిద్ధాంతాలను తనలో కలుపుకొని ఈ వాదం ప్రవహించింది. ఉదారవాదం ఒక ఆధ్యాత్మిక తత్వమని కొంతమంది తాత్వికులు భావించారు. మేధా సంపత్తితో కూడుకుందన్నారు. ఉదారవాదం, వ్యక్తి శ్రేయోవాదం రెండు ఒకటన్నారు, మరికొందరు ఇదే సాంఘిక ప్రజాస్వామ్యం అని కూడా అన్నారు. దీన్ని శాస్త్రీయ సిద్ధాంతం అనీ అనలేం. ఆదర్శ ప్రాయమైన సిద్ధాంతం అనీ చెప్పలేం. ఇది ఒక అవ్యవస్థిత భావన. కాలానుగుణంగా మార్పు చెందుతూ వచ్చింది. లాస్కి ఈ విధంగా అన్నారు "Liberalism may be viewed as a temperament, a passion for liberty and a power of tolerance" సామాజిక , రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక వైవిధ్యాలతో కూడిప బహుళ సమాజస్థాపనయే దీని ప్రధాన లక్ష్యం.

**విషయమానిక**

8.0 లక్ష్యం

8.1 ఉదారవాద ఆరంభం, అభివృద్ధి.

8.2 ఉదారవాదపు లోతుపాతులు.

8.3 సాంప్రదాయక ఉదారవాదం.

8.4 వాస్తవిక ఉదారవాదం.

8.4.1 వాస్తవిక ఉదారవాదం ముఖ్య లక్షణాలు.

8.5 సమకాలీన ఉదారవాదం.

8.6 సంగ్రహ ఉదారవాదం.

8.7 సమీక్ష.

### 8.1 ఉదారవాద ఆరంభం , అభివృద్ధి :

16వ శతాబ్దంలో సార్వభౌమత్యం, భూస్వామ్య చర్చి వ్యవస్థల నియంతృత్వానికి వ్యతిరేకంగా ఈ ఉద్యమం ప్రారంభమయింది. మత సంస్కరణోద్యమము, వ్యక్తి శ్రేయోవాదం, మధ్య తరగతులలో విజ్ఞాన శాస్త్ర ప్రభావం దోహదం చేస్తాయి. ఈ వాదం, వ్యక్తినీ, సమాజాన్నీ, రాజ్య ప్రభుత్వ బంధాలనుంచి అవరోధాలను, తొలగించి ముక్తి కల్గించటానికి కృషి చేసింది. రాజ్య నియంతృత్వానికి వ్యతిరేకంగా వ్యక్తి స్వేచ్ఛను, హక్కులను కాపాడటమే ఈ సిద్ధాంతపు ప్రధాన లక్ష్యం. అందుచేత ఉదారవాదంలో పెట్టుబడిదారీ చిహ్నాలు కనపడుతాయి. తదనంతరం జాన్ లాక్ , మాంటెస్క్యూ, థామస్ పేయిన్‌ల భావాలు దీనికి పుష్టినిచ్చాయి. 17, 18 శతాబ్దాలలో

ఉదారవాద తత్వానికి మూలపురుషుడైన జాన్ లాక్ రాజకీయ స్వాతంత్రం, పరిమితమైన, రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వం అవసరం అని వాదించాడు. సహజమైన వ్యక్తి స్వేచ్ఛను కాపాడటానికే ప్రజాభీష్టంతో నెలకొల్పబడిన ప్రభుత్వం ఉండాలన్నాడు. వ్యక్తిలో సహజంగా ఉన్న శక్తి సామర్థ్యాలు, హేతువాదంలో విశ్వాసం , ఉదారవాద తత్వానికి వెలుగు బాట అన్నారు. మాంటెస్క్యూ, థామస్, పేయిన్ , బెంథాం, రూసోలు అమెరికా స్వాతంత్ర్య ప్రకటన, ఫ్రెంచి విప్లవపు మానవహక్కుల ప్రకటన, వ్యక్తి సహజ హక్కుల సహజ న్యాయాన్ని బలపరిచాయి. 17, 18 శాతాబ్దాలలో ఉదారవాదానికి వేసిన పునాదులలో కాలక్రమేణా మార్పులు వచ్చాయి.

## 8.2 ఉదారవాదపు లోతుపాతులు :

ఈ వాదాన్ని సరిగా అర్థం చేసుకోవటానికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ కోణాల నుంచి పరిశీలించాలి. సాంఘిక దృక్పథంతో పరిశీలిస్తే వ్యక్తి వికాసాన్ని అదుపు చేసే అన్ని నిర్బంధాలను , కృత్రిమమైన ఒత్తిడులను వ్యతిరేకిస్తుంది. ఉదారవాదం, సాంప్రదాయాలు , సంస్థల పాతడిపోవటం చేత వానిలో వ్యక్తి వికాసానికి స్థానం లేదు. జీవితం ఫలప్రదం కావటానికి సామాజికాభివృద్ధిలో అవరోధాలు తొలగించటానికి ప్రగతి ప్రవాహానికి అనేక మార్గాలు కల్పించాలి.

ఆర్థిక రంగంలో ఉదారవాదం స్వేచ్ఛా వ్యాపారాన్ని, ఉత్పత్తి సమర్ధిస్తుంది. ఎగుమతి, దిగుమతిలలో ఏ నిర్భంధం పనికిరాదని , సహజ వనరులను సమర్ధవంతంగా ఉపయోగించుకోవటానికి వ్యక్తికి పూర్తి స్వేచ్ఛ ఉండాలని వాదించింది. 17, 18 శతాబ్దాలలో వృద్దిచెందిన ఈ ఉదారవాదం ఆధునిక యుగంలో సోషలిజంగా ప్రజాధారణ పొందడంల వలన అనేక మార్పులు సంతరించుకొంది. అణగత్రొక్కబడ్డ వర్గాల సముద్దరణకు ఆర్థిక కార్యకలాపాలను క్రమబద్ధం చేయటానికి రాజ్యం శ్రద్ధవహించాలన్నది ప్రస్తుత వాదం. భిన్న రంగాలలో మానవుడు స్వేచ్ఛ అనుభవించాలంటే రాజకీయ స్వేచ్ఛ ప్రధానం వ్యక్తి స్వేచ్ఛకు రాజ్యం జోక్యం కలిగించుకోరాదన్న వాదనలతో ఉదారవాదం ప్రారంభం అయింది. వ్యక్తి , సహజ స్వేచ్ఛలు అతి పవిత్రమైనది, వానిని రాజ్య శాసనం ద్వారా పరిరక్షించాలి. చట్టబద్దమైన పరిపాలన, అధికార వికేంద్రీకరణ , అల్ప సంఖ్యాకుల పరిరక్షణ, కార్య నిర్వహక వర్గంపై పార్లమెంటు అధికారం, న్యాయ సమీక్షలకు సంబంధించిన మొదలగు భావాలను సమర్దించారు. ఉదారవాదులు అధికార ప్రజలకు చెందాలి , ప్రభుత్వం ప్రభుత్వం ప్రజలకు బాధ్యత వహించాలని అందుకు సకాలంలో ఎన్నికలు జరగాలి ఉదారవాద సిద్దాంత సారాంశం. ఉదారవాద లక్షణాలు పరిశీలిద్దాం.

## 8.3 సాంప్రదాయక ఉదారవాదం :

17, 18 శతాబ్దాలలో ప్రారంభమైంది సాంప్రదాయా ఉదారవాదం. వ్యక్తి స్వేచ్ఛ, హేతువాదం, వ్యక్తి గౌరవాలకు ప్రాధాన్యం యిచ్చింది. వ్యక్తికి సంబందించినంత వరకు రాజ్య నిర్బంధాలు లేకపోవటమే వ్యక్తి స్వేచ్ఛగా పరిగణించింది. వ్యక్తి వికాసము, వ్యక్తి స్వేచ్ఛలలో సిద్దాంతపరమైన విశ్వాసం వుంచింది. రాజ్యమనేది కృత్రిమ సంస్థ. అది వ్యక్తి అభీష్టం పైననే ఆధారపడి ఉండాలి. వ్యక్తి ప్రధానమైన స్వేచ్ఛలకు అడ్డుతగలకుండా రాజ్యం తన కనీస విధులు నిర్వర్తించాలి. ప్రైవేటు ఆస్తి హక్కు పవిత్రమైనది. వర్తక వ్యాపారాలలో స్వేచ్ఛ అత్యవసరం ప్రొఫెసర్ హెలోవెల్ దృష్టిలో ఉదారవాదం వ్యతిరేకవాదం అనీ దానిని సమర్థిస్తూ యీక్రింది అంశాలు పేర్కొన్నారు.

1. వ్యక్తిత్వ విశ్వాసాలలో పైరులకు సమానత్వం.

2. హేతువాదంలోను, వ్యక్తి సక్రమ ప్రవర్తనపైన ఇది ఆధారపడి వుంటుంది.
3. స్వేచ్ఛ, జీవనము , ఆస్తి వంటి సహజమైన మానవహక్కులను సమర్థిస్తుంది.
4. హక్కుల రక్షణ నిమిత్తం వ్యక్తి ఏమేర వరకు అంగీకరిస్తే అంతవరకే రాజ్య విధుల నిర్వహణ.
5. రాజ్యానికి , వ్యక్తికి మధ్య ఒప్పందానికి లోబడే రాజ్య కార్యకలాపాలు జరగాలి. ఈ ఒప్పందానికి భంగం కలిగితే ప్రభుత్వ పతనానికి కృషి చేసే హక్కు వ్యక్తికి వుంటుంది.
6. చట్ట బద్దమైన పాలన, రాజ్యంగబద్దమైన ప్రభుత్వము అన్న సిద్ధాంతాలను సమర్ధిస్తుందే కాని కొద్దిమంది వ్యక్తుల నిరంకుశ అధికారాన్ని అంగీకరించదు.
7. కాని రాజ్యం తప్పని సరి కాబట్టి పరిమితమైన విధులే నిర్వర్తించాలి.
8. రాజకీయ , సాంఘిక, నైతిక , ఆధ్యాత్మిక స్వేచ్ఛలకు ప్రాధాన్యం ఇస్తుంది.
9. ప్రధానంగా మానవుడు హేతువాది. తన హక్కులను కాపాడుకొనే ప్రయత్నంలో సమాజపు హక్కులను కూడా కాపాడగలుగుతాడు. అందుచేత వ్యక్తి హక్కులకు , సామాజిక హక్కులకు వైరుధ్యంలేదు.

## 8.4 వాస్తవిక ఉదారవాదం :

19వ శతాబ్దం ముగిసేనాటికి సాంప్రదాయ ఉదారవాదం విఫలమై వాస్తవిక ఉదారవాదం ప్రచారంలోకి వచ్చింది. అంతవరకు పెట్టుబడి దారులకు స్వార్థపరులకు యిచ్చిన స్వేచ్ఛ శ్రామికులను అధోగతిపాలు చేసింది. సమాజంలో నెలకొన్న సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు దృష్టిలో వుంచుకొని వాస్తవిక ఉదారవాదానికి బలం చేకూరింది. ఉన్న పరిస్థితులు మారాలని పేదవారి నుండి ఒత్తిడి వచ్చింది. పేద, బడుగు వర్గాల పరిస్థితి మెరుపడాలని వాస్తవి దృక్పధం వెలుగులోకి వచ్చింది. ఏవిధమైన నిర్బంధాలు లేని సాంప్రదాయక ఉదారవాదం వల్ల కర్మాగాల ప్రాబల్యం హెచ్చి శ్రామికులు దారిద్ర్య ఆనారోగ్య పరిస్థితులో పీడింపబడుతున్నారని , ఈవిధానంలో మార్పులు అవసరం అనే మార్క్సిస్టుల వాదంలో ఉదారవాదుల ఏకీభవించక తప్పలేదు. ఈ పరిస్థితులవల్ల సాంప్రదాయ వాదం మరుగన పడి వాస్తవిక వాదం ప్రచారంలోకి వచ్చింది.

వ్యక్తి స్వేచ్ఛకు , అధిక సంఖ్యాకుల సుఖ సంతోషాలకు సమన్వయంకుదర్చాల్సిన అవసరం ఉందని జెర్మి బెంథాం, జె.ఎస్.మిల్ గుర్తించి విద్య, న్యాయ, జైలు, రాజకీయ సంస్కరణలు ప్రతిపాదించి పేదవానికి వీలైనంత మేలు చేకూర్చటానికి కృషి చేశారు. సమాజ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాజ్యము యొక్క విధులు వృద్ధి చెందాలని , ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం, వ్యక్తి స్వేచ్ఛలలో అంచంచల విశ్వాసం ఉన్న జె.ఎస్.మిల్ ి ఒప్పుకోక తప్పలేదు. సమాజ సంక్షేమ కార్యక్రమాలలో రాజ్య జోక్యం అవసరం అని ఒత్తిడి చేశాడు. నిర్బంధ విధ్యావిదానం అవసరం అనీ , బానిసత్వము, వివామము, గుత్తాధిపత్యము లాంటి నిబంధలన నుంచి స్వేచ్ఛను కల్గించి పని గంటల నియామకం , కనీస వేతనం చెల్లింపు , సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలనీ అన్నాడు. శాంతి సౌహార్ధ్రము, మేధాసంపత్తి, సౌశీల్యము గల స్వేచ్ఛా సమాజస్థాపన అవుసరం. సామాజిక జీవతంలో అజ్ఞానము, పేదరికము , మారక పదార్థాల వినియోగము అన్న మూడు రంగాలలో రాజ్యం ప్రత్యక్షంగా జోక్యం కల్గించుకొవాలని టి.హెచ్ గ్రీన్ కూడా అభిప్రాయపడ్డాడు. ఒక ఆదర్శ వాదిగా రాజ్యం శాంతిభద్రతల

పరిరక్షణకై పరిమితంకాక సంక్షేమ కార్యక్రమాలను స్వేచ్ఛగా నిర్వర్తించటానికి అవరోధాలన్నీ తొలగింగాలని విశ్వసించాడు. సాంప్రదాయ వాదంలో వ్యతిరేక లక్షణాలను తొలగించి వ్యక్తి శ్రేయోవాదంలో మానవతా లక్షణలకు ఇదేకాంలో పెంపోందించాడు.

## 8.4.1 వాస్తవిక ఉదారవాదపు ముఖ్య లక్షణాలు :

i. రాజ్యం అనర్ధదాయకం కాదు. ప్రజా సంక్షేమకృషికి అది ఒక సాధనం. అందుచేత రాజ్యం ప్రాముఖ్యాన్ని తగ్గించరాదు. సాంఘిక, ఆర్థిక సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో రాజ్యనిదే ప్రముఖపాత్ర.

ii. వ్యక్తి మేధాసంపత్తికి నైతిక వికాశానికి రాజ్యం తోడ్పడుతుంది.

iii. హక్కులు స్వతస్సిద్ధమైనవి, పవిత్రమైనవి కావు. హక్కులను రాజ్యం కల్పించింది. కాబట్టి వాటిపై రాజ్యం నిర్బందం విధించవచ్చు.

iv. సామాజిక ఆర్థిక జీవితాన్ని క్రమబద్దం చేసి అవసరమైన సంస్కరణకు అవకాశం కల్పిస్తుంది. రాజ్యాంగ బద్దమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్యన్ని సమర్థిస్తుది.

v. శాంతి భద్రతలు నెలకొల్పే లక్షణంతో మానవత్వము, లౌకిక వాదము అన్నవి. ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుంటుంది.

vi. పారిశ్రామిక వ్యవహారలలో ప్రజా నియంత్రణ, విద్యారంగలో సాముహిక బాధ్యత, గృహవసతి, పారిశ్రమిక సమస్యలు, ఆరోగ్య కార్యక్రమాలలో శ్రద్ధ వహించాలి.

vii. విదేశీ పాలన నుంచి విమోచన వ్యవస్థయొక్క వివిధ స్థాయిలలో స్వయం పాలన సాధిస్తుంది.

## 8.5 సమకాలీన ఉదారవాదం :

రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ఉదారవాద సిద్దాంతంలో చాలా మార్పులు వచ్చాయి. ఇప్పుడు దానిని సమకాలీన ఉదారవదాం అంటున్నారు. బ్రెయిన్ ఛాప్‌మన్, షుంపీటర్, రాబర్ట్ ధాల్, జానరాల్స్, జానడెవి, మారిస్ రఫియిల్ కాహెన్ మొదలగువారు. దీనిని సమర్ధించారు. ప్రపంచాన్ని నియంతృత్వాన్నుంచి కాపాడి న్యాయము , సమాత్వాలు ప్రాతాపదికంగా వుండాలని అన్నారు. వ్యక్తిత్వ వికాసము, సామూహికాభివృద్ధి, అవసరం అని కూడా వారు స్పష్టికరించారు. వారి దృష్టిలో రాజ్యం శ్రేణు సముహాల సమైఖ్యగా ఉండాలన్నారు. అందరికి సమానావకాశాలు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉండాలి. ప్రజాస్వామ్య విధానాలే ఉత్తమమైనవి షుంపీటర్ అంగీకరించలేదు. రాజ్యధికారం చేజిక్కించుకోవాటానికి ప్రజల ఓట్లు కొనుక్కొవటానికి తరచుగా ప్రజాస్వామ్య విధానాలను దుర్వినియోగం చేస్తారని ఆయని అభిప్రాయం. రాబర్ట్‌థాల్ దృష్టిలో ప్రజాస్వామ్యం మాత్రమే ప్రజలందరికి న్యాయం చేకూర్చే యాంత్రాంగం అసమానతలు అనివార్యం అనే జానరాల్స్ వాదన. వర్గవైవిధ్యం ఉన్న సమాజంలో సామాజిక న్యాయం, నైతిక విలువలకు స్థానం వుండాలి. జాన్‌డెవి మారిస్ రఫియిన్ కోహెన్‌ల దృష్టిలో సమకాలీన ఉదారవాదం ఒక వైఖిరి, ఒక కార్యక్రమం మాత్రమే. వైఖరిగా హేతుబద్దమైన సామాజిక కార్యకలాపాలకు విలువ నివ్వాలి. కార్యక్రమాంగా పరిశ్రమలపై రాజ్యపు యాజమాన్యం ఆర్థిక వాస్తవాలను తెలుసుకోవటానికి ప్రజలకు తగు సమాచారం అందజేయటం అవసరం. సాంప్రదాయ వాస్తవిక ఉదారవాదం వల్ల ఏర్పడిన అగాధాన్ని

నింపి బహుళ సమాజ స్థాపనకు దారి తీయుటమే దీని సారంశం. బహుతావాదానికి దారి తీస్తుందనేదే దీని సారాంశం.

## 8.6 సంగ్రహ ఉదారవాదం [Possesive Liberalism] :

టోరంటో విశ్వవిద్యాలపు ప్రొఫెసర్ మక్‌ఫరసన్ దృష్టిలో ఈ వాదానికి ఆధారాలు ఇలా ఇచ్చారు.

1. వ్యక్తి శక్తి సామర్ధ్యాలు తన ఆధీనంలోనే ఉంటాయి. సమాజంలో సబంధంలేకుండా వాటిని తన ఇష్టం వచ్చినట్లుగా ఉపయోగించు కొనవచ్చును.

2. సమాజాంలో ప్రాబల్యం ఉన్నవారు అణగదొక్కబడ్డవారు అన్న బేధాలులేవు హక్కులు బాధ్యతలు పంచుకొటానికి వ్యక్తి. సమాజం పరస్పరం సహకరించుకోవాలి అందుకే సమాజంలో సమాన హాక్కులున్న వుంటారు. వస్తువులను సేవలను మార్పిడి చేసుకోవటం ద్వారా సమాజ వ్యవహారాలు సాగిపోతాయి. ఆస్థిని వ్యక్తి జీవనాన్ని స్వేచ్ఛని కాపాడుకోవటానికి రాజకీయ సమాజం అనేది హేతుబద్ధమైన సాధాన కాబట్టి ఈవాదనలో వ్యక్తి స్వేచ్ఛను ఆస్థిని హక్కుల రక్షణను శక్తి సమార్ధ్యాలను కాపాడటానికి ప్రముఖ స్థానం ఉంది. ప్రొఫెసర్ ఆంద్రూ హకర్ ఉదారవాదాన్ని 4 బాగాలు చేశాడు.

1. స్వేచ్ఛ వ్యాపార ఉదారవాదం
2. సంస్కరణకు సంబంధిత ఉదారవాదం
3. ఊహాతీతమైన ఉదారవాదం
4. ప్రజాస్వామ్య ఉదారవాదం.

ఉదారవాదం

| స్వేచ్ఛ వ్యాపారం | సంస్కరణపమమైన | ఊహాతీతమైన | ప్రజాస్వామ్య |
|---|---|---|---|
| (Free Market) | (Reformist) | (Utotian) | (Democratic) |

ప్రముఖ ఆర్ధిక శాస్త్రవేత్త ఆడంస్మిత్ స్వేచ్ఛా మార్కెట్ ఉదారవాదన్ని సమర్ధించాడు. పరిశ్రమలకు ప్రాధాన్యం ప్రైవేట్ ఆస్తి అధిక ఉత్పత్తి సమర్ధవంతమైన పోలిసుదళం రాజ్య రక్షణకు బలిష్టమైన సైన్యం, వివాద పరిష్కారాలకు న్యాయ వ్యవస్థ ప్రతికా స్వేచ్ఛ, ఓటింగు హక్కు, సమావేశ స్వేచ్ఛ ఈవాదంలో వుంటాయి.

సంస్కరణ ఉదారవాదంలో రాజ్యానికి అధికారాలు ఇంకా ఎక్కువగా ఉంటాయి. శాసనాలను వేగంగా చేసి సాంఘీక ఆర్ధిక సమస్యలను పరిష్కరించాలి. సంస్కరణ స్వేచ్ఛా మార్కెట్ వాదాలను ఆదర్శాలలో బేధాలున్నాయి ఉహాతీత ఉదారవాదం ప్రకారం మనిషి సహజంగా హేతువాది మంచి స్వభావం కలవాడు. ఈ సిద్ధాంతం ఆస్తికత్వాన్ని వ్యతిరేకిస్తుంది. సమాజమే వ్యక్తులను దోషులుగాను అవినీతిపరులుగానూ తయారు చేస్తుంది. మానవత్వానికి మానవతా విలువకు ప్రాముఖ్యాన్నిస్తుంది. అందువల్ల ఇది ఊహాతీతమైనది. భావాత్మకమైనది. ప్రజాస్వామ్య ఉదారవాదం రాజ్యాంగబధ్యమైన ప్రభుత్వం, ప్రజల సమ్మతము, పార్లమెంటు ఆధిక్యకత, న్యాయసమీక్ష, పత్రికాస్వేచ్ఛ సకాలంలో ఎన్నికల నిర్వహణలలో విశ్వాసం ఉంచుతుంది.

## 8.7 సమీక్ష :

ఉదారవాద సిద్ధాంతాలలో కాలక్రమేణా చాలామార్పులు వచ్చాయి. సోషలిజం శ్రేయోరాజ్య భావనలతో ఒక సిద్ధాంతంగా ఉదావాదానికి విలువ లేకుండా పోయింది. రాజకీయ పరిస్థితుల ప్రకారం అనేక మార్పులు చెందుతూ వచ్చింది. జాన్‌లాక్ నుంచి ప్రొఫెసర్ ఓక్‌షాట్ వరకు వివిధ తాత్వికులు స్వేచ్ఛా రాజ్య ప్రాబల్యాల మధ్యగల సంబంధాన్ని గూర్చి వివిధ రకాలుగా వ్యాఖ్యానం చేశారు. వీరి అభిప్రాయాల మధ్య పొత్తు కుదరదు. సాంప్రదాయవాదులు రాజ్యానికి పరిమితమైన అధికారాలు ఇస్తే వాస్తవికులు రాజ్య కార్యకలాపాలను విస్తృతం చేశారు. పెట్టుబడిదారీ వర్గం వారు వ్యవస్థలో స్థిరత్వం సమతవ్వము సాధించడానికి తెలివిగా వేసిన ఎత్తుగడయో ఉదారవాదం అని కొందరు అంటారు వారి దృష్టిలో ప్రజా సంక్షేమం అంటే పెట్టుబడిదారీ వర్గాల సంక్షేమమే. ప్రైవేటు ఆస్తిని రద్దు చేయటం, విప్లవాత్మకమైన సాంఘీక, ఆర్థిక మార్పులు తేవడం వారి కార్యక్రమంలో లేదు.

సాంప్రదాయవాదులు శాంతిభద్రతలు కాపాడటం వరకే రాజ్యకార్యకలాపాలను పరిమితం చేయటం వల్ల ఒక రకమైన అరాచక పరిస్థితులేర్పడి, ఉన్నవారు గుత్తాధిపత్యం వహించి లేనివారిని అన్ని విధాలా పీడించసాగారు. వాస్తవి వాసులు రాజ్యానికి అనేక అధికారాలు కట్టపెట్టి వ్యక్తి స్వేచ్ఛ లేకుండా చేశారు. సామాజిక ఆర్థిక మార్పులను శాంతియుతంగా మాత్రమే తేవాలన్న ఉదారవాదల అభిప్రాయాల్ని సోషలిష్టులు తీవ్రంగా ఖండించారు. ఆర్థిక వనరులు చేజిక్కించుకున్నవారు సమాజంలో ఏ మార్పులకు అంగీకరించరు. కాబట్టి సామాజిక ఆర్థిక న్యాయం చేకూర్చటానికి విప్లవాత్మకమైన, రాజ్యాంగబద్ధమైన పద్ధతులను అవలంభించాలని కోరారు పెట్టుబడిదారులు స్వలాభం కోసం కుతంత్రంలో ప్రతిపాదించబడిన సిద్ధాంతమే ఉదారవాదం అని సోషలిస్టుల అభిప్రాయం. వర్గ వైరుధ్యం , సాంఘీక ఆర్థిక న్యాయం అన్న సిద్ధాంతాల ప్రాముఖ్యాన్ని వారు గ్రహించలేరు. ఈ లోపాలున్నప్పటికీ, స్వేచ్ఛ, సమానత్వము, న్యాయములాంటి ఆదర్శ ప్రాయమైన సిద్ధాంతాలకు ఉదారవాదం ఎంతో తోడ్పడింది. ఉదార ప్రజాస్వామ్యము రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వము, చట్ట బద్ధమైన పరిపాలన మేధావి వర్గంలో ఉదారవాద సాంప్రదాయము వృద్ధి చెందటానికి ఉదారవాదం ఎంతో తోడ్పడింది.

### చదవలసిన గ్రంధాలు :


| | | | |
|---|---|---|---|
| 1. | J.Salwyn Schapiro | : | Liberalism its Meaning and History |
| 2. | Mul ford Q. Sibley | : | Politial Ideas and Ideologies |
| 3. | George H. Sabine | : | A History of Political Theory |
| 4. | R.P. Sharma | : | Modern Western political Thought (from Hobbes to the present day) |
| 5. | W. Ebenstein | : | Modern Political Thought |
| 6. | M. Freeden | : | The Liberalism an Ideology of social reforms |
| 7. | L.T. Hobhouse | : | Liberalism |
| 9. | H.J. Laski | : | The Rise of European Liberalism |
| 9. | Lawremce C. Wanlass | : | Genttlle's History of Political Thought |
| 10. | M.P. Jan | : | Political Theory, Liberal Marxian |
| 11. | అండ్రూ హేకర్ | : | పొలిటికల్ థియరీ |
| 12. | సబైన్ | : | పోలిటికల్ థీయరీ |

| | | | |
|---|---|---|---|
| 13. | సుదీప్తోకవిరాట్ | : | మాన్ ఇన్ పోలిటికల్‌థియరీ |
| 14. | సి.యల్.వేపర్ | : | పొలిటికల్ థాట్ |

ప్రశ్నలు :

(1) ఉదారవాదము అనగానేమి? ఉదారవాద లక్షణములను వివరించండి?

(2) వాస్తవిక ఉదారవాదము ముఖ్య లక్షణములను వివరింపుము?

(3) ఆధునిక ఉదారవాదాన్ని వివరించి దాని అవరతణకు దారీ తీసిన కారణాలు చర్చిము?

రచయిత

డా॥. అనగాని హరికృష్ణ

## పాఠం - 9

# ఫాసిజమ్ (FASCISM)

**విషయ క్రమం**

9.1 లక్ష్యాలు

9.2 ఫాసిస్ట్ సిద్ధాంతం

9.3 ఫాసిజమ్ లక్షణాలు

9.3.1 రాజ్యం తనకు తానే లక్ష్యం

9.3.2 రాజ్యం కేంద్రీకృత అధికార ప్రాంత స్వభావం

9.3.3 ఫాసిజం ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తుంది

9.3.4 మితిమీరిన జాతీయ సైనికవాదాలు

9.3.5 కమ్యూనిజం వ్యతిరేక విధానం

9.3.6 అంతర్జాతీయతా వాదానికి వ్యతిరేకత

9.3.7 హింసావాద సమర్థన

9.3.8 కార్పోరేట్ రాజ్యం

9.3.9 మేధావి వ్యతిరేకతను ప్రదర్శిస్తుంది

9.4 విమర్శనాత్మక పరిశీలన

9.4.1 సామ్యవాద వ్యతిరేక పెట్టుబడిదారి ఉద్యమం

9.4.2 యుద్ధం, హింసావాదుల ఔన్నత్యం

9.4.3 సమగ్ర తత్వం లేకపోవడం

9.4.5 ప్రజాస్వామ్యాన్ని అసహ్యించుకోవడం

9.4.6 వ్యక్తిస్వేచ్ఛను త్యాగం చేయడం

9.5 ముగింపు

9.6 ప్రశ్నలు

9.7 చదువదగిన పుస్తకాలు

## 9.1 పరిచయం

20వ శతాబ్దంలో రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో ఆవిర్భవించిన అధికారయుత సిద్ధాంతంలో ఫాసిజం ఒకటి. దీన్ని పూర్తిగా ఇటలీకి సంబంధించిన ఆదర్శంగా పేర్కోవచ్చు రాజ్యాధికార పరిధికి, అధికారాలను వివరించే ఒకానొక సిద్ధాంతం 1913 వ సంవత్సరంలో ఇటలీలో స్థాపించిన జాతీయు సంఘాల రాజకీయ సిద్ధాంతాల నుంచి గ్రహించటమే. ఈ ఫాసిజమ్ తత్వంగా వివరించవచ్చు. ఫాసిస్టుల లాగా ఈ జాతీయతా వాదులు కూడా పార్లమెంటరీ సంస్థల పట్ల వ్యతిరేకతను ప్రదర్శిస్తారు. ఇటలీ దేశ సరిహద్దులు విస్తరించాలనేది వారి ధ్యేయం. వ్యక్తికి ఏ ప్రాముఖ్యం లేదు. అంతా రాజ్యానిదే అనేది వారి విధానంగా ఉండేది. దీంతోపాటు క్రైస్తవ తత్వం, శ్రామిక సంఘవాదం, జాతీయ వాదాలు కూడా ఫాసిజమ్ ఆవిర్భావంపై ప్రభావాని చూపాయి.

యుద్ధానంతర ఈ సిద్ధాంతం మొదటి ప్రపంచ యుద్ధానంతర పరిస్థితుల నుంచి జనించిందనవచ్చు. ఇటలీ చరిత్రలో ఈ కాలం నిరాశాజనకమైందిగా అభివర్ణించవచ్చు. అస్థిర ప్రభుత్వాలు, అసంతృప్తికి నిలయమైన సైనిక వర్గాలు, అత్యున్నతస్థాయిలో ఉన్న ఆర్థికమాంద్యం, వ్యాపార వాణిజ్య వర్గాల్లో లాభాలకై తాపత్రయం. రోజు రోజుకు పెరుగుతున్న నిరుద్యోగం, చుక్కలో కెక్కుతున్న నిత్యావసర వస్తువుల ధరల వల్ల ప్రజలు, తీవ్ర అసంతృప్తి చెందారు.

సమ్మెలు, దినచర్యలుగా మారినందున పారిశ్రామిక రంగం స్తంభించిపోయింది. వీటికి తోడుగా వర్సైల్స్ సంధి ద్వారా సరైన ఫలితాలను పొందలేక పోయామని ప్రజల ఆగ్రహం మొదలైంది. ఇటలీలో ఫాసిజం ఆవిర్భవించడానికి దోహదం చేసిన పరిస్థితులుగా పేర్కోవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే పతనావస్థలో ఉన్న రాజకీయ వ్యవస్థ, తీవ్ర ఆర్థిక, సామాజిక సంక్షోభం, మోసానికి గురైనాయని భావన. పరిస్థితులను తమకనుకూలంగా ఉపయోగించుకునే సమర్థవంతమైన నాయకత్వం ఇత్యాది కారణాల నుంచి ఫాసిజం ఆవిర్భవించింది.

ఫాసిజం స్థాపకుడైన బెనిటో ముస్సోలినీ 1883 వ సంవత్సరంలో జన్మించాడు. తండ్రి కమ్మరి. గ్రామ సత్రపు యజమాని. కాగా తల్లి ఒక పాఠశాల అధ్యాపకురాలు. ఫాసిజాన్ని ఒక సాధనంగా, కారణంగా ఉపయోగించుకొని ముస్సోలిని అధికారాన్ని కైవసం చేసుకొని 1922వ సంవత్సరంలో ప్రధాని పదవి నలంకరించాడు. 1943 జూలై 24న పదవీచ్యుతుడయ్యేంత వరకు తిరుగులేని నియంతగా అధికారాన్ని చెలాయించాడు. 1919 మార్చి 23లో మిలాన్ ఫాసిస్ట్ పార్టీలు ఏర్పాటుతో ఫాసిజం ఆవిర్భవించింది అనవచ్చు. 1921వ సంవత్సరంలో ఫాసిస్టులందరూ ఒక రాజకీయ పార్టీగా వ్యవస్థీకృతమై నారు. - మొదటి కార్యక్రమం, ఒకవేళ ఆనాటి ప్రభుత్వం అరాజకాన్ని అణచి జాతిని విచ్చిన్నం నుంచీ కాపాడటంలో విఫలమైనట్లు అయితే అటువంటి ప్రభుత్వాన్ని తొలగించడమే ఫాసిజం తన ప్రధాన ఉద్దేశమని ప్రకటించింది. క్రమంగా ఫాసిస్ట్ అనుయాయుల సంఖ్యతోపాటు ప్రజాదరణ కూడా బాగా పెరిగింది. ఫాసిస్ట్ సైన్యాన్ని వ్యవస్థీకరించటంలో సైన్యం, పోలీస్ వర్గాల సహాయం లభించింది. 1922 అక్టోబరు 28 న ముస్సోలిని నాయకత్వాన ఫాసిస్ట్, సైన్యం. రోమ్ పై దండెత్తి ఆక్రమించుకుంది. ఈ దాడిని ఎదుర్కోడంలో విఫలమైన ప్రభుత్వం విధి లేక రాజీనామా చేసింది. ఆ తరవాత ఇటలీ రాజు 1922 అక్టోబరు 30న ముస్సోలినిని ప్రధానిగా నూతన ప్రభుత్వాన్ని ఏర్పరచాడు. ప్రారంభంలో కొంతకాలం వరకు పార్లమెంటరీ సంస్థలతో పని చేసిన ముస్సోలినీ, 1925 పార్లమెంటరీ విధానానికి తిలోదకాలిచ్చి ఇటలీని నియంతృత్వంగా పరిపాలించ నారంభించాడు. ఆ తరవాత మరణం వరకు అతను వెనుదిరిగి చూడక, తిరుగులేని నాయకుని వలె చెలామణీ అయ్యాడు.

ఫాసిజం అనే పదం ఫాసిస్ అనే లాటిన్ పదం నుంచి తీసుకొనటం జరిగింది. ఫాసిస్ అంటే గుత్తి లేక గుంపు అని అర్థం. ప్రాచీన రోమ్‌లో గొడ్డలితో కలిపి కట్టిన కట్టెల రూపును సర్వాధికార ప్రతీకగా భావించేవారు. 2వ శతాబ్దంలో ప్రజాస్వామ్య ఉదార వాద ద్ధాంతాలకు వ్యతిరేకంగా 20 శతాబ్దంలో రూపుదిద్దుకున్న సిద్ధాంతమే ఫాసిజం.

పాశ్చాత్య ఉదార వాదానికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన కేంద్రీయ సిద్ధాంతాల్లో మ్యూనిజం మొదటిది కాగా, ఫాసిజమ్

రెండోది. విశితంగా విశ్లేషించినట్లైతే మితిమీరిన, సామ్రాజ్యవాద, సామ్యవాద, సైనిక వాద, జాతీయ వాద ఏక పార్టీ నియంతృత్వం ఫాసిజంగా గోచరిస్తుంది. ప్రాచీన రోమ్ నాగరకత, సంప్రదాయాలను పునరుద్ధరించడానికి పూనుకున్న ఏకైక లక్ష్యంగా గల రాజకీయ, సామాజిక ఉద్యమమే ఫాసిజం అని నిర్వచించటం జరుగుతుంది. మరో విధంగా చెప్పాలంటే, సాంస్కృతిక పునరుజ్జీవనం, సాంస్కృతోద్యమం ఫ్రెంచి విప్లవాల ప్రబోధమైన వ్యక్తి శ్రేయతత్వాన్ని నిరసించుట నుద్దేశించిన సిద్ధాంతాన్ని సిజం అనికూడా నిర్వచించవచ్చు.

మితిమీరిన జాతీయవాదాన్ని, అప్పుడప్పుడు జాత్యాంహంకారాన్ని ప్రదర్శిస్తూ, వాణిజ్య వ్యాపార రవాణాలను సంపూర్ణంగా నియంత్రిస్తూ, ప్రతిపక్షాలను పటిష్ఠంగా అణచివేసి సర్వాధికార నియంతచే నడుపబడే ప్రభుత్వ విధానమే ఫాసిజం అని రాండమ్ హౌజ్ ఇంగ్లీష్ డిక్షనరీలో నిర్వచిస్తున్నది.

అయినప్పటికినీ ఫాసిజంను నిర్వచించడం అంత తేలికైన పనికాదు. అనేక ఆదర్శాలు, సూత్రాల సమన్వయమైనందున ఫాసిజంను నిర్వచించుట అంతకంటే తేలిక కాదు. ఫాసిజమ్ అంటే ఏమిటో చెప్పడం కంటే, ఫాసిజం కానిది ఏదో అనేదాన్ని గురించి ఎటువంటి సందేహం లేకుండా చెప్పవచ్చు.

ఫాసిజమ్ అనే రాజనీతి తత్వంగా పేర్కొంటున్న సిద్ధాంతాలన్నీ ఆధారాలను గూర్చి చెప్పడం అంత తేలిక కాదని, ఇది అనేక సిద్ధాంతాలను చాకచక్యంగా మేళవించడం వలన ఏర్పడిన సమ్మేళన తత్వమని సి.సి. మాక్సీ పేర్కొన్నాడు. మాకియవెల్లి, హాబ్స్, పిచీ, హెగెల్, టాట్స్కీ, మార్క్స్, బెర్గ్సన్, జెమ్స్, పేరబోల ఆలోచనలను అరువు తెచ్చుకున్న సారమే ఫాసిజం అనికూడా వివరించాడు.

ఇంకా స్పష్టంగా చెప్పాలంటే మాకియవెల్లి సిద్ధాంతమైన, అవకాశ వాదం, 'హెగెల్ నిరపేక్ష సహజతత్వ భావన, సోరెల్స్ ఆలోచనా ఫలితమైన హింసావాదం మరియు జెమ్స్ సిద్ధాంతమైన అనుభవతా వాదాల మేలు కలయికయే ఫాసిజపు తత్వమని రూసెక్ విశదీకరించాడు. ఫాసిజం అంటే ఏమిటో సంక్షిప్తంగా స్పష్టంగా నిర్వచించటం సాధ్యం కాదని ముస్సోలినియే సగర్వంగా చెప్పుకున్నాడు. హితవు, సమగ్రత నిరంతరంగా అందదని కూడా వివరించాడు.

దీనికొక నిర్దిష్టమైన సిద్ధాంతమేమి లేదని, పరిస్థితులకు అనుగుణంగా తన్ను తాను మార్చుకునే స్వభావం ఫాసిజం ప్రత్యేకమని కూడా పేర్కోడం జరిగింది. తమ ఉద్యమాన్ని 'ఒక నిర్దిష్టమైన సిద్ధాంత రూపంలో భరించటానికి ఫాసిస్టులు నిరాకరించారు. ఇది నిర్జీవమైన సిద్ధాంతం కాదని, అనేక సజీవుల వలె కాలమాన పరిస్థితులకు అనుగుణంగా మార్పుకు గురయ్యే సజీవ సక్రమ సిద్ధాంతమని ఫాసిస్ట్ల భావన. దీన్నిబట్టి, ఫాసిజానికి ఒక క్రమబద్ధమైన సమగ్రమైన తత్వం లేదని భావించవచ్చు.

ఫాసిజం అన్నిరంగాల్లో రాజ్య నిరపేక్ష నియంత్రణను కాంక్షించడమే కాక, వ్యక్తి స్వేచ్ఛ అవకాశాలను మృగ్యం చేసింది. రాజ్యాన్ని అత్యున్నతాధికార పీఠాన్ని అలంకరింపజేసి, వ్యక్తిని రాజ్యారాధకుని స్థాయికి నెట్టివేసింది. బెన్ ఫాసిజాన్ని వివిధ పరిస్థితుల ప్రభావాన్ననుసరించి వివిధ ఆధారాల నుంచి విరివిగా తీసుకున్న ఒక కలకూరగంప, అస్పష్టభావ సముదాయంగా అభివర్ణించాడు.

ఆ హైగెల్ శిష్యుడైన జియోవని జెంటైల్, ముస్సోలినీ ఆరాధకుడైన జోసఫ్ ప్రిజోలినీలు ఫాసిస్ట్ తత్వవేత్తల్లో ముఖ్యులు. హెగెల్ రాజనీతి తత్వాన్ని కొద్ది సవరణలతో ఫాసిజం తత్వంగా అవలంబించిన కొద్దిమంది మేధావి వర్గాన్ని ఫాసిస్ట్ సిద్ధాంత ప్రారంభకులుగా పేర్కోవచ్చు. ఈ భూమిమీద అవతరించిన భగవంతుని సజీవస్వరూపమే రాజ్యం అనే హెగెల్. తత్వాన్ని ప్రాథమికాంశంగా ఎంచుకొని, తమ జాతి గౌరవ ప్రతిపత్తులను పునరుద్ధరించేటందుకు గాను ఇటలీ ప్రజలు వ్యక్తిగత వర్గ ప్రయోజనాలను విస్మరించాలని వీరు ప్రబోధించారు. ఇలులీలో ఫాసిజానికి ప్రజా మద్దతు విస్తృతంగా లభించింది. ఇటలీలో ప్రజాస్వామ్య విఫలం ఫాసిస్టులు తమ ప్రణాళికను అమలుపరిచే అవకాశాన్నిచ్చింది. ఫాసిజం ప్రగతి సాధించడానికి ఇటలీ

సాధించిన పారిశ్రామిక ప్రగతి సారవంతమైన సాగుభూమిగా మారింది. ఫాసిస్ట్ వర్గాల వారికి మరి రెండు ముఖ్య వర్గాల మద్దతు కూడా లభించింది.

స్వేచ్ఛా కార్మిక సంఘాలను వదిలించుకోవాలని ముఖ్య ఉద్దేశ్యం, ప్రముఖ పారిశ్రామిక వేత్తలు, భూస్వామ్య వర్గాలు ఫాసిస్ట్ ఉద్యమానికి ఆర్థిక సహాయాన్ని అందించాయి. శ్రామిక వర్గాల సరసన చేరాల్సి వస్తుందనే సహాయాన్ని అందించాయి. శ్రామిక వర్గాల సరసన చేరాల్సి వస్తుందనే భయంతో మధ్యతరగతి ఉద్యోగ వర్గాల వారు ఫాసిస్ట్‌లకు మద్దతును ఇవ్వడం ద్వారా తమ హెూదా, అంతస్థును పరిరక్షించుకోడానికి ప్రయత్నించారు. సైనిక వర్గాల మద్దతు కూడా ఫాసిస్ట్ ఉద్యమానికి లభించింది. ఫాసిస్టులు సమైక్యత క్రమశిక్షణలు ఇచ్చిన ప్రాధాన్యత సైనిక వర్గాలను ఆకర్షించగలిగింది. ఇక చివరిగా ఆర్థిక సంక్షోభం కూడా ఫాసిజం అభివృద్ధికి దోహదం చేసింది. అనేక రకాలుగా ప్రజల మద్దతును పొంది ఇటలీలో, ఫాసిజం బాగా బలం పుంజుకుంది.

## 9.3 ఫాసిజం లక్షణాలు :

### 9.3.1 రాజ్యం తనకు తానే ఒక లక్ష్యం :

రాజ్యం తనకు తానే ఒక లక్ష్యం. ఫాసిజాన్ని అనుసరించి రాజ్యం అనేది తనకు తానే లక్ష్యం కానీ వేరొక లక్ష్యానికి, సాధనం కాదు. ఫాసిస్ట్‌ల అభిప్రాయం ప్రకారం రాజ్యం ప్రత్యేక అస్థిత్వం ఉన్న సర్వ స్వతంత్రమైన వ్యవస్థ. ఈ విషయంలో వారు 'ఆంగిక సిద్ధాంత ప్రభావానికి గురైనారు.శ్రీ రాజ్యమంటే వ్యక్తుల సముదాయమనే భావనను అంగీకరించారు. రాజ్య ఆశయాలు, లక్ష్యాలు దాని సభ్యుల వ్యక్తిగత అభిప్రాయాల కంటే ఉన్నతమైనవి. రాజ్య అభివృద్ధి, ప్రగతి, పరిరక్షణ సభ్యుల ప్రయోజనాల కంటే ప్రాధాన్యత ఉంటుంది. ముస్సోలినీ అభిప్రాయంలో, అభివృద్ధి చెందుతున్నంత రాజ్యం మనగలుగుతుందని దాని అభివృద్ధికి ఆటంక పరచటం అంటే దాన్ని నశింపచేయటానికి అని పేర్కొన్నాడు. వరకే.

ఫాసిస్ట్‌ల ఉద్దేశంలో రాజ్యంపై తన అభిప్రాయాలను వివరిస్తూ, ముస్సోలినీ ఫాసిస్టులు రాజ్యాన్ని పౌరుల వ్యక్తిగత భద్రతను పరిరక్షించే వ్యవస్థ మాత్రమే కాదని, వ్యక్తుల భౌతిక సంపద అభివృద్ధి పట్ల, దృష్టి కేంద్రీకరించి వారికి సుఖవంతమైన, ప్రశాంతమైన జీవన పరిస్థితులను సృష్టించటం మాత్రమే కాదని, లేక ఇదే ఒక ప్రధాన పాలన, రాజకీయ ధ్యేయం ఏర్పాటు కాదని, ఇది ఒక నైతిక, ఆధ్యాత్మిక ప్రాధాన్యతకు వ్యవస్థగా భావిస్తారని పేర్కొన్నాడు. రాజ్యం అంతర్గత, బహిర్గత భద్రతను కాపాడుతుందని వివరించాడు. గతం, భావ ప్రాతిపదికకు అతీతమై న అజరామరమైన వ్యవస్థగా రాజ్యాన్ని అభివర్ణిస్తారు. శ్రీరాజ్యాన్ని నైతిక, ఆధ్యాత్మిక ప్రాముఖ్యం కల న వ్యవస్థగా రాజ్యాన్ని ఆరాధించాలని పేర్కొంటారు. ప్రతిదీ రాజ్యం కోసమే, రాజ్యానికి వ్యతిరేకంగా, రాజ్యానికి ఆవల, రాజ్యానికి అతీతంగా ఏమి లెదనేది ఫాసిస్ట్‌ల సిద్ధాంత ప్రధాన బాధ్యత అని ఫాసిజం భావించింది. ఈ జాతి లక్ష్యాన్ని చేరుకునేంత వరకు ఎదిగి జాతి ప్రయోజన' సాధనలో తన ప్రత్యేకతను విస్మరించాలని కోరారు.

సార్వభౌమ రాజ్య ప్రయోజనాలకు అవరోధం కానంతవరకు మాత్రమే వ్యక్తికి హక్కులుంటాయని ఫాసిస్ట్‌ల భావన.

### 9.3.2 రాజ్యం కేంద్రీకృత అధికారయుత స్వభావం

ఫాసిస్ట్ రాజ్యమనేది ప్రధానంగా కేంద్రీకృత స్వభావం) ఉంటుంది. ప్రజాస్వామ్యం, ప్రజాసార్వభౌమత్వం అనే సిద్ధాంతాల్లో వీరికి నమ్మకం లేదు. జనేచ్ఛ లేక ప్రజాభిప్రాయ సాధనాల ద్వారా ప్రజలు రాజ్యాన్ని నియంత్రిస్తారనే దాన్ని వీరు విశ్వసించరు. అంతేకాక ప్రజలకు కొన్ని తిరుగులేని హక్కులు ఉంటాయనే వాదనను వీరు ఖండిస్తారు. నిజమైన స్వేచ్ఛ. ఫాసిస్ట్ రాజ్యాల్లోనే సాధ్యమవుతుందని వీరి అభిప్రాయం. సార్వత్రిక ఓటు హక్కు ప్రాతిపదికగా ప్రభుత్వం ఏర్పడాలనే భావన పట్ల వీరికి ఆసక్తి

లేదు. పార్లమెంటరీ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తారు. ఫాసిస్టులు ప్రభుత్వం అనేది కొద్దిమంది శక్తిమంతులు సమర్థవంతులు. పాలించాలనే కోరుకుంటారు. సార్వభౌమత్వమనేది ప్రజల్లో నిక్షిప్తమై ఉండటానికి బదులుగా రాజ్యానికి చెందుతుందంటారు. కొద్దిమంది శ్రేష్ఠులైన వారు నిర్వహించేదే నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వమని ముస్సోలిని విశదీకరించాడు.

పార్టీలు ఏర్పరచుకునేందుకు ప్రజలకు నిర్నిబద్ధమైన స్వేచ్ఛ ఉండాలనే అనే వాదనను వీరు తిరస్కరిస్తారు. రాజ్యంలో ఒకేఒక పార్టీని అనుమతించాలని, పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని నియంత్రించాలని, ప్రభుత్వ విధానాల విమర్శలను ప్రభుత్వం అనుమతించరాదని కూడా ఫాసిజం భావిస్తుంది. జాతిని చైతన్యవంతంగా చేసే భావనలను ఒక - ఫాసిస్ట్ పార్టీయే నిర్వహిస్తుందంటారు. విద్య, పత్రికా రంగాలకు ప్రభుత్వం నియంత్రణ అవసరమని వీరు భావిస్తారు. దీన్నిబట్టి ఫాసిస్ట్ రాజ్యమనేది నియంతృత్వ, కులీన పాలన లక్షణాల సమన్వితమని పేర్కొన్నారు.

ఉదార వాదమనేది ప్రజాస్వామ్య, వ్యక్తి శ్రేయోవాద సూత్రాల సమ్మిళితమైతే, ఫాసిజం అనేది పరస్పర విరుద్ధమైన నియంతృత్వ, రాజ్యారాధన సూత్ర సమన్వితమని మైకెవర్ పేర్కొన్నాడు.

### 9.3.3. ఫాసిజం ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకిస్తుంది :

ఫాసిస్ట్‌ల అభిప్రాయంలో ప్రజాస్వామ్యం అతిచెడ్డ ప్రభుత్వమని ఇది ఒక కుళ్లిపోతున్న శవం లాంటిదని, ఆచరణ సాధ్యం కానిది, అసమర్థమైంది, స్వజాప్యం ఎక్కువ, అవినీతికి నిలయం, వివేకరహిత ప్రభుత్వం అని అభివర్ణించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వ ప్రమేయాలను వాటి ఆచరణాత్మకపరమైన నిష్ఫలత్వాన్ని బట్టబయలు చేస్తూ అన్ని రకాల ప్రజాస్వామిక ఆదర్శాలపై ఫాసిజం ధ్వజమెత్తుతుంది. మానవ సమాజం, అసమానత్వానికి నిలయమైందని, సార్వత్రిక ఓటు హక్కు ద్వారా సమానత్వానికి నిలయమైందని, సమాజ స్థాపన ఎన్నటికీ సాధ్యం కాదని వీరు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజలే సార్వభౌములని వారిని అప్పుడప్పుడు నమ్మగొల్పుతారని యదార్థంగా ఈ సార్వభౌమాధికారమనేది బాధ్యతా రహితమైన కొంతమంది, రహస్యంగా నిర్వహిస్తుంటారని ఈ సిద్ధాంతంలో తెలుస్తుంది. ఒక్క మాటలో / చెప్పాలంటే, ఫాసిజమ్ వ్యక్తి శ్రేయో వాదాన్ని, ఉదార వాదాన్ని, సామ్య వాదాన్ని, ప్రజాస్వామ్యా లన్నింటినీ వ్యతిరేకిస్తుంది.

### 9.3.4 మితిమీరిన జాతీయ, సైనిక వాదాలు :

ఫాసిజం మితిమీరిన సైనిక జాతీయత వాదాలపై ఆధారితమైంది. ఈ సిద్ధాంతం జాతిని అద్భుతమైన వ్యక్తిత్వం, అభీష్టం, లక్ష్యం ఉన్నదిగా వర్ణిస్తుంది. సకల జనుల శ్రేయోదాయన్ని నా రాజ్యాన్ని సేవించటమే వ్యక్తి అతిముఖ్యమైన బాధ్యత అని విశదీకరిస్తుంది. అయినా ఫాసిజం వ్యక్తి జాతిపట్ల సంపూర్ణమైన అవిభాజ్యమైన విధేయతను ప్రదర్శిస్తూ ఉండాలని నొక్కి చెబుతుంది. రేడియో, చలనచిత్రాలను, పత్రికలు నియంత్రించటం ద్వారా ప్రజల ఆలోచనా భావపరంపర జాతి ప్రయోజనాలను దృష్టి యందుంచుకుని నియంత్రించాలని బోధిస్తుంది.

జాతి అతిముఖ్యమైందని వ్యక్తి తన శక్తియుక్తులన్నింటినీ జాతి శ్రేయస్సుకే అంకితం చేయాలని ఫాసిజం భావిస్తుంది. ఫాసిస్ట్‌ల ఆలోచన విధానంలో స్వేచ్ఛ అనేది ప్రకృతి ప్రసాదితం కాదని, రాజ్యం ఇచ్చినటువంటిదని వివరిస్తారు. రాజ్య ప్రయోజనం అనుమతించిన మేరకే వ్యక్తికి స్వేచ్ఛ ప్రసాదించటం జరుగుతుంది. ప్రజలు ఎప్పుడు ఎంత స్వేచ్ఛ అనుభవించాలని అనే విషయంలో రాజ్యమే అంతిమ న్యాయనిర్ణేత. సమయానుకూలంగా, పరిస్థితులను బట్టి స్వేచ్ఛను అనుమతించే విషయంలో హెచ్చు తగ్గులను, పాటించే అధికార రాజ్యానికి ఉందని, మరి కొంతమంది ఫాసిస్టులు వ్యక్తికి కావాల్సింది శాంతి భద్రతలే కానీ స్వేచ్ఛ కాదనే వరకు వెళ్లారు. ఫాసిస్ట్ ఆలోచనా విధానంలో వ్యక్తి స్వేచ్ఛకు సరైన స్థానం లభించ లేదనవచ్చు.

వ్యక్తి స్వేచ్ఛను నిరాకరించటమేకాక ప్రజాస్వామ్య ప్రభుత్వానికి మూలమైన మానవ సమానత్వానికి కూడా ఫాసిజం నిరసించింది. మానవ సమానత్వ సూత్రాలు నిరర్థకమైందని, మానవ అసమానత్వ భావనయే అసలైన సత్యమని, దీన్ని సార్వత్రిక

ఓటు హక్కు ద్వారా తొలగించాలనుకోడం నిష్ప్రయోజనమని ఫాసిజం భావిస్తుంది. సమాజానికి అవసరమైన నాయకత్వ లక్షణాలు సమాజంలోని కొద్దిమంది సమర్థవంతులైన వ్యక్తుల్లోనే ఉంటుంది. బాధ్యతాయుతమైన హెూదా, అధికారాలు అటువంటి వారికే చెందాలని, పరిపాలన చేసే శక్తి లేని, జాతి భవిష్యత్తును తీర్చిదిద్దలేని మిగతా ప్రజలందరూ అధికార నిర్వహణ నుంచీ మినహా యించాలని ఫాసిజం వివరించింది. అధికారంలో ఉన్నవారి నుంచి ఆజ్ఞలను స్వీకరించి, తమకు అప్పగించిన బాధ్యతలను శ్రద్ధతో నిర్వహించటమే వీరి విధి అని ఈ సిద్ధాంతం సూచిస్తుంది. అంటే ఫాసిస్ట్ సమాజం అసమానతకు ఆలవాలమై క్రమానుగత ప్రాతిపదికపై నిర్మితమైంది. టప్రజాస్వామ్య నినాదాలైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం స్థానంలో క్రమశిక్షణ, కర్తవ్య నిర్వహణ, క్రమానుగత శ్రేణి అనే వాటిని ఫాసిజం ప్రతిక్షేపిస్తుంది..

### 9.3.5 కమ్యూనిజమ్ వ్యతిరేక విధానం :

ఫాసిస్ట్ సిద్ధాంతానికి పరిణాత్మక లేక విప్లవాత్మక సామ్యవాద సిద్ధాంతాల్లో ఎటువంటి సంబంధం లేదనేది గమనార్హం. ఈ సిద్ధాంతం ప్రజాస్వామ్య, ఉదార వాదాలతో పాటు సామ్యవాద, కమ్యూనిజం సిద్ధాంతాలను కూడా వ్యతిరేకిస్తుంది. సామ్యవాద సిద్ధాంతంలోని అతిముఖ్యమైన 'ఆర్థిక అభినివేశ సిద్ధాంతం పట్ల వీరికి విశ్వాసం లేదు.

మానవ. జీవితంలో భౌతిక సంపదలతోపాటు దేశభక్తి, మతం వంటివి కూడా ప్రముఖ పాత్రను వహిస్తాయనీ, ఆర్థిక సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి మానవ జీవిత స్థాయిని జంతుజీవిత స్థాయికి దిగజార్చే సామ్యవాద దృక్పథాన్ని ఫాసిస్టులు నిశితంగా దుయ్యబట్టారు.

భౌతిక సంపదల ఆర్జన మానవ ఏకైక లక్ష్యమవడాన్ని తిరస్కరిస్తారు. అదేవిధంగా వర్గ పోరాటం అనే భావన పట్ల వీరికి నమ్మకం లేదు. వర్గ పోరాటాన్ని అంతమొందించటమే కాక, వర్గ పోరాటానికి దారితీస్తున్న కారణాలను సమూలంగా అంతమొందించాలని ఫాసిస్టులు భావిస్తారు. యజమానులు, కార్మికులకు మధ్య సయోధ్యను ఏర్పరచిన ఇరువర్గాలు సమష్టిగా జాతి ఔన్నత్యాన్ని కాపాడటానికి పాటుపడేలా చేయాలన్నదే ఫాసిస్ట్ సిద్ధాంత ముఖ్య ఉద్దేశం. ఆర్థిక సంక్షేమ సాధనయే ప్రధానమైనప్పుడు వ్యక్తి ఈ ప్రయత్నంలో భాగంగా జంతు స్థాయికి దిగజారే ప్రమాదం ఉందని వారు వాపోయారు.

ఆర్థిక అభినివేశం, వర్గపోరాటం, మిగులు విలువ, అంతర్జాతీయ వాదం మొదలైన సామ్యవాద సిద్ధాంత ప్రమేయాలన్నింటినీ వీరు తిరస్కరిస్తారు. మానవ ప్రవర్తన ప్రత్యక్ష పరోక్షంగా గాని సంపాదన ధ్యేయంతో ప్రచారం చేయని విధంగా ప్రవర్తిస్తూ జాతి ఉదాత్త లక్ష్య. సాధన కొరకు యధోచితంగా పాటుపడాలని ఈ సిద్ధాంతంలో పేర్కొంటున్నట్లు తెలుస్తుంది.

### 9.3.6 అంతర్జాతీయతా వాదానికి వ్యతిరేకత :

అంతర్జాతీయతా వాదాన్ని వ్యతిరేకిస్తూ, సామ్రాజ్య వాద విస్తరణ యుద్ధ నిర్వహణకాంక్షను వెలిబుచ్చుతుంది. రాజ్యం విధి తన బాగోగులను తాను చూచుకోడమే తప్ప సమస్త ప్రపంచాన్ని గూర్చి ఆలోచించడం అనవసరమని ఫాసిజం పేర్కొంటున్నది. రాజ్యం తన శక్తి యుక్తులను పటిష్టమొందించుకుని తన ప్రయోజన సాధన పట్లనే దృష్టిని సారించాలి. సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, రాజ్యం పటిష్టత నొందాలి. జాతి ప్రగతిలో సమాజంలోని అన్నివర్గాలు తమవంతు పాత్రను నిర్వహించాలి. జాతి కీర్తి, ప్రతిష్ఠలను ఇనుమడింపజేసే చర్యలన్నీ సమర్థనీయమై నవని వీరు పేర్కొంటారు.

అంతర్జాతీయ శాంతి అనేది పిరికి పందల కల అని ముస్సోలిని పేర్కొన్నాడు. ఇతని అభిప్రాయానన్నుసరించి, సామ్రాజ్య వాదం జీవన అనివార్య, అజరామరమైన మానవ అరాజకమైన సత్యమని, ఇటలీ విషయంలో ఇది మరింత సత్యమని పేర్కొంటూ, ఇటలీ విస్తరించడం గానీ లేక వినాశనమొందటానికి గానీ సిద్ధపడాలని, ఇది ఇటలీకి ఒక జీవన్మరణ సమస్యగా పరిణమించిందని విశదీకరించాడు. వాదాన్ని ఒక ఫాసిజం బహిరంగంగా యుద్ధం, సామ్రాజ్య సమర్థించింది.

**9.3.7 హింసా వాద సమర్థన**

ఫాసిస్ట్ సిద్ధాంతంలో హింసకు ఎనలేని ప్రాముఖ్యం కల్పించటం జరిగింది. ప్రయోజన సాధనంగా హింసను రాజకీయ వాడడాన్ని ఫాసిజం గట్టిగా సమర్థించింది. ముస్సోలినీ ఇటలీలో అధికారాన్ని కైవసం చేసుకోడానికి చేపట్టిన ఉద్యమంలో హింసకు ప్రముఖ పాత్రను ఇవ్వటం జరిగింది. 1922 ఆగస్టులో జనరల్ స్ట్రైక్‌ను విజయవంతంగా అణచివేసిన అనంతరం మాట్లాడుతూ ఈ విధంగా వివరించారు.

ప్రబోధం, ప్రచారాల ద్వారా 48 సంవత్సరాల్లో సాధించలేని ఫలితాలను, హింసను ఒక క్రమపద్ధతిలో ఉపయోగించటం ద్వారా 48 గంటల్లో సాధించాలని ముస్సోలిని సగర్వంగా చాటమన్నాడు. సమాజంలో పేరుకుపోయిన కుళ్లును తొలగించటానికి ఉపయోగపడే హింస అనేది నైతిక అనివార్య. అవసరమైన చర్య అని పేర్కొన్నాడు. దేశీయ, అంతర్జాతీయ విధానంలో ముస్సోలినీ అవలంబించిన విధానంలో హింసకు ప్రముఖస్థానం కల్పించటం జరిగింది. కానీ అప్పుడప్పుడు ముస్సోలిని పరిమితులకు లోనైన హింస అనే దాన్ని గురించి చెప్పటం జరిగింది.

ఒక దేశం ధైర్య సాహసాలకు ప్రతీకగా, ప్రపంచంలోని ఆధునిక నాగరక దేశాల మధ్య అనివార్యమైన పోటీకి తట్టుకోడానికి యుద్ధం అవసరమైన సాధనమని ఫాసిస్టులు వర్ణించారు. స్త్రీ పరిపూర్ణత్వ సాధనకు మాతృత్వం ఎంత అవసరమో, జాతికి యుద్ధం కూడా అంతే అవసరమని ముస్సోలినీ ఉద్ఘాటించాడు. ఇతని అభిప్రాయం ప్రకారం ఇటలీ నిరంతర యుద్ధంలో మునిగి ఉందన్నాడు. ముస్సోలిని యుద్ధాన్ని, హింసను వేనోళ్ల కొనియాడాడు.

**9.3.8 కార్పొరేట్ రాజ్యం :**

కార్పొరేట్ రాజ్య భావన ఆర్థిక రంగానికి తానందించిన ప్రత్యేక కానుక అని ఫాసిజం భావిస్తున్నది. ఫాసిస్ట్‌ల వాదనను అనుసరించి, కార్పొరేటిజమ్ అనేది పెట్టుబడిదారీ విధానం లేక సామ్య వాదం వంటిది కాదని ఈ రెండింటి కంటే ఔన్నత్యం, నూతనత్వం ఉందని భావిస్తారు. కార్పొరేటిజమ్ సామ్య వాదం, ఉదార వాదాల నధిగమించే ఒక నూతన వ్యవస్థను సృష్టిస్తుందని ముస్సోలినీ వివరించాడు. తను చేపట్టిన అన్నిటికంటే, ఈ కార్పొరేట్ స్థాపన ప్రయత్నం సాహసోపేతమైందనీ, అంతేకాక అత్యంత విప్లవాత్మకమైన చర్యగా కూడా ముస్సోలిని అభివర్ణించాడు.

ఈ కార్పొరేట్ రాజ్య భావన అనేది రెండు ముఖ్య సూత్రాలపై ఆధారపడి ఉంది.

1) దేశం, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ఒక్క పాలక పార్టీ (ఫాసిస్ట్ సభ్యులు మాత్రమే అవగాహన చేసుకుంటారనేది మొదటి ప్రమేయం కాగా, 2) జాతి ఎదుర్కొంటున్న కీలక సమస్యలు సాధారణ పౌరులు అర్థం చేసుకోజాలరనేది రెండో సూత్రం. ఈ కార్పొరేట్ రాజ్య భావనతో మనం పురాతన గిల్డ్ వ్యవస్థ పునరుద్ధరణ, శ్రామిక సంఘవాద జాడలు చవిచూడగలుగుతాము. ఫాసిస్టులు పెట్టుబడిదారీ విధానంలో ఉత్పత్తిదారుడు, యజమానులు, కార్మికులు పరస్పర విరుద్ధ వర్గాలుగా వ్యవస్థీకరించటం ప్రజా ప్రయోజనాలను విస్మరిస్తున్నారని పేర్కొంటూ, యజమాని, కార్మిక ప్రయోజనాలను సమన్వయ పరచడంతో పాటు, వినియోగ దారుల ప్రయోజనాల పరిరక్షణ చేయటమే తన ధ్యేయమని ఫాసిజం పేర్కొంటున్నది. ఫాసిస్టులు పెట్టుబడిదారీ విధానాన్ని, లెసాఫేర్ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తారు. కొద్దో, గొప్పో నియంతృత్వ ప్రాతిపదికగా జాతి ఆర్థిక వ్యవస్థను నియంత్రించటానికి ఏర్పరచిన కొన్ని వ్యవస్థల సముదాయమే కార్పొరేటిజమ్ అని మైకెవర్ నిర్వచించాడు.

కార్పొరేట్ రాజ్య ముఖ్య సూత్రమేమంటే అది సమాజంలో వ్యక్తిని, వ్యక్తిగా కాక సమాజంలో అతడు నిర్వహిస్తున్న వృత్తి సంఘంలోని సభ్యునిగానే గుర్తిస్తుంది. మరోవిధంగా చెప్పాలంటే కార్పొరేటిజమ్ అనేది వృత్తి సంఘాల వ్యవస్థీకృత స్వరూపమే. ఈ విధానంలో జాతి ఆర్థిక, సాంఘిక జీవన రంగాలపై నియంత్రణ అనేక వృత్తి సంఘాల చేతుల్లో ఉండటమే కాక, అవన్నీ అంతిమంగా ప్రభుత్వ పర్యవేక్షణ, నియంత్రణకు లోనై పనిచేస్తుంటాయి. దీంతో జాతి ప్రయోజనం దృష్ట్యా యజమాని,

కార్మిక వర్గాల ప్రయోజనాల మధ్య సయోధ్య కుదర్చటం జరుగుతుంది. ఈ విధానం 1934 సంవత్సరంలో కార్పొరేట్ చట్టాన్ని అనుసరించి నిర్ధారించటం జరిగింది.

కార్పొరేటిజమ్ అనేది వేరొక లక్ష్యాన్ని చేరుకోడానికి ఉపయోగపడాలని, ఒక సాధనం కానీ, అమల్లోనే ఒక లక్ష్యం కాదని గమనించాలి. కార్పొరేటిజమ్ అనేది ఒక సాధనం మాత్రమే. లక్ష్యం కాదు. కార్పొరేట్ విధానంలో స్థానిక పరిశ్రమల్లోని కార్మికులందరూ కార్మిక సంఘాలను ఏర్పరచుకుంటారు. అదేవిధంగా స్థానిక యజమాన వర్గాల వారు యజమాన్య సంఘాలుగా వ్యవస్థీకృతమవుతారు. ఈ స్థానిక యజమానులు కార్మిక సంఘాలు ప్రాంతీయ స్థాయి సమాఖ్యలతో అనుసంధానం చేయటం జరిగింది. కార్మిక, యజమానుల సమాఖ్యల్లో ప్రతినిధుల కౌన్సిళ్లతో కూడిన ఇరవైరెండు జాతీయ కార్పొరేషన్లు వ్యవస్థీకరించటం జరిగింది. ఈ ఇరవై రెండు కార్పొరేషన్ల సమాహారమే జాతీయ కార్పొరేషన్ మండలి అని చెప్పవచ్చు.

రెండు సమాఖ్యల ప్రతినిధులు, ఫాసిస్ట్ పార్టీ సెక్రటరీ, రాజ్యంలోకి ఫాసిస్ట్ మంత్రులందరితో కూడిందే జాతీయ మండలి. అది కేంద్ర కమిటీగా వ్యవహరిస్తుంది. ఈ కార్పొరేట్ వ్యవస్థ అత్యున్నత అధికారం రాజ్యాధినేత అయిన ముస్సోలినీ చేతిలో ఉంటుంది. ఈ జాతీయ మండలి సమావేశం ముస్సోలినీ అధ్యక్షతన జరుగుతుంది. జాతీయ మండలి ఆదేశానుసారమే ఈ ప్రాంతీయ మండలులు పనిచేయాల్సి ఉంటుంది.

కార్పొరేట్ వ్యవస్థ నిశిత పరిశీలన అనంతరం, దీనిలో ఫాసిస్ట్ రాజ్యానికి, పార్టీకి ఎనలేని ప్రాముఖ్యత ఇవ్వటం జరుగుతుందని తెలుస్తుంది. ఏ కార్పొరేషన్కు తన ఇష్ట ప్రకారం. నడుచుకునే స్వేచ్ఛ లేదు. ప్రతి కార్పొరేషన్పై రాజ్య నియంత్రణ చెలాయించాలనీ, ప్రతి కార్పొరేషన్కు అధిపతిగా ఒక క్యాబినెట్ మంత్రి ఉండటమే కాక, అధికారులు కూడా రాజ్యంచే నియమితులే. ఫాసిస్ట్ వ్యతిరేక దృక్పథం గల వారందరిని ఈ కార్పొరేషన్లో సభ్యత్వానికి దూరంగా ఉంచడం జరిగింది. జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాయనుకున్న కార్పొరేషన్లు రద్దుపరిచి, వాటి స్థానంలో నూతన కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే కార్పొరేట్ వ్యవస్థ పూర్తిగా రాజ్యనియంత్రణకు లోబడి ఉండేది. 'సమ్మె, లాకౌట్లను చట్టం ద్వారా నిషేధించటం జరిగింది.

ఈ కార్పొరేట్ విధానం ద్వారా కార్మికులకు, యజమానులకు సంఘర్షణావకాశాలను తొలగించామని చెప్పుకున్నారు. అంతేకాక వినియోగదారుని ప్రయోజన పరిరక్షణ కూడా జరిగింది అని అన్నారు సామ్యవాద, స్వేచ్ఛ వ్యాపార విధాన మూలకందమైన లేసా ఫేర్ కంటే ఉన్నతమైన విధానంగా అభివర్ణించుకున్నారు. ఈ వ్యవస్థ ద్వారా నూతనమైన ప్రజాస్వామ్యాన్ని. ప్రవేశపెట్టాలని కూడా వివరించారు. రాజకీయ ఒత్తిడుల ప్రమేయం లేనిదని ఈ విధానం ఎటువంటి ప్రభుత్వ వ్యవస్థలోనైనా ఏర్పరచుకోవచ్చని కూడా విశదీకరించారు.

కార్పొరేట్ రాజ్య వ్యవస్థ ఇటలీకి కొంత మేలు చేసిందనేది నిర్వివాదాంశం. జాతీయ ఉత్పత్తిని అధికం చేయడమేకాక, ధరలను అదుపుచేసింది. కార్మికులు అనేక ప్రయోజనాలను కల్పించటంలో కృతకృత్యమైంది. కార్మిక వివాదాలను పరిష్కరించటంతో పాటు, పని గంటల నిర్ణయం, వేతన, కాల నిర్ణయం, ఉత్పత్తి పంపకానికి సంబంధించిన అనేక విధానాలను రూపొందించటం జరిగింది.

ఈ లాభాలను సాధించి పెట్టినప్పటికీ దీని వెనుక సామ్రాజ్యవాద యుద్ధోన్మాద ఛాయలున్నవనేది మరువరానిది. ఆర్థికవ్యవస్థను పూర్తిగా రాజ్య నియంత్రణకు గురిచేసింది. కానీ కార్పొరేషన్ రాజ్య సిద్ధాంతం పార్లమెంటరీ వ్యవస్థను ప్రత్యామ్నాయాన్ని చూపలేకపోయింది. రెండో ప్రపంచ యుద్ధం ఈ విధానంలో ఉన్న లోపాన్ని బట్టబయలు చేసిందని, ఇది పూర్తిగా విఫలమై దీర్ఘకాలంలో ప్రజలను అనేక బాధలకు గురిచేసిందని భావించటం జరిగింది.

**9.3.9 మేధావి వ్యతిరేకతను ప్రదర్శిస్తుంది :**

మేధావి వ్యతిరేకత ఫాసిస్ట్ సిద్ధాంత ముఖ్య లక్షణంగా పేర్కోవచ్చు. ఇది మేధావి ప్రాముఖ్యతపట్ల నిరాసక్తతకు విముఖతను వెలిపుచ్చుతుంది. కార్యాచరణనే తప్ప ఆలోచనా కార్యక్రమం కాదని ముస్సోలిని నొక్కి చెప్పాడు. మానవుడు ఆలోచనాజీవి అని ఫాసిజమ్ భావిస్తుంది. అందువల్ల మానవుని ఆలోచన స్వేచ్ఛను నియంత్రించటానికి అనేక పథకాలను రూపొందించింది. మానవుని ఆలోచన విధానాన్ని విద్యావిధాన నియంత్రణ ద్వారా మాత్రమేకాక చలనచిత్రాలు, పత్రికలు తదితర సంస్థలన్నింటిద్వారా నియంత్రించటానికి ప్రయత్నించింది. ఆలోచన నియంత్రణ ధ్యేయంతో కొన్ని సార్లు అసత్యప్రచారానికి ఒడికట్టటానికి కూడా వెనుకాడలేదు. ఇతర ఉద్యమాలు నిస్సారమైన సిద్ధాంత ప్రాతిపదికలను ఫాసిస్ట్ సిద్ధాంత నిర్దిష్టత, యదార్థాలతో పోల్చి దీని గొప్పతనాన్ని, ఆధిక్యతను నిరూపించటానికి ప్రయత్నిస్తుంది. బోలి విజమ్ సిద్ధాంత ప్రాముఖ్యతఉంటే ఫాసిజమ్ యదార్థతపై ఆధారపడి ఉండేదని ఊహించి వివరించారు. అందువల్ల మేము చర్చ, సిద్ధాంతాల కారుమేఘాల ఛాయల నుంచీ బయట పడదలుచుకున్నామని ముస్సోలిని వివరించాడు. చర్చల్లో నచ్చచెప్పటంలోను ఫాసిస్ట్‌లకు నమ్మకంలేదు. దేశ సమస్యలను ప్రజలు అర్థం చేసుకోలేదని వారి పని విశ్వసించటం, విధేయత చూపటం, పోరాడటం మాత్రమేనని ఫాసిజమ్ అని భావిస్తుంది. ముస్సోలిని తనకు కావాల్సింది ఆచరణే తప్ప అనవసర కార్యక్రమం కాదని తెలిపాడు. దీంతో తృప్తిపడక మరో అడుగు ముందుకుపోయి నా కార్యక్రమమొక్కటే, అది పాలించటమే అని చెప్పకున్నాడు.

## 9.4 ఫాసిస్ట్ సిద్ధాంత విమర్శనాత్మక పరిశీలన :

ఫాసిస్ట్ సిద్ధాంతం అనేక విమర్శలకు గురైనప్పటికీ దీనికి కొంత ప్రాముఖ్యత లేకపోలేదు. మొదటి ప్రపంచ యుద్ధానంతరం, ఇటలీ అనేక సమస్యల సుడిగుండంలో మునిగి ఉన్న తరుణంలో ఇటలీని ఆ స్థితి నుంచీ కాపాడటంలో ఫాసిజం ఎంతో ప్రముఖపాత్ర నిర్వహించింది. ప్రాతినిధ్య సంస్థలు, ఉదారవాద ప్రభుత్వాలు జాతీయ ప్రయోజనాలను, సంకుచిత వర్గ ప్రయోజనాల సాధనకు పణంగా పెట్టటాన్ని అవరోధించటంలో అశక్తతను ప్రదర్శిస్తున్నప్పుడు జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో పటిష్టమైన పాలననందించే ఎటువంటి నియంత్రణైనా అధికారాన్ని అప్పగించడానికి ప్రజలు వెనుకాడరని, అదే ఇటలీలో సంభవించిన పరిణామమనీ కోకర్ పేర్కొన్నాడు. ప్రజాస్వామ్య విఫలం పునాదులపైనే ఫాసిజం పెరిగింది. పతనావస్థలో ఇటలీకి ప్రాణదానం చేసి, ఫాసిజం పునరుజ్జీవనాన్ని ప్రసాదించిందనటంలో అతిశయోక్తి లేదు. ప్రపంచంలో ఇటలీ అత్యంత శక్తిమంతమైన రాజ్యంగా తీర్చిదిద్దడమే అని చెప్పి ముస్సోలిని ఇటాలియన్లలో ఒక నూతనోత్తేజాన్ని రేకెత్తించాడు. ఇబలీ అనుభవించిన చారిత్రక కీర్తిని పునరుద్ధరించడానికి కృషిచేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పాడు. ఫాసిస్టులు ఇటలీకి ఒక పటిష్టమైన ప్రభుత్వాన్ని సమకూర్చారు. ఉత్పత్తి ఇతోధికంగా పెరిగింది. సక్రమంగా వినియోగించటం జరిగింది. స్థాయిల్లో క్రమశిక్షణ వెల్లివిరిసింది. ఆర్థికవనరులు ప్రభుత్వ ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. అన్ని ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పని, భద్రత రెండూ లభించాయి. ప్రజల వాంఛలను నెవర్వేర్చటంలో ఫాసిస్ట్ ప్రభుత్వం కృతకృత్యమైందని ముస్సోలినీ చెప్పుకున్నాడు. ప్రజల జీవనప్రమాణం అభివృద్ధి చెందింది. యజమాని, కార్మిక సంఘాల సంబంధాల్లో మార్పులు చోటుచేసుకుంది. ఇటలీ దేశంలో శాంతి, అంతర్జాతీయ రంగాల్లో గౌరవ ప్రతిపత్తులు లభించటం మొదలైంది.

కానీ ఫాసిజం కొన్ని విజయాలను సాధించినా ఎక్కువకాలం మనలేదు. రెండో ప్రపంచ యుద్ధంలో ఫాసిజానికి తుది ఘడియ దాపురించాయనవచ్చు. దానికి అనేక కారణాలున్నాయి. వాటిని విమర్శనాత్మకంగా పరిశీలిద్దాం.

**విమర్శలు :**

**9.4.1. సామ్యవాద వ్యతిరేక పెట్టుబడిదారీ ఉద్యమం :**

సామ్యవాద, ఉదారవాద సంస్కరణలను నిరోధించుటకుద్దేశించిన ప్రధానమైన పెట్టుబడి దారీ ఉద్యమమే' ఫాసిజం అని విమర్శకుల అభిప్రాయం. ఫాసిజం ప్రైవేట్‌అస్తి వ్యవస్థను సమర్థిస్తూ, సామ్యవాద సిద్ధాంతాన్ని నిరసిస్తుంది. అందుచేతనే

భూస్వామ్య వర్గాలవారు ఫాసిజానికి తమ మద్దతును తెలిపారు. పారిశ్రామిక స్వయం ప్రతిపత్తి, పెట్టుబడిదారీ వ్యతిరేకత స్థానిక, వృత్తిస్వామ్య వ్యతిరేకత ఫాసిజంలో లేదని పేర్కొన్నారు.

**9.4.2. యుద్ధం, హింసావాదుల ఔన్నత్యాన్ని కొనియాడుతుంది :**

ఫాసిజం మితిమీరిన జాతీయవాదం, సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదంపై ఆధారపడుతుంది. ఫాసిస్టులు ప్రతిపాదించిన వెర్రితలలు వేస్తున్న జాతీయ భావాన్ని, సామ్రాజ్యవాద సహోదరునిగా భావించవచ్చని విమర్శకుల భావన ఇటలీ ఇతియోపియాపైన దండయాత్ర చేయడం ద్వారా నానాజాతి సమితి సూత్రాలను హాస్యాస్పదమైనవిగా మార్చిన అపకీర్తి ఫాసిజానికే దక్కుతుంది. ఇటలీ, జర్మనీ, జపాన్ చేయి కలిపి ప్రపంచ మానవాళిని అనూహ్యమైన బాధలకు గురిచేసిందని కూడా విమర్శించటం జరిగింది. ఫాసిజం ఎల్లప్పుడు యుద్ధం, హింసావాదాన్ని ప్రస్తుతిస్తుందని భావన, హింసావాదం ఆధారంగా వ్యవస్థీకరించిన సమాజం ఎక్కువ కాలం మనజాలదని విమర్శించటం జరిగింది.

**9.4.3. ఫాసిస్ట్ సిద్ధాంతాల్లో ఒక సమగ్రమైన తత్వం లేదు :**

ఫాసిస్ట్ సిద్ధాంతానికే ఒక సమగ్రమైన తత్వం లేదని, ఇది ఒక ఆత్మ లేని దేహం వంటిదని భావించటం జరిగింది.. విజ్ఞానం, సాహిత్య ప్రగతిని కుంటుపరచిందని కూడా విమర్శించటం జరిగింధి. ఎన్నో అసంగతాలకు నిలయమైన సిద్ధాంతం కాల పరీక్షను తట్టుకోలేక పోయిందని విమర్శించటం జరిగింది. ప్రతిదానిపట్ల వ్యతిరేకత ప్రదర్శించటమే ఫాసిజం ప్రత్యేక లక్ష్యమైనందున ఇది ఎక్కువ ప్రజాదరణ పొందలేకపోయిందని భావించటం. జరిగింది. ప్రజాస్వామ్య, ఉదారవాద, సామ్యవాదాలను వ్యతిరేకిస్తుంది. వీటిలో మేధావి, కార్మిక స్వేచ్ఛ, అంతర్జాతీయ వాదం పట్ల కూడా వ్యతిరేకత ప్రదర్శిస్తుంది.

**9.4.4. ఫాసిజం ప్రజాస్వామ్యాన్ని తత్సంబంధమైన అంశాలను అసహ్యించుకోడం :**

ఫాసిజం ప్రజాస్వామ్యాన్ని తత్సంబంధమైన అంశాలనన్నింటినీ అసహ్యించుకొంటుంది. దయ, దాక్షిణ్య, కరుణ, అవగాహనలతో ప్రమేయం లేని నిర్దాక్షిణ్యమైన అణచివేత విధానాన్ని అవలంబిస్తుందని విమర్శకుల భావన. ఫాసిజం అత్యంత దారుణమైన నియంతృత్వ విధానానికి ఆలవాలమైంది. నాగరక పౌరులకు నియంతృత్వ పాలన అనేది సరైంది కాదని వేరుగా చెప్పనవసరం లేదు. కాకపోతే పతనావస్థలో ఉన్న సమాజాల విషయంలో దీన్ని తాత్కాలిక ప్రాతిపదికపై కొంతవరకు సమర్థించవచ్చు.

శిక్షాధికార ప్రాతిపదికపై ఏర్పడ్డ కేంద్రీకృత పాలన వ్యవస్థలో మానవ సంస్కృతి నాగరకతలు అభివృద్ధి చెందే అవకాశం ఉండదు. ఫాసిజం వ్యక్తిగతమైన క్రమశిక్షణను పూర్తిగా -విస్మరించి, హింసాత్మక పద్ధతులపై ఎక్కువ ఆధారపడటం సబబైన విధానం కాదని విమర్శించటం జరిగింది. దీర్ఘకాలంలో ఫాసిస్టులు అనుసరించే అణచివేత విధానం అనుకున్న ఫలితాలు ఇవ్వకపోవచ్చని కూడా విమర్శించటం జరిగింది. ఇటలీలో ఫాసిజంను విమర్శించిన అనేకమంది ఫాసిస్టేతరులను నిర్దాక్షిణ్యంగా అణచివేశారు. ఇటాలియన్ పార్లమెంట్ మార్టియోట్ట్ అనుమానాస్పదమైన దారుణ హత్యను ఈ సందర్భంలో ఉటంకించవచ్చు.

**9.4.5. వ్యక్తి స్వేచ్ఛను త్యాగం చేయాల్సి వస్తుంది :**

ఫాసిజం వ్యక్తిని రాజ్యోపకరణ సాధనంగా మార్చివేస్తుంది. వ్యక్తి స్వేచ్ఛలన్నింటినీ రాజ్య బలిపీఠం పైన త్యాగం చేయాలి. వ్యక్తి జీవిత సమస్త విషయాలు రాజ్య నియంత్రణ, ఆధిపత్యంలోకి తీసుకురావటం - జరుగుతుంది. ఫాసిస్ట్ రాజ్యంలో వ్యక్తి స్వేచ్ఛ ఎటువంటి హక్కులు కల్పించకపోవడం కూడా తీవ్ర విమర్శకు గురైంది.

**9.4.6. ఫాసిజం నియంతృత్వ వ్యవస్థను నెలకొల్పుతుంది :**

ఫాసిజం నియంతృత్వ వ్యవస్థను నెలకొల్పుతుంది. కానీ నియంతృత్వ వ్యవస్థ తన పతనానికి అవసరమైన బీజాలను

తానే నాటుకుంటుందని పేర్కోటం జరిగింది. కాలం కొనసాగలేదు. ఇది ఎంతో నియంతృత్వం తమ స్వభావాన్ని బట్టి తన వినాశనాన్ని తానే కొని తెచ్చుకుంటుంది. ఏది ఏమైనప్పటికీ ఇది ఒక జీవిత కాలం కంటే ఎక్కువ కొనసాగలేదని విమర్శకుల భావన. దీనికి కారణం నియంత తనను తానే తెలివైన వాడిననుకొని, విమర్శను సహించే స్థితిలో ఉండడు. రాజ్య భవిష్యత్తును గురించిన తన ఆలోచనయే సరైంది అని అనుకుంటాడే తప్ప ఇతరుల సలహాలను స్వీకరించడు. అధికారం అంతా తన గుప్పిట్లో ఉంచుకుంటాడే తప్ప అధికార వికేంద్రీకరణకు అనుమతించడు. అధికారాలన్నీ తమ వద్దే ఉంటాయి. సత్యం చెప్పడానికి ఎవరూ సాహసించరు. వందిమాగదులు చుట్టూత చేరతారు. పనిభారం అధికమై సరైన నిర్ణయాలను తీసుకోటంలో వైఫల్యతను పొందుతాడు. అందువల్ల నియంతృత్వాలు అంతమొందుతాయనే సత్యాన్ని ఇటలీ, జర్మనీ సంఘటనలు నిరూపిస్తున్నాయి.

**9.4.7. మేధావి వ్యతిరేకతను ప్రదర్శిస్తుంది :**

ఫాసిస్టులు మేధావి వ్యతిరేకత దృక్పథాన్ని అవలంబిస్తారు. వీరి అభిప్రాయం ప్రకారం మేధావులు తమ సమన్వయాలను తాము అర్థం చేసుకోకుండా, చదువుకున్నవారు, అనవసరంగా మాట్లాడుతూ విజ్ఞానంతో ఆడుకుంటారని ఫాసిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఈ విధంగా ఫాసిజం మానవ అవగాహన, హేతువులకు వ్యతిరేకమైందని విమర్శకుల భావన. ఇది ప్రచారానికి ప్రాముఖ్యమిచ్చి ప్రజల మనస్సులను మార్చివేయటానికి ప్రయత్నిస్తుందని కూడా విమర్శించటం జరిగింది.

## 9.5 ముగింపు

ఇటలీలో ఫాసిజం విజయం సాధించటంలో ఫాసిజం ప్రపంచంలో ప్రబలశక్తిగా తయారై ప్రపంచలోకి అనేక దేశాల్లో ఇది ఆవిర్భవించింది. రెండో ప్రపంచయుద్ధంలో ఇటలీ ఓటమితో ఇటలీలో ఇది అస్తమించినప్పటికీ ఇంకా ఇది ఒక ఉత్తేజకరమైన ఉద్యమంగా ఇంకా మిగిలి ఉంది. దీనికి కారణం కమ్యూనిజాన్ని ఎదుర్కోడానికి ఫాసిజమ్ సరైన సాధనమని భావించటమే కారణమని కొందరు భావిస్తున్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వ లోపాలను సత్వరంగా తొలగించక పోతే తిరిగి ఫాసిజం ఏదో ఒక రూపంలో చోటుచేసుకునే అవకాశం ఉందని భావించేవారున్నారు. అందువల్ల ప్రజాస్వామ్య శక్తులను బలపరిచి, ప్రజాస్వామ్య ప్రక్రియను పటిష్టపరిచేందుకు తగిన విరుగుడు అని విశదీకరించటం జరుగుతున్నది.

## 9.6 వ్యాసరూప ప్రశ్నలు :

1. ఫాసిజం సిద్ధాంతాన్ని విమర్శనాత్మకంగా వివరించండి?

**సంగ్రహరూప ప్రశ్నలు :**

1. ఫాసిజం పరిణామక్రమాన్ని తెల్పండి?
2. పాసిజం సిద్ధాంత ప్రాధాన్యతను వివరించండి?

## 9.7 చదువదగిన పుస్తకాలు :


Strong : Modern Political Constitutions

K.C. Wheare : Modern Constitutions.



రచయిత

**డా. కె.వి.ఆర్. శ్రీనివాస్**

# పాఠం 10

# మార్క్సిజం

## 12.1 లక్ష్యం

ఈ పాఠం ముఖ్యంగా సిద్ధాంతంలోను, ఆచరణలోను, మార్క్స్ ప్రతిపాదించిన కమ్యూనిజం ప్రదర్శిస్తూ వచ్చిన విభిన్న దృక్పథాలను గురించి చర్చించటానికే ఉద్దేశించబడింది. ఐతే అటువంటి విభిన్న దృక్పథాల ఆవిర్భావానికి కారణమైన కమ్యూనిస్ట్ సిద్ధాంతంలోని అస్పష్టతలను గురించికూడా తెలుసుకోవాలి.

12.2 పరిచయం

12.3 మార్క్స్ కమ్యూనిజంలో అస్పష్టతలు

12.4 లెనినిజం

12.5 లెనిన్‌కు పూర్వం రష్యాలో విప్లవ కార్యకలాపాల అభివృద్ధి

12.6 లెనినిజం అంటే ఏమిటి?

12.7 లెనిన్ సామ్రాజ్యవాద సిద్ధాంతం

12.8 లెనిన్ పార్టీ సీద్దాంతం

12.9 లెనిన్ విప్లవ పంథా

12.10 లెనిన్ రాజ్య సీద్దాంతం

12.11 ట్రాట్స్కీ

12.12 రష్యాలో సామాజిక ఆర్థిక పరిస్థితులు - ట్రాట్స్కీ భావాలు

12.13 ట్రాట్స్కీ శాశ్వత విప్లవ సిద్ధాంతం

12.14 స్టాలినిజం

12.15 ఒక్క దేశంలో సోషలిజం

12.16 చదువదగిన పుస్తకాలు

12.17 నమూనా పరీక్షా ప్రశ్నలు

## 12.2 పరిచయం

కమ్యూనిజం సిద్ధాంతంగా భావించబడే మార్క్సిజాన్ని మార్క్స్, ఎంగిల్స్ ప్రతిపాదించారని మనందరికీ తెలుసు. గతంలో తాత్వికులందరూ కేవలం ప్రపంచాన్ని విశ్లేషించారేకాని దాన్ని మార్చడం ఎలాగో చెప్పలేదని, తమ

తాత్విక చింతనాలక్ష్యం ప్రపంచాన్ని మార్చటమేనని పేర్కొని, కమ్యూనిజాన్ని సామాజిక విప్లవ సాధనకు దోహదపడే సిద్ధాంతంగా రూపొందించి ముందు తరాలకు అందించారు మార్క్స్, ఎంగిల్స్.

తమ అధ్యయనానికంతటికీ మార్గదర్శక సూత్రంగా (Guiding Thread) మార్క్స్, ఎంగిల్స్ ప్రతిపాదించిన గతితా ర్కిక చారిత్రక భౌతిక వాదతాత్విక దృక్పథం ప్రకారం భౌతిక సామాజిక ఉత్పత్తి సంబంధాలే నిర్దిష్టమైన పునాదిగా ఏర్పడిన సామాజిక జీవనంలో సాంస్కృతిక, రాజకీయ, శాసన పరమైన ఉపరితలం ఏర్పడుతుంది. దీనిని అనుసరించే నిర్దిష్టమైన వివిధ సామాజిక చైతన్య రూపాలు ఏర్పడతాయి. ఆ విధంగా మానవుల భౌతిక సామాజిక ఉత్పత్తి, తమ సామాజిక, రాజకీయ, మేధోజీవన లక్ష్యాన్ని నిర్ధారిస్తుంది. కాని భౌతిక సామాజిక ఉత్పత్తి శక్తులే పరిణామం చెందుతూ ఒక నిర్దిష్ట దశలో ఉత్పత్తి సంబంధాలను అధిగమిస్తాయి. దీనితో పాత సమాజంలో ఉత్పత్తి సంబంధాలు, పెరుగుతున్న ఉత్పత్తి శక్తుల అభివృద్ధికి అవరోధంగా తయారవుతాయి. ఇదే సామాజిక విప్లవం. ఆవిష్కరించబడే దశ. సామాజికాభివృద్ధి ఈ దశకు చేరాలంటే ఉత్పత్తి శక్తులు ఏమేరకు అభివృద్ధి చెందటానికి వీలుంటుందో ఆ మేరకు పాత సమాజంలోనే అభివృద్ధి చెంది తీరాలి. ఈ దశలో సంభవించే సామాజిక విప్లవమే పాత సమాజాన్ని రూపుమాపి ఒక నూతన వ్యవస్థలు ఇలా ఆవిష్కరించబడ్డవే. వర్గ సమాజ చరిత్రలో పెట్టుబడిదారీ సామాజిక వ్యవస్థ చివరిది. దీని పతనంతో వర్గ సమాజ చరిత్ర అంతమై శ్రామిక వర్గం ఆధ్వర్యంలో సామాజిక విప్లవం వరసగా కార్మికవర్గ నియంతృత్వం, సోషలిజం సమాజం అనే దశలను అధిగమించి వర్గరహితమైన కమ్యూనిజం సమాజంగా ఏర్పడుతుంది. మార్క్స్, ఎంగిల్స్ ప్రతిపాదించిన సిద్ధాంతాలలో అంత్ణ సూత్రంగా కనిపించే తాత్విక దృక్పథం ఇదే. కానీ సామాజికాభివృద్ధి క్రమాన్ని అధ్యయనం చేయటానికి, ముఖ్యంగా దాన్ని మార్చటానికి మార్క్సిజాన్ని సూక్ష్మదర్శినిగాను, దూరదర్శినిగాను చేసుకున్న చాలామంది కమ్యూనిష్టులు దాన్ని (మార్క్సిజాన్ని) అర్ధంచేసుకోవటంలోను, ఆచరించటంలోను విభిన్న ధోరణులు ప్రదర్శిస్తూ వచ్చారు. (కాలం గడచినకొద్దీ మార్క్ ప్రతిపాదించిన కమ్యూనిజంలో ఎన్నో సైద్ధాంతిక అస్పష్టతలు వెలికివస్తూ ఉండటమే దీనికి కారణమని –డేవిడ్ మెక్‌లెలాన్ తన గ్రంధం–మార్క్సిజం ఆఫ్టర్ మార్క్స లో పేర్కొన్నారు.)

## 12.3 మార్క్స కమ్యూనిజంలోని అస్పష్టతలు

మార్క్సిజంలో అస్పష్టతకు ఒక కారణం తాను చనిపోయేంతవరకు మార్స్ తన రాతలన్నింటినీ సరిగా ప్రచురించకుండా రాతప్రతుల రూపంలోనే చిందరవందరగా వదిలిపోవడమే. తన సిద్ధాంతాలన్నింటికి తుదిరూపం ఇవ్వకపోవటమనేదటుంచి తానప్పటికే ప్రచురించిన సిద్ధాంతాలకన్నా తానేర్పరచుకొన్న భావాలన్నింటినీ పున్ణపరిశీలించే అవసరం ఉందేమో అన్నంతగా ఆయన వదిలివెళ్ళిన చిత్తుప్రతులలో దర్శనమిస్తాయి. ఆయన చనిపోయేనాటికి మార్క్సిజం అంటే మానిఫెస్టోలోనూ అతి సంక్లిష్టమైన్ల కాపిటల్ల్ గ్రంధంలోను ఆయన వెలిబుచ్చిన భావాల సమాహారమే. 1930లో ప్రచురణ పొందిన ఆయన యువ కుదుగా వ్రాసిన రాతలు, 1941లో ప్రచురింపబడిన గ్రంద్రస్ కమ్యూనిష్టుల ఆచరణ – ఆలోచన సరళిపై అమిత ప్రభావాన్నిచూపెట్టాయి. నిజానికి మార్క్స తత్వచింతనాభివృద్ధికి (కనీసం పశ్చిమ దేశాల కమ్యూనిజం వరకైనా) మార్క్స చనిపోయేంతవరకూ అప్రకటితంగా, అనామకంగా పడిఫుండి అటుతరువాత కనుగొనబడి ప్రచురించబడిన మార్క్స చిత్తు ప్రతులే ఎక్కువ దోహదం చేశాయంటే అతిశయోక్తికాదు. ఈ రాతల్లో నిర్దిష్టత, స్పష్టత లోపించటం సహజమే.

కమ్యూనిజం సిద్ధాంతంలో మనకు ఒకరకమైన ఊగిసలాట కనిపిస్తుంది. దీనికి కారణం అతి సంక్లిష్టమైనదిగా కనిపించే మార్క్స్ ఆలోచనాధోరణి నిర్దిష్టమైన, స్పష్టమైన, సులభమైన సూత్రీకరణలకు సాధారణంగా లొంగకపోవటమే. యువకుడుగా ఉండగా మార్క్స్ తన గురువు హెగెల్‌లో ఈ ఊగిసలాటను గమనించారు. అదే ఊగిసలాట శిష్యుడికి అబ్బటం ఆశ్చర్యకరమైన విషయమేమీ కాదు. ఇద్దరూ గతితార్కికులే. అందులో మార్క్సిస్టు గతితర్కం అవధులు లేనిది కావటంవల్ల ఇంకా క్లిష్టంగా దర్శనమిస్తుంది. దీనికి కారణం ఆత్మాశ్రయమైన సిద్ధాంతాన్ని వస్త్వాశ్రయమైన ఆచరణను మార్క్సిజంాగతితా ర్కిక ఏకతా గా విశ్వసించటమే. మార్క్స్ కూడా తాను బ్రతికినంతకాలం రాజకీయార్థిక విషయాలకు సంబంధించి తన భావాలను పరిస్థితుల కనుగుణంగా మార్చుకుంటూనే అభివృద్ధి పర్చుకున్నారు.

కమ్యూనిజంలో మరొక సమస్య ఆచరణకు సంబంధించినది. మార్క్స్ తన అనుయాయుల్ని ప్రపంచాన్ని విశ్లేషిస్తూ కూర్చోమనలేదు. దాన్ని మార్చమని పిలుపిచ్చాడు. ప్రపంచాన్ని మార్చే క్రమంలో మార్క్సిస్టు ఏమేరకు కృతకృత్యులయ్యారో ఆ మేరకు కమ్యూనిజం ప్రజాఉద్యమ సిద్ధాంతంగా (Doctrine of Mass Movement) రూపొందించింది. ఈ విషయంలో కమ్యూనిజానికి మిగతా ప్రజా ఉద్యమాలకు గల తేడా, దానిలోగల, దోపిడీని విప్లవాత్మకంగా ప్రతిఘటించగల శక్తి, అలాంటి శక్తిలో విశ్వాసాన్ని పెంపొందించగల చారిత్రక, శాస్త్రీయ దృక్పథంలోను గమనించవచ్చు. ప్రపంచాన్ని మార్చటమే తక్షణ కర్తవ్యమైనప్పుడు దాని నిర్వహణకు అవసరమైన సూత్రీకరణలు, సాధారణీకరణలు తక్షణ కర్తవ్యానికి అనుగుణంగా కాలయాపన లేకుండా నిర్ధారించుకోవలసిన అవసరం ఏర్పడుతుంది. పైగా అంతిమ విజయం పీడితులదేనని కమ్యూనిజం పేర్కొంది. ప్రపంచంలో కోట్లాది ప్రజానీకం కమ్యూనిజం విశ్వాసంగా జీవిస్తున్నారు. తమ విముక్తి పోరాటాలలో మార్క్స్ ప్రతిపాదించిన అసలు సిద్ధాంతానికి దూరమౌతూ కమ్యూనిజాన్ని మూఢంగా విశ్వసిస్తున్నవారు లేకపోలేదు.

కమ్యూనిజంలో ద్యోతకమయ్యే విభిన్న ధోరణులకు గల మరొక కారణం మారుతున్న ప్రపంచమే. మార్క్స్ కాలంనాటికి ఇప్పటికీ ప్రపంచం ఎంతో మారింది. మార్క్స్ దృష్టికేరాని ప్రపంచంలోని ఎన్నో ప్రాంతాలు ఎన్నో మార్పులకి లోనయ్యాయి. జర్మనీలో సోషలిస్టు విధానాలను ఆయన గమనించటమేకాదు, రష్యాలో విప్లవం సంభవించవచ్చునని కూడ తలచింది నిజమే. కాని ఆయన పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఇంగ్లాండ్‌లోను, ఉత్తర అమెరికాలోను విప్లవ కార్య రంగం ఏర్పడిందని సిద్ధాంతీకరించారు. అయినప్పటికీ ఏ రకమైన పారిశ్రామిక అభివృద్ధిని సాధించని మూడవ ప్రపంచ దేశాల ప్రజానీకం ఆయన సిద్ధాంతాలను ఆచరించడంలో చూపుతున్న ఉత్సాహం మనల్ని తికమక పెడుతుంది. కమ్యూనిస్టు విప్లవం రావాలంటే ఆర్థిక జీవనం అభివృద్ధిచెంది తద్వారా విప్లవానంతర కాలంలో కనీసం ఒక మేరకు రాజకీయ స్వేచ్ఛ లభించే అవకాశం ఉండాలని మార్క్స్ సిద్ధాంతం. కానీ మూడవ ప్రపంచ దేశాలలో రాజకీయ స్వేచ్ఛ కొరకు అవసరమైన ఆర్థికాభివృద్ధి సాధనకు మార్క్స్ సిద్ధాంతాన్ని జాతీయ వాదంతో జతచేసి ప్రజా బాహుళ్యాన్ని ఉత్తేజ పరచగల ఒక కొత్త భావనగా రూపొందించటం జరుగుతున్నట్టు మనం గమనించవచ్చు.

మార్క్సిస్ట్ సిద్ధాంత వారసత్వాన్ని కొనసాగిస్తున్నామని భావించేవారి ఉద్దేశంలో అతి ముఖ్యమైన ఆర్థిక, సామాజిక, రాజకీయ, తాత్వికాంశాలపై మార్క్స్ వెలిబుచ్చిన భావాలలో ఊగిసలాట ధోరణి గోచరిస్తుంది. (ఆయన చర్చించిన విలువల సిద్ధాంతం (Theory of value) ఆర్థిక విశ్లేషణకు దోహదపడుతుందో లేదో కాపిటల్ మూడవ భాగం ప్రచురించే వరకు స్పష్టంగా తెలియదు.) వస్తువు విలువను దాని వెలగా మార్చవచ్చా అన్న ప్రశ్నకు ఆయన

చెప్పిన పరిష్కారం కూడా ఆయన అనుయా యులలో చాలామందికి సంపృప్తి ఇవ్వలేదు. పెట్టుబడిదారీ సమాజం పతనం ఖాయమని సిద్ధాంతీకరించిన మార్క్స్ అది ఎలా సంభవమో స్పష్టంగా పేర్కొనలేదు. లాభాలరేటు పడిపోవటం ద్వారా సంభవిస్తుందా? లేక అధిక ఉత్పత్తి – అల్ప వినిమయ పరిస్థితులవల్ల సంభవిస్తుందా? ఇలాంటి అతిముఖ్యమైన విషయాలను స్పష్టంచేయకుండా చర్చకు అనువుగా సమస్యను తెరచిపెట్టి ఉంచినందువల్ల ఇంకా ఇప్పటికీ దీన్ని గురించి చర్చ కొనసాగుతూనే ఉంది. ఇలాంటి అస్పష్టతలవల్ల పెట్టుబడిదారీవ్యవస్థ పతనాన్ని కోరే మార్క్స్ అనుయాయులు వారివారి వివేచన సామర్థ్యాన్ని బట్టి, పరిస్థితులనుబట్టి సూత్రీకరణలు చేసుకొనే అవకాశం ఏర్పడింది. అదీగాక ఆయన ఆర్థిక విశ్లేషణ చేసిననాటికి పెట్టుబడిదారీ వ్యవస్థలో గుత్తాదిపత్యం రాలేదు. పెట్టుబడి గుత్తపెట్టుబడిగా మారుతుందని చెప్పడం నిజమే, కాని అదెలా చలిస్తుందో తెలిపే సూత్రాలను స్పష్టంచేయలేదు. సామ్రాజ్యవాద దశను ఆయన ఊహించనేలేదు. మార్క్స్ తత్వదర్శనంలో సామ్రాజ్యవాద దశ విశ్లేషణకు అంతగా ప్రాముఖ్యంలేని విష యమే ఐనా, పేట్టుబడిదారీ (Capitalist World Order) ను విశ్లేషించే ఆధునిక మార్క్సిస్టులకు అది మౌలికాంశమే.

సామాజికాంశాల సిద్ధాంతీకరణలో కూడా మార్క్సిజంలో అస్పష్టత గోచరిస్తుంది. కమ్యూనిస్టు మానిఫెస్టోలో సమాజం రెడువర్గాలుగా చీలిపోయి ఉందని చెప్పారాయన. మిగులు విలువ సిద్ధాంతాన్ని చర్చించే సందర్భంలో మధ్యతరగతి గురించి పేర్కొన్నారు. రెండువర్గాలుగా చీలిన సమాజంలో ఈ మూడోవర్గం ఎక్కడణ్ణుంచి వచ్చిందో బెర్నెస్టయిన్ లాంటి మార్క్సిస్టులకి కూడా అంతుచిక్కని విషయంగానే మిగిలింది. వర్గం అనేదాన్ని కూడా మార్క్స్ నిర్దిష్టంగా నిర్వచించలేదు. కాగా రైతాంగాన్ని ఆయన విప్లవశక్తిగా పరిగణించకపోవడం అటుంచి హేళనగా మాట్లాడారు. సామాజిక విప్లవంలో రైతాంగానిది కేవలం సహాయక పాత్రే. కానీ మార్క్సిజం పాక్ దిశగా పయనించి చైనాలో రైతాంగాన్ని విప్లవశక్తిగా మార్చిన విషయం మనం ఎరిగిందే. దీనివల్ల మార్క్సిజం స్పష్టత , నిర్దిష్టత లోపించిన సరళమైన సిద్ధాంతంగా దర్శనమిస్తుంది.

మార్క్స్ ప్రతిపాదించిన అన్ని సిద్ధాంతాలకన్నా అస్పష్టమైంది ఆయన రాజకీయ సిద్ధాంతం తన కాలంలోనే అదిక ప్రాబల్యం పొందిన జాతీయవాదాన్ని గురించి తన సిద్ధాంతీకరణలో శ్రద్ధగా పరిశీలించినట్లు కనిపించదు. సమకాలీన రాజకీయ సంఘటనలకు ఆయన స్పందించిన మాట నిజమే. దీన్ని మనం ఆయన గ్రంథాలు పద్దెనిమిదవ బ్రమైరీ, క్లాస్ వార్ ఇన్ ప్రాన్స్ లలో గమనించవచ్చు. రాజ్యాన్ని గురించి మార్క్స్ ఒక సమగ్రమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించనేలేదు. అలాంటి సిద్ధాంతాన్ని ప్రతిపాదించటం తనొక్కడికే సాధ్యమని ఆయన భావించికూడా ఆపని చేయలేదు. దీని ఫలితంగా ఆయన అనుయాయులు పెట్టుబడిదారీ రాజ్య సిద్ధాంతాన్ని ప్రతిపాదించే క్రమంలో ఆయన్ని అధిగమించిపోయారు. యధార్ధరాజకీయాల దృష్ట్యా పార్టీకి, నాయకత్వానికి, జన బాహుళ్యానికి మధ్య ఉండవలసిన సంబంధాలను ఆయన ఎక్కడా చర్చించలేదు. కమ్యూనిస్టులీగ్ మొదటి ఇంటర్నేషనల్‌లో క్రియాశీలకంగా ఆయన పాల్గన్న అవి కమ్యూనిస్టు పార్టీ అంతటి దృఢమైన, సమగ్రమైన వ్యవస్థలుకావు. ప్రజా ఉద్యమాలను లేవదీసే, జనబాహుళ్యమే పునాదిగాగల పార్టీలు ఆయన చనిపోయాకే ఆవిర్భవించాయి. శ్రామక వర్గ విముక్తిని శ్రామికులే సాధిస్తారని ఆయన సిద్ధాంతీకరించారు. కానీ శ్రామిక వర్గ నాయకత్వం (ఆయనతో సహా) బూర్జువావర్గాలనుండే రావడం మనం గమనించవచ్చు. వీరందరూ తాము మార్క్సిస్టులమేనని భావిస్తారు. రాల్ఫ్‌మిలీ బాండ్ అన్నట్టు మార్క్స్ సిద్ధాంతంలో విశ్వముంటేచాలు వర్గ గుణగణాలతో సంబంధంలేకుండా ఎవరైనా మార్క్సిస్టునని

చెప్పుకోవచ్చు. తమకు అర్ధమైన మేరకు దాన్ని వారు ఆచరిస్తున్నారుకూడా. కమ్యూనిజంలో విభిన్న ధోరణులకు ఇది బలీయమైన కారణం.

కమ్యూనిస్టు సిద్ధాంతంలో ఆఖరి సమస్యగా తత్వ శాస్త్రాన్ని పేర్కొనవచ్చు. తత్వం ఆదర్శభూయిష్టమైనదనీ సామాజిక విప్లవానంతర దశలో దాని అవసరం ఉండదని మార్క్స్ భావించారు. అయినా విప్లవాలు ఇంకా సుదూరంలోనే ఉన్నా కారణ తత్వ శాస్త్రం అవసరం ఎంతగా ఉందో వివిధ కమ్యూనిస్టు సిద్ధాంత కర్తల భావాలను పరిశీలిస్తే తెలుస్తుంది. మార్క్స్, ఎంగెల్స్ భావాలలో కూడా – వారెంత శాస్త్రీయంగా వివరించ ప్రయత్నించినా తాత్విక భావాల వాసన కనిపిస్తూనే ఉంది. మార్క్సిజంలో అంతర్లీనంగా ప్రవహించే హెగెల్ తత్వాన్ని పునరుక్తి చేసేందుకా అన్నట్లు లూకాష్ (Lucacs) మార్క్స్ చిన్నప్పటి తరాల్ని ప్రచురించి ప్రచారంలోకి తెచ్చారు. 1930ల తర్వాత మార్క్స్ చిన్నప్పటి రాతల్లో మానవీయత (Humanism), పరాయీకరణ్ణ (Alienation) అనే భావాలను అవాంఛనీయమైన ప్రశక్తి కలిగించి ్లయువమార్క్స్ ప్రతిపాదించింది సరైందా లేక వృద్ధమార్క్స్ (రాశ్రీస మీుతీఇ) భావాలు సరైనవా? అని మీమాంసకు అవకాశమేర్పడి పశ్చిమ దేశాల కమ్యూనిస్టు భావజాలం (Western Marxism) ల్లో్ఫ్రాంక్‌ఫర్ట్ స్కూల్ ్స్ట్రక్చరలిస్టు మార్క్సిజం అనే రెండు భిన్న భావనా సాంప్రదాయాలు ఆవిర్భవించాయి.

నిర్దిష్టతలోపించి, అస్పష్టమైన, వంశాత్మకమైన భావాలతో మార్క్సిజం ఒక సువిశాలమైన తత్వ శాస్త్రాన్ని ప్రతిపాదించింది. మార్క్స్ మరణానంతరం ఆయన తత్వ శాస్త్రం ఆధారంగా తాము కలలుగనే కమ్యూనిస్టు వ్యవస్థ స్థాపన కోసం ఎందరో మేధావులు, విప్లవకారులు తమతమ దేశ కాలమాన పరిస్థితులకనువైన సూత్రాలను రూపొందించుకొని ఆచరించటం మొదలైంది. దేశ, కాల, మేధోజీవన స్థాయిల్లో బేధాలున్నట్లే ఆయా దేశాలలో ఆవిర్భవించి ఆచరించబడుతున్న కమ్యూనిస్టు సిద్ధాంతాల్లో విభిన్న ధోరణులు గోచరిస్తాయి. ఎన్నో రకాల కమ్యూనిస్టు సిద్ధాంతాలు ఆవిర్భవించిన అవన్నీ కొద్దో గొప్పో మార్క్సిజం మూలా ధారంగా జనించినవే. మార్క్సిజం సాగిన కొత్తదారులెన్నో ఉన్నాయి. అందులో ముఖ్యమైనవిగా భావించే కొన్నింటినే మనం చర్చిస్తాం.

## 12.4 లెనినిజం (1870 –1924)

ప్రపంచ చరిత్రలోనే ప్రప్రథమ సమసమాజ స్థాపకుడుగా, బోల్షివిక్ విప్లవ కారుడుగా, మార్క్సిస్టు మనోపాధ్యాయాల్లో ఒకడుగా కీర్తించబడుతున్న లెనిన్ ఆధునిక ప్రపంచానికి సుపరిచితులే. 1917లో రష్యాలో లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్కులూ సాధించిన విప్లవం ప్రపంచ కార్మిక వర్గానికే మార్గమైంది. జారు చక్రవర్తులపాలనలో నలిగిపోయిన రష్యా, అక్టోబర్ విప్లలంలో సోషలిస్టు సమాజంగా ఏర్పడింది. దీన్ని సాధించింది బోల్షివిక్ పార్టీ దాని నాయకుడు–వ్లాదిమిర్ లెనిన్‌ జారు రష్యాను  సోషలిస్టు రష్యాగా సామాజిక విప్లవం ద్వారా సాధించటానికి వారికి మార్గదర్శకంగా పనిచేసింది మార్క్సిస్టు సిద్ధాంతమే.

## 12.5 లెనిన్‌కు పూర్వం రష్యాలో విప్లవ కార్య కలాపాలు అభివృద్ధి

రష్యాలో సామాజిక విప్లవ సాధనకు లెనిన్‌కంటే ముందే బీజాలేర్పడ్డాయి. 1872లోనే మార్క్స్ కాపిటల్ గ్రంథం రష్యన్ భాషలోకి అనువదించబడింది. ఇది కాపిటల్ అనువాదాలన్నింటిలోనికి మొదటిది. అంతకుముందే 1860లో మార్క్స్  పావర్టీ ఆఫ్ ఫిలాసఫీ న్ని పాపులిస్ట్ రివల్యూషనరీస్లగా ఏర్పడ్డ ఒక విప్లవ సంఘపు సభ్యుడు ట్కాచేవ్

(Tkatchev) రష్యన్ భాషలోకి అనువదించాడు. పాపులిస్టుల మార్క్సిస్టు సిద్ధాంత అధ్యయనం కొన్ని అంశాలకే పరిమితమైనప్పటికీ వారు దాన్ని సీరియస్‌గానే పాటించారు. మార్క్స్, ఎంగెల్స్ రష్యాలో విప్లవ పరిణామాలకు ఆకర్షితులైనవారు కూడా. విప్లవకరమైన కార్మికవర్గంలో లేకపోయినప్పటికీ గ్రామిణ పేద రైతాంగం ప్రముఖ శక్తిగా రష్యాలో విప్లవాన్ని సాధించవచ్చునన్న రష్యన్ పాపులిస్టుల వాదనను అంగీకరించే స్థితికి కూడా మార్క్స్ చేరారు. అయితే విప్లవం జరిగే క్రమంలో తీసుకోవాలని ఆయన ప్రతిపాదించిన జాగ్రత్తలు అన్నీ యిన్నీ కావు. అవి పాపులిస్టుల గుండే ధైర్యాన్నే చెదరగొట్టాయి. అయితే ఇంకా అప్పటికి పాపులిస్టులు క్రియాశీలక సంఘంగా రూపోందనే లేదు. అలాంటి పరిస్థితులు రష్యాలో 1890 తర్వాతనే ఏర్పడ్డాయి. రష్యన్ మార్క్సిస్టులు 1883లో జెనీవాలో గ్రూప్ ఫర్ ది ఎమాన్సి పేషన్ ఆఫ్ లేబర్ అనే ఒక విప్లవ సంఘంగా ఏర్పడ్డారు. ఇందులో సభ్యుల సంఖ్య ముగ్గురే. వాళ్ళు జార్జ్ ప్లెజనోవ్, పావెల్ ఆక్సెల్ రాడ్, వేరాసచేలిచ్. ఇందులో ప్లెజనోవ్, తాను మార్క్సిస్టుననే ప్రకటించుకున్నాడు. ఆయనే 20వ శతాబ్దారంభం వరకు రష్యన్ మార్క్సిస్టు వర్గానికి నాయకుడు, ఎందరో విప్లవకారులకు సిద్ధాంతాలు బోధించిన శిక్షకుడు. చెప్పుకోతగ్గ ఆయన చివరి గ్రంధం ఫండమెంటల్ ప్రాబ్లమ్స్ ఆఫ్ మార్క్సిజం 'Marxism is a Complete Theoretical System' అన్న వాక్యంతో మొదలవుతుంది. ఊహాత్మక సోషలిజం (Utopian Socialism) ఆది భౌతికవాదం, ఫ్రెంచి భౌతికవాదం బెర్న్‌స్టయిన్ భావాలలోని రివిజనిజం మిద ఆయనచేసిన వాఖ్యాలు పశ్చిమ దేశాలలో సంచలనాన్నే రేపాయి. చారిత్రక భౌతికవాదం దృక్పధంతో కళాత్మక విలువల్ని (Aesthetics) ప్లేఖనోవ్ పరిశిలించారు. లాఫర్గ్, మెహరింగ్‌తో కలసి ప్లేఖనోవ్ కళ నిస్సందేహంగా వర్గ విలువలకు ప్రతిబింబమేనని అంతిమ నిర్ణయంలో కళాఖండంలోని వస్తువే ప్రదానం కాని రూపం కాదని సిద్ధాంతీకరించారు. మార్క్సిస్టు సంప్రదాయక దృఢత్వానికి (Marxist orthodoxy) సిద్ధాంతాలు ప్రబ లంగా దోహదం చేశాయి. అవి 19వ శతాబ్దాంతం వరకు విశ్వసించబడుతూనే వచ్చాయి. ప్లేఖనోవ్ చేసిన సూత్రీకరణలు ఎంతచిత్రంగా ఉంటాయె ఆయన సిద్దాంతాల సారాన్ని పరిశిలించిన తెలుస్తుంది. ఆయన ఉద్దేశ్యంలో 1890 నాటికి రష్యా పెట్టు బడిదారీ దేశమే. ఎందుకంటే అర్ధ బానిసలు లేరంటే మార్కెట్టూ, వేతన కూలీలూ మాత్రమే ఉన్నరని అర్థం. మార్క్స్ కాపిటల్ ఏడవ అధ్యాయం అధారంగా రష్యాలో పరిస్థితుల్ని పరిశీలించి ప్లేఖనోవ్ ఉత్పత్తి క్రమంలో పెట్టుబడి రష్యాలో ఎప్పుడో జరబడిందని (1890నాటికే) భావించారు. రష్యాలో ఫ్యాక్టరీ తరహ ఉత్పత్తి వచ్చినట్లేనని, దానితో శ్రామిక వర్గం కూడ ఏర్పడిందని, వారే రాబోయే విప్లవాలకు నాయకత్వం వహించి దాన్ని సాధిస్తారని సిద్ధాంతీకరించారు. 1917 అక్టోబర్ విప్లవం విజయం సాధించేనాటికి రష్యా సామాజికంగా, ఆర్థికంగా ఎంత వెనుకబడివుందో తెలిసిన వారినెవరినైనా ప్లేఖనోవ్ సిద్ధాంతం ఆశ్చర్యంలో ముంచెత్తక మానదు. ముఖ్యంగా ప్రదర్శించిన ధోరణికి ప్లేఖనోవ్ అవగాహన భిన్నమైనది.

1880 నుండి 1898లో ప్లేఖనోవ్, ఆయన అనుయాయుల ఆధ్వర్యంలో రష్యన్ సోషల్ డెమొక్రటిక్ లేబర్ పార్టీ ఆవిర్భవించే వరకు సుమారు 18 సంవత్సరాల కాలం రష్యన్ కమ్యూనిస్ట్ ఉద్యమంలో స్థబ్ధత కనిపిస్తుంది. పార్టీ ఆవిర్భవించిన నాటినుండి దాని సభ్యులు ఆర్థికాంశాలకు ప్రాధాన్యమిచ్చేవారుగాను రాజకీయాంశాలకు ప్రాధాన్యం ఇచ్చేవారుగాను ఆంతరంగికంగా చీలిపోయి ఉన్నప్పటికీ కొంతకాలం వరకు ఐక్యంగానే పనిచేశారు. శ్రామికుల రోజువారీ ఆర్థిక ధ్యేయాలకన్నా విప్లవరాజకీయ ధ్యేయాలకే పార్టీ ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని, మార్క్సిస్ట్ తాత్విక సాంప్రదాయంలో దృఢవిశ్వాసంగల సిద్ధాంత కర్తల (Orthodox Marxists) చెప్పుచేతల్లో మాత్రమే పార్టీ నడవాలని ప్లేఖనోవ్ వాదించారు. దీని ప్రభావం ఆయన తర్వాతి కాలంలో రష్యన్ విప్లవోద్యమాలకు నాయకత్వం వహించిన

వారిపై ప్రత్యేకంగా లెనిన్‌పై అపారంగా తాను జీవించినంతకాలం పార్టీ నాయకత్వం సాంప్రదాయక మార్క్సిస్ట్ సిద్ధాంత కర్తల చేతుల్లోనే ఉండాలని లెనిన్ విశ్వసించటమే కాదు ఆచరించటానికి సర్వదా ప్రయత్నించారు కూడా.

లెనిన్ 1900వ సంవత్సరంలో సైబీరియా ప్రవాసం నుండి తిరిగి వచ్చిన తరువాత సాంప్రదాయక కమ్యూనిస్టు సిద్ధాంతాల ఆధారంగా పార్టీని దృఢమైన వ్యవస్థగా రూపొందించే కార్యక్రమాన్ని చేపట్టిన ప్లెఖనోవ్‌కు తన మద్దతును ప్రకటించారు. దీనికి ప్రజలు మద్దతు సంపాదించటం కోసం ఇస్క్రా పత్రికను లెనిన్ స్థాపించారు. రష్యాలో పెట్టుబడిదారీ వ్యవస్థ ఏర్పడే ఉందా లేదా? ఒకవేళ ఉంటే విప్లవంలో రైతాంగం పాత్ర ఎలాంటిది? అనే విషయాలపై రష్యన్ సోషల్ డెమోక్రటిక్ లేబర్ పార్టీలో అభిప్రాయబేధాలు పొడసూపాయి. చివరకు ఈ బేధాలే పార్టీ బోల్షివిక్కులు, మెన్షివిక్కులుగా చీలిపోవటానికి అంకురార్పణ చేశాయి. ఈ బేధాల గురించి లెనిన్ వాటీజ్ టు బి డన్ అనే వ్యాసంలో చర్చించారు. పార్టీ చీలికపై వ్యక్తిగత వైషమ్యాల ప్రభావం అంతో ఇంతో లేకపోలేదు. 1905/6 సంవత్సరాల మధ్య మెన్షివిక్కులు, బోల్షివిక్కులు విప్లవంలో రైతాంగం పాత్ర గురించి భిన్నాభిప్రాయాలకు తావివ్వటంతో పార్టీ చీలిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. మెన్షివిక్కులు రైతాంగ పాత్రపై అపనమ్మ కాన్ని ప్రదర్శించారు. పార్టీ కార్యకలాపాలు బహిరంగంగానే (Legal)) బోల్షివిక్కుల్లో ప్రముఖుడు మార్టోవ్ (Karl Koutsky) లెనిన్ బోల్షివిక్ పార్టీనాయకత్వంలోనే, రష్యా మొదటి ప్రపంచ యుద్ధంలో కూరుకుపోయివున్న సమయంలో నవంబర్ 1917 విప్లవాన్ని విజయవంతంగా నడిపి ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్ట్ వ్యవస్థకు అంకురార్పణ చేశారు. ఈ విప్లవ విజయానికి మార్క్సిస్ట్ సిద్ధాంతం, ఆచరణకి దోహదపడ్డాయి. మార్క్సిస్ట్ తత్వ శాస్త్రాన్ని సైద్ధాంతికంగాను, ఆచరణలోను లెనిన్ ఎన్నో కొత్త పుంతలు తొక్కించారు. స్థూలంగా లెనినిజం అంటే ఆచరణలో మార్క్సిజమే.

## 12.6 లెనినిజం అంటే ఏమిటి?

స్టాలిన్ 1924లో ప్రచురించిన ప్రాబ్లమ్స్ ఆఫ్ లెనినిజం అనే గ్రంథంలో లెనినిజం అంటే సామ్రాజ్యవాద దశలోని శ్రామిక వర్గ విప్లవాన్ని గురించి, మార్క్సిజమేనని సాధికారికంగా నిర్వచించారు. సామాజిక విప్లవం సాధించటానికి రష్యా పరిస్థితులకు అన్వయించిన మార్క్సిజమే లెనినిజం అని కూడ అనే గ్రంథంలో స్టాలిన్ పేర్కొన్నారు. కానీ దానిని ఆయన అంగీకరించ లేదు.

20వ శతాబ్దం ఆరంభంలో రష్యా పరిస్థితి ఆర్ధికంగా వెనుకబడ్డ ఎన్నో వలస దేశాల పరిస్థితులకన్నా భిన్నమైనదేమీకాదు. కాబట్టి లెనిన్ మార్క్సిజాన్ని రష్యా కన్వయించటంతో సరిపుచ్చక సామ్రాజ్యవాద దశను అర్థంచేసుకునేంత విశాలంగా దాన్ని సైద్ధాంతికంగా విస్తరింపజేశారు. ఆయన సిద్ధాంతము ఆచరణ సామ్రాజ్యవాద దశలో ఆర్థికంగాను పారిశ్రామికంగాను వెనుకబడ్డ వలసదేశాలపై ఎంతో ప్రభావాన్ని చూపెట్టాయి.

అందుకే ...

Leninism is an adoption of Marxism to non industrialised economies and to Societies with a predominantly peasant populations.

అనవచ్చు. లెనినిజానికి ఎంతోప్రాముఖ్యం కలగటానికి కారణం ప్రపంచంలో అలాంటి సమాజాలెన్నో ఉండటమే.

తాను అత్యంత విశ్వాస పాత్రుడైన మార్క్సిస్ట్‌నని చెప్పుకున్నాడు లెనిన్. సాంప్రదాయక మార్క్సిస్ట్ సిద్ధాంతాలను సామ్రాజ్యవాద దశలోని సామాజిక పరిస్థితులకు అన్వయించ వీలైయేంత ఆధునికంగా ప్రతిపాదించి, రష్యాకన్వయించి విజయాన్ని సాధించాడు లెనిన్. ఈ క్రమంలో ఆయన మార్క్సిజంలో ఎన్నో మార్పులు, చేర్పులు చేస్తూ ఆచరణ యోగ్యమైన నూతన సిద్ధాంతాలను ప్రతిపాదించారు. మార్క్స్ తన సిద్ధాంతాలు ప్రతిపాదించే కాలంనాటికి పెట్టుబడికి గుత్తలక్షణాలు ఏర్పడి సామ్రాజ్య వాదానికి దారితీయటం ఇంకా సంభవించలేదు. మారిన నూతన పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించే క్రమంలో లెనిన్ మార్క్సిజాన్ని పునర్వ్యక్తీకరించిన వలసే వచ్చింది. దీని ఫలితమే మార్క్సిజం లెనినిజంగా భావించబడుతున్న ఎన్నో సిద్ధాంతాల సంచయం. ఈ నవీన సిద్ధాంతాల ప్రాతిపదనతో మార్క్సిస్ట్ తత్వ శాస్త్రాన్ని సుసంపన్నం చేశాడు లెనిన్. ఇందులో ముఖ్యమైనవి సామ్రాజ్యవాద సిద్ధాంతం, పార్టీ సిద్ధాంతం, విప్లవ పంథా, బూర్జువా శ్రామిక వర్గ విప్లవాలపై ఆయన భావాలు, రాజ్య సిద్ధాంతం, గతితార్కిక భౌతికవాదం మొదలైనవి.

## 12.7 లెనిన్ సామ్రాజ్యవాద సిద్ధాంతం

పెట్టుబడిదారీ వ్యవస్థ మారే స్వభావంలోనే సామ్రాజ్యవాదం ముడిపడి ఉందని లెనిన్ గమనించారు. పెట్టుబడి పె రుగుతూ విస్తరిస్తూపోయే క్రమంలో అది ఇక పెరగటానికి విస్తరించటానికి అవకాశంలేని దశకు చేరుతుంది. ఇదే పెట్టుబడి దారీ వ్యవస్థ సామ్రాజ్యవాద దశ, దాని అత్యున్నత దశ, ఆఖరిదశ కూడా. ఈ దశలో పెట్టుబడి అంతుకు ముందున్న స్వేచ్ఛా విఫణిలోని పోటీని ధ్వంసంచేసి గుత్త పెట్టుబడిగా ఆవిర్భవిస్తుంది. 20వ దశాబ్దారంభానికి పారిశ్రామిక పెట్టుబడి కార్టెల్స్ ద్వారా గుత్త పెట్టుబడికి మారటం పూర్తయింది. అదే కాలంలో పారిశ్రామికోత్పత్తికి సహాయం చేసేందుకు ఏర్పడ్డ బ్యాంకుల్లోని ఫైనాన్స్ పెట్టుబడి కూడ గుత్త పెట్టుబడిగా మారింది. ఒకానొక దశలో పారిశ్రామిక పెట్టుబడి, ఫైనాన్స్ పెట్టుబడి కలగలసిపోయి ఫైనాన్షియల్ ప్రభువర్గం (Financial Oligarehy) ఏర్పడింది. అట్లా ఏర్పడ్డ గుత్తపెట్టుబడికి లాభాలు సంపాదించాలనే వాంఛ విపరీతమైనది, అత్యంత బలీయమైనదీను. దీని పరిణామాలు మూడు:

1. పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన దేశాలు పారిశ్రామికంగా వెనుకబడిన దేశాలు ఇంతకుముందు వలే తయారైన సరుకులను ఎగుమతిచేయటం పోయి సరాసరి పెట్టుబడి ఎగుమతి అవుతుంది. దీని ఫలితంగా 2. ఆర్థికంగా వెనుకబడ్డ దేశాల్లోని అశేష ప్రజానీకపు శ్రమ, వనరులు దోపిడీకి గురౌతాయి. ఇందుకోసం 3. శ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు ప్రపంచాన్ని తమ మధ్య పంచుకోటానికి ప్రయత్నిస్తాయి. లెనినుద్దేశంలో ప్రపంచ పంపకం 20వ శతాబ్దారంభానికే పూర్తయింది.

పెట్టుబడిదారీ విధానం స్వేచ్ఛా విఫణి దశ. పోటీ దశలను అధిగమించి ఆర్థిక గుత్త పెట్టుబడిగా అభివృద్ధి చెందటం అనేది పెట్టుబడిదారీ విధానపు రుజువర్తనాభివృద్ధిదే. అందుకే సామ్రాజ్యవాదం గుత్తపెట్టుబడి కన్నబిడ్డే. యుద్ధం సామ్రాజ్యవాదంలోని అనివార్య గుణమే. సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రపంచమంతా విస్తరించి, ఇక విస్తరించటానికి వీలులేని అత్యున్నత దశకు చేరుతుంది. సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ తన క్రియాశీలతను కోల్పోయి మొద్దుబారి (Moribund) పోతుంది. వైరుధ్యాల పుట్టగా ఆవిర్భవించిన పెట్టుబడిదారీ వ్యవస్థ తాను పెరుగుతూ తనలోని వైరుధ్యాలను కూడా సమాంతరంగా పెంచుకుంటూనే వస్తుంది. అత్యున్నత దశకు చేరిన పెట్టుబడిదారీ విధానంలో (సామ్రాజ్యవాద దశలో) దానిలోని వైరుధ్యాలు కూడా అత్యున్నతంగా

అభివృద్ధిచెంది చివరకు తమ పుట్టుకనిచ్చిన పెట్టుబడిదారీ వ్యవస్థనే అంతమొందిస్తాయి. ఈ దశలో పెట్టుబడికి, శ్రమకు గల వైరుధ్యం శ్రామికుల్ని ఏకంచేసి పెట్టుబడిదారీ వ్యవస్థ తన ఉనికికే ప్రమాదాన్ని సృష్టించుకుంటుంది. ఈ దశలోని మరొక వైరుధ్యం మార్కెట్లకోసం ముడిసరుకుల కోసం పెట్టుబడిదారీ దేశాల మధ్యనే గల వైరుధ్యం, ఇంకొక వైరుధ్యం వలస దేశాల ప్రజలకు, వలస పాలకులకు మధ్యగల వైరుధ్యం. యుద్ధాలు, వలసల్లో చెలరేగు తున్న జాతీయోద్యమ పోరాటాలతో సామ్రాజ్యవాద దశలో ప్రపంచం అట్టుడిగి పోతున్నట్టు కనిపిస్తుంది. నాలుగు వందల ఏళ్ళ క్రితం ఆవిర్భవించి, ఎన్నో అంతర్గత దశలను గడిచి పెట్టుబడిదారీ విధానం తన చివరి మజిలీ చేరి అంతరించిపోవటానికి సిద్ధంగా ఉందని లెనిన్ సిద్ధాంతీకరించారు.

ఈ సిద్ధాంతాన్ని లెనిన్ తన పత్రం ఇంపీరియలిజం ది హయ్యస్ట్ స్టేజ్ ఆఫ్ కాపిటలిజం లో 1916లో రేఖామాత్రంగా ప్రతిపాదించారు. రేఖామాత్రమేనని చెప్పటానికి కారణం ఈ పత్రానికి ఆయన ఏ పాపులర్ ఔట్‌లైన్ అని ఉపనామాన్ని ఇచ్చారు. ఈ సిద్ధాంతాన్ని లెనిన్ తన స్వంతమని కూడా చెప్పుకోలేదు. అంతకుముందు బ్రిటిష్ ఉదారవాద ఆర్థిక చరిత్రకారుడు హబ్‌సన్ ఇంకా హిల్ఫర్‌డింగ్, ముఖ్యంగా బుకారిన్ గ్రంధం ఇంపీరియలిజం అండ్ వరల్డ్ ఎకానమీ ఆయనను ఎంతగానో ప్రభావితం చేసినట్లు ఆయన సిద్ధాంతం తద్వారానే మనకు తెలుస్తుంది.

కమ్యూనిస్ట్ విప్లవ రాజకీయ దృక్పధాలు లెనినిజంలో అభివృద్ధి చెందిన క్రమాన్ని తెలుసుకోవటానికి సామ్రాజ్యవాదాన్ని గురించి ఆయన విశ్లేషణ కీలకమైన అంశంగా గోచరిస్తుంది. కానీ ఈ సిద్ధాంతం ఏ మేరకు సాంప్రదాయక మార్క్సిస్ట్ తత్వానికి అనుగుణంగా ఉన్నందున విషయంపై తీవ్రమైన భేదాభిప్రాయాలున్నాయి. సి.యల్. వేపర్. మాటల్లో

His theory of imperialism, infact, in so far as it is a defence of Marxism, is both dishonest and untrue: in so far as it is true it is not a defence but an effective renunciation of the teachings of the master.

ఇలాంటి విమర్శల్లో కొద్దో గొప్పో నిజం లేకపోలేదు. కాని ఈ విమర్శకులు మార్క్సిజాన్ని కరుడుగట్టిన నిశ్చల సిద్ధాంతంగా భావిస్తున్నారు. మార్క్సిజంలో సిద్ధాంతము ఆచరణ గతితార్కికాంశాలుగా పేర్కొంటే రెండూ ఏ మేరకు ఎలా మార్పు చెందవలసిన అవసరం ఉంటుందో స్పష్టమే. ఆచరణ శీలిగా, సిద్ధాంత కర్తగా లెనిన్ ప్రతిపాదించిన మార్క్సిస్ట్ సామ్రాజ్యవాద సిద్ధాంతంలోని శాస్త్రీయతా, అశాస్త్రీయతలు అప్పుడు మాత్రమే అర్థమవుతాయి.

### 12.8 లెనిన్ పార్టీ సిద్ధాంతం

పార్టీ వ్యవస్థీకరణ సంబంధించి ఆయన 1902లో ఇస్క్రా లో రాసిన వ్యాసం వాటీస్ టు బి దన్ లో చర్చించి ప్రతిపాదించిన సూత్రీకరణలు మార్క్సిస్ట్ విప్లవకారునిగా ఆయన ప్రతిపాదించిన మొదటి సిద్ధాంతం. ఇందులో కార్మిక సంఘాల తక్షణ ఆర్థిక లాభాపేక్షల (Economism) మీద మార్క్సిస్ట్ రివిజనిజం మీద ఆయన సైద్ధాంతిక దాడి జరిపారు. ఈ సిద్ధాంతంలో లెనిన్ పార్టీ వ్యవస్థీకరణకు సంబంధించి చేసిన సూత్రీకరణల ప్రభావం ప్రపంచ దేశాల కమ్యూనిస్ట్ పార్టీలన్నింటిపైన అపారం.

పార్టీ అంటే ఆయన మాటల్లో

A small, compact core, consisting of reliable, experienced and hardened workers, with responsible agents in the principal districts and connected by all the rules of strict secrecy with the organizations of revolutionists, can, with the wide support of the masses and without an elaborate set of rules, perform all the functions of a trade union organisation, and perform them, moreover, in the manner the social democrats desire.

ఈ సూత్రీకరణ తద్వారా ఏర్పడే పార్టీ ఖచ్చితంగా మార్క్సిస్ట్ సిద్ధాంతానికి అనుగుణంగా లేదన్న స్పృహ ఆయనకు లేకపోలేదు. శ్రామిక వర్గ విముక్తి కేవలం శ్రామిక వర్గం చేతుల్లోనే ఉంటుందన్న మార్క్స్ వ్యాఖ్యాన్ని ఎన్నో చోట్ల పేర్కొన్న, విప్లవ నాయకత్వం గురించి మాట్లాడినప్పుడల్లా లెనిన్ అశేష శ్రామిక వర్గానికి తన పార్టీ సిద్ధాంతంలో ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇవ్వకపోవటాన్ని గమనించవచ్చు. దీనికి కారణాన్ని పేర్కొంటూ లెనిన్ శ్రామికుల్లో ఇంకా విప్లవ చైతన్యం రాలేదని ఇది వారికి వారి వర్గం నుండి కాక బయటనుండి మాత్రమే లబించాల్సి ఉంటుందనీ వివిధ దేశాల చరిత్రలు పరిశీలిస్తే శ్రామికవర్గాలు తమంతట తాము కేవలం ట్రేడ్ యూనియన్ మనస్తత్వం కన్నా ఉన్నతమైన విప్లవ చైతనాన్ని పెంపోందించుకోలేక పోయినట్లు కనిపిస్తుందని, అందుకు కొద్దిమందితో కూడిన పార్టీ అవసరం అనివార్యమని లెనిన్ సిద్ధాంతికరించారు. శ్రామికుల్ని వాళ్ళమానాన వాళ్ళని వదిలేస్తే ట్రేడ్ యూనియనిస్టులుగా కాగలరేమో కానీ సోషలిస్టులు కాలేరని, సోషలిస్టు భావాలు వారికి మధ్య తరగతి మేధావులనుండే రావాలని పేర్కొంటూ లెనిన్ మార్క్స్ సిద్ధాంతంనుంచి చాలా దూరమే జరిగినట్లు తోస్తుంది. శ్రామిక వర్గంలో అపనమ్మకాన్ని ప్రదర్శించినట్లుగా కూడా తోస్తుంది.

పార్టీ వ్యవస్థలో వృత్తి విప్లవకారులు (Professional Revolutionaries) ఉంటారు. ఎందుకంటే, లెనిన్ ఉద్దేశంలో "the struggle against the political policy requires special qualities" శ్రామికుల్లోని సహజోద్వేగతకు (Spontaneity) వృత్తి విప్లవకారుల్లో గుణాత్మకమైన చైతన్యానికి మధ్య గిరిగీసి లెనిన్ శ్రామిక వర్గ విప్లవాన్ని క్రమ శిక్షణా మార్గంలో నడపటానికి గుణాత్మక చైతన్యం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పాడు. అది సాంప్రదాయక మార్క్సిస్ట్ తాత్విక దృఢ చిత్తుల్లో మాత్రమే ఉంటుందని వారు చాలా కొద్దిమందే ఉంటారని వారితోనే పార్టీ ఏర్పడాలని లెనిన్ పేర్కొన్నాడు. అలాగని ఆయన ప్రజాసంఘాలకు వ్యతిరేకత ప్రదర్శించలేదు. ఆయన పేర్కొన్నట్టు –

We must have such circles, trade unions and organisations everywhere in as large a number as possible and with the widest variety of functions but it would be absurd and harmful to compound them with the organisation of revolutionaries, to efface the broad line between them to make still move hazy the all too faint recognition of the fact that in order to 'Serve' the mass movement we must take people who will devote themselves exclusively to social democratic activities, and that such people must train themselves patiently and steadfastly to be professional revolutionaries.

శ్రామిక వర్గానికి అగ్రగామిగా (Vanguard of the proletariat) నిలిచి విప్లవ కార్యకలాపాలను నడిపించే బాధ్యత పార్టీదే. శ్రామిక వర్గాన్ని నడిపించే క్రమంలో పార్టీ సభ్యులు చేయకూడని పొరపాట్లు రెండు. మొదటిది: ప్రజల నాడి తెలుసుకోకుండా ముందుకు చొచ్చుకుపోవటం (Running ahead) రెండవది: ప్రజా చైతన్యంకన్నా వెనుకబడటం (Logging behind).

ప్రజాస్వామిక కేంద్రీకరణ (Democratic Centralisation) అనే సూత్రంపై పార్టీ పనిచేయాలి. అంతర పార్టీ ప్రజాస్వామ్యానికి లెనిన్ వ్యతిరేకికాదు. కానీ ఆ కాలపు రష్యా పరిస్థితుల్లో అది సాధ్యంకాదని పేర్కొంటూ మొండి ఘటాలైన ఊహావాదులు మాత్రమే దాన్ని కోరతారని –

The leadership would therefore have to be chosen through the oligarichical principle of co-operation అన్నాడు లెనిన్. ఇది చాలామంది మార్క్సిస్టుల విమర్శలకు గురైంది.

విప్లవ రాజకీయ పార్టీ అనే ఆయుధం లేకుండా అధికారం కోసం పోరాడే శ్రామిక వర్గానికి మిగిలేది ఏదీ లేదని చెప్పాడు లెనిన్. అయితే సబైన్ విమర్శించినట్లు పోట్టీ బూర్జువా మధ్యతరగతి మేధావులు విప్లవకారులు కాలేరన్న మార్క్స సిద్ధాంతాన్ని కాదని లెనిన్ వారితో పార్టీ ఏర్పాటును కోరటం మార్క్సజానికి లెనిన్ ఎంతో దూరం కావటమే. అయినప్పటికీ ప్రపంచంలోని కమ్యూనిస్ట్ పార్టీలన్నింటిని నిర్మితికి, విప్లవాచరణకు లెనిన్ పార్టీ సిద్ధాంతమే ఇప్పటికీ బ్లూ ప్రింట్‌గా ఉపయోగపడుతున్నది. తన సిద్ధాంతంపై వచ్చిన అనేక విమర్శలకు సమాధానం చెపుతూ లెనిన్ తాను ప్రతిపాదించిన కాలంనాటి నిర్దిష్టమైన చారిత్రక పరిస్థితులనుంచి దాన్ని విడదీసి ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పరిశీలించరాదని అన్నారు. మార్క్స తన రాతల్లో పార్టీ అవసరాన్ని గురించి పేర్కొన్నాడు గానీ ఒక సమగ్రమైన సిద్ధాంతాన్ని ప్రతిపాదించలేదు. ఎంత విశ్వజనీనిత లోపించిన సిద్ధాంతమైన అలాంటి దాన్ని ఒకదాన్ని మార్క్సిస్ట్ దృక్పథంతో ప్రతిపాదించి మార్క్సజాన్ని ఆచరణగా మలిచాడు లెనిన్.

## 12.9 లెనిన్ విప్లవ పంథా

కార్మికోద్యమాలు విప్లవ రూపం ధరించకుండా ఏమీ సాధించలేవు. కానీ విప్లవాలను నడిపించగల చాతుర్యం, పద్ధ తులు ఎలాంటివో మార్క్స ఎక్కడా చెప్పలేదు. బోల్షివిక్ విప్లవకారునిగా లెనిన్ కార్మిక వర్గ విప్లవ పంథాను సిద్ధాంతీకరించారు. బోల్షివిక్ విప్లవాచరణ ద్వారా లెనిన్ అనుభవంలోంచి వచ్చిన సూత్రాలివి.

ఆరంభంలో లెనిన్‌కూడా ప్లెఖనోవ్ వలెనే రష్యా మౌలికంగా పెట్టుబడిదారీ దేశమేనని, కాబట్టి విప్లవం కార్మికవర్గ విప్లవమే అవుతుందని విశ్వసించారు. 1916 వరకు లెనిన్ ప్రజాస్వామిక విప్లవాన్ని గురించే ఆలోచించాడు గానీ రష్యాలో సోషలిస్టు విప్లవం వస్తుందని భావించలేదు. రష్యన్ కమ్యూనిసస్టులందరిలోను ఈవిషయంలో 1916 వరకు ఏకాభిప్రాయమే ఉంది. అభిప్రాయ భేదాలేమైనా ఉంటే ఏ ఏవర్గాలు ఐక్యపరచి ఈ విషయన్ని సాదించాలన్నా విషయంపై అంగీకారం కుదిరినా లెనిన్‌కు ఇది అంతగా ఆమోదయోగ్యం కాలేదు. 1905 విప్లవం విఫలమైన తర్వాత లెనిన్ కు ఉదారవాదులపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.

నిజానికి సోషలిస్టు విప్లవపంథాన గురించి లెనిన్ ప్రతిపాదించిన సూత్రాలు విప్లవకారుడుగా రష్యా సమస్యల్ని అర్ధం చేసుకొనే క్రమంలో వెలువరించినవే. విప్లవంలో ఉదారవాదుల భాగస్వామ్యాన్ని తిరస్కరించిన తర్వాతే లెనిన్ ఎదుట రష్యన్ రైతాంగం నిలిచింది. విప్లవంలో రైతాంగం పాత్ర ఆశాజనకంగా ఉండవచ్చని లెనిన్ భావించారు. కేవలం కార్మిక వర్గమే విప్లవం తేగల శక్తి కలదని, రైతాంగానికి ఆశక్తి లేదని, దాన్ని Sack of Potatos గా వర్ణించి హేళన చేసిన మార్క్స్ భావాలకు లెనిన్ ఉద్దేశ్యాలకు ఎంత తేడా కనిపిస్తుందో వేరే చెప్పనవసరం లేదు. ఆవిదంగా మార్క్సిస్టు సోషలిస్టు విప్లవ తత్వంలో రైతాంగానికి విప్లవ గుణాలాపాదించి సామాజిక విప్లవంలో దానికి భాగస్వామ్యం కల్పించిన మొదటి మార్క్సిస్టు విప్లవకారుడిగా లెనిన్‌ను పేర్కొనవచ్చును. మెన్షివిక్కులు సహజంగానే దీనిని ఆమోదించలేకపోయారు. నిజానికి ఇది మెన్షివిక్కులతో బోల్షివిక్కుల్ని కలవనీయకుండా చేయటానికి ఆయన వేసిన ఎత్తుగడల్లో భాగమైన అయ్యుండవచ్చని కొందరు భావిస్తారు. 1905లో ఆయన రాసిన టు టాక్టిక్స్ లో విప్లవానంతరం ఏర్పడే సమాజాన్నిారివాల్యూషనరీ డెమోక్రటిక్ డిక్టేటర్‌షిప్ ఆఫ్ ది ప్రొలెటేరియట్ అండ్ పిజాంట్రీ అని వర్ణించారు. రైతాంగాన్ని కలుపుకోవలసిన అవసరాన్ని వివరిస్తూ లెనిన్ ఇంకా ఇలా అన్నాడు:

...it is not only by the prospect of radical agrarian reform that the peasantry is attached to the revolution, but by all its general and permanent interests as well. Even when fighting with the proletariat, the peasantry stands in need of democracy, for only a democratic system is capable of accurately expressing its interests and ensuring its predominence as a mass, as the majority. The more enlightened the peasantry becomes, the more consistently and resolutely will it stand for a through – going democratic revolution: for, unlike the bourgeoisie, it has nothing to fear from the peoples' supremacy, but on the contrary stands to gain by it.

విప్లవానంతరం భూమిని జాతీయంచేసి చిన్న చిన్న కమతాలుగా రైతులకు పంచాలని 1906లో నాల్గవ పార్టీ కాంగ్రెస్‌లో ప్రతిపాదించారు లెనిన్. రాబోయే విప్లవం సామాజిక ఆర్ధికాంశాలలో బూర్జువా ప్రజాస్వామిక విప్లవమే అయినా అది దాని రాజకీయ రూపంలో సోషలిస్టు విప్లవమేనన్న లెనిన్ సిద్ధాంతం ఒక పట్టాన అర్ధంకానిది. సామాజిక విప్లవంలో ఎత్తుగడల ప్రాధాన్యం ఎంతటిదో బోల్ష్‌విక్ విప్లవ చరిత్రే చెబుతుంది. ప్రాంతీయ ప్రభుత్వాలు 1917 మొదట్లో మెన్షివిక్కులు, సోషల్ రివల్యూషనరీస్ ఆసరాతో బోల్షివిక్కుల్ని నిర్బంధాలకు గురిచేస్తున్నప్పుడు ఇక విప్లవం ఏ మాత్రం బూర్జువా ప్రజాస్వామిక విప్లవం కానేరాదని, అది సోషలిస్టు విప్లవమే కావలసిన ఆవశ్యకత ఏర్పడిందని పేర్కొంటూ లెనిన్ –

All hops for a peaceful development of Russian revolution have vanished for good .This is the objective situation; either complete victory for the military dictatorship, or victory for the workers armed uprising... The slogan All power to the soviets was a slogan for peaceful development of the revolution which was possible in April, May, June and up to July5-9, upto the time when actual power passed in to the hands of the military dictatorship.

This slogan is no longer correct , for it does not take into account that power has changed hands and that the revolution has infact been completely betrayed by the social Revolutionaries and Mensheviks.అన్నాడు.

1917లో మిలటరీ జనరల్ కొర్నిలోవ్ ఆధిపత్యంలో జరిగిన కుట్ర భగ్నమై వామ పక్ష రాజకీయానిది పైచేయి అయింది. మాస్కో సోవియట్, సెయింట్ పీటర్స్ బర్గ్ సోవియట్ బోల్షివిక్కుల వశమయ్యాయి. ట్రాట్స్కీ బోల్ష్‌విక్కులలో చేరాడు. ఇంకా అప్పటికీ ప్రవాసంలోనే ఉన్న లెనిన్ ఈ అదను గమనించి బోల్షివిక్కులు రాజ్యాధికారాన్ని సంపాదించటానికి సమయం ఇదేనని పిలుపునిచ్చారు. అయినా జూలై ఓటమిని ఇంకా మర్చిపోని బోల్షివిక్కులు అందుకు సుముఖత చూపనప్పుడు పార్టీనుంచి, కేంద్ర కమిటీనుంచి రాజీనామా చేస్తానని బెదిరించారు. సాధారణ సభ్యుల్ని కేంద్ర కమిటీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నడపమని పిలుపునిచ్చారు. అప్పటికీ బోల్షివిక్కుల్లో కదలిక లేకపోవటంతో తానే స్వయంగా అక్టోబర్ మధ్యలో సెయింట్ పీటర్స్‌బర్గ్, ఎన్నో సంవత్సరాల ప్రవాస జీవనం తర్వాత లెనిన్ పోరాటాన్ని బాహాటంగా నడిపించటానికి బయటకొచ్చారు. ఈ విప్లవానికి ప్రణాళికలు సిద్ధంచేసి తూ.చ. తప్పకుండా నిర్వహించినవాడు ట్రాట్స్కీ అక్టోబర్ 24 1917 న ఈ విప్లవం మొదలై నవంబర్ నాటి బోల్షివిక్కుల విజయంతో ముగిసింది. ఈ విప్లవాన్ని గురించి రాస్తూ డేవిడ్ మెక్‌లెలాన్ (one of the easiest and blodless in all History ) అన్నారు.

దీనివల్ల అవగతమయ్యే విషయం ఒక్కటే. విప్లవ గమనంలో పంథాలు ఎత్తుగడలు ఎంతో ప్రాధాన్యం వహిస్తాయి. ఎక్కడ పొరపాటు జరిగినా విప్లవం అణగారిపోతుంది. అయితే సరియైన పంథా, ఎత్తుగడలు మార్క్సిస్ట్ సమాజానికి విప్లవ సిద్ధాంతాన్ని సైద్ధాంతికంగాను ఆచరణలోనూ కాచి వడపోసిన లెనిన్‌వంటి విప్లవకారులకే సాధ్యమవుతుంది. మార్క్స్ వీటిని గురించి ఎక్కడా చెప్పలేదు.

## 12.10 లెనిన్ రాజ్య సిద్ధాంతం

రాజ్యాన్ని గురించి లెనిన్ రాసిన గ్రంథాల్లో స్టేట్ అండ్ రివల్యూషన్ల్ అత్యంత ప్రముఖమైనది. లూసియో కొలెట్టి అన్నట్టు (Lenins greatest) సోషలిస్టు విప్లవానంతరం రాజ్య స్వభావాన్ని గురించి ఆయన 1916లో బుఖారిన్‌తో చేసిన చర్చల ఫలితమే ఈ గ్రంథం. విప్లవానంతరం రాజ్యం అంతరించిపోవలసిన అంశాన్ని బుఖారిన్ నొక్కి చెప్తే లెనిన్ దాన్ని త్రోసి పుచ్చారు. దోపిడీ వర్గాలను అణచ టానికిTo expropriate the expropriators) రాజ్య యంత్రాంగం ఆవశ్యకతను లెనిన్ గుర్తించారు. అటు తరువాత 1917లో లెనిన్ భావాలలో మార్పు వచ్చింది. స్టేట్ అండ్ రివల్యూషన్‌లోని భావాలు ఎక్కువగా బుఖారిన్‌వే.

లెనిన్ నిర్వహించిన ప్రకారం రాజ్యం ఒక వర్గాన్ని మరొక వర్గం పీడించటానికి ఉపయోగపడే హింసాత్మకమైన బల ప్రయోగ వ్యవస్థ. అది పార్లమెంటరీ వ్యవస్థ అయినా అంతే. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని గురించి పేర్కొంటూ లెనిన్ స్టేట్ అండ్ రివల్యూషన్‌లో To decide once every few years which member of the ruling class is to repress and crush the people ttthrough parliament tttthis is tthe real essence of tthe bourgeos Parlimentarism, not only in parliamentary constitutional monarhies but also in the most democratic republics అన్నారు. మార్క్స్ పారిస్ కమ్యూన్ గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ లెనిన్ విప్లవ

ధ్యేయం రాజ్యాన్ని అంతం చేయట మేనని పేర్కొన్నారు. అయితే కమ్యూనిస్టు వ్యవస్థ ఏర్పడ్డ తర్వాత కూడా కొంతకాలం వరకూ బూర్జువా రాజ్య వ్యవస్థ ఉంటుంది కానీ బూర్జువా వర్గం ఉండదని లెనిన్ పేర్కొన్నారు. సోషలిస్టు విప్లవం విజయం సాదించిన తర్వాత రాజ్యం అంతరించి పోవటం మొదలవటమేకాదు, అది అప్పటికే పూర్తిగా కుళ్ళిపోయి ఉంటుందని లెనిన్ అన్నారు.

రాజ్యాన్ని విప్లవనంతర దశలో సాయుధశ్రామిక పాలకవర్గం గా కూడా పేర్కొన్నారు. అయితే ఇది కూడా అంతరించి పోతుందా? దీనికి సమాదానం అవుననే. ఏ మేరకు ప్రజాభిపాయానికి దూరమైన ప్రజావ్యతిరేక కార్యాలను నిర్వహిస్తుందన్నదానిపై ఆదారపడి ఉంటుంది. విప్లవానంతర రాజ్యం శ్రామికవర్గ నియంతృత్వంగా ఉంటుందని లెనిన్ పేర్కొన్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థ అంతకుముందే సృష్టించిన భారీ పరిశ్రమాల్ని క్రమశిక్షణతో సాయుధ శ్రామిక రాజ్య యంత్రాంగం సహాయంతో శ్రామికులు నిర్వహిస్తారు. రాజ్యాధికారులందరూ శ్రామిక వర్గపు ఆజ్ఞలన్నింటినీ నిర్వర్తించే బాధ్యతాయుతులైన సాంకేతిక నిపుణులుగా, గణకులుగా ప్రవర్తించాలి. వీరందరూ ఎప్పటికప్పుడు మారుతూ ఈ కార్యకలాపాలు అందరూ నిర్వహించగల స్థితికి చేరి అలవాటుగా మారుతుంది. ఈ విధులు అతి సాధారణమైన పనులుగా మిగులుతాయి. దానితో రాజ్యం అంతరించటం మొదలవుతుంది. మరి పార్టీ ఏమవుతుంది? పార్టీ శ్రామిక వర్గ సహచరుడుగా, వారిని విద్యా వంతుల్ని చేసే వ్యవస్థగా అశేష ప్రజానీకాన్ని సోషలిజంవైపు నడిపించే వ్యవస్థగా శ్రామిక వర్గ నాయకుడిగా శ్రామికుల సామాజిక జీవనాన్ని బూర్జువా వర్గం సహాయం లేకుండానే నడిపించగల వ్యవస్థగా మారుతుంది.

రాజ్యాధికారం శ్రామిక వర్గం మొత్తానికి లభిస్తుందా? లేక ఆ పార్టీకి మాత్రమే లభిస్తుందా? అన్న విషయంలో కొంత అస్పష్టతలేకపోలేదు. రాజ్యమెప్పుడూ అంతం అవుతుందన్న విషయం కూడా లెనిన్ ఇదమిద్ధంగా తేల్చి చెప్పలేదు. 1918లో తనకు తానే ఈ ప్రశ్న వేసుకుని ఇలా సమాధానం చెప్పారు.

We shall have managed to convene more than two congresses; before the time comes to say see; how our state is withering away. It is too early for that. To proclaim the withering away of the state prematurely would distort the historical perspective.

కాని రష్యాలో కార్మిక వర్గ నియంతృత్వ పార్టీ నియంతృత్వంగా మారిపోయింది. దీనికి కారణాలు మూడు. ఒకటి: పార్టీ చేతుల్లోనే అధికారం మొదటినుంచి ఉండటం, రెండు: ఉద్యోగి సౌమ్యం పెరిగి పోవటం, మూడు: వీటిని ఎదిరించగల శక్తి కార్మిక వర్గానికి లేకపోవటం. ఆయన బ్రతికున్న కాలంలోనే రష్యాలో ఉద్యోగి స్వామ్యం ఎంతగా బలిసిందంటే, ఆయన మాటల్లోనే If we take that huge bureauratic machine, that gigantic heap, we must ask; who is directing whom? I doubt very much whether it can truthfully be said that the communists are directing that Pheap. To tell truth they are not directing, they are being directed. సోషలిస్టు విప్లవానంతరం రాజ్యం ఇలా తయారవుతుందని మార్క్స్ ఊహించి ఉండదు. సామ్రాజ్యవాదం, పార్టీ, విప్లవం, రాజ్యం మొదలైన అంశాలేగాక లెనిన్ గతితార్కికాన్ని, శ్రామిక వర్గ నియంతృత్వాన్ని,

జాతుల సమస్యని మరెన్నో ఇతర అంశాలను స్పృశించి మార్క్సిస్టు దృక్పథంతో సూత్రీకరణలు చేశారు. ఆ క్రమంలో మార్క్సిస్టు తత్వ శాస్త్రాన్ని ఆచరణలో కొత్త దారులు తొక్కించి సాంప్రదాయిక మార్క్సిజానికి భిన్నమైన తనవైన సిద్ధాంతాలు ప్రకటించారు. ఈ సిద్ధాంతాల సమాహారాన్నే మనం లెనినిజంగా పేర్కొంటాం. ఆధునిక కాలంలో మార్క్సిజం, మార్క్సిజం – లెనినిజంగా చలామణి అవుతున్న విషయం అందరికీ విదితమే.

## 12.11 ట్రాట్స్కీ:

మార్క్సిస్టు దృక్పథంలో లియోన్ ట్రాట్స్కీ ప్రతిపాదించింది శాశ్వత విప్లవం (Permanent Revolution) అనే సిద్దాంతమే. 1879లో ఒక ధనికయూదు కుటుంబంలో జన్మించారు. ట్రాట్స్కీ విప్లవభావలన్నా జర్నలిజమన్నా అమిత ప్రీతి. ఇస్క్రా గ్రూపులో లెనిన్‌తో కలసి చాలాకాలం పనిచేశాడు కాని1903 నుంచి లెనిన్ కి వ్యతిరేకంగా మారారు. 1904 తర్వాత మెన్షివిక్కులతో గాని బోల్షివిక్కులతో గాని సంబంధం పెట్టుకోకుండా స్వతంత్రంగా జీవించారు. శ్రామికవర్గ చైతన్యంలో ట్రాట్స్కీకి గల అపరిమిత విశ్వాసం లెనిన్ ప్రతిపాదించిన సంకుచితమైన పార్టీ వ్యవస్థను నిరాకరించేందుకు నిజానికి మెన్షివిక్కుల్నే మించిపోయాడు ట్రాట్స్కీ. తన రిపోర్ట్ ఆఫ్ ది సైబీరియన్ డెలిగేషన్ ఆన్ ది సెకండ్ కాంగ్రెస్' లో ట్రాట్స్కీ లెనిన్‌ను విమర్శిస్తూ తనకున్న అపరిమితమైన తెలివి తేటలతో పార్టీని అస్తవ్యస్తంగా తయారు చేశాడని ఎద్దేవా చేశారు. ట్రాట్స్కీ ఉద్దేశంలో పార్టీ శ్రామికవర్గం నుండి రావాలి, సాధ్యమైనంత ఎక్కువ మంది శ్రామికులు అందులో సభ్యులై దాని పరిధిని విస్తృతం చేయాలి. బోల్షివిక్ పార్టీని నిశితంగా విమర్శించిన 1904 నాటి ఆయన కరపత్రం అవర్ పొలిటికల్ టాస్క్‌లో లెనిన్ గురించి రాస్తూ ఆయన భావాలు రోజువారి ఆర్థిక విషయాలను (జుషీశీఅశీఎఱంఎ) దాటిపోవటం లేదని విమర్శించారు. బోల్షివిక్కుల్ని, మెన్షివి క్కుల్ని కలిపి విమర్శిస్తూ ట్రాట్స్కీ –

If the economists have sought to feel from the enormity of their task by assigning themselves the humble role of matching at the tail of history, the 'Politicists' have resolved the problem by striking to transform history into their own tail అన్నాడు ట్రాట్స్కీ.

పార్టీలోని రెండు వర్గాలు (బోల్షివిక్కులు, మెన్షివిక్కులు) ఎలా ఉన్నాయంటే ఒక వర్గం తానే శ్రామిక వర్గాన్ని అనుకుంటుందని, ఇక రెండో వర్గం శ్రామిక వర్గాన్ని విప్లవీకరించుకుంటున్న దాన్ని ట్రాట్స్కీ విమర్శించారు. కానీ సారాంశంలో దాని పరిణామాలను భవిష్యత్తులో అనుభవించవలసి ఉంటుందని, రాబోయే కాలంలో పార్టీ శ్రామిక వర్గంగా, కేంద్ర కమిటీయే పార్టీగా చివరకు ఎవరో ఒక నియంతే కేంద్ర కమిటీగా ప్రవర్తించటం సంభవిస్తుందని ట్రాట్స్కీ ముందే ఊహించారు. 1905 విప్లవానంతరం ఈ భావాలను ట్రాట్స్కీ ఇంకా దృఢంగా విశ్వసించటం మొదలుపెట్టారు. 1917 వరకు పార్టీలోని రెండు గ్రూపుల మధ్య సయోధ్య కోసం పనిచేస్తూ ఆనాటి పరిస్థితుల దృష్ట్యా బోల్షివిక్కుల్దే సరైన పంథా అని, వారు మాత్రమే తాను కలలు కన్న విప్లవాన్ని అవగాహన చేయగలరని భావించి వారికి దగ్గరయ్యారు. అక్టోబరు విప్లవానికి బ్లూప్రింట్, 1917 రూపొందించి తు.చ. తప్పకుండా దాన్ని నడిపించి దాని విజయానికి కారణమైనవాడు ట్రాట్స్కీయే.

పార్టీ నిర్మాణాన్ని గురించి ట్రాట్స్కీ భావాలు అంతా ప్రాముఖ్యమైనవేమీ కావు. కానీ కమ్యూనిస్టు సిద్ధాంత చరిత్రలో ఆయన ప్రాముఖ్యం రష్యన్ సమాజ విశ్లేషణను గూర్చిన భావాలలోను, ఆ సమాజంలో విప్లవ సానుకూల, ప్రతికూలతలను గూర్చి ఆయన చేసిన చర్చలలోను ఉంది.

## 12.12 రష్యాలో సామాజిక ఆర్థిక పరిస్థితులు– ట్రాట్స్కీ భావాలు

రష్యన్ యూదు ప్రవాసీ, జర్మన్ పార్టీలో వామపక్షీయుడు అయిన పార్వస్‌ను ట్రాట్స్కీ 1904లో మ్యూనిక్‌లో కలవటం ఆయన భావాలలో ఎంతో మార్పు కలగటానికి కారణంగా పేర్కొన్నారు. 1904లో ఇస్క్రాలో 'వార్ అండ్ పీస్' అనే మకుటంతో పార్వస్ ఎన్నోవ్యాసాలు ప్రచురించారు. మార్కెట్లకోసం, పారిశ్రామికోత్పత్తి కోసం జరిగే పెట్టుబడిదారీ దేశాల విస్తీర్ణదృష్ట్యా 'జాతి రాజ్యం' (Nation State) అర్థంలేని మాటగా తయారవుతుంది, అది పెట్టుబడిదారీ దేశాల మధ్య యూద్ధాలకు దారి తీస్తుందని, ఈ యుద్ధాలలోకి రష్యా అనివార్యంగా లాగబడుతోందని, అయితే రష్యన్ సమాజం ఇంకా అభివృద్ధి చెందిన దృష్ట్యా అట్టి యుద్ధాల వల్ల ఆ సమాజం చిన్నాభిన్నమయ్యే ప్రమాదం ఉందని, అలాంటి పరిస్థితి విప్లవానికెంతో అనుకూలమైందని సిద్ధాంతీకరించారు. పార్వస్ తన వ్యాసాల్లో ఆయన మాటల్లోనే.

The world progress of the capitalist development brings about a political upheaval in Russia. In turn, this will effect political development in all capitalists countries. The Russian revolution will shake the political foundations of the capitalist world and the Russia proletariat will assume the role of the avant grade of the social revolution. పార్వస్ తనను సామాజిక విప్లవానికి చాలా దగ్గరగా లాగాడని శ్రామిక వర్గం అధికారం చేపట్టటమే తమ ధ్యే యంగా విప్లవాలు నిర్వహించే సమయం ఆసన్నమైందని తాను విశ్వసించటం ప్రారంభమైంది పార్వస్ వల్లనేనని ట్రాట్స్కీ చెప్పుకున్నారు. పార్వస్‌కు 'విప్లవ వ్యాపారి' (The Merchant of Revolutions) అనే పేరుంది. ఇది ఎంతటి సార్థక నామమో పై విషయం ద్వారా గమనించవచ్చు.

పార్వస్ భావాలను ట్రాట్స్కీ సమూలంగా గ్రహించి రష్యన్ సామాజికార్థిక రాజకీయ నేపథ్యానికి, 1905 విప్లవంనాటి తన అనుభవాలను జోడించి సమకాలిన రష్యాలో విప్లవ పరిస్థితిని గురించి విశ్లేషణాత్మకంగా సిద్ధాంతాలు ప్రతిపాదించారు. వీటిని రెండు భాగాలుగా విభజించవచ్చు. ఒకటి: అసమాభివృద్ధి (Uneven Development) కి సంబంధించిన సామాజికార్థిక విశ్లేషణ, రెండు: అలాంటి అసమాభివృద్ధిని తొలగించటానికి అవసరమైన 'శాశ్వత విప్లవం' (Theory of permanent revolution) అనే సిద్ధాంతం. ఈ రెండూ కలసిన ట్రాట్స్కీ సిద్ధాంతం కార్లడషర్ మాటల్లో .....The most radical restatement, if not revisionism, of the prognosis of socialist revolution undertaken since Marx Communist Manifesto.

రష్యన్ సామాజిక వ్యవస్థను విశ్లేషిస్తూ ట్రాట్స్కీ రష్యా ఆదిమసమాజ లక్షణాలు కలిగి మందకొడితనాన్ని ప్రదర్శిస్తున్నదన్నారు. ఇప్పటి వరకు అది నిర్దిష్టమైన లక్షణాలు కలిగి నిరంతరమూ బాహ్య సమాజాల ప్రభావాల ఒత్తిడులకు లోనై మాత్ర మే బ్రతుకుతున్నదని, రష్యాతన మిగులు ఉత్పత్తిని తానే తింటూ పోలెండ్, స్వీడన్,

లిథువేనియాలకన్నా వెనుకబడి ఉన్నదా అన్నట్టు కనుబడుతున్నదని ట్రాట్స్కీ పేర్కొన్నారు. రష్యాలో ఏ మాత్రం పారిశ్రామికాభివృద్ధి జరిగిన అది ప్రభుత్వం దయాదాక్షిణ్యాలతో రష్యన్ సమాజంలో కృత్రిమంగా అతికించబడ్డదే (Grafting) గానీ, సహజంగా జరగలేదని అన్నాడు ట్రాట్స్కీ. అది కూడా ఇతరదేశాలతో పెట్టుబడిదారీ వర్గాల నుండి అరువుతెచ్చుకున్నదే, కృత్రిమమైనదే. కృత్రిమ పారిశ్రామికీకరణం ఎంత బలీయమైనదంటే రష్యా సమాజంగా పారిశ్రామిక సమాజంగా మారి అభివృద్ధి చెందకుండానే శ్రామికవర్గానికి పుట్టుకనిచ్చింది . ఈ విధంగా రష్యా పెట్టుబడిదారీ దశను చేరకుండానే సోషలిస్టు విప్లవం రావచ్చు. కాని పరిస్థితి ఎంత విచిత్రమైనది అంటే రష్యాలో రాచరికం ఉంది, దాని చెంతనే రైతాంగం ఉంది దానిదాపునే ప్రగతిశీలమైన కార్మికవర్గము ఉంది. ఈ పాతకొత్తల కలగాపులగంలో రాజకీయ అస్థిరతను సృష్టించి విప్లవానికి సమాజాన్ని సానుకూల పర్చగలిగే మధ్య తరగతి రష్యాలో లేకపోయింది.

ఇంత అభివృద్ధి జరిగినా నిరపేక్ష రాజ్య వ్యవస్థ (Absolute State) ఇంకా నిలిచి ఉన్నందుకు విస్మయాన్ని ప్రకటిస్తూ, ఈ పరిస్థితి ఉదారవాదులు భావిస్తున్నట్టు విప్లవానికి ప్రతికూలం కాకపోగా విప్లవమే ఏకైక మార్గంగా భావించే స్థితికి రష్యాని చేర్చిందని, సాధారణంగా రావటానికి వీలులేని విప్లవాన్ని నిరపేక్ష రాజ్యాధికారంగా తనకు, ప్రజలకి మధ్య పూడ్చ వీలులేని అగాధాన్ని సృష్టించి త్వరితం చేస్తుందన్నదాన్ని ట్రాట్స్కీ సిద్ధాంతీకరించారు.

## 12.13 ట్రాట్స్కీ శాశ్వత విప్లవ సిద్ధాంతం

అటు తర్వాత ఆయన ప్రతిపాదించిన "శాశ్వత విప్లవం" అనే సిద్ధాంతం ఈ విశ్లేషణనుండి జనించిందే. రష్యాలో కార్మిక వర్గానికి ప్రముఖమైన స్థానముంది. ఇది సంఖ్యను బట్టిగాక రష్యన్ సమాజంలో దాని స్థానాన్ని బట్టి మాత్రమే. పెద్దపెద్ద పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు (కొద్దిమందే అయినా) కుటీర పరిశ్రమల్లో పనిచేసేవారికి తేడా ఉంది. రష్యన్ పారిశ్రామిక వ్యవస్థ భారీ శ్రామిక వ్యవస్థేకాని వేరుకాదు. బూర్జువ సాంస్కృతిక పంకిలంలో కూరుకుపోయిన పశ్చిమ దేశాల పారిశ్రామిక సమాజాలవలె కాక రష్యన్ సమాజం బాహ్య పరిస్థితులకు తెరిచి ఉంచబడింది. రష్యా శ్రామిక వర్గం పరిశ్రమలను కుంటుపడగొట్టి పశ్చిమ దేశాలలోవలె పట్టణ ప్రాంతాలను కంట్రోల్ చేయగలదు. కాబట్టి శ్రామిక వర్గం ఆర్థికంగా వెనుకబడ్డ రష్యాలాంటి దేశాలలో పారిశ్రామికంగా అభివృద్ధిచెందిన పశ్చిమ దేశాల శ్రామిక వర్గంకన్నా త్వరితంగా విప్లవాలను సాధించగలదని ట్రాట్స్కీ పేర్కొన్నారు. ఇందుకు అవసరమైన మూడు ముఖ్యాంశాలు రష్యాలో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అవి: 1) ఆర్థికంగా వెనుకబడిన పెట్టుబడిదారీ వ్యవస్థ, 2) రాజకీయంగా ప్రాధాన్యతలేని పెట్టుబడిదారీ బూర్జువా వర్గం, 3) విప్లవ భావాలు గల శక్తివంతమైన కార్మిక వర్గం. కార్లకౌట్స్కీని ఉటంకిస్తూ రష్యా భవితవ్యం దేశంలో ఉన్న ఒకేఒక బలీయమైన వర్గం చేతుల్లో ఉందని అది శ్రామిక వర్గమేనని ట్రాట్స్కీ అన్నారు. రాజకీయాధికారం చేపట్టటానికి శ్రామిక వర్గ చైతన్యం ఒక మేరకు అవసరమే కాని శ్రామిక వర్గం మెజారిటీ ప్రజకానవసరంలేదు. దృఢ నిశ్చయంతో పనిచేయగల మైనారిటీ అయినా ఆ పనిచేయగలదు. ఇందుకు రైతాంగ సహకారం తప్పనిసరి. వారి సమస్యలు కూడా విప్లవాత్మకంగా మాత్రమే సాధించబడతాయని వారు గుర్తిస్తా రు. కాని నాయకత్వం తప్పనిసరిగా కార్మిక వర్గం చేతుల్లోనే ఉండాలి. భూమి పంపకంతో రైతాంగంలో అనేక వర్గాలేర్పడతాయికాబట్టి కార్మిక వర్గం తప్పనిసరి. సోషలిస్టు పద్ధతులనే అనుసరించాలి. శ్రామిక వర్గ ప్రభుత్వం మరెన్నో విప్లవాత్మకమైన మార్పులు సామ్యవాద

పద్ధతుల్లో తీసుకురావటం అనివార్యమవుతుంది. కాబట్టి అది ప్రజాస్వామిక విప్లవం (Democratic Revolution) కాదు. ప్రజాస్వామిక విప్లవంలో ఒకరకంకూడా కాదు. శ్రామిక వర్గం ప్రజాస్వామిక విప్లవాన్ని అధిగమించకుండా 'శ్రామిక వర్గ నియంతృత్వ ప్రజాస్వామ్యాన్ని' (Democracy of the proleterian Dictatorship) రక్షించుకోలేదు. ఈ విషయంలో భ్రమలకు తావులేదు. అలాంటి భ్రమలు ప్రమాదభరితమైనవిగా పరిణమిస్తాయి కూడా. అలాంటి భ్రమలు విప్లవాన్ని 'సోషల్ డెమొక్రసీ' గా దిగజార్చుతాయని ట్రాట్స్కీ అన్నారు. ఇదే ఆయన ఉద్దేశంలో పరిపూర్ణమైన విప్లవం ఆయన మాటల్లోనే........ the idea of uninterupted revolution ... an idea which connected the liquidation of absolution and feudalism with a socialist revolution. ఈవిప్లవసాధనకు ఆంతరంగికంగా ఏమైనా హింసాపూరితమైన వ్యతిరేకత పొడచూపినట్లయితే దానిని అణచివేయడానికి బయటనుంచి సహాయం కావాలసి ఉంటుంది. అలాంటి సహాయం లేకుండా శ్రామికవర్గ నియంతృత్వం మనగలగటం అనుమానాస్పదమేనన్నాడు టాట్రస్కీ. ఆయన మాటల్లోనే –

Without direct state support of the European Protetariat the working class of Russia cannot remain in power and convert its temporary domination into a lasting socialist dictatorship.

## 12.14. స్టాలినిజం :

1924 జనవరిలో లెనిన్ మరణానతరం స్టాలిన్ సోవియట్ అధినేత అయ్యారు. సోవియట్ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణ క్రమంలో స్టాలిన్ నిర్వహింఇన పాత్ర అత్యంత కీలకమైనది, వివాదాస్పదమైనదిగా పేర్కొంటారు. ఆయన ప్రతిపాదించి, ఆచరించిన విధానాలపైననే సోవియట్ యూనియన్ ప్రపంచంలోనే బలమైన పారిశ్రామిక, మిలటరీ శక్తిగా రూపొందించింది. జాతీయభావానికి, కమ్యూనిజాన్ని జోడించి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని సాధించిన బడుగుదేశంగా, వ్యవసాయమే ప్రధాన ఆధారంగా జీవించే ప్రపంచంలో ఎన్నో బడుగు దేశాలకు సోవియట్ యూనియన్ ఆదర్శప్రాయమైన నమూనాగా రూపొందించడానికి స్టాలిన్ జరిపిన కృషి అపురూపమైనట్టిది. అయితే అందుకు ఆయన అనుసరించిన పద్ధతులు, విధానాలు ఎన్నో విమర్శలకు గురయ్యాయి. తన పదవిని నిలుపుకోవటం కోసం పార్టీలో తనను వ్యతిరేకించిన వారందరినీ నిర్దక్షిణ్యంగా అణిచివేసినవాడుగా, వ్యక్తి పూజకు అంకురార్పణ చేసినవాడుగా, ఆయన రష్యాలోను, రష్యా బయట ఇంకా ఇప్పటికీ విమర్శింపబడుతూనే ఉన్నారు. ఆయన విధానాలవల్ల సోవియట్ ప్రజానీకమూ పార్టీలోని అనేకమంది కార్యకర్తలే ఎన్నో కష్టాలపాలైయ్యారని పశ్చిమ దేశాల కమ్యూనిస్టులు ఇప్పటికీ చెబుతారు. స్టాలిన్ వేధింపులకు గురైన పార్టీ బాధ్యుల్ని గురించి పేర్కొంటూ 'స్టాలిన్ : ఎ పొలిటికల్ బయోగ్రఫీ అనే తన గ్రంథంలో కార్లడషర్ ఇలా పేర్కొన్నారు.

Among the men in the dock at the trials where all the members of Lenin's Politburo, except Stalin himself and Trotsky, who, however, though absent was the chief defendent. Among them, moreover, where one Ex-Premier, several Vice-Premiers, two Ex-Chiefs of the Communist international, the Chief of the Trade Union (Tomsky, who committed suicide before the trail). The Chief of the General Staff, the Chief Political Commissioner of the army, the Supreme Commanders of all the important military districts, nearly all Soviet

Ambassadors in Europe and Asia, and last but not the least, the two chiefs of the political police.

అధికారంలోనికి రాగానే ఆయన సోవియట్ యూనియన్‌ను ఎలాగైనా ప్రపంచంలోనే అద్వితీయ శక్తిగా రూపొందించాలనే ధ్యేయాన్ని ప్రకటించారు. దీనికి ఆయన పార్టీని, రైతాంగాన్ని, బోల్షివిక్ అంతర్జాతీయ దృక్పథాన్ని కూడా పణంగా పెట్ట టానికి వెనుకాడినట్లు కనిపించదు. ఆర్థికాభివృద్ధిని గురించిన భవిష్య ప్రణాళికకు సంబంధించి పార్టీలో విభేదాలు తీవ్రమైన 1925 – 30 ల మధ్య పార్టీ, ఆర్థిక వ్యవస్థ రెండూ కూడా తీవ్రమైన ఒడిదుడుకులకు లోనయ్యాయి. సోవియట్ ప్రజానీకము (ముఖ్యంగా రైతాంగం) పార్టీ సభ్యులు తీవ్రమైన మనస్తాపానికీ, కష్టనష్టాలకు గురయ్యారు. పార్టీలోని విభేదాలను ఆయన వర్గ పోరాటంగా పేర్కొన్నారు. అలాంటి అస్త వ్యస్త పరిస్థితుల్లోనుండే స్టాలిన్ తిరుగులేని నాయకుడిగా బయల్పడ్డాడు. తన విధానాలన్నీ అమలు పరచటానికి అడ్డేమీలేకుండా పోయింది.

వ్యవసాయ భూముల్ని సమిష్ట వ్యవసాయ క్షేత్రాలుగా మార్చి, ప్రణాళికా క్షేత్రాలుగా మార్చి ప్రణాళికా బద్ధమైన భారీ పారిశ్రామికీ కరణకు రంగాన్ని సిద్ధంచేశారు. దీన్ని 'పైనుండి విప్లవం' (Revolution from above) అని వర్ణించాడు స్టాలిన్. సోవియట్ యూనియన్ అమెరికాతో సమానమైన అద్వితీయ పారిశ్రామిక శక్తిగా రూపొందిన తీరు గమనిస్తే అందుకు సోవియట్లు స్టాలిన్ కాలంలో చెల్లించిన మూల్యమే కారణమేమోననిపించక మానదు.

తానూహించిన రీతిలో సోవియట్ సమాజాన్ని తీర్చి దిద్దటానికి అనువుగా మార్క్సిజాన్ని అన్వయించుకొని తనవైన సిద్ధాంతాలను స్టాలిన్ ప్రతిపాదించారు. సామ్రాజ్యవాద సిద్ధాంతం, పార్టీ సిద్ధాంతం, రాజ్య సిద్ధాంతం, వ్యూహాలు – ఎత్తుగడలు, విప్లవ పంథా మొదలైన లెనినిస్టు సిద్ధాంతాలతో కలిసి అవి మార్క్సిజం – లెనినిజంలోని భాగమేనని సబైన్ ఉద్దేశం.

సబైన్ పేర్కొన్నట్టు

with the concept of the party and of imperialist capitalism, the theory of communism as a logical structure was complete. Yet it lacked what proved to be its main driving force as a political system. This was the concept of socialism in one country added by Stalin and his sole venture into theory.

మార్క్సిస్టు సిద్ధాంతకర్తగా ఆయన ప్రతిపాదించిన సమగ్రమైన సిద్ధాంతం 'ఒక్క దేశంలో సోషలిజం' (Socialism in one Country) ఒక్కటే అయినా, భాషా శాస్త్రంపై మార్క్సిస్టుగా ఆయన చేసిన వ్యాఖ్యాలు కూడా పరిశీలించదగ్గవే.

## 12.15 ఒక్క దేశంలో సోషలిజం

మార్క్సిజం అంతర్జాతీయ వాదం. అది ప్రపంచ కార్మిక వర్గాన్ని ఉద్దేశించి ప్రతిపాదించబడింది. ఏదో ఒక దేశంలో సోషలిస్టు విప్లవం జరిగి సమసమాజం ఏర్పడే అవకాశాన్ని గురించి సాంప్రదాయిక మార్క్సిజం ఎక్కడా పేర్కొనలేదు. ముఖ్యంగా వెనుకబడిన వ్యవసాయిక సమాజాల్లో విప్లవం వస్తుందని, సోషలిస్టుల సమాజం ఏర్పడుతుందని

అది భావించదు. స్టాలిన్ ప్రతిపాదించిన 'ఒక్క దేశంలో కమ్యూనిజం' అనే సిద్ధాంతం సాంప్రదాయిక మార్క్సిజానికి కొత్తదే. 1917కు పూర్వం ఎప్పుడో ప్రవాసంలో ఉండగా ట్రాట్స్కీ ప్రతిపాదించి వదిలేసిన ఈ సిద్ధాంతానే స్టాలిన్ ట్రాట్స్కీకి వ్యతిరేకంగా 1924 తర్వాత పూర్తి వివరణల తో ప్రతిపాదించారు. లెనిన్ కూడా దాన్ని గురించి ప్రస్తావించిన ఆయన దానికంతగా ప్రాముఖ్యం ఇవ్వలేదు. ఒక బుకారిన్ మాత్రమే తుదివరకూ దానిలో విశ్వాసం ప్రదర్శించారు. 1924 వరకు స్టాలిన్‌కు కూడా అందులో విశ్వాసం లేదు. తాను రాసిన పుస్తకం లెనినిజం లో ఒక్క దేశంలో కమ్యూనిజాన్ని వ్యతిరేకిస్తూ ఆయన ఏమన్నాడో గమనించాలి.

Overthrowing the power of the bourgoisie and establishing the power of the proletariat in one country does not yet ensure the complete victory of socialism. The principal task of socialism – the organisation of socialist production has still to be fulfiled. Can this task be fulfil can the final victory of socialism be achieved in one country without the joint efforts of the proletarians in several advanced countries? No, it can't.

కానీ 1924 తర్వాత 'ఒక్క దేశంలో కమ్యూనిజం విజయవంతం కాగలదన్న విశ్వాసాన్ని ప్రకటించారు. ట్రాట్స్కీ తన 'శాశ్వత విప్లవ' సిద్ధాంతంలో రష్యాలో సోషలిజం సాధ్యం కాదన్న నిరాశాభావాన్ని వెలిబుచ్చటాన్ని 'అదోక రకమైన మెన్షివిజం' గా స్టాలిన్ హేళన చేశారు. రష్యాలో సోషలిజం సాధించే అవకాశం ఉందని అందుకు ఇతర దేశాలలోని కార్మిక వర్గపు మద్దతు నిజానికి అవసరమేనని స్టాలిన్ భావించారు. అలాంటి మద్దతు లభించకపోయినా రష్యాలో సోషలిజాన్ని స్థాపించవచ్చు. గానీ దాన్ని సంపూర్ణంగా సాధించలేమని అది తిరిగి బూర్జువా సమాజంగా మారే అవకాశాలు ఉండవచ్చని స్టాలిన్ పేర్కొన్నారు. 'ఒక్క దేశంలో కమ్యూనిజం' నిజానికి లెనిన్ సిద్ధాంతమేనన్నాడు స్టాలిన్. బలవంతపు సమిష్టి వ్యవసాయ క్షేత్రాల వ్యవస్థీకరణ, తద్వారా భారీ పరిశ్రమాభివృద్ధి సాధించి రష్యాను బలవత్తరమైన దేశంగా మార్చాలన్న ఏకైక లక్ష్యం తప్ప 'ఒక్క దేశంలో కమ్యూనిజం' సిద్ధాంతానికి గతితార్కిక చారిత్రక భౌతిక వాదపు వాసనలేవి లేవు. సమకాలీన ప్రపంచం చరిత్రలో అతిస్వల్ప వ్యవధిలో అమోఘమైన ఫలితాలిచ్చిన ఇంతటి అసమానమైన విధానాన్ని ఏ ప్రభుత్వము ఊహించి ఎరుగదు. కేవలం 10 సంవత్సరాలకాలంలో రష్యన్ మిలటరీ రెండవ ప్రపంచ యుద్ధంలో జర్మన్ దాడిని తిప్పి కొట్టి అసమానమైన ధైర్య సాహసాలు ప్రదర్శించిన సైనిక శక్తిగా రూపొందింది. అసమానమైన పారిశ్రామికీకరణను సాధించింది. ఈ అభివృద్ధినంతటిని సాధించేందుకు అనుగుణమైన స్థిరమైన రాజకీయ వ్యవస్థను దానిని శక్తివంతంగా నిర్వహించగల పార్టీని రూపొందించింది నిరక్షరాస్యతలో కొట్టుమిట్టాడే రైతాంగాన్ని అక్షరాస్యుల్ని చేసి పారిశ్రామిక రంగానికి అవసరమైన సాంకేతికంగా బలమైన పారిశ్రామిక శక్తిని సృష్టించింది. భారీ పరిశ్రమలను నడిపించగల ఇంజనీర్లను, సాంకేతిక నిపుణులను, మేజర్లను, శాస్త్రజ్ఞులను, అతి కొద్ది కాలంలోనే తయారు చేయగలిగింది. దీనినే స్టాలిన్ పైనుండి మోపబడ్డ విప్లవం (Revolution from above) గా వర్ణించారు. రెండు శతాబ్దాలకు పైగా అష్ట కష్టాలు పడి ఇంగ్లాండ్ సాధించిన పారిశ్రామికాభివృద్ధిని రష్యా రెండు దశాబ్దాలలో సాధించింది. పారిశ్రామికాభివృద్ధికి అవసర మైన పెట్టుబడిని సమకూర్చుకోవటం కోసం ఇంగ్లాండ్ రెండు దశాబ్దాలు అనుభవించిన కష్టనష్టాల్ని రష్యన్ ప్రజానీకం రెండు దశాబ్దాల్లోనే అనుభవించవలసి వచ్చింది.

పెట్టుబడి ఆవిర్భవాన్ని, సంచయాన్ని గురించి పేర్కొంటూ మార్క్స్

Capital comes into the world soiled with mire from top to toe, and oozing blood from every pore, అన్నాడు.

అభివృద్ధిచెందిన పశ్చిమ దేశాలకు దీటుగా భారీ పారిశ్రామికాభివృద్ధిని సాధించటానికి రష్యా ధారపోసింది రక్తము, కన్నీళ్ళే. దీన్ని 'ఒక్క దేశంలో సోషలిజం' అనే మొండి సిద్ధాంతంతో నిర్దాక్షిణ్యంగా సాధించినవాడు స్టాలిన్. దీని ఫలితంగా రష్యాలో ఏర్పడింది సోషలిస్టు సమాజమా లేక జాతి రాజ్యమా? అనే అనుమానాలు కలగడం సహజమే. రాజ్యమే ఉత్పత్తి శక్తుల యజమాని అన్నంతవరకు రష్యా సోషలిస్టు సమాజమే. కానీ ఉత్పత్తి శక్తులను జాతీయం చేయటం (Nationalisation) సోషలిజం అవుతుందా? సబైన్ ఈ విషయాన్నే ప్రస్తావించి –The Concept of National State, which is also socialist, was from the stand point of marxism philosophy, a logical monostrosity ... అన్నారు.

మార్క్స్, ఆయన అనుయాయులు జాతీయతా భావాన్ని భూస్వామ్య వ్యవస్థ అవశేషమని, దేశభక్తి అని భావాన్ని బూ ర్జువా వర్గాలు శ్రామికుల్ని దోచుకోవటానికి ప్రచారంచేసే తప్పుడు చైతన్యంలో భాగమేనని భావిస్తారు. 'కమ్యూనిస్టు మేనిఫెస్టో' లో మార్క్స్ The Workig men have no Country అని ప్రకటించారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని కమ్యూనిస్టు రాజకీయ సిద్ధాంతంపై స్టాలిన్ ప్రతిపాదించిన 'ఒక్క దేశంలో కమ్యూనిజం' ప్రభావం ఎట్టిదో బేరీజు వేయవలసి ఉంటుంది. ఐతే మనుషులు తమ చరిత్రను నిర్మించుకుంటారు. కానీ దాన్ని వారు తమ ఇష్టానుసారం నిర్మించుకోవీలులేదు వారు నివసిస్తున్న పరిస్థితులను బట్టి వారి గతానుభవాన్ని బట్టి మాత్రమే వారు దాన్ని నిర్మించుకోగలరు అన్న మార్క్స్ తాత్విక సూత్రాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని మాత్రమే సోషలిస్టు రష్యా చరిత్రను దాని నిర్మాణతని బేరీజు వేయవలసి ఉంటుంది.

స్టాలినిస్టు రష్యాలో జరిగిన దురంతాలపై ఆయన మరణానంతరం రేగిన దుమారం అంతా ఇంతాకాదు. కృశ్చేవ్ కాలంనుండి ఇప్పటివరకు 'డి స్టాలినైజేషన్' పేరుతో ప్రక్షాళన కార్యక్రమం జరుగుతూనే ఉంది. స్టాలిన్ కాలంలో రష్యా ఉక్కు పిడికిలో ఉక్కిరిబిక్కిరి అయిన మాట వాస్తవమే. కానీ రెండవ ప్రపంచ యుద్ధానంతరం రష్యా అగ్రరాజ్యంగా ముందుకు రావటానికి కారణం స్టాలిన్ కాలంలో దృఢంగా నిర్మించబడ్డ ఆర్థిక పునాదేనన్న విషయం ఎవరూ కాదనలేనిది.

## 12.16 చదువదగిన పుస్తకాలు

1. జి.పెచ్. సభైన్ మరియు టి.యల్.ధార్‌సన్ : ఎ హిస్టరీ ఆఫ్ పొలిటికల్ థీయరీ
2. డేవిడ్ మెక్ లెల్లాన్ : మార్క్సిజం ఆఫ్టర్ మార్క్స్
3. శాంటియాగ్ కారిలో : యూరో కమ్యూనిజం అండ్ ది స్టేట్
4. అవివేరి : వైరైటీస్ ఆఫ్ మార్క్సిజం

## 12.17 నమూనా పరీక్షా ప్రశ్నలు

1. మార్క్సియన్ కమ్యూనిజంలోని అస్పష్టతలను పరిశీలింపుము
2. మార్క్స్ భావాలను లెనిన్ ఏ విధంగా అన్వయించాడో వివరింపుము
3. మావోయిజాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలింపుము.

పాఠం - 11

# పార్టీ వ్యవస్థ, స్వభావము, విధులు, వివిధ దేశాలలో పార్టీ వ్యవస్థ

**PARTY SYSTEM, NATURE, FUNCTIONS, A TYPOLOGICAL ILLUSTRATION**

## 11.0. లక్ష్యం :

ఈ పాఠమును చదివిన తరువాత మీరు ఈ క్రింది విషయములను గురించి సవివరంగా వివరించగలుగుతారు.

* రాజకీయ పార్టీలు అంటే ఏమిటీ ?

*పార్టీ వ్యవస్థ అనగానేమి, వాటిలోని రకాలు

* పార్టీ వ్యవస్థల స్వభావము, విధులు

* పార్టీ వ్యవస్థల వర్గీకరణ

* వివిధ దేశాలలో వున్న పార్టీ వ్యవస్థలు

**విషయసూచిక :**

11.1 పరిచయం

11.2 రాజకీయ పార్టీల నిర్వచనాలు

11.3 రాజకీయ పార్టీల విధులు

11.3.1 ప్రాతినిధ్యం

11.3.2 మార్పిడి, సమీకరణ

11.3.3 సంఘటితం

11.3.4 అనువయం

11.3.5 రాజకీయ భర్తీ

11.3.6 విధాన రూపకల్పన

11.3.7 ప్రభుత్వంపై నియంత్రణ

11.4 పార్టీ వ్యవస్థ - రకాలు ఎ

11.4.1 ఏకపక్ష పార్టీ వ్యవస్థ

11.4.2 ద్విపక్ష పార్టీ వ్యవస్థ

11.5 పార్టీ వ్యవస్థ – అలెవ్ ఆర్బల్ వర్గీకరణ,

11.6 వైల్ ఎమారీక్ డోనాల్డ్ వర్గీకరణ

11.7. ఆల్మడ్ వర్గీకరణ

11.8 పార్టోరీ వర్గీకరణ

11.9 వివిధ దేశాలలో పార్టీ వ్యవస్థలు

11.9.1 బ్రిటన్లో పార్టీ వ్యవస్థ

11.9.2 అమెరికాలో పార్టీ వ్యవస్థ

11.9.3 ఫ్రాన్స్ పార్టీ వ్యవస్థ

11.9.4 భారతదేశంలో రాజకీయ పార్టీ వ్యవస్థ

8.9.5 అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజకీయ పార్టీ వ్యవస్థ

11.10 సారాంశం

11.11 మాదిరి ప్రశ్నలు

11.12 చదువదగిన గ్రంథాలు

## 11.1 పరిచయము :

ఆధునిక కాలంలో రాజకీయ పార్టీలు 18వ శతాబ్దపు చివరి దశలో ఆవిర్భవించినాయని చెప్పవచ్చు. ప్రాతినిధ్య సంస్థల ఏర్పాటు, ఓటు హక్కు విస్తరణ ఫలితంగా అమెరికా, ఐరోపా ఖండాలలో రాజకీయ పార్టీలు రూపుదిద్దుకోవటం మొదలు పెట్టాయి. దీనికి ముందు కాలంలో ప్రపంచ దేశాలలో ట్రెండ్స్ ఆఫ్ ఒపీనియన్ (Trends of Opinion), పాపులర్ క్లబ్స్ (Popular Clubs), ఫిలాసఫికల్ సొసైటీలు (Philosophical Societies) మొదలగునవి వుండేవి. అంటే వివిధ దృక్కోణాల నుంచి దృక్పథాలు ప్రస్ఫుటం అయ్యేవి కాని రాజకీయ పార్టీలు అనే ప్రత్యేక నిర్మితులు లేవు–

రాజకీయ పార్టీల పాత్ర విశ్వజనీనమైనది. పార్టీ రహిత రాజకీయాలను మనం ఊహించజాలము. సాంప్రదాయక దేశాలైన సౌదీ అరేబియా, థాయ్లాండ్ మినహా ప్రపంచంలోని దేశాలలో ఏకపార్టీ, ద్విపార్టీ లేదా బహుళ పార్టీలలో ఏదో ఒకటి. తప్పక వుంటుంది. వీటిలో కొన్ని జాతీయ రాజకీయ పార్టీలుగా మనుగడ సాగిస్తుండగా మరికొన్ని ప్రాంతీయ పార్టీలుగా చురుకైన పాత్రను నిర్వహిస్తున్నాయి.

## 11.2 రాజకీయ పార్టీలు - నిర్వచనాలు :

రాజకీయ పార్టీలను ప్రభుత్వానికి, సమాజానికి మధ్య "ఆవశ్యకత లింకులు" (Essential Links%)గాను, ప్రధాన రోధకశక్తి (Main Moving Force)గాను పరిగణించవచ్చు. 20వ శతాబ్దంలో రాజకీయ మనుగడలో ఇవి ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి. పార్టీ అనే పదం "పార్టర్" (Partir) అనే ఫ్రెంచి పదం నుంచి ఆవిర్భవించింది. పార్టర్ (Partir) అంటే విభజించడం అని అర్థం, రాజకీయ పార్టీల పాత్ర, స్వభావం, విధుల ఆధారంగా రాజనీతి శాస్త్రజ్ఞులు అనేక నిర్వచనాలను ఈ క్రింది విధంగా ఈ నిర్వచించారు.

**గెటిల్ :** ఒక పౌర సముదాయం రాజకీయ వ్యవస్థగా రూపొంది, ఓటు శక్తిని వినియోగపరచుకోవటం ద్వారా ప్రభుత్వాధికారంపై నియంత్రణ సంపాదించి తన విధానాలను అమలుపరచే లక్ష్యంతో పనిచేసినట్లయితే అది రాజకీయ పార్టీ అవుతుంది.

**ఎడ్మండ్ బర్క్ :** కొన్ని రాజకీయ సిద్ధాంతాల ప్రాతిపదికపై అందరి అంగీకారంతో జాతి ప్రయోజనాల కోసం సమైక్య కృషిని కొనసాగించే జన సముదాయమును రాజకీయ పార్టీ అంటారు.

**మెకైవర్ :** "రాజ్యాంగ సంబంధమైన పద్ధతుల్లో ఒక విధానాన్ని లేక సిద్ధాంతాన్ని బలపరుస్తూ ప్రభుత్వాన్ని నిర్ధారించే సంఘం రాజకీయ పార్టీ అవుతుంది".

**గిల్ క్రిస్ట్ :** "రాజకీయ పార్టీని ఈ విధంగా నిర్వచింపవచ్చు. అది పౌర సముదాయంతో కూడిన వ్యవస్థ ఒకే విధమైన రాజకీయ భావాలు లేక దృక్పథాలు ఉండి, అది సంఘటితంగా ప్రభుత్వాన్ని నియంత్రించేందుకు ప్రయత్నిస్తుంది".

**లీకాక్ :** "రాజకీయ పార్టీ అంటే సుసంఘటితులైన పౌరులతో కూడిన ఒక రాజకీయ వ్యవస్థ. అందులోని సభ్యులు ప్రజాసమస్యలపై ఇంచుమించు ఏకాభిప్రాయంతో ఉంటారు లేదా ఏకాభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తారు. ఒక సామాన్య లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంపై నియంత్రణను సంపాదించాలని ప్రయత్నం చేస్తుంటారు".

**డువర్జెర్:** "రాజకీయ పార్టీని అంటే దేశం నలుమూలలా విస్తరించి ఉండే ప్రజాసమూహాల సముదాయం ప్రజాసంఘాల కూర్పు".

**లక్షణాలు :** పై నిర్వచనాలను పరిశీలిస్తే రాజకీయ పార్టీలకు ఈ క్రింది స్వభావాలున్నట్లుగా విశదమవుతుంది.

1. రాజకీయ పార్టీ ఒక ధృడమైన సంఘమని, వదులుగా ఏర్పడిన ప్రజాసంఘం కాదని తెలుస్తుంది. ఇందులోని.. సభ్యుల సంఖ్య మరీ పరిమితంగా ఉండదు. .

2. రాజకీయ పార్టీలకు కొన్ని ఆశయాలు, లక్ష్యాలు, నమ్మిన సిద్ధాంతాలు ఉంటాయి. ఈ విషయాన్ని రాజకీయ పార్టీలను గురించి అధ్యయనం చేసిన వారందరూ ఈ విషయాన్ని వివరించారు. ఆశయాలతో పాటు పార్టీలకు నిర్దిష్టమైన కార్యక్రమాలుంటాయి.

3. ఇవి రాజ్యాంగబద్ధమైన పద్ధతుల ద్వారా ప్రభుత్వాధికారాన్ని పొందడానికి ప్రయత్నిస్తాయి. అధికార

సముపార్జనకు, విధానాల అమలుకు కార్యక్రమ నిర్వహణకు, వివిధ వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు ఇది అవసరం.

4. సమిష్టి కృషి రాజకీయ పార్టీల ఏర్పాటులో అంతర్భూతమై ఉన్న లక్షణం. అందువల్ల సభ్యుల మధ్య సమన్వయభావం, సహకార ధోరణి రాజకీయ పార్టీల అశయసిద్ధికి ఎంతో అవసరం.

5. అధికారం పొందగోరే ప్రయత్నంలో పోటీ తప్పనిసరి. దీని నిర్వహణకు పార్టీ కార్యక్రమాల నిర్వహణకు, మార్గదర్శకత్వానికి నాయకత్వం కూడా అవసరం. నాయకత్వ లక్షణాలపై కూడా పార్టీ కార్యక్రమం, నిర్వహణ నియమావళి, ఆశయసాధన ఆధారపడి వుంటాయి.

## 11.3 రాజకీయ పార్టీల విధులు :

రాజకీయ పార్టీల విలువలు రాజకీయ వ్యవస్థల స్వరూప స్వభావాలపై ఆధారపడి వుంటాయి. ఒకే రాజకీయ వ్యవస్థలో అన్ని పార్టీలు ఒకే విధమైన కర్తవ్యాలు నిర్వహించవు. ఉదాహరణకు రాజకీయ పార్టీల విధులు విస్తృతంగా వుంటాయి. వీటితో పోలిస్తే ప్రాంతీయ పార్టీలు నిర్వహించే కర్తవ్యాలు తక్కువ సాధారణంగా రాజకీయ పార్టీలు ఈ క్రింది విధులను నిర్వహిస్తాయి.

### 11.3.1 ప్రాతినిధ్యం (Representation) :

ప్రజాసమస్యలను సంబంధిత నిర్మితులకు నివేదించడంలో రాజకీయ పార్టీలు పాత్ర వహిస్తాయి. అంటే తాము ముఖ్యమని భావించిన ప్రజాసమస్యలను వ్యక్తీకరించే కృషి చేస్తాయి. ఈ వ్యక్తీకరణ చేయడంలో నాయకులు, సభ్యుల పాత్ర కూడా వుంటుంది. ఈ కర్తవ్య నిర్వహణలో ముఖ్యంగా విస్తరించి వున్న పార్టీల విషయంలో, వివిధ ప్రయోజనాలను పరిశీలించి ఒక సముదాయక నిర్ణయం తీసుకొని, ప్రయోజనాల వ్యక్తీకరణ జరుపుతాయి మరో విధంగా చెప్పాలంటే ప్రయోజనాల విషయంలో సంబంధిత వర్గాలకు, విధాన నిర్ణేతలకు మధ్య, మధ్యవర్తులుగా వ్యవహరిస్తాయి.

### 11.3.2 మార్పిడి, సమీకరణ ( Conversion, Aggregation) :

రాజకీయ పార్టీలు వ్యవస్థలోని వివిధ ప్రయోజనాలను, కోర్కెలను సమగ్ర పరిశీలన జరిపి అవి సాధించడానికి తోడ్పడే విధాన ప్రతిపాదనలు చూస్తాయి.

### 11.3.3 సంఘటితం (Integration) :

రాజకీయ పార్టీలు సంఘటన సంబంధమైన కర్తవ్యాలు నిర్వహిస్తాయి. ఉదాహరణకు రాజకీయ వ్యవస్థలోని సమస్యలను రాజకీయంలో భాగస్వాములుగా చేసి వ్యవస్థలో వారిని విలీనం చేస్తాయి. ఇలా జరగటం వల్ల విలీనంతో బాటు సామాజీకరణ, సమీకరణ కూడా సాధ్యమవుతాయి. వర్గ ప్రయోజనాలను, విభిన్న భాషా, సాంస్కృతిక సముదాయాలను, ఇతర ప్రజాసమూహాలను ఒక సాధారణ నమూనాలో చొప్పిస్తాయి. ఈ సాధారణ నమూనాయే రాజకీయ వ్యవస్థ. విలీనం చేసే సాధనమే రాజకీయ పార్టీ ఎన్నికలలో అభ్యర్థులను ఎంపికచేసి పోటీ చేయించడం ద్వారా అభ్యర్థుల పాత్రలో వ్యక్తులను విలీనం చేస్తాయి.

### 11.3.4 అనునయం (Persuasion):

రాజకీయాధికారం పొందడం సాధారణ రాజకీయ పార్టీల లక్ష్యంగా పెట్టుకొంటుందని తెలుసుకొన్నాం. ఈ లక్ష్యసాధనకు పార్టీలకు ప్రజల అండదండలు అవసరం. దీనిని పొందుట కోసం పార్టీలు తమ విధానాలను ప్రజాప్రయోజనాలు సాధించడానికి అనువైనవిగా రూపొందిస్తాయి. విధానాలను ప్రజల ముందుంచుతాయి. పార్టీలు కొన్ని విలువలను, సూత్రాలను నమ్ముతాయి. నిర్ణీతమైన సిద్ధాంతం వాటికి వుంటుంది. వీటికి అనుగుణంగా విధానాలు నిర్ణయించి. ప్రజల మద్దతు పొందడానికి ఇవి నిరంతరం కృషి చేస్తాయి.

### 11.3.5 రాజకీయ భర్తీ (Political Recruitment) :

రాజకీయాల నిర్వహణ రాజకీయ పార్టీలు లేకుండా ఊహించడానికి వీలులేనిది. ఈ నిర్వహణ గమనంలో నాయకులు, ఉపనాయకులు, సాధారణ సభ్యులు మొదలైన పాత్రధారులు రాజకీయ పార్టీలో వుంటారు. ఒక విధంగా చెప్పాలంటే రాజకీయ పార్టీల ద్వారానే నాయకత్వం ఆవిర్భవిస్తుంది. అలాగని నాయకత్వ లక్షణాలున్న వ్యక్తులు పార్టీ ఆవిర్భావానికి దోహదం చేయరని కాదు. ఎన్నికలలో, పోటీలో తగిన అండదండలు అభ్యర్థులకు అందిస్తాయి. పార్టీకి చెందని వ్యక్తులు, ఉన్నత రాజకీయ పదవులు పొందటం చాలా అరుదైన విషయమని చెప్పవచ్చు. ఒకవేళ పార్టీకి చెందకపోయినా ఏదెవా సారీ మరుతు గోపితే నరసింగర 8.3.6 విధానాల రూపకల్పన (Policy Formulation) విధాన నిర్ణయములో వర్గాల ప్రయోజనాలను పార్టీలు చర్చిస్తాయి.

అటుమీదట అమలు చేయవలసిన విధానాలను, కార్యక్రమాలను నిర్ణయిస్తాయి. ఈ విధంగా పొందికైన సందర్భోచితమైన విధాన నిర్ణయంలో భాగస్వాములుగా పార్టీలు వ్యవహరిస్తాయని చెప్పవచ్చు.

### 11.3.7 ప్రభుత్వంపై నియంత్రణ ( Control of Governmeñ) :

ప్రభుత్వంపై నియంత్రణ కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలు అనేక విధాలుగా అమలుపరుస్తాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాలలో అధికార పార్టీ కార్యక్రమాలను, విధానాలను విమర్శించడంలో ప్రతిపక్షాలు నియంత్రణ విధిని నిర్వహిస్తాయి. ఈ విధమైన నియంత్రణ వల్ల ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించడానికి వీలుంటుంది.

## 11.4 పార్టీ వ్యవస్థ – రకాలు :

రాజకీయ పార్టీలను వర్గీకరించడానికి రాజనీతిశాస్త్రజ్ఞులు అనేక రకాలైన ప్రయత్నాలను చేశారు. సంఖ్య సిద్ధాంతము, నాయకత్వము, విధాన గమనం మొదలైన విషయాల ఆధారంగా ఈ వర్గీకరణ చేయడం జరిగింది.

ఆధునిక రాజ్యాలలో ప్రాబల్యం పొందిన పార్టీల సంఖ్య ఆధారంగా పార్టీ వ్యవస్థని మూడు రకాలుగా రాజనీతి శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. అని ఏక పార్టీ వ్యవస్థలు (Single Party System), ద్విపక్ష పార్టీ వ్యవస్థలు (Bi Party System), బహుళ పార్టీ వ్యవస్థలు (Multiple Party System) అను మూడు తరగతులుగా

రాజనీతి శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

### 11.4.1 ఏకపక్ష పార్టీ వ్యవస్థలు ( Single Party System) :

ఏకపక్ష వ్యవస్థలు కమ్యూనిస్టు దేశాలలోను, కొన్ని ఆఫ్రికా దేశాలలోను మరియు నియంతృత్వ రాజ్యాలలోను, కొన్ని ప్రజాస్వామ్య రాజ్యాలలో కూడా ఈ వ్యవస్థ కనిపిస్తుంది. రాజకీయ పార్టీలన్నియు ప్రభుత్వమును ఏర్పాటు చేయునపుడు ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తాయి అనుటలో సందేహము లేదు. రాజకీయపార్టీ లేనిదే ప్రభుత్వం యొక్క కార్యకలాపములను సవ్యముగా జరుపుకొనజాలవు. ఒక పార్టీగల వ్యవస్థలో అధికారములన్నియు కేంద్రీకరింపబడి వుంటాయి. దీని ఆధారముగా ప్రభుత్వము తమ యొక్క విధులను నిర్వహించడం జరుగుతుంది. "ఈ వ్యవస్థలో పార్టీ, ప్రభుత్వము కలిసి కార్యకలాపాలను కొనసాగిస్తాయి. వాస్తవానికి ప్రభుత్వానికి పూర్తిగా పార్టీ మాత్రమే నియంత్రణ చేస్తుంది"..

ఒకే రాజకీయ పార్టీ ఉన్నందువల్ల ఏకీకృత లక్ష్యం, సమర్థవంతమైన సమీకరణ, పటిష్టమైన విలీనీకరణకు అవకాశమున్నదని ఈ రకమైన వ్యవస్థను బలపరచేవారు వాదిస్తారు. విధాన నిర్ణయంలో సామర్థ్యం వ్యవస్థీకరణలో పటిష్టత, సిద్ధాంతపరమైన స్పష్టత మొదలైన యితర ప్రయోజనాలు సమకూరుతాయని కూడా అంటారు. సోవియట్ యూనియన్, పోలెండ్, టర్కీ, చైనా వంటి దేశాలలో ఒకే పార్టీ వ్యవస్థలు పనిచేశాయి.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత టర్కీ, జర్మనీ, ఇటలీ మొదలగు దేశాలలో ఏకపార్టీ ప్రభుత్వాలు ఏర్పడినాయి.. ఆర్థికముగా చితికిపోయిన జర్మనీలో హిట్లర్ స్థాపించిన నాజీ పార్టీ ప్రభుత్వాన్ని 1934లో నెలకొల్పింది. అదే విధంగా ఇటలీలో ఏర్పడిన ఆర్థిక దుస్థితి నుండి బయటపడుటకు ముస్సోలిని ఆధ్వర్యంలో పాసిస్టు పార్టీ 1922లో ఏర్పడింది. ఈ రెండు దేశాల్లో కమ్యూనిస్టులు రెచ్చగొట్టిన అరాచక కల్లోలం ఫలితంగా ఏర్పడిన అశాంతి ఈ నాయకులు ఆవిర్భవించుటకు తోడ్పడింది. వీరు ప్రజలు కోరిన శాంతిభద్రతలను నెలకొల్పినారు. వారు పాలించిన కొద్ది కాలంలోనే ఆర్థికంగా, శాస్త్రీయంగా, సైనికంగా ఆధిపత్యాన్ని నెలకొల్పారు. ఈ దేశాలు బ్రిటన్, ఫ్రాన్సు, సోవియెట్ యూనియన్ల తో అన్ని రంగాలలో పోటీపడి విజయాన్ని సాధించాయి. వారు సాంఘిక, ఆర్థిక సమస్యలకు పరిష్కారాలను తమ పార్టీ నాయకత్వం ద్వారానే సాధించారు. జర్మనీ, ఇటలీ సహాయంతో స్పెయిన్లో జనరల్ ఫ్రాంకో నియంతృత్వ చీకపెక్ష రాజ్యాన్ని స్థాపించాడు. అలాగే పోర్చుగల్లో సాలాజర్, ఈజిప్టులో కల్నల్ నాసర్ ఏకపక్ష ప్రభుత్వాలను స్థాపించారు, రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఆసియా, ఆఫ్రికా ఖండాలలో భారతదేశం తరువాత ఒక్కొక్క రాజ్యం స్వాతంత్ర్యాన్ని పొందాయి. ఆయా దేశాలలో స్వాతంత్ర్య పోరాటాలు ఒకే ఒక్క పార్టీ నేతృత్వములో జరిగి ఫలితం సాధించినప్పటికి ఆ తరువాత మతం, తెగ, జాతి, ప్రాతిపదికగా వేర్వేరు పార్టీలుగా చీలిపోవడం మొదలుపెట్టాయి. ఈ తీరును గమనించిన కొన్ని ఆఫ్రికా రాజ్యాలు ముఖ్యంగా ఘనా, కెన్యా ఒకే ఒక్క పటిష్ట పార్టీ పద్ధతిని ఏర్పాటు చేసుకోవాలని నిశ్చయించుకొన్నాయి. చాలా వరకు ఆఫ్రికా రాజ్యాలు ఒకే పార్టీ పద్ధతి ప్రజాస్వామ్యం (One Party System of Dermocracy)ను అనుసరిస్తున్నాయి.

### 11.4.2 ద్విపక్ష పార్టీ వ్యవస్థ: ప్రొఫెసర్ మైకేల్ కర్టిస్ ( Micheul Curtis) :

అను రాజనీతిశాస్త్ర పండితుడు కంపారిటివ్ గవర్నమెంట్ అండ్ పాలిటిక్స్ అను గ్రంథంలో రెండు పార్టీల పద్ధతిని యిలా నిర్వచించాడు. ఏ దేశంలో ఇతర రాజకీయ పార్టీలు ఉన్నప్పటికి, అవి శాసనసభ కొన్ని స్థానాలను సంపాదించుకోగలిగిన ముఖ్యంగా రెండు పార్టీలు మాత్రమే ప్రధాన ప్రతిస్పర్థులై రాజకీయ నియంత్రణను వహించగలుగుతాయో ఆ దేశం రెండు పార్టీల పద్ధతి గలదని చెప్పవచ్చు. ప్రొఫెసర్ లెస్లీవిల్సన్ "ది డెమోక్రాటిక్ సివిలిజేషన్" అనే గ్రంథంలో రెండు పార్టీల పద్ధతిని ఈ క్రింది విధంగా వివరించాడు.

1 రెండు పార్టీలను మించి ఇతర పార్టీలు ఒక నిర్దిష్ట కాలంలో అధికారం పొందే అవకాశం ఉండరాదు.

2. రెండు పార్టీల్లో ఒకటి తగినంత మెజారిటీతో శాసనసభా స్థానాలను గెల్చుకొని, మూడోపార్టీ సహాయాన్ని ఆపేక్షించకుండా, ప్రభుత్వ అధికారాన్ని వహించగలగాలి.

3. కనీసం కొన్ని దశాబ్దాల కాలంలో రెండు పార్టీలు మాత్రమే ఒకటి కాకుంటే, ఇంకొకటి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వాధికారంలో వుండి వుండాలి.

పై వివరణ ఒక రాజకీయ వాస్తవాన్ని స్పష్టం చేస్తుంది. రెండు శక్తివంతమైన పార్టీలు ఉండగా ఇతర పార్టీలు కూడా వుంటే వుండవచ్చు. అయితే అవి గణనీయాలు. కావున కాలక్రమంలో ఒక పెద్ద పార్టీ అవతరించి దాని స్థానాన్ని ఇంకో పార్టీ పొందవచ్చు. బ్రిటన్లోనే ఇలాంటి సంఘటన జరిగింది. 1929లో లిబరర్ పార్టీ అంతరించగా దాని స్థానాన్ని లేబర్ పార్టీ. పొందింది. ఒక శక్తివంతమైన పార్టీకి కాలదోషం పట్టి క్రమంగా అంతరించిపోతున్న దశలో మూడోది నెమ్మది నెమ్మదిగా ఎదుగుతూ పెద్ద పార్టీగా రూపొందవచ్చు. 1918 నుంచి 1931 మధ్య కాలంలో లిబరర్ పార్టీ అంతరించిపోతూ వుండగా అదే కాలంలో లేబర్ పార్టీ బలపడి దాని స్థానాన్ని పొందింది. చిల్లర పార్టీలు ఎన్ని వున్నా, అది రెండు పెద్ద పార్టీలు ప్రభుత్వ అధికారం కోసం పోటీపడటాన్ని ప్రభావితం చేయనంత కాలం ఆవేశంలో రెండు పార్టీల పద్ధతిగలదనే చెప్పాల్సి వుంటుంది. ఈ కొలమానాన్ని ప్రమాణంగా తీసికొన్నట్లయితే బ్రిటన్ రెండు పార్టీల పద్ధతిగల రాజ్యమని నిశ్చయముగా చెప్పవచ్చు. బ్రిటన్లో వలనే ఆంగ్లభాష మాట్లాడే అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండు మొదలైన రాజ్యాల్లో రెండు పార్టీల పద్ధతి అమలులో వుంది. జపాన్లో కూడా రెండు పార్టీల పద్ధతి అమలులో వుంది.

### 11.4.3 బహుపార్టీ వ్యవస్థ ( Multiple Party System)

ఏ దేశములోనైతే రెండు పార్టీలకంటే ఎక్కువ సంఖ్యలో రాజకీయ పార్టీలు క్రియాశీలకమై వుండి ప్రభుత్వ అధికారం కోసం పరస్పరం పోటీపడుతుంటాయో అటువంటి వ్యవస్థను బహుళపార్టీ వ్యవస్థగా చెప్పవచ్చు. లిప్లిలిప్సన్ అభిప్రాయంలో దేశ జనాభా జాతి, ఉపజాతి, ఆ భాష, మతం, ప్రాంతం మొదలైన వైవిధ్యాలతో కూడి వున్నప్పుడు ఆయా జనసముదాయాల ఆకాంక్షలను వ్యక్తం చేయడానికి అనేక పార్టీలు ఆవిర్భవించి రూఢి పొందుతాయి.

బహుళ పార్టీ వ్యవస్థలు ఇండియా, ఫ్రాన్స్, ఇటలీ, పశ్చిమ జర్మనీ, స్విట్జర్లాండ్, నికరోగోవా మొదలైన

లాటిన్ అమెరికా దేశాలలో కలవు. స్విట్జర్లాండ్ దేశములో బహుళ పార్టీ వ్యవస్థ అమలులో వున్నది. ఆ దేశంలో వివిధ జాతులు, మతములకు చెందిన ప్రజలు మరియు వివిధ భాషలు మాట్లాడే ప్రజలు వున్నారు. స్విట్జర్లాండ్లోని ప్రజలు ప్రధానంగా ఆరు భాషలు. మాట్లాడతారు. వివిధ జాతుల ఆశలు మరియు ఆశయాలను ప్రతిబింబించుటకు వివిధ రాజకీయ పార్టీలు ఏర్పడినవి. ఈ దేశంలో సుమారు 14 రాజకీయ పార్టీలు వున్నవి. ఫ్రాన్సులో 35 రాజకీయ పార్టీలుంటే భారతదేశంలో సుమారు 90 పార్టీలు వున్నాయి.

## 11.5 పార్టీ వ్యవస్థ- ఆలివ్ ఆర్. బాల్ వర్గీకరణ :

మాడర్న్ పాలిటిక్స్ గవర్నమెంట్ అనే తన గ్రంథంలో ఆలెన్ ఆర్. బాల్ అను ఒక రాజనీతి శాస్త్రవేత్త ప్రపంచ రాజ్యాలలో పార్టీ పద్ధతుల తీరుతెన్నులను విమర్శనాత్మకంగా పరిశీలించి వాటిని ఏడు రకాలుగా వర్గీకరించాడు. ఆ ఏడు రకాలను ఈ క్రింది విధంగా చెప్పటం జరిగింది.

1. అస్పష్టమైన రెండు పార్టీల పద్ధతి, ఉదాహరణ అమెరికా (USA)
2. స్పష్టమైన రెండు పార్టీల పద్ధతి. ఉదా: బ్రిటన్, ఆస్ట్రేలియా , పశ్చిమ జర్మనీ
3. క్రియాశీలమైన అనేక పార్టీల పద్ధతి. ఉదా: నార్వే, స్వీడన్
4. అస్థిరమైన అనేక పార్టీల పద్ధతి. ఉదా: ఇటలీ, ఫ్రాన్స్
5. ప్రభావశాలి పార్టీ పద్ధతులు. ఉదా: భారతదేశం, మలయా
6. సర్వాధికారయుతమైన ఒక్క పార్టీ పద్ధతి. ఉదా : నాజీ జర్మనీ, సోవియట్ రష్యా
7. శక్తివంతమైన ఒక్క పార్టీ పద్ధతి.

### 1. అస్పష్టమైన రెండు పార్టీల పద్ధతి ( Indistinct Two Party System):

ఈ పద్ధతిలో ప్రజాసమూహం (%మీుం౦%) గల పార్టీలు వుండవు. పార్టీలకు భావాత్మక ఆదర్శాలు కూడా గొప్పగా వుండవు. పార్టీ వ్యవస్థయైనా క్రమబద్ధంగా వుండదు. పార్టీ వికేంద్రీకరణ పద్ధతిపై పనిచేస్తుంది. దీనితో రెండు పార్టీలు కేవలం ఎన్నికల్లో ఓట్లు సంపాదించడమే ఒక లక్ష్యంగా వుంటుంది.

### 2. స్పష్టమైన రెండు పార్టీల పద్ధతి ( Distinct Two Party System) :

ఈ పద్ధతిలో పార్టీలు వర్గ ప్రాతికపదికగా ఏర్పడి, కేంద్రీకృత వ్యవస్థ వుండడం.

### 3. క్రియాశీలమైన అనేక పార్టీల పద్ధతి ( Workding Multi Party System) :

ఈ పద్ధతిలో రెండు కంటే ఎక్కువ పార్టీలు వుంటాయి. అయితే ఈ పార్టీలన్నీ రెండు పార్టీల పద్ధతిలో వలె ఇంచుమించు ఒకే తరహాలో పనిచేస్తుంటాయి. ఉదాహరణకు నార్వే, స్వీడన్లో కన్సర్వేటివ్లు, కృష్ణకారులు, క్రిస్టియన్ పార్టీలు దక్షిణపంథా దిశకు ఆవర్జితమై సోషల్ డెమోక్రటిక్ పార్టీలను వ్యతిరేకిస్తాయి.

### 4. అస్థిరమైన అనేక పార్టీల పద్ధతి ( Unstable Mull-Party System) :

ఈ పద్దతిలో రాజకీయ పార్టీలో ఏ ఒక్కటి సుస్థిర ప్రభుత్వాన్ని ప్రజలకు యివ్వలేదు. ఏ ఒక్క పార్టీకి మెజారిటీ లభించని కారణం చేత సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటై పేకమేడలవలె కుప్పకూలిపోతుంటాయి. ఐదో రిపబ్లిక్ రాజ్యాంగం అమలు జరిగేవరకు ఫ్రాన్సు పరిస్థితి.

ఇలానే వుండింది. నేటికి గూడా ఇటలీలో సుస్థిర ప్రభుత్వాలు రాజాలకపోతున్నవి. చిన్న దేశమైన గ్రీసులో కూడా పరిస్థితి.

**5. ప్రభావశాలి పార్టీ పద్ధతి ( Dominant Party System) :** అనేక పార్టీలు వున్నప్పటికీ, ఒక పార్టీ అన్నిటికన్నా ఎక్కువ ప్రభావశాలియైన ప్రభుత్వాధికారాన్ని కైవసం చేసుకొని వాటి ఉనికిని నామమాత్రం చేయడం జరిగితే అది ప్రభావశాలి పార్టీ పద్దతి అనడం జరుగుతుంది. నవంబర్ 1989లో కాంగ్రెస్ పార్టీ మంచి నేషనల్ ఫ్రంట్ పార్టీ ప్రభుత్వ అధికారాన్ని కైవసం చేసుకొనేవరకు మనదేశంలో ఈ పద్ధతి ప్రస్ఫుటంగా ఉండేదని రాజనీతిశాస్త్ర పండితుల అభిప్రాయం. అయితే నవంబర్ 1989 ఎన్నికల తరువాత పద్ధతి మారిపోయింది.

**6. సర్వాధికారయుతమైన ఒక్క పార్టీ పద్ధతి ( Totalitarian One Party System) :** ఈ పద్ధతిలో సర్వాధికారాలు పార్టీ చేతుల్లో ఉంటాయి. అది సమాజం వ్యక్తికి సంబంధించిన సాంఘిక, ఆర్థిక, రాజకీయ విషయాలపై అధికారం చూపుతుంది. రెండు ప్రపంచ యుద్ధాల మధ్య కాలంలో ఐరోపా ఖండంలో వెలసిన పాసిస్టు పార్టీ ఈ కోవకు చెందుతుంది. సోవియట్ రష్యాలో కూడా మైఖేల్ గోర్బచేవ్ స్వేచ్ఛా సమాజం (Glassnost) సమాజ పునర్నిర్మాణం (Perestraika) వివాదం లేవనెత్తక పూర్వం కమ్యూనిస్టు పార్టీకి ఈ విధంగానే సర్వాధికారాలుండేవని తెలిపింది.

**7. శక్తివంతమైన ఒక్క పార్టీ పద్దతి ( Powerful One Party System) :** కొన్ని ఒక్క పార్టీ పద్ధతి అమల్లో గల రాజ్యాల్లో అధికారంలో వున్న పార్టీ నియంతృత్వ ధోరణులను అవలంభించి ఇతర పార్టీలను తలెత్తనీయదు. ఈజిప్టులో సోషలిస్టు యూనియన్ పార్టీ వేరే పార్టీలన్నింటిని నిషేధించింది. కెన్యాలో కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ అధికారంలో వుండి అక్టోబరు పద్ధతి గల పాలనను నిర్వహించి కాలధర్మం పొందిన జనరల్ ఫ్రాంకో ఫలాంజ్ పార్టీవి మినహా ఇతర పార్టీలను ఆదరించలేదు.

## 11.6 నైల్ ఏమాక్ డోనాల్డ్ రాజకీయ వ్యవస్థ :


రాజకీయ వ్యవస్థలను (ఎ) సిద్దాంత ప్రాతిపదిక గల పార్టీలు (Doctrine based Parties), (బి) ప్రత్యేక సిద్ధాంతం లేని పార్టీలు (Non-doctrinal Parties) అని రెండు విభజించారు. వీటిలో మొదటిరకం పార్టీలలో నాయకులు కొన్ని సూత్రాలు, నమ్మకాల ఆధారంగా పనిచేస్తారు. సోషలిస్టు పార్టీలు ఈ కోవకు చెందుతాయని ఇతడంటాడు. వర్గ వైరుధ్యాలు, సమ్మోహనాశక్తి గల నాయకత్వం (Charismatic Leadership) మత సంస్థలు మొదలైనవి. సిద్ధాంతం లేని పార్టీలకు ప్రాతిపదికలవుతాయి. రెండో ప్రపంచయుద్ధానంతరం పశ్చిమ ఐరోపాలో రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన సునిశితత్వాన్ని పోగొట్టుకున్నాయని క్రమంగా సమాజంలో వివిధ వర్గాలు ప్రయోజనాలు ప్రకటితం చేసి, సాధించగోరే మధ్యవర్తులుగా రూపొందాయని పరిశీలకులంటారు.

## 11.7 ఆల్మండ్ పార్టీ వ్యవస్థ :

దీనిని నాలుగు విధాలుగా వివరించాడు (1) అధికారవాద పార్టీ వ్యవస్థలు (Authoritarian Party System) (2) ప్రాబల్య, అనధికార పార్టీ వ్యవస్థలు (Dominant, non-authoritarian party system) (3) పోటీయుత ద్విపార్టీ వ్యవస్థలు (Competitive wo-party system) (4) పోటీయుత బహు పార్టీ వ్యవస్థలు (Competitive multi-party systems). అధికార పార్టీ వ్యవస్థలలో సభ్యుల కోర్కెలు, అభ్యర్థనలు పార్టీ నిర్మితుల ద్వారా మాత్రవేం ప్రసారమవుతాయి. ప్రాబల్య అనధికార వ్యవస్థలలో పార్టీ అధికార వాదన్నమపరించకపోయినప్పటికి హెచ్చుస్థాయి ప్రాబల్యముంటుంది. ఇటువంటి పార్టీ వ్యవస్థలు మూడో ప్రపంచదేశాలలో ఎక్కువగా వున్నాయి. (ప్రస్తుతం వర్ధమాన దేశాలు), ఈ దేశాలలో బలమైన పార్టీలు జాతీయోద్యమాలు నడిపిన సంఘటనలు కూడా వున్నాయి. భారతదేశంలో కాంగ్రెస్ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించడమే కాకుండా స్వాతంత్ర్యము సిద్ధించిన తరువాత కూడా ప్రభుత్వాన్ని ఏర్పరచి పరిపాలన కొనసాగిస్తుంది. పోటీయుత ద్విపార్టీ వ్యవస్థలలో సజాతీయ, లౌకిక, యిచ్చిపుచ్చుకొనే ధోరణి గల రాజకీయ సంస్కృతి వుంటుంది. అంతేకాకుండా స్వేచ్ఛాయుత స్వయం ప్రతిపత్తి గల ప్రయోజక వర్గాలుంటాయి. (Autonomuos Associational Interest Groups) ఇక పోటీయుత బహుళపార్టీ : వ్యవస్థలలో విఘటన (Fragmentation) వైరుధ్యం కనిపిస్తాయి.

## 11.8 పార్టీ వ్యవస్థలు - పార్టోరీ వర్గీకరణ

పార్టీ వ్యవస్థలు - పార్టొరీ వర్గీకరణ



## 11.9 వివిధ దేశాలలో పార్టీ వ్యవస్థలు :

ప్రపంచంలోని వివిధ దేశాలలో రకాలైన పార్టీ పద్ధతులు అమలులో వున్నాయి. కొన్నిటి గురించి ఈ క్రింద వివరించడం జరిగింది.

### 11.9.1 బ్రిటన్లో పార్టీ వ్యవస్థ:

బ్రిటన్లో పార్టీ వ్యవస్థను కూడా ద్విపార్టీ వ్యవస్థగా పరిగణించవచ్చు. ప్రపంచంలో అత్యంత విరత్వం కలిగిన బాధ్యతాయుతమైన పార్టీ వ్యవస్థ బ్రిటన్లోని ద్విపార్టీ వ్యవస్థ అని చెప్పడమైంది. ఈ దేశంలో ముఖ్యమైన రెండు పార్టీలు కన్సర్వేటివ్ పార్టీ(Conservative Party), లేబర్ పార్టీ (Labour Party) ఇవి కాక లిబరర్ పార్టీ స్కాటిష్ వెల్ష్ నేషనల్ పార్టీ (Scottish Welsh National Party). The Manxis Left, The National Front మొదలైన పార్టీలు ఈ దేశంలో వున్నాయి. బ్రిటన్లో వ్యాపారస్తులు, వ్యవసాయదారులకు, కన్సర్వేటివ్ పార్టీకి దగ్గర సంబంధాలున్నాయి. ఈ సంబంధాలు ఈ సంబంధిత వృత్తులకు చెందిన పార్లమెంటు సభ్యుల ద్వారా ఏర్పడతాయి. లేబర్ పార్టీ ట్రేడ్ యూనియన్ ఉద్యమ ఫలితంగా ఆవిర్భవించింది. ఈ కారణాల వల్ల ట్రేడ్ యూనియన్లతో ఈ పార్టీ సన్నిహిత సంబంధాలు కలిగివుంటుంది.

బ్రిటన్లోని పార్టీ వ్యవస్థను గురించి రాస్తూ George Brockenndge 1988లో అంటాడు. "The British party systems is in a state of fiux" పునర్నితమైన Liberal party, Social Democratic Alliance కూడా కన్సర్వేటివ్, లేబర్ పార్టీల ఆధిక్యతను సవాలు చేస్తాయి. ఈ పరిస్థితి 70లలోనూ 80లలోనూ కూడా కన్పిస్తుంది. ఈ కారణాల వల్ల ద్విపార్టీ వ్యవస్థ కొంత ఒత్తిడిని ఎదుర్కొంది. 1980లో చివరకు కన్సర్వేటివ్ పార్టీకి సంఖ్యాబలం వున్నప్పటికి యితర పార్టీల నుంచి ప్రతిఘటనను ఎదుర్కోవలసి వచ్చింది. 1897లో Social Democratic Alliance విఫలం కావటంతో ద్విపార్టీ వ్యవస్థ తిరిగి కొంత బలం పొందిందని చెప్పవచ్చు.

స్థూలంగా చెప్పాలంటే మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు పార్టీ వ్యవస్థ ఈ దేశంలో మతపరమైన విధేయత ప్రాతిపదికగా వుండేది. అయితే లేబర్ పార్టీ అవతరణ కాలంలో (1920) వర్గం ప్రాతిపదికగా నిర్ణయానికి అవకాశమేర్పడింది. ఈ విధమైన వ్యవస్థ కూడా ఒడిదుడుకులను ఎదుర్కోవటంలో మూడో పార్టీ సముచిత స్థానం పొందటం మొదలైంది.

### 11.9.2 అమెరికాలో పార్టీ వ్యవస్థ:

రాజకీయ పార్టీలు వ్యవస్థ మనుగడకు ప్రతిబంధకాలేయని సమైక్యతకు అంతరాయం కలిగిస్తాయని మొదట్లో అమెరికా రాజకీయ నాయకులు నమ్మారు. 1796 సెప్టెంబరు నెలలో దేశప్రజలనుద్దేశించి చేసిన ప్రకటనలో అమెరికన్ రిపబ్లిక్ "Baseful effects of the spint of the party" వల్ల నష్టాన్ని ఎదుర్కోవలసి వస్తుందని అంటారు. ఇదే విధమైన అభిప్రాయాన్ని జెఫర్సన్, మాడిసన్ వంటి నాయకులు వ్యక్తం చేశారు. అయినప్పటికి అమెరికా రాజకీయ జీవనంలో రాజకీయ పార్టీలు చోటుచేసుకోవడం తప్పనిసరైంది. 1790లో అమెరికా కాంగ్రెస్లో హామిల్టన్ ప్రవేశపెట్టిన ఆర్థిక కార్యక్రమం (Economic Programme) విషయంలో సభ్యుల మధ్య బేధాభిప్రాయాలు తలెత్తాయి. దీనిలో జెఫర్సన్ వర్గీయులు అని కాంగ్రెస్ సభ్యులు రెండు

భాగాలుగా చీలిపోయారు. తరువాత కాలంలో దేశ, విదేశ విషయాలపై సభ్యుల మధ్య బేధాభిప్రాయాలు కొనసాగాయి. ఈ బేధాలు రిపబ్లికన్ పార్టీ, డెమోక్రటిక్ పార్టీల అవతరణకు దారితీసాయి. పెట్టుబడిదారీ విధానం సమర్ధించడం సమస్య ప్రాతిపదికపై రాజకీయాలు, వెసులుబాటలో కూడిన క్రమశిక్షణ ఈ వ్యవస్థ ముఖ్య లక్షణాలు. ఎన్నికలు నియమిత కాలంలో నిర్వహిస్తూ ప్రజాస్వామ్య పద్ధతుల యోగాలను భారతదేశం చేస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం. స్థూలంగా చెప్పాలంటే భారతదేశంలో' 'కాలికంగా విస్తృత ప్రాతిపదిక గల పార్టీలు వున్నాయి. పార్టీల ఆవిర్భావం ఈ దేశంలో క్రమానుగతంగా జరిగింది. అంటే మొదట వర్గాలు లేదా చీలికలు ఏర్పడి క్రమంగా అవి రాజకీయ పార్టీల స్వరూపం సంతరించుకొంటున్నాయి. చీలికలు, ఉపచీలికలు కలిగిన పార్టీలకు ముఖ్య ఉదాహరణ కాంగ్రెస్ పార్టీ. ఇక కమ్యూనిస్టు పార్టీల విషయానికి వస్తే వీటిలో %CPI, CPI(M), CPI(ML) ఇవి కాక నక్సలైట్ల చీలికలు వున్నాయి. జనతాపార్టీ ప్రభుత్వం తొలగిన తరువాత నాయకత్వ ప్రాతిపదికపై భారత రాజకీయాలలో అనేక పార్టీలు ఏర్పడ్డాయి.

పై విషయాలను బట్టి భారతదేశంలో బహుళపార్టీ వ్యవస్థ వుందని స్పష్టం అవుతుంది. కాంగ్రెస్ ఆధిపత్యం వైఖరి దీనికి ఒక కారణమని కొందరు విమర్శకులు భావిస్తారు.

భారత రాజకీయ పార్టీలను అధ్యయనం చేసిన మేధావుల అభిప్రాయంలో కేంద్రీకృత ధోరణి, అధికారయుత నిర్మితి ఏర్పాటు పార్టీ వ్యవస్థలో కనిపిస్తుంది. అంతేగాక కాంగ్రెస్, ఇతర పార్టీలలో చీలికల ఏర్పాటు ధోరణి వుంది. దీని ఫలితంగా రాజకీయ వివాదాలు విస్తృతం అవుతాయి. భవిష్యత్తులో వ్యవస్థ తీవ్ర పరీక్షను ఎదుర్కోవలసి వస్తుంది.

1967-69 మధ్య కాలంలో రాజకీయ పార్టీల అనుభవాలు తమ వైఖరిలో తగిన మార్పులు చేసుకోవలసిన అవసరాన్ని సూచించాయి. 1967 నుంచి కాంగ్రెస్‌లో అసంతృప్తి, వర్గీయులు పార్టీ నుంచి వైదొలగడం మొదలుపెట్టారు. తరువాత కాలంలో పార్టీలో పంయోజన ప్రయత్నాలు (Attempts for cohesion) జరిగాయి. కాంగ్రెస్‌కి లభిస్తున్న ఓటర్ల మద్దతు తగినంతగా లేదని, ఈ కారణం చేత స్థిరమైన రాజకీయ శక్తిగా వ్యవహరించడానికి మరింత కృషి చేయవలసి వుంటుందని కాంగ్రెస్ నాయకులు గ్రహించారు.

అనేక పార్టీలు, చాలా కాలం ఒకే పార్టీ ప్రాబల్యం, బలహీనమైన ప్రతిపక్షాలు కమ్యూవల్ ప్రాతిపదికపై కొన్ని పార్టీల ఆవిర్భావం, పార్టీ మార్పిడి ధోరణి, భారత రాజకీయ పార్టీ వ్యవస్థ ముఖ్య లక్షణాలు. పార్టీలలో కులం ప్రభావం కూడా గణనీయంగా వుండడం మరొక లక్షణం.

### 11.9.5 అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజకీయ పార్టీ వ్యవస్థ :

వర్ధమాన దేశాలలో రాజకీయ పార్టీలు వివిధ దశలలో అభివృద్ధి చెందాయి. దేశాలనే మూడో ప్రపంచ దేశాలుగా కూడా పేర్కొంటాయి. ఈ దేశాల్లోని రాజకీయ పార్టీలను అధ్యయనం చేసిన రాజనీతి శాస్త్రజ్ఞులు, పశ్చిమ రాజ్యాలలో వున్న పార్టీలను ఇవి పోలి వుంటాయని (స్వరూపం, విధులలోను) పోటీయుత బహుళపార్టీ వ్యవస్థలు ఈ దేశాలలో వుంటాయని భావించారు. కాని (Tropical Africa)లో బహుళ పార్టీ వ్యవస్థలకు బదులుగా ఏకపక్ష వ్యవస్థలు చోటుచేసుకున్నాయి. ఇవి జాతి సమైక్యతకు, సమగ్రతకు సాధనాలుగా

పరిగణించడమైనది. అందువల్ల రాజకీయాభివృద్ధికి బదులుగా రాజకీయ క్షీణత ఈ రాజ్యాలలో ఏర్పడిందని Samuel P. Hantignton వ్యాఖ్యానించారు. అధికారం ఏర్పాటుకు సహాయకారిగా వుండే ఒక ఆధునిక సంఘం (Modern organisation) పార్టీ అని యితని భావం. అయితే ఏకపక్ష వ్యవస్థలు స్థిరత్వానికి దోహదం చేయలేకపోయాయి.

**ఉదా :** 1966లో మనాలో పీపుల్స్ పార్టీ అధికారాన్ని ఒక సైనిక తిరుగుబాటు కూలబడింది. బ్రెజిల్లో 1964లోను, చిలీలో 1974లోను, ఉరుగ్వేలో 1973లోను యిటువంటి సంఘటనలు. జరిగాయి. ఆసియా ఖండంలో కూడా పాకిస్తాన్లో 1958, 1977లోను, బర్మాలో 1962లోను, ఇండోనేషియా 1965లోను, ఫిలిప్పీన్స్‌లో 1972లోను సైనిక తిరుగుబాట్లు జరగడం వల్ల అధికారపార్టీ పరిపాలన తొలగింది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పార్టీల సిద్ధాంతాలు ఆధునికమైనవైనా ఆచరణ పద్ధతులు, సంస్థాగత విషయాలు సంప్రదాయబద్ధమైనవి విమర్శించుకుంటారు. అయితే పరిస్థితులను బట్టి ఆధునిక, సంప్రదాయాల మిశ్రమ లక్షణాలను కలిగివుండడం అసమంజసం కాదని చెప్పవచ్చు.

అలీన దేశాలలో చాలాకాలం కొనసాగిన పార్టీలు కూడా లైబీరియాలో True whigs అనే పార్టీ 1878 నుంచి 1980 వరకు అధికారంలో కొనసాగింది. 1885లో స్థాపించబడిన భారత జాతీయ కాంగ్రెస్ నేటి వరకు ఒక బలమైన పార్టీగా భారతదేశంలో వ్యవహరిస్తోంది. మలేషియాలోని యునైటెడ్ పార్టీల ప్రాముఖ్యం పెరిగింది. తిరుగుబాటుని సంస్థాగతం చేసే విధంగా క్యూబాలోని కమ్యూనిస్టు పార్టీ మార్పు చెందింది. బ్రెజిల్ Movement Democratic Bragleiro Le Brazilian Democratic Movement ఒక బలహీనమైన ప్రతిపక్షంగా వుండేది. ఇది నేడు ప్రజాస్వామ్య పరిరక్షణ ఆశయంగా ప్రాధాన్యతను పెంచుతుంది. ఇరాక్లోని Bath పార్టీ 1968 నుంచి నాటకీయ ఫక్కీలో అభివృద్ధి సాధించడం మొదలుపెట్టింది. నియంత్రణా సాధనంగాను సంస్థాగతంగాను ఒకే నాయకుని ఆధీనంలో ఈ పార్టీ అభివృద్ధి చెందింది. జమైకాలో 1970 నుంచి Peoples National Party, Jamica Labour Party స్థానిక వ్యవస్థీకరణ విషయంలోను, అంతర్గత ప్రజాస్వామ్యంలోను బలం పుంజుకొన్నాయి.

ఈ దేశాలలోని సంస్థాగత కేంద్రీకరణ విషయంలో బేధాలు కలిగివున్నాయి. అధికార నాయకత్వంలో కేంద్రీకృతమైనప్పటికీ పోషకత్వ ధోరణి (Patronage) ఉంటోంది. కనుక వికేంద్రీకరణ కూడా కొంత మేరకు కనిపిస్తుంది. రాజకీయ పార్టీల పరమైన, భౌతిక సంబంధమైన ప్రేరేపణలు లేదా ప్రోత్సహాలు (Inducements) యివ్వలేకపోతున్నాయన్న తీవ్ర విమర్శ వుంది. అంతేకాకుండా పార్టీల కార్యక్రమాల నిర్వహణకు తగిన వనరులు లేకపోవడం ఈ దేశాల నాయకులు ఎదుర్కొంటున్న నిరంతర సమస్య (Parential Problem) ఇక అధికార పార్టీకి, ప్రభుత్వోద్యోగులకు మధ్య సరిహద్దు చాల అస్పష్టం. (Extremely hazy) Vicky Randall అభిప్రాయం. సాధారణంగా ఈ దేశాలలోని పార్టీ కేంద్రీకృత నాయకత్వం కలిగినవి. ఎన్నికల ప్రచారానికి తన సంస్థ సభ్యులకు మారుగా సాధారణంగా ఈ దేశాలలోని పార్టీలు ప్రత్యేక సంఘాల సభ్యులను పంపడం గమనించవచ్చు. ఉదా : స్త్రీలు, యువకులు Malsys National Organization. శ్రీలంకలోని United National Party. కెన్యాలో (Kenya Africa National Union), టాంజేనియాలో Chama Cha Mapinduzi జాంబిమాలోUnited National Inde- pendence Party ఉదాహరణలు.

సైనిక తిరుగుబాట్ల ద్వారా పదవీచ్యుతి పొందిన పార్టీలు తిరిగి అధికారములోకి వచ్చిన సంఘటనలు కనిపిస్తాయి. నైజీరియాలోను, లిబియాలో 1984లోను, టర్కీలో 1983లోను, సూడాన్లో 1986లోను, బంగ్లాదేశ్ 1985లోను . ఈ విధంగా జరిగింది. ఈ విషయాలను బట్టి రాజకీయ పార్టీలు వర్ధమాన దేశాలలో పాత్ర వహిస్తున్నాయని తెలుస్తుంది.

మూడవ ప్రపంచ దేశాలలో రాజకీయ పార్టీలను గురించి Vicky Randall సంపాదకత్వంలో ప్రచురించిన పరిశోధన వ్యాపార సంపుటిలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. ఉదా : క్యూబాలోని కమ్యూనిస్టు పార్టీ అత్యంత క్రమశిక్షణతో కూడినది. అంతేకాకుండా వ్యవస్థీకరణలో స్థిరత్వం, సమీకరణ శక్తి కలిగివుంది. దీనికి భిన్నంగా రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించే, కొంత తక్కువ కేంద్రీకృత లక్షణాలున్న, పోషకత్వం ఆధారంగా ఏర్పడిన (Patronage based) భారతదేశంలోని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ విషయంలో కొంత వెసులుబాటు కనిపిస్తుంది. మనాలో పార్టీ వ్యవస్థ పతనావ్యవస్థలో వున్నదని చెప్పవచ్చు. క్యూబా, బ్రెజిల్, ఇరాక్‌లో ఈ దశాబ్దిలో రాజకీయ విద్యార్థులు, రైతులు కార్మిక సంఘాల సభ్యులు మొదలైనవారిని ప్రచారంలో వినియోగించుకోవడం జరుగుతుంది.

## 11.10 సారాంశం :

ఆధునిక కాలంలో రాజకీయ పార్టీలు 18వ శతాబ్దపు చివరి దశలో ఆవిర్భవించినాయని చెప్పవచ్చు. ప్రాతినిధ్య సంస్థల ఏర్పాటు, ఓటుహక్కు విస్తరణ ఫలితంగా అమెరికా, ఐరోపా ఖండాలలో రాజకీయ పార్టీలు రూపుదిద్దుకోవడం మొదలుపెట్టాయి. దీనికి ముందు కాలంలో ప్రపంచ దేశాలలో ట్రెండ్స్ ఆఫ్ ఒపీనియాన్ (Trends of Opinion), పాపులర్ క్లబ్స్ (Popular Clubs), ఫిలాసఫికల్ సొసైటీలు (Philosophical Societies) మొదలగునవి వుండేవి. అంటే వివిధ దృక్కోణాల నుంచి ధృక్పథాలు ప్రస్ఫుటం అయ్యేవి కాని రాజకీయ పార్టీలు అనే ప్రత్యేక నిర్మితులు లేవు.

రాజకీయ పార్టీల పాత్ర విశ్వజనీనమైనది. పార్టీ రహిత రాజకీయాలను మనం ఊహించజాలము. సాంప్రదాయక దేశాలైన సౌదీ అరేబియా, థాయ్లాండ్ మినహా ప్రపంచంలోని దేశాలలో ఏకపార్టీ, ద్విపార్టీ లేదా బహుళ పార్టీలలో ఏదో ఒకటి తప్పక వుంటుంది. వీటిలో కొన్ని జాతీయ రాజకీయ పార్టీలుగా మనుగడ సాగిస్తుండగా మరికొన్ని ప్రాంతీయ పార్టీలుగా చురుకైన పాత్రను నిర్వహిస్తున్నాయి.

రాజకీయ పార్టీలను వర్గీకరించడానికి రాజనీతిశాస్త్రజ్ఞులు అనేక రకాలైన ప్రయత్నాలను చేశారు. సంఖ్య సిద్ధాంతము, .. విధాన గమనం మొదలైన విషయాల ఆధారంగా ఈ వర్గీకరణ చేయడం జరిగింది.

ఆధునిక రాజ్యాలలో ప్రాబల్యం పొందిన పార్టీల సంఖ్య ఆధారంగా పార్టీ వ్యవస్థని మూడు రకాలుగా రాజనీతి శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. అవి ఏకపార్టీ వ్యవస్థలు (Single Party System), ద్విపక్ష పార్టీ వ్యవస్థలు (Bi-Party System), బహుళ పార్టీ వ్యవస్థలు (Multiple Party System) అను మూడు తరగతులుగా రాజనీతి శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు.

## 11.11 మాదిరి ప్రశ్నలు :

ఈ క్రింది ప్రశ్నలకు వ్యాసరూపంలో సమాధానాలను వ్రాయండి.

1. రాజకీయ పార్టీలంటే ఏమిటి ? వాటి విధులను వివరించండి.
2. రాజకీయ పార్టీ వ్యవస్థలలోని బేధాలను పరిశీలించండి.
3. భారతదేశంలోని రాజకీయ పార్టీల వ్యవస్థలను చర్చించండి.

**లఘుప్రశ్నలు :**

1. ద్విపార్టీ వ్యవస్థ
2. అమెరికాలో పార్టీ వ్యవస్థ
3. ఫ్రాన్సులో పార్టీ వ్యవస్థ
4. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పార్టీ వ్యవస్థలు

## 8.12 చదువదగిన గ్రంథాలు:

1. జె.సి. జొహారి - కంపారిటివ్ పొలిటిక్స్
2. యస్.ఆర్, మహేశ్వరి - కంపారిటివ్ పొలిటిక్స్ అండ్ గవర్నమెంట్
3. సార్టొరీ - పార్టీ అండ్ పార్టీ సిస్టమ్
4. ఆల్మండ్ అండ్ పావెల్ - కంపారిటివ్ పొలిటిక్స్
5. డి. సూరన్ నాయుడు & కె రామచంద్రమూర్తి - తులనాత్మక రాజకీయాలు

- డాక్టర్ కె. రామచంద్రమూర్తి

# పాఠం - 12

# రాజ్యాంగ వాదం

## 12.0 లక్ష్యం :

ఆధునిక రాజకీయాల తులనాత్మక అధ్యయనంలో రాజ్యాంగ వాదానికి లేక సంవిధాన వాదానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. రాజ్యాంగ వాదం అంటే ఏమిటి? అది ఏ విధంగా అభివృద్ధి చెందింది? వివిధ రాజకీయ వ్యవస్థలలో దాని స్థానం ఏమిటి? రాజ్యాంగ వాదం ఎదుర్కొంటున్న సమస్యలు. దాని భవిష్యత్తును గురించి తెలిసికోవటం ఈ పాఠం యొక్క లక్ష్యం.

**పాఠ్యాంశ విషయ క్రమ సూచిక**


12.0 లక్ష్యం

12.1 పరిచయం

12.2 రాజ్యాంగ వాదం అర్థ వివరణ

12.3 రాజ్యాంగ వాదం రాజ్యాంగం, రాజ్యాంగ ప్రభుత్వం

12.4 రాజ్యాంగవాదం పరిణామం

- 12.4.1 గ్రీకు రాజ్యాంగ వాదం
- 12.4.2 రోమన్ రాజ్యాంగ వాదం
- 12.4.3 మధ్యయుగ రాజ్యాంగ వాదం
- 12.4.4 పునరుజ్జీవనోద్యమకాలంలో రాజ్యాంగ వాదం
- 12.4.5 ఆధునిక కాలంలో రాజ్యాంగ వాదం
- 12.4.6 ఇంగ్లాండ్లో రాజ్యాంగం
- 12.4.7 ఫ్రెంచి రాజ్యాంగ వాదం
- 12.4.8 అమెరికాలో రాజా వాదం

12.5 రాజ్యాంగ వాదం సమస్యలు, భవిత

12.6 ముగింపు

12.7 సారాంశము

12.8 మాదిరి ప్రశ్నలు

12.9 చదువదగిన గ్రంథాలు

## 12.1 పరిచయం :

తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో రాజ్యాంగ వాదాని (Coustitutionalism) కి ఒక విశిష్ట స్థానమున్నది. ప్రభుత్వ నిరంకుశ అధికారాన్ని నియంత్రించటం ద్వారా వ్యక్తి స్వేచ్ఛకు రక్షణ కల్పించే సాధనంగా రాజ్యాంగ వాదం పరిగణింపబడింది. అరిస్టాటిల్ చెప్పినట్లుగ రాజ్యం వ్యక్తి కనీస అవసరాలను తీర్చటానికి ఆవిర్భవించి, ఇంకా మంచి జీవితాన్ని ప్రసాదించటానికి కొనసాగుతుంది. కానికాలక్రమంలో ఈ రాజ్యం తన విధుల నిర్వహణలో అపరిమిత అధికారాలను సంతరించుకొని వ్యక్తి స్వేచ్ఛకు భంగకరంగా వ్యవహరించే ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రమాదాన్ని నివారించి, సమాజంలోని వ్యక్తుల ఉమ్మడి ప్రయోజనాలను పరిరక్షించటానికి, అభివృద్ధి చేయటానికి అవసరమైన ఏర్పాటును గురించి రాజనీతి తత్వవేత్తలు, మేధావులు ఆలోచన చేసినారు. రాజకీయ వ్యవస్థ స్వరూప స్వభావాలకు సంబంధించి, వ్యక్తులపై రాజ్యానికి లేదా ప్రభుత్వానికి ఉండవలసిన నియంత్రణకు సంబంధించి ఏకాభిప్రాయాన్ని సాధించటం ద్వారా ఈ సమస్యను పరిష్కరించవచ్చునని భావించటం జరిగింది. ఈ ఏకాభిప్రాయం విఫలమైనపుడు అమెరికా విప్లవం (1776), ఫ్రెంచి విప్లవం (1789), రష్యా విప్లవం (1917) వంటివి తలెత్తటం ద్వారా సమాజంలో అరాచక పరిస్థితులు చోటు చేసికుంటాయి. కాబట్టి వ్యక్తి స్వేచ్ఛకు, ఆనందానికి భంగం కలిగించే విధంగా ప్రభుత్వాధికారం అపరిమితంగా ఉండరాదని, ప్రభుత్వ విధులు పరిమితంగా ఉండాలని కొంతమంది రచయితలు వాదించినారు. ఈ వాదనను ప్రాతిపదికగా చేసికొని రూపొందినదే రాజ్యాంగ వాద భావన. అందువలననే ప్రముఖ బ్రిటీష్ రాజ్యాంగ తత్త్వవేత్త ఎ.వి. డైసీ (%ూ.ఎ. ఐఅఎవఎ%) రాజ్యాంగ వాదం "రాజ్యం యొక్క సార్వభౌమాధికార నిర్వహణను ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని చాలా వరకు ప్రభావితం చేస్తుంద"ని పేర్కొన్నాడు.

## 12.2. రాజ్యాంగవాదం - అర్థ వివరణ :

ఆధునిక కాలంలో బాగా ప్రాచుర్యాన్ని పొందిన భావన రాజ్యాంగ వాదం. రాజ్యాంగ వాదం అంటే పరిమిత ప్రభుత్వం' ఏర్పాటు. చట్టం లేదా శాసనాలచే నియంత్రించబడే రాజకీయ వ్యవస్థ ఏర్పాటు ఉండాలని ఇది కోరుకుంటుంది. వ్యక్తుల కన్నా చట్టం గొప్పదని రాజ్యాంగ వాదం భావిస్తుంది. జాతీయతావాదం, ప్రజాస్వామ్యం, పరిమిత ప్రభుత్వం అనే సూత్రాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. 'అధికార విభజన'కు ప్రతిరూపంగా దీనిని పరిగణించవచ్చు. అధికారాన్ని విభజించటం ద్వారా రాజ్యాంగవాదం ప్రభుత్వ చర్యల మీద ఒక విధమైన నియంత్రణా వ్యవస్థను నెలకొల్పుతోందని ఫ్రెడ్రిక్ (Friedric) అభిప్రాయపడినాడు. రాజ్యాంగ వాదాన్ని అధ్యయనం చేయటం ద్వారా క్రొత్త పద్ధతులను, సాధనాలను తెలిసికొని వాటిని అమలు చేయటం ద్వారా ప్రభుత్వ చర్యలను నియంత్రించవచ్చును. రాజ్యాంగ వాదమంటే ప్రభుత్వాన్ని బాధ్యత వహించేటట్లు చేసే కొన్ని సూత్రాల సముదాయం అని కూడా చెప్పవచ్చును. ఆ విధంగా రాజ్యాంగ వాదం రాజ్యంలో అత్యున్నత స్థానంలో రాజ్యాంగం ఉండటాన్ని సూచిస్తుంది. రాజ్యాంగం అనేది ప్రభుత్వ సాధనం, ఆ దేశ ప్రాథమిక చట్టం. రాజ్యాంగం ముఖ్య ధ్యేయం ప్రభుత్వ నిరంకుశ లేక ఏకపక్ష చర్యలను నివారించటం, ప్రజల హక్కులను కాపాడటం, సార్వభౌమాధికారం పని తీరును నిర్వచించటం. తద్వారా ప్రభుత్వ చర్యలపై

నియంత్రణను నెలకొల్పటం.

## 12.3. రాజ్యాంగవాదం రాజ్యాంగం, రాజ్యాంగ ప్రభుత్వం :

రాజ్యాంగ వాదాన్ని సక్రమంగా అర్థం చేసికోవాలంటే రాజ్యాంగాన్ని, 'రాజ్యాంగ ప్రభుత్వాన్ని' గురించి ముందుగా మనం తెలిసికోవాలి. ప్రభుత్వం యొక్క అధికారాన్ని, పాలితుల హక్కులను వివరించి, పాలితులకు ప్రభుత్వానికి మధ్యగల సంబంధాలు సక్రమంగా ఉండటానికి ఏర్పడిన కొన్ని సూత్రాల సముదాయాన్నే రాజ్యాంగం అని నిర్వచించవచ్చును. ఈ చట్టం ద్వారా, చట్టం వలన వ్యవస్థీకృతమైన రాజకీయ సమాజం యొక్క చట్రం లేదా నమూనా (frame) ను రాజ్యాంగం అని అంటారు. చట్రమే కొన్ని శాశ్వత సంస్థలను ఏర్పాటు చేసి వాటికి కొన్ని నిర్ణీతమైన విధులను మరియు ప్రత్యేక హక్కులను కల్పించింది. కె.సి. వేర్ అభిప్రాయంలో రాజ్యాంగం అనే పదాన్ని రెండు అర్థాలలో ఉపయోగించవచ్చు.

1) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే లేక నియంత్రించే కొన్ని సూత్రాల సముదాయాన్ని రాజ్యాంగం సూచిస్తుంది. ఈ సూత్రాలు రెండు రకాలు 1) చట్టపరమైనవి (Legal) 2. చట్టపరం కానివి (Non-legal), చట్టపరమైన సూత్రాలను న్యాయ స్థానాలు గుర్తిస్తాయి. వాటిని అమలు చేస్తాయి. అవగాహనలు, ఆచారాలు, సంప్రదాయాలను చట్ట పరంకాని సూత్రాలు అంటారు. వీటిని న్యాయ స్థానాలు గుర్తించవు. కాని అదే సమయంలో ప్రభుత్వాన్ని నియంత్రించటానికి ఈ సూత్రాలు పనికిరావు అని చెప్పజాలము. ప్రపంచంలోని చాలా దేశాలలో యున్న ప్రభుత్వాల ఏర్పాటు ఈ చట్టబద్ధమైన చట్టబద్ధం కాని సూత్రాల సముదాయం మీదనే ఆధారపడి ఉంది. ఈ సూత్రాల సముదాయాన్నే రాజ్యాంగం అంటారు.

2) రాజ్యాంగాన్ని కొన్ని సందర్భాలతో ఒక సభలేక రాజ్యాంగ పరిషత్తు ఒక నిర్ణీత సమయంలో చర్చించి, ఒక ప్రమాణ పత్రం (document) లేదా కొన్ని పత్రాల రూపంలో రూపొందించవచ్చు. అందువల్ల రాజ్యాంగం ఒక పత్రం రూపంలోకాని లేదా కొన్ని ప్రత్యేకశాసనాల సముదాయంగాని ఉండవచ్చు. ప్రపంచంలో యున్న వివిధ రాజ్యాంగాలను పరిశీలించినట్లయితే ఆయా దేశాలలో ఉన్న రాజ్యాంగాలలో ప్రభుత్వాన్ని నియంత్రణ చేసే కొన్ని చట్ట బద్ధమైన సూత్రాలు ఉంటాయి. ఈ సూత్రాలన్నింటిని ఒక డాక్యుమెంటు రూపంలో రూపొందించివారు. వీటికి విరుద్ధంగా బ్రిటన్లో ఉన్న రాజ్యాంగ సూత్రాలు ఒక డాక్యుమెంటు రూపంలో లేవు. ఈ సూత్రాలన్నీ కాలక్రమంలో అభివృద్ధి చెందినవి. అంతే తప్ప ఒక నిర్ణీత సమయంలో తయారు చేయబడినవి కావు. అందువలననే బోలింగ్ బ్రోక్ (Bolingbroke) ఇంగ్లండ్.రాజ్యాంగం కొన్ని వివేచనతో కూడిన ఖచ్చితమైన సూత్రాలనుండి ఆవిర్భవించిన శాసనాలు, సంస్థలు, ఆచారాలతో కూడి ఉన్నదని పేర్కొన్నాడు. అంతేగాక ఈ సూత్రాల ప్రాతిపదికన పరిపాలింపబడటానికి బ్రిటీషు ప్రజలు సమ్మతించినారు.

రాజ్యాంగం అంటే చట్టం ద్వారా, చట్టం వలన వ్యవస్థీకృతమైన రాజకీయ సమాజం యొక్క చట్రం లేదా నమూనా (frame) అని చెప్పుకున్నాము. ఈ చట్రమే కొన్ని శాశ్వత సంస్థలను ఏర్పాటుచేసి వాటికి కొన్ని హక్కులను, నిర్ణీతమైన అధికారాలను అప్పగించింది. "ఏ రాజ్యంలో అయితే ప్రభుత్వ అధికారాన్ని, ప్రజల హక్కులను సర్దుబాటు చేయటం జరుగుతుందో, ఆ రాజ్యాన్ని రాజ్యాంగ రాజ్యం (Constitutional

State) అని చెప్పవచ్చు. కె.సి. వేర్ (K.C. Wheare) అభిప్రాయంలో రాజ్యాంగ ప్రభుత్వం అంటే ప్రభుత్వం కంటే ఎక్కువ. దీని అర్థం చట్టం ప్రకారం నడిచే ప్రభుత్వం అని. అంతేకాని నిరపేక్ష (arbitrary) లేక ఏకపక్ష ప్రభుత్వం కాదు. రాజ్యాంగ పరిమితులకు లోబడి పనిచేసే ప్రభుత్వం, అధికారం చెలాయించే వ్యక్తుల ఇష్టాయిష్టాలను బట్టి నడిచే ప్రభుత్వం కాదు.

ఈ విధంగా రాజ్యాంగ ప్రభుత్వం అంటే కొన్ని నియంత్రణలకు లోబడి పనిచేసే ప్రభుత్వం. ఈ నియంత్రణల స్థాయి ఒక రాజకీయ వ్యవస్థనుండి ఇంకొక రాజకీయ వ్యవస్థకు మారవచ్చు. అంటే ఒక రాజకీయ వ్యవస్థలోని ఎక్కువ నియంత్రణలు, పరిమితులు ఉంటే ఇంకొక రాజకీయ వ్యవస్థలో ఈ నియంత్రణలు తక్కువ స్థాయిలో ఉండవచ్చు. నియంత్రణలు, పరిమితులు ఏ స్థాయిలో ఉన్నప్పటికి అది రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వమే. రాజ్యాంగ వాదం ఈ విధంగా పరిమిత అధికారాలున్న రాజ్యాంగ క్రమాన్ని కోరుతుంది. రాజ్యాంగ ప్రభుత్వాన్ని 'నాగరిక ప్రభుత్వం' (Civilised Government) అని కూడా అంటారు. రాజ్యాంగం యొక్క ఉనికిని రుజువు చేయాలంటే ఆ ప్రభుత్వం పరిమిత అధికారాలున్న ప్రభుత్వమై ఉండాలి. పరిపాలకులు చట్టబద్ధులై వ్యవహరించాలి. ఈ పరిమితులేకాక కొన్ని ఆచారాలు, వ్యవహారాలు, సంప్రదాయాలు రాజ్యాంగంపై ప్రభావం చూపుతాయి. ఈ వాస్తవాలను దృష్టిలో పెట్టుకుంటే రాజ్యాంగ ప్రభుత్వాలు కానివి ప్రపంచంలో ఎక్కడా వుండవు. రాజ్యాంగాన్ని ఏవగించుకునే నియంతృత్వ రాజ్యాలలో మాత్రమే రాజ్యాంగ ప్రభుత్వాలు ఉండకపోవచ్చును. అందువలన ప్రజాస్వామ్య దేశాలలో మాత్రమే రాజ్యాంగ ప్రభుత్వాలు ఉంటాయని చెప్పవచ్చు.

## 12.4 రాజ్యాంగ వాదం - పరిణామం

'రాజ్యాంగ రాజ్యం' అవతరించటం అనేది ఒక చారిత్రక ప్రక్రియ. దీని ఆవిర్భావానికి సంబంధించిన ముఖ్యాంశాలన్నీ రాజకీయ సంస్థల చరిత్రలోను, పాశ్చాత్య దేశాల రాజకీయ భావాలలోను ఇమిడి వున్నాయి. అనగా రాజ్యాంగ వాదం యొక్క పరిణామం రాజకీయ సంస్థల అభివృద్ధితో ముడిపడి వుంది. ఈ రాజకీయ సంస్థల ఆవిర్భావం పురాతన గ్రీకు, రోమన్ దేశాలలో కన్పడుతుంది. ఈ సంస్థల అభివృద్ధి మధ్యయుగంలోను, ఆధునిక యుగంలోను బాగా జరిగింది. రాజకీయ తత్త్వావేత్తలు ఈ అభివృద్ధి చెందుచున్న రాజకీయ సంస్థల నుండి ఉత్తేజం పొంది ఆదర్శప్రాయమైన పరిస్థితులలో రాజకీయ వ్యవస్థ ఏ విధంగా ఉండాలి అనే అంశాన్ని గురించి ఆలోచించటం ప్రారంభించినారు. చట్టబద్ధమైన రాజ్యాంగ క్రమంలో రాజకీయ సంస్థలు ఇంకా అభివృద్ధి చెందాలనే భావన ఈ రోజుకు కొనసాగుతున్నది. రాజ్యాంగ వాదం పరిణామాన్ని ఈ క్రింది విధంగా వివరించవచ్చు.

**12.4.1 గ్రీకు రాజ్యాంగవాదం:** రాజ్యాంగవాదం అభివృద్ధికి మొట్టమొదటిగా దోహదపడింది గ్రీకువారని చెప్పవచ్చు. వారిది రాజకీయ వేర్పాటువాదం. వారు నగరరాజ్య వ్యవస్థను కలిగియుండేవారు. నగరంలో నివసించే స్వేచ్ఛాజీవులందరికి పౌరసత్వంయుండేది. సైనిక నియంతృత్వంలో యున్న స్పార్టాను మినహాయించి, గ్రీకు నగర రాజ్యాలన్నింటిలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం యుండేది. రాజ్యాన్ని గురించి, రాజ్యంలో పౌరుల పాత్రకు సంబంధించి గ్రీకులకు కొన్ని ప్రత్యేకమైన అభిప్రాయాలుండేవి. ఒక గ్రీకు పౌరుడు వాస్తవానికి ఒక సైనికుడిగా, ఒక న్యాయమూర్తిగా, పరిపాలనా సభ సభ్యుడిగా వ్యవహరించేవాడని (స్ట్రాంగ్

అభిప్రాయపడినాడు. నగరరాజ్యంలోనే అతని భౌతిక మరియు ఆధ్యాత్మిక అవసరాలన్నీ పరిపూర్ణంగా నెరవేరేవి. గ్రీకు తత్త్వవేత్తలైన ప్లేటో, అరిస్టాటిల్ వంటివారు రాజకీయ సంస్థలను నైతిక కోణంతో అధ్యయనం చేసినారు. దాని ఫలితంగా గ్రీకు రాజ్యాంగవాదం ఊహాత్మక (Normative) మరియు నైతిక (Moral) భావాలకు నిలయమైంది. అందువలననే ప్లేటో కలలుకన్న ఆదర్శరాజ్యం అవినీతిలేని, అవినీతికి తావివ్వని తాత్వికుడైన రాజు క్రింద ఉంటుందనే విషయం ఒక భ్రాంతిగా మిగిలిపోయింది. అదే విధంగా అరిస్టాటిల్ మధ్య తరగతి ప్రజల పరిపాలన క్రింద రాజకీయ వ్యవస్థ ఉంటే బాగుంటుందని భావించాడు. ఈ వ్యవస్థ సాధించలేని మంచికి, సహించలేని చెడుకు మధ్య సమతూకం సాధిస్తుందని అభిప్రాయపడినాడు. ప్లేటో ఆలోచనా విధానంలో సాధ్యం కాని ఆదర్శ రాజ్యముంటే, అరిస్టాటిల్ ఆలోచనా విధానంలో ఆచరణీయమైన ఆదర్శ రాజ్యం ఉంది. కాని ఈ రెండు ఆలోచనా విధానాలు నగర రాజ్యం పరిధిని మించి ఆలోచించలేదు. ఫలితంగా గ్రీకు రాజ్యాంగ వాదం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ముందుకు సాగలేక విఫలమైంది. ఎర్నెస్ట్ బార్కర్ పేర్కొన్నట్లుగ ప్లేటో కలలుకన్న వివేకవంతమైన రాజరికం (enlightened monarchy) కాని, అరిస్టాటిల్ ఊహించిన మధ్యతరగతి కాని నగరరాజ్యాన్ని సరిచేయలేక పోయినవి. అంతేగాక అవి లి తమను తాము కాపాడుకునే ప్రయత్నంలో తమ ఉనికిని కోల్పోయినాయి."

**12.4.2 రోమన్ రాజ్యాంగవాదం :** నగర రాజ్య వ్యవస్థకు గ్రహణంపట్టి, రోమన్ సామ్రాజ్యం ఆవిర్భవించిన తరువాత రాజ్యాంగ వ్యవస్థలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. మేధావులు వివిధ రంగాలలోకి ప్రవేశించి, విస్తరించినారు. నైతిక విలువలు రాజకీయాలనుండి వేరుపడినాయి. సమాజం, రాజ్యం అనే పదాలు సమానత్వాన్ని కోల్పోయినాయి. వ్యక్తి ప్రాధాన్యత పెరిగింది. పౌరుని కన్న వ్యక్తి మిన్న. రాజకీయ సమూహం కన్న సమాజం మిన్న. జాతికన్న మానవత్వం మిన్న అనే అభిప్రాయాలు ప్రాచుర్యంలోనికి వచ్చాయి. వ్యక్తివాదం, విశ్వమానవ ధృక్పధం (cosmopolitanism) అనే భావనలు రాజకీయ తాత్విక ఆలోచనలకు క్రొత్త అంశాలుగా వాడుకలోనికి వచ్చాయి. రోమన్ సామ్రాజ్య పాలకులు రాజ్యాంగాన్ని ఒక ప్రభుత్వ సాధనంగా రూపొందించినారు. వీరి రాజ్యాంగం లిఖితంగాను, అలిఖితంగాను కూడ ఉంది. ఆచార సాంప్రదాయాలు, అవగాహనలు, నమ్మకాలు, ప్రభుత్వ పద్ధతులపై రాజనీతిజ్ఞులు, న్యాయవేత్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలు, వివిధ శాసనాలు, చట్టాలు, రాజ్యాంగంలో అంతర్భాగంగా యుండేవి. కాని క్రీ.పూ. 500 సం॥లో రాచరిక వ్యవస్థ అంతరించిన తరువాత 'మిశ్రమ' రాజ్యాంగం ప్రాతిపదికగా గణతంత్రరాజ్యం ఆవిర్భవించింది. ఈ వ్యవస్థలో "కౌన్సిల్ ఆఫీసులు అంతరించిన రాచరిక వ్యవస్థను ప్రతిబింబిస్తే, సెనేట్ కులీన పాలనను, ప్రజల సమావేశాలు ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబించేవి." అయితే కాలగతిలో ఈ గణతంత్ర రాజ్యవ్యవస్థ అంతరించి, రోమన్ సామ్రాజ్యం పునరుద్ధరింపబడి, బాధ్యతలేని నిరంకుశ ప్రభుత్వం అవతరించింది. ఇన్ని అవాంతరాలు చోటుచేసుకున్నప్పటికి రాజ్యాంగ వాదం అభివృద్ధికి రోమన్ రాజ్యాంగవాదం ఎనలేని సేవ చేసింది. వారు చట్టాన్ని క్రోడీకరించారు. ప్రాతినిధ్య ప్రభుత్వ వ్యవస్థకు రూపకల్పన చేసినారు. ఈ రెండు రాజ్యాంగ వాదానికి అతిముఖ్యమైన సూత్రాలుగ ఆ తరువాతి కాలంలో పరిగణింపబడినాయి. చక్రవర్తియొక్క న్యాయసార్వభౌమాధికారానికి ప్రాతిపదిక ప్రజలు అని, అతనికి అధికారం ప్రజలనుంచి సంక్రమించిందనే భావనలు మధ్యయుగంలో పాలకులను, పాలితులను ఎంతగానో ప్రభావితం చేసినాయి.

**12.4.3 మధ్యయుగ రాజ్యాంగవాదం :** మధ్యయుగాలతో కూడ రాజ్యాంగ వాదం వ్యక్తమైందనే చెప్పవచ్చు క్రీ.శ. 6వ శతాబ్దంలో రోమన్ సామ్రాజ్యం పతనం చెంది, ఫ్యూడల్ రాజ్యాలు అవతరించిన తరువాత రాజ్యాంగ వాదంలో పెనుమార్పులు చోటుచేసికున్నాయి. ఫ్యూడల్ ప్రభువులు రాజుయొక్క అధికారాన్ని పరిమితం చేసే అనేక క్రొత్త భావాలను ప్రవేశపెట్టినారు. అదే సమయంలో చోటుచేసికున్న అనాగరికుల (barbarians) దండయాత్రలు యాదృచ్ఛికమైన (haphazard) రాజకీయ, ఆర్థిక వ్యవస్థల నిర్మాణానికి దోహదం చేసాయి. నిరంతర యుద్ధాలవలన యూరప్ లో చిన్న చిన్న స్థానిక రాజ్యాలు ఏర్పడి స్థానిక స్థాయిలో ఫ్యూడల్ ప్రభువులు ఒకరితో ఒకరు సంధిచేసికోవటం ప్రారంభించినారు. ఈ రకమైన ఫ్యూడలిజమ్ పరివర్తన యుగ వాతావరణాన్ని (Phase of Transition) అధికార వికేంద్రీకరణను, విఛ్చిన్నతను ప్రతిబింబించింది. కాని కాలక్రమంలో క్రైస్తవమతం వ్యాప్తి చెందటంతో సార్వత్రికవాదం (Universalism) ముందుకు వచ్చింది. ఎక్కువమంది ప్రజలు క్రైస్తవ మతాన్ని స్వీకరించటంతో మొత్తం యూరప్ 'క్రిసెండమ్' (Christendam) గా రూపాంతరం చెందింది. రోమన్ చట్టం స్థానంలో బైబిల్ చట్టం అమలులోనికి వచ్చింది. రోమన్ అనాగరికుల (barbarians) భావాలమధ్య మంచి సంకలనం జరిగింది. ఉదాహరణకు రోమన్ల అభిప్రాయం ప్రకారం రాజు అధికారానికి ప్రజలే ఆధారమని, అనాగరికుల సంప్రదాయం ప్రకారం ప్రజలు చెప్పినట్లు రాజు వినాలని రెండు అంశాలమధ్య సయోధ్య కుదిరింది. ప్రభువులు (nobles), సేనాధిపతుల సమక్షంలో రాజుల పట్టాభిషేకం జరగటం, ప్రమాణం చేయటం అనే అంశాలు రాజుకు అధికారం ప్రజలనుంచి సంక్రమించింది. అనే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. ఈ సంఘటనలు ప్రజాస్వామిక రాజ్యాంగవాదం అభివృద్ధి చెందటానికి దోహదం చేశాయి.

రాను రాను రాజ్యాంగ వాదం అభివృద్ధికి క్రైస్తవ మతం ప్రతిబంధకమైంది. సెయింట్ ఆగస్టీన్, సెయింట్ థామస్ ఆక్వినాన్ వంటి క్రైస్తవ తత్త్వవేత్తలు లౌకిక అధికారాన్ని చర్చి అధికారానికి ఉపయుక్త (subservient) అధికారంగా మార్చారు. బిషప్ అధికారం రాజు అధికారం కంటే ఉన్నతమైనదిగా పరిగణింపబడింది. అంతేకాక పోప్ క్రైస్తవ ప్రపంచంలోని క్రైస్తవ మతాధికారులకు, లౌకిక అధికారులకు (రాజులకు) నాయకుడైనాడు. ఇటువంటి పరిస్థితి సుమారు ఎనిమిది శతాబ్దాలు కొనసాగింది. ఆ తరువాతనే క్రైస్తవ ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన రాజులు అపఖ్యాతిపాలైన మతాధికారులను ఎదిరించి వారిని పడగొట్టడానికి నిర్ణయించినారు. ఈ విధంగా జాతీయవాదం ఫ్రాన్సు, ఇంగ్లాండ్, ఇటలీలలో అభివృద్ధి చెంది ఆధునిక రాజ్యాంగ రాజ్యం ఏర్పాటుకు దారితీసింది. అసలైన రాజకీయాలు అమలులోనికి వచ్చాయి. పవిత్ర రోమన్ సామ్రాజ్య న్యాయసూత్రాలు ప్రక్కకు నెట్టబడ్డాయి.

**12.4.4. పునరుజ్జీవనోద్యమకాలంలో రాజ్యాంగవాదం :** మధ్యయుగం 14 వ శతాబ్దంలో అంతమైపోయింది. మానవత్వం, శాస్త్రీయ ఆలోచనా విధానం తిరిగి పునరుజ్జీవనోద్యమకాలంలో పుట్టినాయి. ఐరోపాకు చెందిన ప్రజలు క్రొత్త జీవన విధానం మరియు స్వేచ్ఛలను కోరుకున్నారు. సాహిత్యం, శాస్త్రం, కళారంగాలలో జరిగిన అభివృద్ధి మధ్యయుగం విలువలను సమాధిచేసి ప్రజలలో క్రొత్త విలువలను పెంపొందించింది. సాంప్రదాయ ప్రపంచానికి చెందిన నమూనాలనుండి ప్రజలు ఉత్తేజం పొందినారు. పునరుజ్జీవనోద్యమంతో బాటు, సంస్కరణల యుగం కూడ ప్రారంభం కావటంతో మధ్యయుగ భావాలైన

సార్వత్రికవాదం, పాండిత్యవాదం అంతరించి ఆధునిక లౌకిక సార్వభౌమ జాతీయ రాజ్యాల భావనలు ఆవిర్భవించినాయి. ఫలితంగా మధ్యయుగంలో విచ్ఛిన్నమైన సమగ్రమైన స్వతంత్రరాజ్యాలు ఏర్పడ్డాయి.

రాజ్యాంగ రాజ్యానికి నియంతృత్వం (absolute monarchy) ఒక ప్రతిబంధకమైంది. అజేయమైన పోప్ అధికారాన్ని నియంతృత్వ రాజులు చేజిక్కించుకున్నారు. రాజ్య సమస్యలను పరిష్కరించటానికి విప్లవమే శరణ్యమని ప్రజలు భావించినారు. మారియావిర్లి రచించిన 'ప్రిన్స్', బోడిన్ వ్రాసిన 'రిపబ్లిక్' ప్రజలను ఎంతో ఉత్తేజితుల్ని చేశాయి. ఫలితంగా పోప్ అధికారం అంతరించి, ఇంగ్లాండ్, ఫ్రాన్సు, ఇటలీ స్పెయిన్, ప్రష్యాలలో నియంతృత్వ రాజరికాలు ఏర్పాటైనాయి. అందువలననే పునరుజ్జీవనోద్యమ రాజ్యం రాజ్యాంగ పరమైనదికాదు. ఇది ప్రజాస్వామ్యం కంటే తక్కువదని పేర్కొనబడింది.

**12.4.5 ఆధునిక కాలంలో రాజ్యాంగవాదం :** ఆధునిక కాలంలో రాజ్యాంగవాదానికి సంస్థారూపం లభించింది. మత సంస్కరణోద్యమ ఫలితంగా చర్చి బలహీనపడింది. భూస్వామ్యవ్యవస్థ శిధిలావస్థకు చేరుకుని జాతీయరాజ్యాలు, వాటిలో వంశపారంపర్య పాలనలు ఏర్పడ్డాయి. ప్రజలు ప్రతిదానిని హేతుబద్ధంగా ఆలోచించటం ప్రారంభించినారు. ఫలితంగా దైవదత్తాధికార సిద్ధాంతానికి కాలం చెల్లింది. రాజ్యం మానవ నిర్మితమని, అది ప్రజల ప్రయోజనాలను కాపాడటానికి ఏర్పడిందని చెప్పే సామాజిక ఒడంబడిక సిద్ధాంతం ప్రాచుర్యంలోనికి వచ్చింది. వాటి ఫలితంగా ప్రజల హక్కులు, ప్రభుత్వ విధులు చట్టబద్ధంగా ఉండవలసిన అవసరం ఏర్పడింది.

**12.4.6 ఇంగ్లాండ్లో రాజ్యాంగవాదం :** రాజ్యాంగవాదం అభివృద్ధికి బ్రిటన్ ఎంతో దోహదం చేసింది. ట్యూడర్ రాజుల నిరంకుశ యుగం, ఎలిజిబెత్ రాణి స్వర్ణయుగంలో ముగిసింది. స్టూవర్టురాజులు ప్రజలనుండి తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. చట్టానికి రాజుకు మధ్య ఉన్నత స్థానానికి సంబంధించి 1640-48 మధ్య అంతర్యుద్ధం (civil war) చోటు చేసికుంది. యుద్ధంలో రాజు ఓటమి ప్రజల సార్వభౌమాధికారాన్ని చాటి చెప్పింది. అంతర్యుద్ధంలో సాధించగా మిగిలిన దానిని 1688 లో జరిగిన ఉదాత్త విప్లవం (Glorious Revolution) ద్వారా సాధించినారు. ఇది పార్లమెంటు సార్వభౌమాధికారానికి పునాదివేసింది. పాలనను ప్రజాస్వామికరణం చేయాలన్న ఈ ఉద్యమం ఎక్కువకాలం జరగటం వలన 1832, 1867,1884 సంస్కరణల చట్టాలు చేయబడ్డాయి. తద్వారా ప్రజలకు ఎన్నో హక్కులు లభించాయి. 1911 లో చేసిన పార్లమెంటరీ చట్టం ప్రభువుల సభ అధికారాన్ని కుదించివేసింది. దానికి 1949 లో చేసిన సవరణ ప్రభువుల సభ అధికారాలను మరింత తగ్గించింది. ఇదే సమయంలో ఆవిర్భవించిన రెండు పార్టీల వ్యవస్థ ఈ దేశంలో రాజ్యాంగవాదం అభివృద్ధికి ఎంతో దోహదం చేసింది. అంతేగాక పార్లమెంటరీ ప్రభుత్వ విధానం అమలులోనికి రావటానికి వీలు కల్పించింది. తత్ఫలితంగా రాజు వాస్తవ సార్వభౌమాధికారం తగ్గి పార్లమెంటుకు బాధ్యత వహించే మంత్రులకు అధికారం పెరిగింది. దేశంలోవున్న ప్రజలందరికి స్వేచ్ఛ. సమానత్వాలు లభించాయి. దీనినే డైసీ సమన్యాయపాలన (Rule of Law) గా పేర్కొన్నాడు.

ఈ విధంగా చాల శతాబ్దాలుగా అమలులో లేని క్రొత్త సంస్థలకు ఇంగ్లండ్ రాజ్యాంగ వాదం జీవ పోసింది. ఈ సంస్థలు ఆ తరువాతి కాలంలో ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు వ్యాప్తి చెందినాయి. ఇంగ్లండు నుంచి విముక్తి పొందిన వివిధ దేశాలు, సమూహాలు ఆ తరువాత ఇంగ్లండ్ రాజ్యాంగాన్ని

అనుసరించాయి.

**12.4.7. ఫ్రెంచి రాజ్యాంగ వాదం :** ఆధునిక రాజ్యాంగ వాదం యొక్క ప్రభావం ఫ్రాన్సు మీద కూడ పడింది. రూసో తన గ్రంథం 'సోషల్ కాంట్రాక్టు'లో మానవుడు జన్మతః స్వేచ్ఛాజీవి. కాని అతడు సర్వత్రా సంకెళ్ళలోవున్నాడు అని వ్రాసినాడు. దీని ప్రభావంతో ఫ్రాన్స్ 1789 లో తన జాతీయ అసెంబ్లీ ద్వారా మానవ హక్కుల ప్రకటన'ను వెలువరించింది. మానవులు పుట్టుకతో స్వేచ్ఛా జీవులని, వారికి సమాన హక్కులు ఉన్నాయని ప్రకటించింది. 'మానవ హక్కుల ప్రకటన ప్రాతిపదికగా 1791లో రూపొందిన ఫ్రెంచి రాజ్యాంగం ఎక్కువ కాలం నిలవలేకపోయింది. ఆనాటి అరాచక పరిస్థితులు, నెపోలియన్ నియంతృత్వం ఈ రాజ్యాంగ ప్రభుత్వాన్ని సమాధి చేసినాయి. ఆ విధంగా 1789లో తొలగించిన రాజరికం 1799లో తిరిగి ఏర్పడి 1814లో నెపోలియన్ పతనం వరకు కొనసాగింది. ఆ తరువాత రాజుల అస్థిరత్వం కారణంగా ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని తిరిగి 1875లో మూడవ రిపబ్లిక్ గా ఏర్పడింది. ఈ మూడో రిపబ్లిక్లో పార్లమెంటరీ ప్రభుత్వం, రాజ్యాంగ బద్ధమైన అధ్యక్షుడు, బాధ్యతాయుత మంత్రివర్గం ఏర్పడ్డాయి. ఈ వ్యవస్థ 1940 వరకు కొనసాగింది. రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా ఈ వ్యవస్థ చిన్నాభిన్నమైంది. 1946లో తిరిగి నాల్గవ రిపబ్లిక్ ఏర్పడింది. ఇందులో పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ, రాజ్యాంగబద్ధమైన అధ్యక్షుడు, బాధ్యతాయుతమైన కార్యనిర్వాహక వర్గం వుండేవి. కాని ఫ్రాన్స్ తన వలస రాజ్యమైన ఆల్జీరియాలో ఉన్న విప్లవ పరిస్థితులను అదుపు చేయలేక పోవటంతో 1958లో ఇరువది ఏండ్లకే ఏర్పడి క్రొత్త రాజ్యాంగం రూపొందింది. ఈ క్రొత్త రాజ్యాంగం ప్రకారం బలమైన అధ్యక్షుడు, బలహీనమైన ప్రధానమంత్రి, పార్లమెంటు ఏర్పడినాయి. దీనినే పాక్షిక అధ్యక్ష (Quari - Presidential) లేక పాక్షిక పార్లమెంటరీ వ్యవస్థ అని అంటారు. అధ్యక్షుడు చాలా బలవంతుడు కావటంవలన దీనిని 'రాచరిక రాజ్యాంగం' (Markcist constitution) అని కూడా అంటారు. ఈ విధంగా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రాతిపదికగా ఫ్రాన్స్లో రాజ్యాంగం ఏర్పడి రాజ్యాంగ వాద అభివృద్ధికి దోహదం చేసింది.

**12.4.8 అమెరికాలో రాజ్యాంగవాదం :** రూసో రచన 'సోషల్ కాంట్రాక్టు' ప్రభావం అమెరికామీద కూడ పడింది. 1776 అమెరికా స్వాతంత్ర్య ప్రకటన 'మానవులందరు సమానంగా సృష్టించబడ్డారు' అని పేర్కొంది. అంతేగాక మానవులకు అన్యాక్రాంతం చేయని కొన్ని హక్కులున్నాయని చెప్పటం జరిగింది. ప్రజల హక్కులను కాపాడటానికి ప్రజలు ప్రభుత్వాన్ని నెలకొల్పినారు. ఆ ప్రభుత్వానికి అధికారం ప్రజలనుంచి సంక్రమించింది. ఏ ప్రభుత్వమైనా సక్రమంగా పనిచేయక, ప్రజాభిమానాన్ని పొందలేని పక్షంలో దానిని మార్చే హక్కు, రద్దు చేసే హక్కు ప్రజలకుంది. ఈ ఆదర్శాల వలన ప్రభావితులైన అమెరికన్ రాజ్యాంగ మూలపురుషులు, ఫ్రెంచి రాజనీతి తత్త్వవేత్తలు, అందునా ముఖ్యంగా మాంటెస్క్యూ వివరించిన అధికార పృథఃకరణ సిద్ధాంతం (Separation of Powers) ప్రాతిపదికగా సమాఖ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కారణంగా కార్యనిర్వాహక, శాసన నిర్మాణ, న్యాయాధికారాలు వరుసగా అధ్యక్షుడు, కాంగ్రెస్, సుప్రీంకోర్టులలో పొందుపరచబడినాయి. ఆ విధంగా అమెరికా ప్రభుత్వపు మూడు అంగాలను ఒకదానితో ఒకటి వేరు చేయటం జరిగింది. అదే సమయంలో ఏ ఒక్క అంగమైనా అదుపు తప్పితే మిగతా అంగాలు సరిచేయటానికి వీలుగా 'నిరోధకాలు, సమతౌల్యాలను' (Checks and balances) అమెరికా రాజ్యాంగంలో ఏర్పాటు చేయటం జరిగింది. ఉదాహరణకు అమెరికా అధ్యక్షుడు చేసిన అన్ని నియామకాలు విదేశీ ఒప్పందాలు

ఎగువసభ అయిన సెనేట్ ఆమోదాన్ని పొందాలి. కాంగ్రెస్ ఆమోదించిన బిల్లులు చట్టంగా పరిగణింపబడాలంటే అధ్యక్షుని అంగీకారం కావాలి. ఒకవేళ ఆ బిల్లు రాజ్యాంగ విరుద్ధమైతే దానిని కాంగ్రెసు, అధ్యక్షుడు ఆమోదించినప్పటికి దానిని రద్దుచేసే అధికారం న్యాయస్థానాలకు యివ్వబడింది. ఈ విధంగా అమెరికా రాజ్యాంగం 'అధికారం అధికారాన్ని నిరోధిస్తుంది'. అన్న సూత్రంమీద ఆధారపడింది. ఈ రకమైన రాజ్యాంగ పరమైన ఏర్పాట్ల ఉద్దేశం ఏమంటే చట్ట బద్ధమైన ప్రవర్తన ప్రజలకు, ప్రభుత్వానికి ఉండాలని తెలియజేయటం. ఆధునిక లిఖితరాజ్యాంగ వాదానికి అమెరికాలో సరైన ప్రారంభం జరిగిందని మనం చెప్పవచ్చు.

## 12.5 రాజ్యాంగ వాదం సమస్యలు, భవిత

రాజ్యాంగవాదం విఫలం కావటానికి, తద్వారా రాజ్యాంగవాదంమీద నమ్మకం పోవటానికి దోహదం చేసే కారణాలు ఏమిటి ? రాజ్యాంగవాదం విఫలం కావటానికి అనేక కారణాలు కన్పిస్తాయి. కాని వాటిలో ముఖ్యంగా మూడింటిని పేర్కొనవచ్చు. అవి 1) యుద్ధాలు 2) అత్యవసర పరిస్థితి విధింపు 3) సామాజిక, ఆర్థిక తిరోగమన పరిస్థితులు. యుద్ధకాలంలో శత్రువులు దండయాత్రను ఎదుర్కోవాలనే సాకుతో ప్రభుత్వం ప్రజల హక్కులను హరించివేస్తుంది. ప్రజలకు నిర్బంధ సైనిక శిక్షణ, పత్రికలపై ఆంక్షలు, భారపరిశ్రమలను జాతీయం చేయటంవంటి చర్యలను ప్రభుత్వం చేపడుతుంది. ఆ విధంగా యుద్ధకాలంలో రాజ్యాంగ ప్రభుత్వం నాశనమైపోయినట్లు కన్పిస్తుంది. కాని ఇది అన్ని పరిస్థితులలోను రాజ్యాలలోను వాస్తవం కాకపోవచ్చు. ఉదాహరణకు రెండవ ప్రపంచ యుద్ధసమయంలో ఇటలీ, జర్మనీ, జపాన్ దేశాలలో రాజ్యాంగ వాదం పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. కాని ఫ్రాన్సు, బ్రిటన్లలో పరిస్థితి ఆ విధంగా లేదు. యుద్ధాలు అయిపోయిన తరువాత తిరిగి సాధారణ రాజ్యాంగ ప్రభుత్వాలు అవతరించినాయి. కె.సి.వేర్. పేర్కొన్నట్లు యుద్ధకాలంలో రాజ్యాంగ ప్రభుత్వాన్ని రద్దుచేసిన తీరు ఆ పరిస్థితిని బట్టి యుంటుంది. యుద్ధం అంటే రాజ్యాంగ ప్రభుత్వం నాశనం అయినట్లు కాదు. కాని రాజ్యాంగం యుద్ధ సమయంలో విపరీతమైన ఒత్తిడికి లోనౌతుంది. తాత్కాలికంగా దానిని నిలుపుదల చేయటం జరుగుతుంది.

అత్యవసర పరిస్థితిలోకూడ రాజ్యాంగాన్ని నిలుపుదల చేయటం సమర్థనీయమేనని చెప్పవచ్చు. ఇటువంటి అత్యవసర సమయంలోనే అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్ సైన్యాన్ని పంపించి, దక్షిణ రాష్ట్రాలలో చెలరేగిన అల్లర్లను అణచివేసినాడు. ఎందువల్లనంటే బానిసత్వాన్ని రద్దుచేసినందుకు దక్షిణ రాష్ట్రాలలో అల్లర్లు చెలరేగి అమెరికా అల్లకల్లోలమైంది. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఏర్పడిన విపత్కర పరిస్థితులను తట్టుకోవటానికి బ్రిటిషు ప్రభుత్వం ఎన్నో చర్యలను తీసికొంది. 1930 లో ఏర్పడిన ఆర్థికమాంద్య పరిస్థితులను ఎదుర్కోవటానికి అప్పటి అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్ట్ న్యూడీల్ శాసనాన్ని చేసినాడు. జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో భారతదేశంలో కూడ అనేక క్రొత్త చర్యలను చేపట్టడం జరిగింది. వాటిని చూసి విమర్శకులు ప్రజాస్వామ్య హత్య' గా కూడ అభివర్ణించినారు. అత్యవసర పరిస్థితి తొలగిన తరువాత అమెరికాలో పరిమిత ప్రభుత్వం ఏర్పడగా జర్మనీ, ఇటలీ, జపాన్ వంటి దేశాలలో రాజ్యాంగ ప్రభుత్వాలు సంక్షోభంలో కూరుకుపోయాయి.

ఇదే పంథాలో రాజ్యాంగవాదం విఫలం కావటానికి సామాజిక, ఆర్థిక తిరోగమన పరిస్థితులు కూడ దోహదపడవచ్చు. కరువుకాటకాలు, అనారోగ్యం, దారిద్ర్యం, నిరక్షరాస్యత, అంటువ్యాధులు మొదలైన

వాటిని నిర్మూలించటానికి కొన్ని సమయాలలో ప్రభుత్వాలు తమ విచక్షణాధికారాలను వినియోగించవచ్చు. ప్రజల ఈతి బాధలను తగ్గించటానికి బలవంతపు చర్యలను చేపట్టవచ్చు. దేశంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవటానికి ప్రభుత్వం కొన్ని సమయాలలో తక్షణ చర్యలను తీసికోవలసి యుంటుంది. అందుకుగాను ప్రభుత్వం తనకున్న పరిమితులను తొలగించుకుంటుందని కె.పి.వేర్ పేర్కొన్నారు. దేశంలో శాంతి, సౌభాగ్యాలు రాజ్యాంగ ప్రభుత్వానికి నిజమైన అనుయాయులు. వీటి అభ్యున్నతి రాజ్యంగవాద అభ్యున్నతి అని చెప్పవచ్చు.

రాజ్యాంగవాదం అంటే బాధ్యతాయుతమైన ప్రాతినిద్య ప్రభుత్వం కాకపోయినప్పటికి ఇది సర్వాధికార ప్రభుత్వాన్ని (Totalitar- ian Govemment) వ్యతిరేకిస్తుంది. రాజ్యాంగవాదం పరిమిత ప్రభుత్వాన్నే సమర్థిస్తుంది. ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా కొన్ని పరిమితులకు లోబడి కొన్ని వ్యవస్థీకృత కార్యక్రమాలను ప్రజల తరపున చేబడుతుంది. రాజ్యాంగ వాదంలో జాతీయవాదం. ప్రజాస్వామ్యం, సామ్యవాదం పొందుపరచబడి ఉంటాయి. ఉదాహరణకు భారత రాజ్యాంగం ప్రజాస్వామిక ప్రభుత్వంద్వారా సామ్యవాద తరహా సమాజాన్ని స్థాపించటానికి ఉద్దేశించింది. సమాజంలోని వివిధ వర్గాల, రాజకీయ పక్షాల సమతౌల్యంమీద రాజ్యాంగ వాదం ఆధారపడి

## 12.6 ముగింపు :

రాజ్యాంగవాదం అభివృద్ధి మానవ చరిత్రపై కొన్ని చెరగని ముద్రలను వేసింది. రాజ్యాంగ వాదం అంటే రాజ్యాంగానికి లేదా కొన్ని ప్రాథమిక శాసనాలకు బద్ధులై వ్యవహరించటం. అంటే ప్రతిదేశం రాజ్యంగబద్ధంగా పరిపాలించబడటం. ఆ విధంగా నాగరిక రాజకీయ వ్యవస్థ వ్యక్తుల ఇష్టాఇష్టాలను బట్టి గాక, కొన్ని శాసనాలను ప్రాతిపదికగా చేసికొని పరిపాలన సాగాలని నిర్దేశిస్తుంది. కోలక్రమంలో రాజ్యాంగ వాదం జాతీయతావాదం, ప్రజాస్వామ్యం, స్వపరిపాలనా ప్రభుత్వం అనే మూడు అంశాలను తనలో ఇముడ్చుకుంది. ఇప్పుడు ప్రాచీన కాలంలో యున్న నగర రాజ్యాలు కాని, మధ్యయుగంనాటి సామ్రాజ్యాలు కాని లేవు. నేడు సార్వభౌమాధికారం కలిగిన ప్రజాస్వామిక జాతీయరాజ్యాలు అంతర్జాతీయ సమాజంలో నెలకొని ఉన్నాయి. కాబట్టి రాజ్యాంగవాదం అధికారం అనేది ప్రజల చేతుల్లో ఉండాలని, దేశంలోని ఏ మార్పునా ప్రజల ఇష్టం ప్రకారం శాంతియుతంగా జరగాలని వాంఛిస్తున్నది. అంతేగాక ఆధునిక రాజ్యం సంక్షేమరాజ్యం కావటం వల్ల ఈ రాజ్యాలు స్థిరమైన పరిపాలనను అందించటంతోబాటు ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక పురోగతికి దోహధపడవలెను. ఆ విధంగా రాజకీయ రాజ్యాంగవాదం ముఖ్యలక్ష్యం సామాజిక అభివృద్ధిని సాధించటం, ప్రజల హక్కులను పరిరక్షించటం, దేశ సమగ్రాభివృద్ధికి పాటుపడటం అని చెప్పవచ్చును.

## 12.7 సారాంశం :

తులనాత్మక రాజకీయాల అధ్యయనంలో రాజ్యాంగ వాదానికి ఒక విశిష్టస్థానమున్నది. ప్రభుత్వ నిరంకుశ అధికారాన్ని నియంత్రించటం ద్వారా వ్యక్తి స్వేచ్ఛకు రక్షణ కల్పించే సాధనంగా రాజ్యాంగవాదం పరిగణింపబడింది. అరిస్టాటిల్ చెప్పినట్లుగ రాజ్యం వ్యక్తి కనీస అవసరాలను తీర్చటానికి ఆవిర్భవించి, ఇంకా మంచి జీవితాన్ని ప్రసాదించటానికి కొనసాగుతుంది. కాని కాలక్రమంలో ఈ రాజ్యం. తన విధుల

నిర్వహణలో అపరిమిత అధికారాలను సంతరించుకొని వ్యక్తి స్వేచ్ఛకు భంగకరంగా వ్యవహరించే ప్రమాదం ఏర్పడింది. ఈ ప్రమాదాన్ని నివారించి, సమాజంలోని వ్యక్తుల ఉమ్మడి ప్రయోజనాలను పరిరక్షించటానికి, అభివృద్ధి చేయటానికి అనువైన సాధనంగా రాజ్యాంగవాదాన్ని రాజకీయ పండితులు రూపొందించినారు.

రాజ్యాంగవాదం అంటే పరిమిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం. చట్టం లేదా శాసనాలచే నియంత్రించబడే రాజకీయ వ్యవస్థ ఏర్పాటు ఉండాలని ఇది కోరుకుంటుంది. వ్యక్తుల కన్న చట్టం గొప్పదని రాజ్యాంగవాదం భావిస్తుంది. ప్రభుత్వాన్ని బాధ్యతాయుతమైన రాజకీయ వ్యవస్థగా రూపొందించటం దీని లక్ష్యం. రాజ్యాంగాన్ని ప్రాతిపదికగా చేసికొని ఏర్పాటైన ప్రభుత్వాన్ని, రాజ్యాన్ని 'రాజ్యాంగ ప్రభుత్వం' 'రాజ్యాంగ రాజ్యం' అని పిలవవచ్చు. ఈ రాజ్యాంగం అనేది కొన్ని సమయాలలో ఒక సభ లేక రాజ్యాంగ పరిషత్తు ఒక నిర్ణీత సమయంలో రూపొందించిన ఒక పత్రం (document) రూపంలోకాని, కొన్ని పత్రాల సముదాయంగా కాని ఉండవచ్చు. లేదా బ్రిటన్లోవలె కాలక్రమంలో అభివృద్ధి చెందిన కొన్ని ఆచారాల. శాసనాల సముదాయంగా కూడ ఉండవచ్చు.

'రాజ్యాంగ రాజ్యం' అవతరించటం అనేది ఒక చారిత్రక ప్రక్రియ. దాని ఆవిర్భావానికి సంబంధించిన ముఖ్యాంశాలన్నీ రాజకీయ సంస్థల చరిత్రలోను, పాశ్చాత్యదేశాల రాజకీయ భావాలలోను ఇమిడి ఉన్నాయి. అనగా రాజ్యంగ వాదం యొక్క పరిణామం రాజకీయ సంస్థల అభివృద్ధితో ముడిపడి ఉంది. ఈ రాజకీయ సంస్థల ఆవిర్భావం పురాతన గ్రీకు, రోమన్ దేశాలలో కన్పడుతుంది. ఈ సంస్థల అభివృద్ధి మధ్యయుగంలోను, ఆధునిక యుగంలోను బాగా జరిగింది. దానికి అనుగుణంగా రాజ్యాంగవాదం కూడ ప్రాచీన గ్రీకు నగర రాజ్యాలలోను, రోమన్ సామ్రాజ్యంలోను అభివృద్ధి చెందింది. మధ్యయుగంలో రాజ్యాంగవాదం రోమన్ సామ్రాజ్యం విచ్ఛిన్నంతోను, అనాగరికుల దండయాత్ర మూలంగాను, క్రైస్తవమత ప్రభావంతోను కొన్ని ఒడిదుడుకులకు లోనైనప్పటికీ, రాజ్యాంగ వాదం వ్యక్తమైందనే చెప్పవచ్చు. ఆధునిక కాలంలో రాజ్యాంగ వాదానికి సంస్థారూపం లభించింది. ప్రజలు హేతుబద్ధంగా ఆలోచించటం మొదలుకావటంతో దైవదత్తాధికారం సిద్ధాంతానికి కాలం చెల్లింది. ప్రజల హక్కులు, ప్రభుత్వ విధులు చట్టబద్ధంగా యుండాలనే భావన రూపుదిద్దుకుంది. ఇది ఏ ఒక్క రాజ్యానికో పరిమితం కాక ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా తదితర రాజ్యాలలో బాగా ప్రాచుర్యాన్ని పొందింది.

## 12.8 మాదిరి ప్రశ్నలు

1. రాజ్యాంగవాదం పరిణామ క్రమాన్ని వివరించుము

2. రాజ్యాంగ వాదం అనగానేమి? ఆధునిక కాలంలో వివిధ రాజ్యాలలో నెలకొన్న రాజ్యాంగ వాదాన్ని గురించి చర్చించుకు

## లఘు వ్యాసరూప ప్రశ్నలు

1. రాజ్యంగవాదం ఆవశ్యకతను వివరింపుము

2. గ్రీకు రాజ్యాంగవాదంను గురించి విశదీకరించుము

3. బ్రిటన్లో రాజ్యాంగ వాదం అభివృద్ధిని సమీక్షించుము.

4. ఫ్రాన్సులో రాజ్యాంగవాదం పరిణామాన్ని చర్చించుము.

5. అమెరికాలో రాజ్యాంగవాదం ఏ విధంగా అభివృద్ధి చెందింది?

6. రాజ్యాంగవాదం సమస్యలను సమీక్షించుము.

## 12.9 చదువదగిన గ్రంథాలు:


1. J.C. Johari : Comparative Politics

2. S.R. Maheshwari : Comparative Government and Politics

3. S.N. Ray : Modern Camparative Politico

4. డా॥కె. రామచంద్రమూర్తి,

ఆచార్య డి. సూరంనాయుడు : తులనాత్మక రాజకీయాలు


డా॥ బి. దోసగిరి రావు

# పాఠం - 13

# అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజ్యాంగవాదం యొక్క సమస్యలు మరియు అవకాశాలు

**విషయ క్రమం**


13.1 లక్ష్యాలు

13.2 పరిచయం

13.3 రాజ్యాంగ వాదం - అర్థం

13.4 2వ ప్రపంచయుద్ధానంతరం రాజ్యాంగతావాదం

13.5 వివిధ రాజ్యాంగవాద భావనలు

13.6 రాజ్యాంగవాదం : పశ్చిమ దేశాలు

13.7 మార్క్సిస్టల రాజ్యాంగవాదం

13.8 అభివృద్ధి చెందుతున్న దేశాల్లో రాజ్యాంగవాదం

13.9 సమస్యలు, అభ్యున్నతి

13.10 ముగింపు


## 13.1 లక్ష్యాలు :

ఈ పాఠాన్ని చదివాక మీర

- రాజ్యాంగవాదం, అర్థం
- పరిణామక్రమం
- వివిధ వాదాలు
- సమస్యలు అభ్యున్నతి గురించి బాగా వివరించగలుగుతారు

## 13.2 పరిచయం :

ఆధునిక రాజకీయాలలో తులనాత్మక అధ్యయనంలో రాజ్యాంగవాదానికి లేదా సంవిధాన వాదానికి గణనీయమైన ప్రాముఖ్యం ఉంది. ప్రముఖ బ్రిటీష్ రాజ్యాంగ తత్వవేత్త A.A. Dicey పేర్కొన్నట్లు "రాజ్యాంగవాదం, రాజ్య సార్వభౌమాధికార నిర్వహణను ప్రత్యక్షంగ గాని, పరోక్షంగా గాని చాలా వరకు ప్రభావితం చేస్తుంది". సాధారణంగా ఒక రాజనీతిజ్ఞుడు రాజ్య ఆవిర్భావం, స్వభావం, పరిణామం వివిధ వ్యవస్థలు, ప్రభుత్వ స్వభావాలు, రాజకీయ సిద్ధాంతాలను క్రమపద్ధతిలో క్షుణ్ణంగా అధ్యయనం చేస్తారు. రాజ్యాంగం రాజనీతి శాస్త్రంలో అంతర్భాగం, కాబట్టి ప్రతి రాజనీతి విద్యార్థి "ఏ సంస్థలు రాజ్యలక్ష్యాలైన శాంతి భద్రతల అభివృద్ధికి మౌలిక ఆధారాలవుతున్నాయో, ఏ సంస్థలు రాజ్యానికి, సమాజానికి మూలాధారాలు అవుతున్నాయో ఆ సంస్థల స్వరూప, స్వభావాలను అధ్యయనం చేసి తీరాలి".

## 13.3 రాజ్యాంగ వాదం - అర్థం

రాజ్యాంగవాదం అనే ఆధునిక భావన "చట్టం, శాసనాలు" నియంత్రించే రాజకీయ ఏర్పాటు ఉండాలని కోరుకుంటుంది. వ్యక్తుల కన్న చట్టం గొప్పదని రాజ్యాంగ వాదం భావిస్తుంది. జాతీయతావాదం, ప్రజాస్వామ్యం, పరిమిత ప్రభుత్వం, అనే సూత్రాలు ఇందులో ఇమిడి ఉన్నాయి. 'అధికార విభజన' ప్రతిరూపంగా దీనిని అనువర్తించవచ్చు. ఫ్రెడ్రిక్ (Fredrich) చెప్పినట్లు రాజ్యాంగవాదం అధికార విభజన ద్వారా 'ఒక ప్రత్యేకమైన వ్యవస్థ'ను ఏర్పాటు చేసి ప్రభుత్వ చర్యలను అదుపులో ఉంచుతుంది. "రాజ్యాంగవాదాన్ని అధ్యయనం చేయడం ద్వారా కొత్త పద్ధతులను, మెలకువలను తెలుసుకొని కొన్ని హద్దులను ఏర్పాటు చేసుకొని, వాటిని అమలు చేయవచ్చు. "రాజ్యాంగ వాదమంటే ప్రభుత్వం బాధ్యత వహించే కొన్ని సూత్రాల సముదాయం" అని చెప్పవచ్చు. రాజ్యాంగ వాదమంటే దేశంలో ఉన్నతంగా రాజ్యాంగం ఉండటం అని చెప్పవచ్చు. ఎందువల్లనంటే రాజ్యాంగమనేది ప్రభుత్వ ఆయుధం లేదా ఆదేశ ప్రాథమిక చట్టం. రాజ్యాంగం ముఖ్య ధ్యేయం ప్రభుత్వం నిరంకుశ లేదా ఏకపక్ష చర్యలను నివారించటం, ప్రజల హక్కులను కాపాడటం, సార్వభౌమాధికార పనితీరును నిర్వహించటం అని చెప్పవచ్చు.

రాజ్యాంగవాదాన్ని సక్రమంగా అర్థం చేసుకోవాలంటే "రాజ్యాంగాన్ని, రాజ్యాంగ ప్రభుత్వాన్ని" గురించి మనం ముందుగా అర్థం చేసుకోవాలి.

ప్రభుత్వ అధికారాన్ని, ప్రజల హక్కులను, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న సంబంధాలు సక్రమంగా ఉండటానికి ఏర్పడిన కొన్ని సూత్రాల సముదాయమే రాజ్యాంగమని నిర్వచించవచ్చు. చట్టం ద్వారా వ్యవస్థీకృతమైన రాజకీయ సమాజ ఏర్పాటునే రాజ్యాంగమని అంటారు. ఈ చట్టమే కొన్ని శాశ్వత సంస్థలను ఏర్పాటు చేసి వాటికి కొన్ని విధులను ప్రత్యేక హక్కులను కల్పించింది. కె.సి. ఏర్ (K.C. Wheare) అభిప్రాయం ప్రకారం "రాజ్యాంగమనే" పదాన్ని రెండు అర్థాలలో ఉపయోగిస్తున్నారు. ఒక దేశ ప్రభుత్వ వ్యవస్థను గురించి తెలుసుకోవాలంటే ప్రభుత్వాన్ని నియంత్రించే కొన్ని సూత్రాల సముదాయం గురించి తెలుసుకోవవాలి. రాజ్యాంగం ఆ సూత్రాల సముదాయం గురించి తెలియజేస్తుంది. ఈ సూత్రాలు రెండు రకాలు 1. చట్టపరమైనవి (Legal) 2. చట్టపరం కానివి (Non-Legal). చట్టపరమైన సూత్రాలను కోర్టులు గుర్తిస్తాయి. వాటిని అమలు చేస్తాయి. అవగాహనలు, ఆచారాలు, సంప్రదాయాలు చట్టపరంగాని సూత్రాలు అంటారు. వీటిని కోర్టులు గుర్తించవు. ప్రభుత్వాన్ని క్రమబద్ధం చేయటానికి ఈ యాత్రలు పనికిరావు అని చెప్పలేం. కాని ప్రపంచంలోని చాలా దేశాలలో ఉన్న ప్రభుత్వాలకు ఈ చట్టబద్ధం కాని సూత్రాలు ఉన్నాయి. ఈ సూత్రాల సముదాయమే రాజ్యాంగం అంటారు. ఒక సభ, ఒక ప్రత్యేక సమయంలో ఒక దేశ రాజ్యాంగాన్ని కొన్ని పత్రాల మీద రాయవచ్చు. అవసరాన్ని బట్టి సమయానుకూలంగా ఒక దేశ రాజ్యాంగాన్ని కొన్ని పత్రాల మీద రాయవచ్చు. అవసరాన్ని బట్టి సమయానుకూలంగా ఒక దేశ రాజ్యాంగాన్ని డాక్యుమెంట్‌పై రాయవచ్చు. అందువల్ల రాజ్యాంగాన్ని కొన్ని ప్రత్యేక సమయాలలో సముదాయం అవవచ్చు. ఒక దేశంలో ఉన్న చట్టాలు, ఆచారాలు, ఆ దేశ రాజ్యాంగానికి ఆధారాలు అని చెప్పవచ్చు. ప్రపంచంలో ఉన్న వివిధ రాజ్యాంగాలను పరిశీలించినట్లయితే ఆ దేశంలో ఉన్న రాజ్యాంగాలలో ప్రభుత్వాన్ని అదుపు చేసే కొన్ని చట్టబద్ధమైన సూత్రాలు ఉన్నాయి.

ఆ సూత్రాలన్నీ ఒక డాక్యుమెంట్‌లో రూపొందించాయి. వీటికి విరుద్ధంగా బ్రిటన్‌లో ఉన్న రాజ్యాంగ సూత్రాలు డాక్యుమెంట్‌లో లేవు. ఈ సూత్రాలు అభివృద్ధికి చెందినవి బోలింగ్ బ్రోక్ (Boling Broke) ప్రకారం ఇంగ్లాండ్ రాజ్యాంగంలో ఉన్న చట్టాలు, సంస్థలు, ఆచారాలు, కొన్ని ఖచ్చితమైన సూత్రాల నుంచి ఆవిర్భవించినవి. అంతేగాక ఈ సూత్రాలను ఆదేశంలో ఉన్న ప్రజలు ఆమోదించారు.

రాజ్యాంగం అంటే చట్టం ద్వారా వ్యవస్థీకరించిన రాజకీయ సమాజం ఏర్పాటు (Frame of Political Society). అంతేగాక ఆ చట్టం కొన్ని శాశ్వత సంస్థలను ఏర్పాటు చేసి వాటికి కొన్ని హక్కులను, అధికారాలను అప్పగించింది. "రాజ్యాంగ రాజ్యం'' అంటే ప్రభుత్వ అధికారాన్ని ప్రజల హక్కులను, అధికారాలను అప్పగించింది. రాజ్యాంగ రాజ్యం అంటే ప్రభుత్వ అధికారాన్ని ప్రజల హక్కులను సర్దుబాటు చేయటం అని చెప్పవచ్చు. కె.సి. వేర్ ప్రకారం రాజ్యాంగ ప్రభుత్వమంటే ప్రభుత్వం కంటే ఎక్కువ, దీని అర్థం చట్టప్రకారం నడిచే ప్రబుత్వం. అంతే కాని ఏక్‌పథ్ ప్రభుత్వం (Arbitrary Government) కాదు. అంటే రాజ్యాంగ పరిమితులకు లోబడి పనిచేసే ప్రభుత్వం. అంతేకాని అధికారంలో ఉన్న వ్యక్తుల ఇష్టం వచ్చినట్లు నడుచుకొనే ప్రభుత్వం కాదు.

పైన చెప్పిన విషయాలను బట్టి రాజ్యాంగ ప్రభుత్వం అంటే విశ్వంలో ఉన్న అనుకూల హద్దులకు లోబడి పనిచేసే ప్రబుత్వం. ఈ పరిమితులు, హద్దులు "రాజకీయ వ్యవస్థ''ను బట్టి మారుతుంటాయి. ఉదాహరణకు ఒక రాజ్యాంగపరమైన దేశంలో ఎక్కువ పరిమితులున్నవి. అదే విధంగా తక్కువ పరిమితులున్న దేశం కూడా రాజ్యాంగ పరమైనదే. ఒక దేశానికి హద్దులు / పరిమితులు లేనట్లయితే ఆ దేశాన్ని రాజ్యాంగ విరుద్ధమైన దేశంగా ఫ్రెడ్రిఖ్ (Fredrich) తన రేఖా చిత్రంలో (Para Figure)లో చెప్పారు. (Freidrich Constitutional Govt. of Democracy)

కొన్ని హద్దులు
అసలైన ప్రభుత్వాలు

హద్దులు లేవు | పూర్తి హద్దులు

రాజ్యాంగ వ్యతిరేక ప్రభుత్వం | రాజ్యాంగబద్ధ ప్రభుత్వం

రాజ్యాంగ ప్రభుత్వం అనే భావన రెండు భిన్న ధృవాల గురించి తెలియజేస్తుంది. అవి చాలా బలమైన పరిమితులు, బలహీనమైన పరిమితులు. ఈ రెండు ధృవాల మధ్య అసలైన ప్రభుత్వాలుంటాయి. కార్ల్ ఫ్రెడ్రిక్ (Carl Fredrich) ప్రకారం ప్రభుత్వాన్ని మనం రూపొందించుకోవచ్చు. ఎందువల్లనంటే ప్రపంచంలో ప్రతి దేశానికి రాజ్యాంగమున్నది. అంతేకాక రాజ్యాంగానికి కొన్ని పరిమితులున్నాయి. ఫ్రెడ్రిఖ్ చెప్పినట్లుగా నిజంకాని పరిమితులు ఏవంటే పూర్తి హద్దులున్నవి. హద్దులు లేనివి బ్లొన్ డెల్ (Bloudel) ప్రకారం రాజ్యాంగవాదం అనేది ఒక స్పష్టమైన దృక్కోణం.

పరిపాలననేది రాజ్యాంగబద్ధమైనది. రాజ్యాంగ బద్ధమైనది అని వర్గీకరించింది. ఇది పరిపాలనను "స్వేచ్ఛాయుత పరిపాలన'', "అధికారయుత పరిపాలన'' అని రెండు రకాలుగా వర్గీకరించింది. విభిన్న అభిప్రాయాలుండవచ్చు. కానీ రాజ్యాంగవాదం అనేది విభిన్న పరిపాలనలు ఉంటాయని గుర్తించాలి. ఉదాహరణకు,పరిపాలనపూర్తిఅధికారయుతంగాఉండవచ్చు. అదే విధంగా ప్రభుత్వం 'పూర్తి రాజ్యాంగ

ప్రభుత్వాలు' అయి ఉండవచ్చు. లేదా 'రాజ్యాంగ ప్రభత్వాలు కాకపోవచ్చు.

రాజ్యాంగవాదం ఈ విధంగా పరిమిత అధికారాలున్న రాజ్యాంగక్రమాన్ని కోరుతుంది. 'నాగరికత ప్రభుత్వానికి రాజ్యాంగ ప్రభుత్వమనేది ఇంకొక పేరు. రాజ్యాంగ ఖచ్చితత్వాన్ని రుజువు చేయాలంటే ఆ ప్రభుత్వం పరిమిత అధికారాలున్న ప్రభుత్వమయి ఉండాలి. అంతేకాక పరిపాలకులు చట్టబద్ధులై ఉండాలి. ఈ పరిమితులేకాక కొన్ని ఆచారాలు, సంప్రదాయాలు, రాజ్యాంగంపై ప్రభావం చూపుతాయి. ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకొంటే రాజ్యాంగ ప్రభుత్వాలు కానివి ప్రపంచంలో ఎక్కడా ఉండవు. రాజ్యాంగాన్ని ఏవగించుకొనే శ్రామిక నియంతృత్వ దేశాలలో కూడా రాజ్యాంగ ప్రభుత్వాలు కానివి ఉండవు. అందువల్ల ప్రజాస్వామ్య దేశాలలో మాత్రమే రాజ్యాంగ ప్రభుత్వాలుంటాయని చెప్పవచ్చు.

మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత వివిధ దేశాలమధ్య శత్రుత్వం నశించి ప్రజాస్వామ్యం వస్తుందని, ఒక మంచి రాజ్యాంగ వాదం ఏర్పడుతుందని అందరూ ఆశించారు. దీనికి భిన్నంగా రాజ్యాంగవాదానికి ప్రతికూల ప్రతిస్పందన వచ్చింది. రష్యాలో కమ్యూనిజం, ఇటలీలో ఫాసిజం, జర్మనీలో నాజీజం దీనికి చక్కని ఉదాహరణలు. ఈ దేశాలలో అవలంబించిన రాజ్యాంగాలు ఇతర దేశాలు అనుసరించిన రాజ్యాంగాలకు పూర్తి భిన్నమైనవి. "బలమైన ఏకపక్ష అధికారపార్టీ వ్యవస్థ ఏర్పడి ఇతర పార్టీలను నిర్మూలించడం ప్రారంభించింది. అంతేగాక ప్రభుత్వం ప్రత్యక్షంగా రాజకీయ, ఆర్థిక, మత విషయాలను కూడా నియంత్రించడం ప్రారంభించింది. ఈ కాలంలోని ముఖ్య సంఘటనగా అంతర్జాతీయ సమితి ఏర్పడింది. దీనినే 'నానాజాతి సమితి' అని అంటారు. ఇది స్వతంత్ర దేశాలమధ్య వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి ఏర్పడింది. ఈ విధంగా "రాజ్యాంగవాదం" అంతర్జాతీయ వాదాన్ని" తనలో ఇముడ్చుకొంది.

**13.3 రెండో ప్రపంచ యుద్ధం తరవాత రాజ్యంగవాదం**

రెండో ప్రపంచ యుద్ధం తరువాత జర్మనీ, జపాన్, ఇబరీ దేశాలలో నియంతృత్వం అంతరించింది. కాని సోవియట్ యూనియన్ మాత్రం దీనికి విరుద్ధంగా, తన ఉనికిని కాపాడుకోగలిగింది. అంతేగాక కమ్యూనిజం ప్రపంచంలోని వివిధ దేశాలకు పాకింది. ఇందువల్ల వివిధ కమ్యూనిస్టు దేశాలలో ఒక "కొత్త రాజ్యాంగవాదం" ఏర్పడింది. చాలా దేశాలు స్వాతంత్ర్యం ప్రకటించుకొన్నాయి. అంతేకాక అవి ఇంగ్లాండ్ రాజ్యాంగాన్ని కాని, అమెరికన్ రాజ్యాంగాన్ని కాని, లేదా రెండింటిని కాని అనుసరించటం ప్రారంభించాయి. **1950**లో ఇండియా 'వెస్ట్ మినిస్టర్ నమూనాను' (West Minister Model) అనుసరించగా, పాకిస్తాన్ "అమెరికా తరహాను" **1958** లో అనుసరించి, ఆ తరువాత అది **1972**లో తిరిగి ఇంగ్లాండ్ రాజ్యాంగాన్ని అనుసరించింది. తృతీయ ప్రపంచంలోని బీద వెనుకబడిన దేశాలు "రాజ్యాంగ రాజ్యాన్ని" ఏర్పరచుకోడానికి చాలా ప్రయోగాలు చేశాయి. నానాజాతి సమితి అంతరించి ఐక్యరాజ్యసమితి ఏర్పాటైన తరువాత, రాజ్యాంగ వాదం అంటే జాతీయ వాదం, ప్రజాస్వామ్యమేకాదు, అందులో 'అంతర్జాతీయ వాదం' కూడ ఉందనే భావం బలపడింది. జపాన్ తన రాజ్యాంగంలో శాంతిని కాపాడటానికి ఎప్పుడూ యుద్ధాన్ని పరిత్యజించాలని నిర్ణయించుకొంది. భారతదేశం తన రాజ్యాంగంలో నాల్గవ భాగంలోని **51** ఆర్టికల్ (Article) లో ఆదేశ సూత్రాలను చేర్చింది. దీని ప్రకారం భారతదేశం అంతర్జాతీయ సమస్యలను

శాంతియుతంగా పరిష్కరించుకొంటుంది. అంతర్జాతీయ అభివృద్ధికి దోహదం చేస్తుంది.

పైన చర్చించిన వివిధ అంశాల దృష్ట్యా రాజ్యాంగవాద అభివృద్ధి మానవ చరిత్రపై కొన్ని చెరగని ముద్రలు వేసింది. రాజ్యాంగవాదం అంటే రాజ్యాంగానికి దాసులుకావటం (Addiction to Constitution) అంటే ప్రతిదేశం రాజ్యాంగ పాలనకు లోబడాలి. నాగరిక రాజకీయ వ్యవస్థ క్రమం ఏర్పరచే శక్తి "సమన్యాయపాలనకే" ఉంది కానీ వ్యక్తులకు లేదు. కాలక్రమంలో రాజ్యాంగ జాతీయతా వాదం, ప్రజాస్వామ్యం స్వపరిపాలనా ప్రభుత్వమనే అంశాలను తనలో ఇముడ్చుకొంది. ఇపుడు పురాతన కాలంలో ఉన్న నగర రాజ్యాలు లేవు. మధ్యయుగంలో ఉన్న సామ్రాజ్యాలు లేవు గాని సార్వభౌమాధికార, జాతీయ రాజ్యాలు ఉన్నాయి. రాజ్యాంగ వాదం ప్రకారం ' అధికారం ప్రజల చేతుల్లో ఉండాలి. దేశంలోని ఏ మార్పునైనా ప్రజల ఇష్టప్రకారం శాంతియుతంగా చేయాలి. చివరిగా అంతర్జాతీయ వాదం ప్రకారం ప్రతి దేశం' అంతర్జాతీయ సమాఖ్య ఏర్పాటుకు పాటుపడాలి. అంతేకాక ప్రతిదేశం ఈ అంతర్జాతీయ సమితి రూపొందించిన ఛార్టర్‌ను విశ్వసించి దానికి అనుగుణంగా నడచుకోవాలి.

రాజ్యాంగవాదం ఇంకా ప్రయోగదశలో ఉండటమేగాక కమ్యూనిస్ట్ మోడల్ నుంచి తీవ్రవత్తిడిని ఎదుర్కొంటున్నది. ఆధునిక రాజ్యం సంక్షేమ రాజ్యం" కావటం వల్ల ఈ రాజ్యాలు ఒక స్థిర పరిపాలనను అందించటంతోపాటు ప్రజల సాంఘిక రాజకీయ అభివృద్ధికి పాటుపడాలి. "జాతీయ ప్రజాస్వామ్య రాజ్యాంగవాదం అనే భావన చాలా పురాతనమైనప్పటికీ, అది ఇంకా ప్రయోగ దశలో ఉన్నదని చెప్పవచ్చు. ఈ వాదం వివిధ తరహాల ప్రభుత్వాల పోటీని తట్టుకొని నిలబడాలంటే నిరంతరం మారుతున్న ఆధునిక సామాజిక పరిస్థితులకు అనుగుణంగా ఇది మారాలి. రాజకీయ రాజ్యాంగం ముఖ్య ఉద్దేశం సాంఘిక అభివృద్ధిని సాధించటం, ప్రజల హక్కులను పరిరక్షించటం, దేశాభివృద్ధికి పాటుపడటం అని చెప్పవచ్చు.

## 13.4 వివిధ రాజ్యాంగ వాద భావనలు

రాజ్యాంగ వాదం ఇంతకు ముందు చెప్పినట్లు "అధికార విభజన ఆధారంగా ఏర్పడిన ఒక వ్యవస్థ. అంతేకాక ప్రభుత్వం ఎదుర్కొనే ఒడుదుడుకులను సరిచేసి "బాధ్యతాయుత ప్రభుత్వం" ఏర్పాటు చేస్తుంది. రాజ్యాంగవాద - వ్యవస్థకు అవసరమైన శిల్ప పద్ధతులను సదుపాయాలను కల్పించినట్లయితే రాజ్యాంగవాదం వ్యవస్థలో సక్రమమైన మార్పులు తీసుకొని వస్తుంది. రాజ్యాంగవాదం ఒక ప్రత్యేక రకమైన ప్రభుత్వాన్ని ఆమోదించదు. ఎందువల్లనంటే ఇది ప్రభుత్వ అధికారాన్ని కుదిస్తుంది. అంతేకాక అధికార దుర్వినియోగాన్ని నివారిస్తుంది. ప్రభుత్వ అధికారానికి, ప్రజల స్వేచ్ఛకు ఎక్కడైతే సహసంబంధం ఉండదో అక్కడ ఇది అధికార కేంద్రీకరణకు తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. రాజ్యాంగ వాదంపై ప్రముఖ పశ్చిమదేశాల రచయితలు విభిన్న భావాలను తెలియజేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజ్యాంగ వాద భావం గురించి కూడా ఇక్కడ తెలియజేయడమైంది.

## 13.5 రాజ్యాంగ వాదం: పశ్చిమ దేశాలు

పశ్చిమ దేశాల రచయితలైన 'Thomas Paire' Alexis Der Tocoqueville, James Bryce, Harold S Laski, Hermian Finer, F.F. Sirong, మొదలయినవారు రాజ్యాంగ వాదాన్ని ఒక "లక్ష్యం, సాధనం" (Ends & Means) అని అన్నారు. ఇది "విలువకల్గి" "విలువలేదు" అని చెప్పవచ్చు. రాజ్యం ఉన్న ఏర్పాట్లవల్ల వివిధ ప్రభుత్వ, అంగాలను మేళవించటమేకాక స్వేచ్ఛ, సమానత్వం. న్యాయ, హక్కులు మొదలైన వాటికి రాజ్యాంగ వాదం పవిత్రతను చేకూరుస్తుంది. ఉదాహరణకు, భారతరాజ్యాంగ పీఠికలో న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే భావనలను గురించి జరిగింది. ఈ అభిప్రాయం ప్రకారం రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి. ఎందుకంటే ప్రజల హక్కులను ఇది పరిరక్షిస్తుంది కాబట్టి పశ్చిమ దేశస్థుల భావన ప్రకారం రాజ్యాంగ వాదం అంటే లిఖిత పూర్వకంగా ఉన్న రాజ్యాంగం లేదా కొన్ని చట్టాల, సంస్థల, ఆచారాల సముదాయం అని చెప్పవచ్చు. కాని థామస్ ఫేర్ (Thomas Faire), టాక్యువెల్లీ (Tocqueville) మొదలైన పండితులు వాదనల ననుసరించి "ఇంగ్లాండ్‌కి అసలు రాజ్యాంగమే లేదు". కానీ ఈ వాదనను అందరూ ఒప్పుకోరు. కారణం రాజ్యాంగం అనేది కేవలం లిఖిత పూర్వకంగా ఉండవలసిన పనిలేదు. రాజ్యాంగ సూత్రాలు లిఖితంగా ఉండవచ్చు. లేదా అవి సంప్రదాయాల రూపంలో ఉండవచ్చు. ఎలా ఉన్నప్పటికి, వాటికి ఒకే రకమైన బలం, శక్తి ఉంటుంది. రాజ్యాంగం అంటే ప్రభుత్వానికి సంబంధించిన గుర్తింపబడిన సూత్రాలు అని చెప్పవచ్చు. జేమ్స్ బ్రైస్ "చెప్పినట్లు అటువంటి సూత్రాలు ఇంగ్లాండ్లో సంప్రదాయాల రూపంలో, న్యాయమూర్తులు ఇచ్చిన తీర్పుల రూపంలో "ఉన్నాయి. వీటిని ఆదేశంలో ఉన్న ప్రజలందరు అంగీకరించారు. అందువల్లనే ప్రపంచంలోని విశిష్టతను ఇంగ్లాండ్ రాజ్యాంగంలో మనం చూడవచ్చు. నైమన్ (Newman) గమనించినట్లు ఇంగ్లాండ్ రాజ్యాంగంలో ప్రత్యేకమైన విశిష్టత " ఉంది. అంతేకాక, ఆ రాజ్యాంగాన్ని ఎన్నో అసాధారణమైన అతి ఎక్కువ సూత్రాలు సాంప్రదాయాల ఆధారంగా రూపొందించడమైంది. అదీగాక ఏ చట్టంకూడా పార్లమెంటు చట్టం కన్న గొప్పది కాదు.

"ఫిలడెల్ఫియా" ఒడంబడిక (1787) ప్రకారం అమెరికా రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగింది." అమెరికా రాజ్యాంగం వివిధ చట్టాల, "సంప్రదాయాల" రూపంలో ఉంది. పశ్చిమదేశాల భావన ప్రకారం దేశంలో ఉన్న చట్టాలు ఏవిధంగా ఉండాలంటే ప్రజా ప్రభుత్వానికి, దేశ రాజ్యాంగానికి తేడా గమనించలేని విధంగా ఉండాలి. ప్రభుత్వం కంటే రాజ్యాంగం గొప్పది. రాజ్యాంగం ప్రభుత్వ ఉనికిని కాపాడుతుంది. ఈ హద్దులు న్యాయ చట్టంలో ఉండవచ్చు లేదా అనియత ఏర్పాట్ల రూపంలో ఉండవచ్చు. పరిమితులు సార్థకంగా (effective) పనిచేసినపుడు ప్రభుత్వం పరిమితంగా వ్యవహరించి "రాజ్యాంగ ఆదర్శాలను" కాపాడటానికి ప్రయత్నం చేస్తుంది. ఎవరికి పూర్తి అధికారం, సార్వభౌమత్వం లేకుండా ఉంటుందో అక్కడ పరిమితులు లేదా హద్దులు సక్రమంగా పనిచేస్తున్నట్లు అర్థం. పశ్చిమ దేశాల భావన ప్రకారం రాజ్యాంగ వాదం రాజ్యాంగ రాజ్యాన్నికోరుకొంటుంది. రాజ్యాంగ రాజ్యంలో పరిమిత ప్రభుత్వం పనిచేయటానికి అవసరమైన, అందరూ ఒప్పుకొన్న చట్టాలు సంప్రదాయాలు ఉంటాయి. ఇందులో ఒక శాసనశాఖ, కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ అవి కొన్ని సూత్రాలను అనుసరిస్తూ రాజ్యాంగ పరిధికి లోబడి పనిచేస్తాయి. ఏదైన మార్పువస్తే, ఆ మార్పు శాంతియుతంగాను, సక్రమంగాను ఉండాలి.

అందువల్ల రాజకీయ వ్యవస్థ హింసాయుత ఒత్తిడులకు లోనవదు. సమన్యాయపాలన (Rule of law) అందరికి స్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదిస్తుంది. పత్రికా స్వేచ్ఛ ఉన్నది. అధికారం అందుకోవడానికి అందరికి సమాన అవకాశముంది. అంతర్జాతీయ శాంతిని, న్యాయాన్ని ప్రోత్సహించడానికి ఒక వ్యవస్థ ఉంది. ఈ విధంగా "రాజ్యాంగవాదం" అనేది అమలులో ఉన్న ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థకు "విస్తరణ" (Extension) అని చెప్పవచ్చు.

## 13.6 మార్క్సిస్టులు రాజ్యాంగ వాదం

పశ్చిమ దేశాల ఆ రాజ్యాంగ వాదానికి "మార్క్సిస్టులు రాజ్యాంగ వాదం" భిన్నంగా ఉంది. సోషలిస్టు దేశంలో "శాస్త్రీయ సోషలిజం " అనే భావనను అమలు చేయడానికి రాజ్యాంగం దోహదం చేస్తుంది. వర్గ రహిత సమాజాన్ని ఏర్పాటుచేయటానికి ఏర్పడిన నియంతల చేతులలోని ఒక ఆయుధమే రాజ్యాంగమని మార్క్సిస్టుల భావన. ఈ దేశాలలో రాజ్యాంగం ప్రభుత్వాధికారాన్ని తగ్గించదు సరికదా ప్రభుత్వ అధికారాలను విపరీతంగా పెంచటానికి రాజ్యాంగం ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది. అంతేకాక శ్రామిక రాజ్యం అవతరించి కొత్త సమాజ ఏర్పాటు జరుగుతుంది. ఈ దేశాలలో రాజ్యాంగం ముఖ్య ఉద్దేశం సోషలిస్టు వ్యతిరేకులను నిర్మూలించటం కొత్త సమాజాన్ని ఏర్పాటు చేయటం. అంతేకాని హక్కులను, స్వేచ్ఛను, న్యాయాన్ని ప్రసాదించటం కాదు. ఈ విధంగా రాజ్యాంగం ఆసక్తి ప్రజలకు అయిన అంశం ఏదంటే శ్రామికులలో కొత్త సోషలిస్టు క్రమశిక్షణలు పెంపొందించటం అని చెప్పవచ్చు.

రాజ్యాంగవాదం సోషలిస్టు దేశాలలో "మార్క్సవాదం, లెనిన్ వాదాల పై ఆధారపడి ఉంది. వీరి ప్రకారం ఒక వర్గం ఇంకో వర్గాన్ని దోచుకుంటే నష్టపోయిన వర్గం తిరిగి అదే పద్ధతిని అవలంబిం చాలి. ఉదాహరణకు, బూర్జువా (Bourgeous) వర్గం ప్రోలిటెరియట్‌ను దోచుకుంటే ప్రొలి టెరియట్ (Proletariat) వర్గం వారు కూడా అదే పద్ధతిని అవలంభించాలి. ఈ దేశంలో రాజ్యాంగం కన్నా పార్టీ గొప్పది. ఒకసారి  స్టాలిన్ ఇలా అన్నాడు. "ఏ ముఖ్య సమస్య అయినా పార్టీ పరిష్కరించాలే కానీ సంస్థలు కాని, వ్యక్తులుకాని పరిష్కరించలేరు". కమ్యూనిస్టుపార్టీ శ్రామిక వర్గానికి రక్షణ కల్పిస్తుంది. విప్లవ లాభాలను ఏకీకృతం చేయాలి. అందువల్లనే సోషలిజం జయించిన తరువాత ప్రభుత్వ హక్కులు, ప్రయివేటు హక్కులు సోవియట్ సమాజంలో వేరు వేరుగా లేవు. దేశ, సమాజ, వ్యక్తిత్వ ప్రయోజనాలను (Utility) కలిపి ఒక కొత్త ఐకమత్యం తయారుచేశారు. అందువల్లనే చట్టంలోని భాగాలన్ని సోవియట్ చట్టంలో అంతర్భాగం అని చెప్పవచ్చు.

చైనాలో రాజ్యాంగం ఒక "మాని ఫెస్టో," ఒక విశ్వాస ప్రవచనం, ఆశయాల వాంగ్మూలం. ఈ దస్తావేజులో ప్రభుత్వ ఆర్థిక, రాజకీయ, సాంఘిక ఉద్యమాలను గురించి సవివరంగా  జరుగుతుంది. ఈ రాజ్యాంగంలో ప్రస్తావన ప్రస్తుతం గురించేగాక, భవిష్యత్తు తెలియజేయడం గురించి కూడా ఉంటుంది. దోపిడీ వ్యవస్థలను దశలవారీగా రద్దుచేయటం, సోషలిస్టు సమాజాల ఏర్పాటు అనే విషయాలు రాజ్యాంగాలలో చక్కగా వివరించడమైంది. ఇతర సాధారణ కార్యక్రమాల మాదిరిగా రాజ్యాంగం' అనేది ఒక ముఖ్యరాజకీయ ప్రణాళిక (Manifesto), అది దేశ అధికారం, మిలిటరీ వ్యవస్థ, ఆర్థిక, సాంస్కృతిక విషయాలు, విద్యావిధానం, విదేశీ విధానాలను గురించి వివరించే మౌలిక శాసనం.

కమ్యూనిస్టు దేశాలలో వివరిస్తూనే, పశ్చిమ దేశాల రాజ్యాంగ వాదం విభిన్నంగా ఉంది. వారు తమ రాజ్యాంగం ఔన్నత్యాన్ని రాజ్యాంగాలు తప్పుదారి పట్టిస్తాయి అని అన్నారు. కమ్యూనిస్టుల అభిప్రాయాన్ని అనుసరించి పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, దోపిడీదారుల అణిచి వేత ప్రయోజనాల రక్షణకు వీలుగా ఉంటుంది. మౌలికంగా "సోవియట్లు", "కార్మిక సంఘాలకు" దారులు ప్రభుత్వ నిర్వహణలో భాగం కల్పించారు. అధికారం అందరిది, ప్రజలకు అందుబాటులో ఉంటుంది. 'ప్రజల నుంచే ప్రభుత్వ అధికారం లభిస్తుంది' అనే వాదనను వీరు నమ్మేవారు. మార్క్సిస్టుల అభిప్రాయం ప్రకారం రాజ్యాంగవాదం అంటే "దేశ నిర్వహణలో అందరికి భాగం కల్పించటం అని చెప్పవచ్చు". మార్క్సిస్టుల అభిప్రాయం ప్రకారం రాజ్యంగవాదం అంటే "దేశ నిర్వహణలో అందరికి భాగం కల్పించడం అని చెప్పవచ్చు".

## 13.7 అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజ్యాంగవాదం

అభివృద్ధి చెందుతున్న ఆఫ్రికా, ఆసియా దేశాలలో రాజ్యాంగ వాదం లక్షణాలను గుర్తించటం కష్టసాధ్యం. ఈ దేశాలు ఈ మధ్యనే సార్వభౌమత్వం పొంది "సంక్షేమ రాజ్య లక్ష్యసాధనకు" సతమతమౌతున్నాయి. ఈ దేశాలు తమను పరిపాలించిన యూరప్ దేశాల రాజ్యాంగాన్ని అనుసరించాలా! లేక సామ్యవాద విలువలున్న స్వంత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవాలా! అనే విషయంపై ఒక నిర్ణయానికి రాలేక పోతున్నాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు "స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థ ఆదర్శాలను, తమ దేశ ప్రజల ఆశయాలను మేళవించి (Synthesis) ఒక రాజ్యాంగా ఏర్పాటు చేసుకొన్నాయి. కానీ ఈ స్థితి ఆయాదేశాల వ్యవస్థకు సరిపడక పోవటం వల్ల ఈ దేశాల పార్లమెంటరీ వ్యవస్థ నుంచి అధ్యక్ష వ్యవస్థకు, ఆ వ్యవస్థ నుంచి పార్లమెంటరీ వ్యవస్థకు అటు ఇటు తరచుగా మారుతున్నాయి. రాజ్యాంగ రాజ్యం విఫలం కావటం వల్ల ప్రజాబాహుళ్య వ్యవస్థ (Popular System) కూలిపోయి దాని స్థానంలో "సైనిక పరిపాలన తల ఎత్తింది. దానినే "రాజ్యాంగ రాజ్యం విఫలం కావటం" అని చెప్పవచ్చు. ఉదాహరణకు, ఈజిప్టు, ఇరాక్, ఇరాన్, టర్కీ, సుడాన్, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, బర్మా, బంగ్లాదేశ్, ఇండోనేషియా, వియత్నామ్ (Egypt, Iraq, Iran, Turkey, Sudan. Afghanistan, Pakistan, Burma, Bangladesh, Indonesia, Vietnam) మొదలైన మూడో ప్రపంచ దేశాలలో రాజ్యాంగ రాజ్యం విఫలం కావటం వల్లనే సైనికపరిపాలన ఏర్పడింది.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో రాజ్యాంగ వాదానికి కొన్ని ముఖ్య లక్షణాలు ఉన్నాయి. 'ఇండియా,' 'శ్రీలంక' మొదలైన దేశాలు పశ్చిమ దేశాల రాజ్యాంగాన్ని అనుకరించి తమ సమాజశ్రేయస్సుకు అనుగుణంగా వాటిని అమర్చుకొన్నాయి.

ఘనా, టాంజానియా, ఉగాండా, పాకిస్తాన్, బర్మా (Ghana, Tanzania, Uganda, Pakistan, Burma) మొదలైన దేశాలు సరియైన రాజ్యాంగాన్ని ఎంపిక చేసుకోలేక పోయాయి. పశ్చిమ దేశాల రాజ్యాంగాన్ని కొంత వరకు అనుకరించినప్పటికీ ఆదేశ రాజ్యాంగాలు తమకు సరిపడవని భావించాయి.

దేశ సమస్యల పరిష్కారానికి మార్క్సిస్టు భావనలే శరణ్యమని ఈ దేశాలు భావించాయి. అందువల్లనే ఈ దేశాలలో "ప్రజాహక్కులు" చాలావరకు పరిమితంచేయబడ్డాయి. అమెరికా అధ్యక్షుడు 'లింకన్'

అభివృద్ధి చెందుతున్న దేశాలను దృష్టిలో పెట్టుకొని ఈ విధంగా అన్నాడు. ''ప్రభుత్వం బలంగా ఉండటం కోసం ప్రజల హక్కులను హరించివేయాలా లేక ప్రభుత్వం బలహీనంగా ఉండి ప్రజలను అమిత స్వేచ్ఛ నివ్వాలా''.

## 13.8 రాజ్యాంగ వాదం : సమస్యలు, అభ్యున్నతి

రాజ్యాంగ వాదం విఫలం కావడానికి అనేక కారణాలున్నాయి. యుద్ధాలు, అత్యవసర పరిస్థితి విధింపు, సాంఘిక, ఆర్థిక తిరోగమన పరిస్థితులు ప్రజలలో రాజ్యాంగ వాదం అనే భావన మీద విశ్వాసాన్ని క్షీణింపచేస్తున్నాయి. యుద్ధకాలంలో శత్రువుల దండయాత్రను ఎదుర్కోవాల అనే సాకుతో ''ప్రజల హక్కులను'' ప్రభుత్వం హరించి వేస్తుంది. ఉదాహరణకు, ప్రభుత్వం ప్రజలకు నిర్భంధ సైనిక శిక్షణ, పత్రికలపై ఆంక్షలు, పరిశ్రమలు జాతీయం చేయడం, ప్రజల హక్కులను తగ్గించడం మొదలైన చర్యలకు పాల్పడుతుంది. రాజ్యాంగవాద ప్రభుత్వం ''యుద్ధకాలంలో '' నాశనమైనట్లు కనిపిస్తుంది. ఈ ప్రకటన నిజం కావచ్చు, కాక పోవచ్చు. రెండో ప్రపంచ యుద్ధకాలంలో ఇటలీ, జర్మనీ, జపాన్ దేశాలలో. రాజ్యాంగవాదం పూర్తిగా నాశనమైంది. యుద్ధాలు అయిపోయిన తరవాత సాధారణ రాజ్యాంగ ప్రభుత్వాలు తిరిగి అవతరించాయి. కె.సి. వేర్ (K.C. Wheare) పేర్కొన్నట్లు యుద్ధకాలంలో రాజ్యాంగ ప్రభుత్వాన్ని రద్దుచేసిన తీరు, ఆ పరిస్థితిని బట్టి ఉంటుంది. యుద్ధం అంటే రాజ్యాంగ ప్రభుత్వం శాశనమయినట్లు కాదు. కాని, రాజ్యాంగం యుద్ధకాలంలో విపరీతమైన ఒత్తిడికి గురి అవుతుంది. అత్యవసర సమయంలో, రాజ్యాంగాన్ని రద్దు చేయటం న్యాయమేనని చెప్పవచ్చు. అమెరికా జాతీయ అత్యవసర స్థితి ఏర్పడినపుడు అధ్యక్షుడు లింకన్ సైన్యాన్ని పంపించి, దక్షిణ రాష్ట్రాలలో చెలరేగిన అల్లరులను అణిచివేశారు. ఎందువల్లనంటే బానిసత్వాన్ని రద్దు చేసినందుకు దక్షిణ రాష్ట్రాలలో అల్లరులు చెలరేగాయి. మొదటి, రెండు ప్రపంచ యుద్ధకాలాలలో ఏర్పడిన విపత్కర పరిస్థితులను తట్టుకోవటానికి బ్రిటీష్ ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకొంది. 1930 లో ఏర్పడిన ఆర్థిక మాంద్య పరిస్థితులను తట్టుకోవటానికి అమెరికా అధ్యక్షుడు రూజ్వెల్ట్ ''న్యాడీల్'' శాసనం చేశాడు. భారతదేశంలో కూడ ఎమర్జెన్సీ విధించబడింది. రాజకీయ విమర్శకులందరు దానన ప్రజాస్వామ్య హత్యగా వర్ణించారు. ఎమర్జెన్సీ తొలగిన తరువాత యు. ఎస్.ఏ.లో ''పరిమిత ప్రభుత్వం'' ఏర్పడగా జర్మనీ, జపాన్ మొదలైన దేశాలలో రాజ్యాంగ ప్రభుత్వాలు సంక్షోభంలో కూరుకుపోయాయి.

రాజ్యాంగ వాదం విఫలం కావటానికి ''ఆర్థిక, సంక్షోభం'' ఒక కారణమని చెప్పవచ్చు. కరువు కాటకాలు, నిరక్షరాస్యత, అంటు వ్యాధులు, పేదరికం మొదలైన వాటిని నిర్మూలించడానికి ప్రభుత్వం తన విచక్షణాధికారాలను ఉపయోగిస్తుంది. ఉదాహరణకు, భారత ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికల ద్వారా పైన చెప్పిన అభివృద్ధి అవరోధాలను నిర్మూలించటానికి ప్రయత్నం చేస్తున్నది. పైన చెప్పిన వాటిని నిరోధించటానికి ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు దేశ విచ్ఛిత్తిని నివారించవచ్చు లేదా విపత్కర పరిస్థితులను సృష్టించవచ్చు. దేశంలో అత్యవసర పరిస్థితులు అవసరమైనపుడు సాంఘిక, ఆర్థిక సంక్షోభ పరిస్థితులున్నప్పుడు ఈ పరిస్థితులను ఎదుర్కోడానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. అందుకుగాను ప్రభుత్వం తనకున్న పరిమితులను తొలగించుకొంటుంది అని వేర్ అన్నాడు.

దేశంలో శాంతి, సౌఖ్యాలు రాజ్యాంగ ప్రభుత్వానికి నిజమైన స్నేహితులు. వీటి అభ్యున్నతి రాజ్యాంగవాద అభ్యున్నతి అని చెప్పవచ్చు.

ఆధునిక రాజ్యాంగ రాజ్యం అనేది ఒక జాతీయ సంస్థ అని చెప్పవచ్చు. రాజ్యాంగ వాదం జాతీయ స్వయం నిర్ణయాధికారాన్ని (National Sell Determination) గుర్తించాలి. అంతేగాక రాజ్యాంగ రాజ్యం విచ్ఛిన్నం కావడానికి అనేక జాతీయ శక్తులు కారణమయ్యాయి. దీనికి సరియైన ఉదాహరణ బంగ్లాదేశ్ ఆవిర్భావమని చెప్పవచ్చు. దీనికి భిన్నంగా సోవియట్ యూనియన్ తన రాజ్యాంగంలో జాతీయవాద సూత్రాన్ని ఒక భాగం చేసింది. సోవియట్ నాయకులు దేశంలోని వివిధ వర్గాలకు పూర్తి గుర్తింపునిచ్చారు. ప్రతి రాజకీయ యూనిట్ (Political Unit) యూనియన్ నుంచి విడిపోయి సొంత సమాఖ్యను (Federation) ఏర్పాటు చేసుకోవచ్చు. కెనడాలోని క్విబెక్ లో ఫ్రెంచి ప్రజల తిరుగుబాటు, ఈశాన్య రాష్ట్రాల (North East) లో నాగాలు, మిజోరామ్ తిరుగుబాట్లు ఇందుకు సరియైన ఉదాహరణలుగా చెప్పుకోవచ్చు. ఇటువంటి ఉద్యమాలు ప్రభుత్వానికి తీవ్రసమస్యలను ఈ సమస్యలను పరిష్కరించాలంటే ప్రభుత్వం జాతీయ సమైఖ్యతకు పాటు పడాలి.

రాజ్యాంగవాదం అంటే బాధ్యతాయుతమైన ప్రాతినిధ్య ప్రభుత్వం కాకపోయినప్పటికీ ఇది సర్యాధికార ప్రభుత్వం (Totalitarian Government)ను వ్యతిరేకిస్తుంది. ఏ రాజ్యాంగ ప్రభుత్వమైనా, పరిమిత ప్రభ్యుత్వం అయినట్లయితే దాని ప్రధాన శత్రువు సంపూర్ణ అధికారమున్న ప్రభుత్వం (Absolute Government) ''బహు అధికారం'' ఉన్న ప్రభ్యుత్వాన్ని ఏర్పాటు చేయాలని, ఏ ఉద్యమమైనా రాజ్యాంగ ప్రభుత్వానికి వ్యతిరేకమని చెప్పవచ్చు. ప్రజాస్వామ్యీకరణ దేశ దేశానికి తేడా ఉంటుంది. ఎందువల్లనంటే సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు దేశ దేశానికి మారుతూ ఉంటాయి.

రాజ్యాంగవాద భావనకు “శిష్ట స్వభావం'' ఉన్నప్పటికీ (Aristocratic nature) దీనిలో సామ్యవాద లక్షణాలు మనకు కనబడతాయి. జాక్ సన్ (Jackson) అమెరికా అధ్యక్షుడుగా ఉన్నప్పుడు సాధించిన విజయాలు “ఓటు హక్కును ప్రజాస్వామ్య బద్ధం'' చేయటం. ఫ్రాన్స్‌లో జరిగిన పౌరయుద్ధం రాజ్యంగవాద భావనలో గొప్ప మార్పులు తీసుకువచ్చాయి. దీని ప్రభావం వల్ల జాతీయ వాదం ప్రజాస్వామ్యం, రాజ్యంగ వాదంలో భాగాలయ్యాయి. శ్రామిక నియంతృత్వ వాదంవల్ల తలెత్తిన భయాలను ఎక్కువ. ప్రజాస్వామ్యం ఇవ్వటం ద్వారా నివారించాలి. మైనారిటీలను వారి హక్కులను రాజ్యాంగం పరిరక్షించాలి. ప్రజల సాంఘిక, రాజకీయ, ఆర్థిక హక్కులను కాపాడాలి. 'స్వేచ్ఛ' కావాలను కొంటే దానిని పొందాలి. దాని కోసం పోరాడాలి. ఈ విధంగా రాజ్యాంగవాదానికి కొత్త అర్థం ఇవ్వడమైంది. ఈ అర్థం ప్రకారం ప్రభుత్వం తన అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా కొన్ని పరిమితులకు లోబడి కొన్ని వ్యవస్థీకృత కార్యక్రమాలను ప్రజల తరపున చేపడుతుంది.

సోషలిస్టు తత్వం అమలులో వచ్చిన ఒక చిన్న సమస్య వల్ల రాజ్యాంగవాద అర్థం మార్పు చేయవలసిన అవసరం ఏర్పడింది. పాశ్చాత్య రచయితల అభిప్రాయం ప్రకారం మార్క్స్, లెనిన్స్, స్టాలిన, మావోలు, (Marx. Lenin, Stalin, Mao) ఇతరులు చెప్పిన శాస్త్రీయసామాజిక వాదం (Scientific Socialism) రాజ్యాంగవాద సారాంశాన్ని తిరస్కరిస్తుంది. ఎందుకంటే విప్లవకాలంలోను, విప్లవం అయిన తరవాత సంక్షోభ ప్రజాస్వామ్యం అవతరించింది. శ్రామిక వర్గం తప్ప అన్ని వర్గాలవారు నిర్మాలించబడినారు.

దీనికి భిన్నంగా "ప్రజాస్వామ్య సామాజిక వాదం'' (Democratic Socialism) 'సంక్షేమ రాజ్యాన్ని కోరుకొంటుంది. సమాజంలో ఉన్న వివిధ వర్గాల ప్రయోజనాలను కాపాడుతుంది.

జాతీయవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక వాదం ఉన్న యుగం. రాజ్యాంగ వాదంలో ఈ మూడు ఉండాలి. "ఇంగ్లాండ్'' రాజ్యాంగం "ఫేబియనిజం'' (Fabianism) కు స్థానం కల్పిస్తే, జర్మనీ, రాజ్యాంగం "సాంఘిక ప్రజాస్వామ్యవాదులకు స్థానం కల్పిస్తే, భారత రాజ్యాంగం సామ్యవాద తరహా సమాజానికి వీలు కల్పించింది. రాజ్యాంగవాదాన్ని వివిధ ఆర్థిక వ్యవస్థలకు అన్వయించవచ్చు. సమాజంలోని వివిధ వర్గాల సమతౌల్యం మీద రాజ్యాంగ వాదం ఆధారపడి ఉంది. ప్రభుత్వ పార్టీల ద్వారా ఈ సమతౌల్యాన్ని సాధిస్తుంది.

రాజ్యాంగవాదం, సమైక్యవాదం, సమాఖ్యావాదం (Federalism) ప్రాముఖ్యాన్ని గుర్తించాలి. సమైక్యవాదం ద్వారా మాత్రమే భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించవచ్చు ఫెడరలిజం ద్వారానే మనం స్థానిక, ప్రాంతీయ, దేశ ప్రయోజనాలను సమైక్యపరిచి రాజ్యాంగ రాజ్యానికి మరింత పటిష్టతను చేకూర్చవచ్చు. అమెరికా, స్విట్జర్లాండ్, ఇండియా, సోవియట్ యూనియన్లు, "బహుళ జాతీయ రాజ్యాంగ సమస్యలను'' ఫెడరలిజంను అవలంబించటం ద్వారా చాలా తేలికగా పరిష్కరించుకోగలిగాయి. ఏక కేంద్ర రాజ్యాలయిన బ్రిటన్, ఫ్రాన్సు అధికార విభజన ద్వారా సక్రమమైన రాజ్యాంగ వ్యవస్థలు ఏర్పాటు చేశాయి. "అధికార విభజన సూత్రాల'' మీద ఆధునిక సమాఖ్య రాజ్యం ఆధారపడినప్పటికీ ఇది అధికార పంపిణీకి, అధికారం జాతీయ ప్రభుత్వం చేతిలో కేంద్రీకృతం కావటానికి మధ్య సమతూకం చూసిందని చెప్పవచ్చు. ఫెడరల్ వ్యవస్థ ఏక కేంద్ర ప్రభుత్వానికి, సార్వభౌమాధికార దేశాలకు మధ్య ఎక్కడో ఉ ందని మే (May) మహాశయుడు గమనించాడు.

ఫెడరలిజం అంటే అధికారం వివిధ ప్రాంతాలమధ్య విభజన చేయటం మాత్రమే కాదు, అధి కారాన్ని విధుల ఆధారంగా విభజించినపుడే దానికి పూర్తి అర్థం వస్తుంది. ఫెడరల్ ప్రణాళిక ఎలా ఉ ండాలంటే సమాజానికి, ప్రాంతీయ యూనిట్ లలోనేకాక అన్ని సంస్థలతోను సంబంధముండాలి. అప్పుడే ప్రజలు తమ భావాలను స్వేచ్ఛగా వ్యతము మాటకారి సంస్థలను ఏర్పాటు చేసి ఆర్థిక, రాజకీయ, మతపరమైన విధులను నిర్వర్తించలేవు. ఈ పాక్షిక సార్వభౌమాధికార సంస్థలు సుధా అమెరికా, ఆస్ట్రేలియాలలో ఉన్న ఫెడరల్ సంస్థలను పోలి ఉంటాయి. దేశం ఈ వివిధ సంస్థలను సమన్వయ పరిచి, వాటిని సరైన తీరులో నడిపిస్తుంది. అంటే దేశం ప్రయోజనాలను కాపాడే వివిధ సంస్థల సముదాయం అవుతుంది. సార్వభౌమాధికారానికి కొత్త రూపం వస్తుంది. సార్వభౌమాధికారం "న్యాయభావన కావటానికి " బదులు ప్రజల సంక్షేమం కోరే ఒక ఆయుధం అవుతుంది.

చివరగా మనం అంతర్జాతీయ వాదం గురించి ఆలోచిద్దాం. ఆధునిక రాజ్యాంగవాదం, రాజ్యాంగ రాజ్యం పని తీరును, 'అంతర్జాతీయ క్రమం'తో (International order) ఎలా సమన్వయ పరచాలి అనే అంశం గురించి సతమతమవుతున్నది. అంతర్జాతీయ చట్టాలను, న్యాయస్థానాలను గౌరవించటం, యుద్ధ విధానాలను మానుకొనటం, అంతర్జాతీయ నిర్ణయాలను ఆచరించటం, సహేతుకం కాని రక్షణ

విధానాలను (International Protectionism) మానుకొనటం మొదలైన అంశాలతో ఏకీభ వించే విధంగా ప్రతిదేశం'' తన రాజ్యాంగాన్ని రూపొందించుకోవాలి. ఉదాహరణకు, జపాన్ తన రాజ్యాంగంలో యుద్ధాన్ని పరిత్యజించాలి అని రాసుకొని దానిని తన జాతీయ విధానం చేసుకొంది. భారతదేశం తన రాజ్యాంగంలో ఉన్న ఆదేశసూత్రాలలోని Iవ భాగంలో ఉన్న Article 51 ప్రకారం భారతదేశం అంతర్జాతీయ శాంతికి కృషి చేస్తానని, అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొంటానని ప్రకటించుకొంది.

అంతర్జాతీయ గందరగోళ పరిస్థితులకు ప్రపంచంలో ఒక బలమైన శక్తి ఉండటమే కారణమని చెప్పవచ్చు. ప్రపంచంలో ఈ బలమైన శక్తి ఉండటం వల్ల 'రెండు' భయానక ప్రపంచ యుద్ధాలు జరిగాయి. ఈ యుద్ధాలను సరి అయిన సమయంలో అదుపుచేయక పోయినట్లయితే మానవజాతి మొత్తం సర్వనాశనం అయ్యేది. అందువల్ల ఏదేశ రాజ్యాంగం అయినా అంతర్జాతీయ క్రమానికి విరుద్ధంగా ఉండరాదు. అంతేకాక ఏ రాజ్యాంగం కూడా యుద్ధం గురించి ప్రస్తుతించరాదు. ఈ పరిస్థితిని 'సమాఖ్య విధానం' కొంతవరకు సరిదిద్దుతుంది. ఒక రాజ్యాంగ రాజ్యం యొక్క ముఖ్య లక్ష్యం 'అంతర్జాతీయ అధికారం బదులుగా జాతీయ అధికారాలను స్థాపించటం అని చెప్పవచ్చు.

**13.8 ముగింపు**

ఈ అధ్యయనం వల్ల మనకు రెండు ముఖ్యవిషయాలు అవగతమవుతాయి. రాజ్యాంగ వాదాన్ని విశ్లేషణ చేయాలంటే ముందు మనం రాజ్యాంగవాదం, శ్రామిక నియంతృత్వ వాదంపై ఏ విధంగా పోరాడింది అనే విషయాన్ని తెలుసుకోవాలి. ప్రభుత్వం పౌరహక్కులను తగ్గించాలనుకోవటం రాజ్యాంగ వాదాన్ని బలహీనం చేయటం అని చెప్పవచ్చు. రాజ్యాంగ వాదాన్ని అభివృద్ధి చేయాలంటే సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరచాలంటే అందుకు అనువైన పరిస్థితులను కల్పించాలి. అటువంటి ప్రజాస్వామ్య నమూనా "జీవితంలో జరిగే అద్భుతంలాగ ఒకసారిగా వచ్చి యాంత్రికంగా కొనసాగే అంశం కాదు. ఇది ఎల్లప్పుడు జరిగే ఒక రాజకీయ ప్రక్రియ" అని చెప్పవచ్చు. అంతేకాక మార్పు "సహజసిద్ధమైన ప్రకృతి నియమం "దానికి మనం స్వాగతం చెప్పాలి. పాత విలువల స్థానంలో ప్రజల ఆశలకు, ఆశయాలకు అనుగుణమైన కొత్త విలువలను ఏర్పరచాలి. ఈ మార్పువల్లనే నియంతృత్వ ధృవస్థలు ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాస్వామ్యంతోపాటు, సోషలిజమి కూడా ఒక కారణమయింది. అంటే రాజ్యాంగ వార్తావ్యానికి ఒక స్థిర రూపంలేదు. ఎందుకంటే ఇది మారుతున్న పరిస్థితులకు, సమస్యలకు అనుగుణంగా మారుతుండే పరిస్థితిని చూసి మనం భయపడరాదు, తప్పించుకోరాదు. ఆధునిక రాజ్యాంగ వాదానికి "మార్పు' అనేది సున్నితమైన మెలిక తిరిగే తీరు లేదా వస్త్రం వంటిదని రాజనీతి పితామహుడైన "అరిస్టాటిల్" పేర్కొన్నాడు..

### 13.9 చదువదగిన పుస్తకాలు

| | | |
|---|---|---|
| Strong | : | Modern Political Constitutions |
| Dicey A.V | : | Law of the Constitutions |
| Wheare K.C. | : | Modern Constitutions |

## 13.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

**I**. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాస రూప సమాధానాలు రాయండి.

1. రాజ్యాంగ తావాదం వృద్ధి పరంగా పరిణామ క్రమాన్ని వివరించండి.
2. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం వర్ధమాన దేశాల్లోని రాజ్యాంగతా వాదాన్ని చర్చించండి.